౧౧౬౮. ఈ మంత్రమునందును మరల పరమాత్మనే ఆహ్వానించబడినది.

పదార్థము :- (సమత్సు) దేవాసురసంగ్రామములందు (వాజయన్తః) బలమును కోరుచు మేము (అవసే) రక్షణకొరకు (అగ్నిమ్) అగ్రనాయకుడగు పరమేశ్వరుని (హవామహే) పిలిచికొందుము (చిత్రరాధసమ్) అద్భుతధనములుగల ఆయనను (వాజేషు) ధనప్రాప్తికొరకు (హవామహే) మేము పిలిచెదము. ॥3॥

భావార్థము :- పరమేశ్వరుడు బలమునిచ్చియే లోకుల రక్షణ యొనర్చుచుండును. అద్భుతము, దివ్యము మరియు భౌతికధనముల స్వామియగు ఆయన పురుషార్థులకు మాత్రమే దివ్యమగు ధనముల నిచ్చును. ॥3॥

1168. We call on God Our Supreme Leader for protection and to help us in the strife as we desire to acquire physical, mental and spiritual powers. He is Giver of wondrous gifts in knowledge and strength. ll3ll

౧౧౬౯. ఋషిః-నృమేధః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః -కకుబుష్ణిక్ । స్వరః-ఋషభః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ४०१ క్రమాఙ్కే

పరమాత్మనృపత్యోర్విషయే వ్యాఖ్యాతా.

అత్ర క్షాత్రధర్మశిక్షక ఆచార్య ఉచ్యతే.

౧ ౨ ౩౧ ౨౩ ౧౨ ౩ ౧ ౨
౧౧౬౯. త్వం న ఇన్ద్రా భర ఓజో నృమ్ణం శతక్రతో విచర్షణే ।
౨ ౩౧ ౨ ౩౧౨
ఆ వీరం పృతనాసహమ్ ॥ ౧ ॥

౨ ౩ ౨ ౩ ౧౨ర ౩ ౨ ౩
ప. వి:- త్వమ్ । నః । ఇన్ద్ర । ఆ । భర । ఓజః । నృమ్ణమ్ । శతక్రతో । శత -క్రతో ।
౨ ౩౨ ౩ ౧౨ ౩ ౧౨ర
విచర్షణే । వి -చర్షణే । ఆ । వీరమ్ । పృతనాసహమ్ । పృతనా -సహమ్ ॥౧॥

పదార్థః- హే **శతక్రతో** బహుప్రజ్ఞ, **విచర్షణే** శిష్యాణాం ద్రష్టః **ఇన్ద్ర** క్షాత్రధర్మశిక్షక ఆచార్య! **త్వమ్ నః** అస్మభ్యమ్ **ఓజః** ఉత్సాహమ్ **నృమ్ణమ్** బలం చ **ఆ భర** ఆహర. అపి చ **పృతనాసహమ్** శత్రుసేనాపరాజేతారమ్ **వీరమ్** శూరం క్షత్రియం యోద్ధారమ్ **ఆ** ఆహర ॥ ౧ ॥

భావార్థః- తత్తద్విద్యానిష్ణాతో గురురేవ బ్రాహ్మణం వా క్షత్రియం వా వైశ్యం వా రాష్ట్రాయ జనయతి ॥ ౧ ॥

౧౧౬౯. ఈ ఋచ పూర్వార్చికయందలి ౪౦౫వ మంత్రము. దానికచ్చట పరమాత్మ మరియు రాజు విషయములో వ్యాఖ్యానించబడినది. ఇప్పుడిచ్చట క్షాత్రధర్మ శిక్షకుడగు ఆచార్యులతో చెప్పబడుచున్నది.

పదార్థము :- (శతక్రతో) అధికశక్తిమంతుడు (విచర్షణే) శిష్యులపై దృష్టినుంచునట్టి (ఇన్ద్ర) క్షాత్ర ధర్మముయొక్క శిక్షకుడవునగు ఆచార్యా (త్వమ్) నీవు (నః) మాకు (ఓజః) ఉత్సాహము మరియు (నృమ్ణమ్) బలము (ఆ భర) ప్రదానమొనర్చుము. తోడ్తో (పృతనాసహమ్) శత్రుసైన్యములను హరించివేయునట్టి (వీరమ్) వీరక్షత్రియ యోధులనుగ (ఆ) చేయుము. ॥౧॥

భావార్థము :- ఆ యా విద్యలయందు నిష్ణాతులగు గురువులు మాత్రమే బ్రాహ్మణ, క్షత్రియ, లేక వైశ్యులను రాష్ట్ర హితముకొరకు ఉత్పన్నమొనర్చెదరు. ॥౧॥

1169. O Omnipotent and Omniscient God! bring us great strength, bring us wealth (material as well as spiritual) and heroes, who will conquer in wars. II1II

౧౧౭౦. ఋషిః-నృమేధః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-కకుబుష్ణిక్ । స్వరః-ఋషభః.

ఆచార్యం ప్రార్థయిత్వా సమ్ప్రతి పరమాత్మానం స్తౌతి ప్రార్థయతే చ.

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౧౭౦. త్వం హి నః పితా వసో త్వం మాతా శతక్రతో బభూవిథ ।
౧ ౨ ౩ ౧ ౨
అథా తే సుమ్నమీమహే ॥౨॥

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩
ప. విః- త్వమ్ । హి । నః । పితా । వసో । త్వమ్ । మాతా । శత క్రతో । శత-క్రతో ।
౧ ౨ ౧౨ర ౩ ౨ ౩
బభూవిథ । అథా । తే । సుమ్నమ్ । ఈమహే ॥ ౨ ॥

పదార్థః- హే **వసో** నివాసక, **శతక్రతో** శతకర్మన్ పరమేశ! **త్వం హి** త్వమేవ ఖలు **నః** అస్మాకమ్ **పితా** జనకః, **త్వమ్** త్వమేవ చ **మాతా** జననీ **బభూవిథ** జజ్ఞిషే, **అథ** అతః, వయమ్ **తే** త్వామ్ **సుమ్నమ్** సుఖమ్ **ఈమహే** యాచామహే ॥ ౨ ॥

భావార్థః- పరమేశ్వర ఏక ఏవ సన్ సర్వేషాం పితృవత్ పాలకో మాతృవత్ స్నేహప్రదాతా చరిత్రనిర్మాతా చ విద్యతే. స మాతాపితృవత్ సర్వేభ్యః సుఖం ప్రయచ్ఛతి ॥ ౨ ॥

౧౧౭౦. దీనియందు ఆచార్యులతో ప్రార్థించి ఇపుడు పరమాత్మను స్తుతియొనర్చుచు మరియు ఆయనతో ప్రార్థించబడుచున్నది.

పదార్థము :-(వసో) నివాస ప్రదాతవు (శతక్రతో) వందలాది కర్మలనొనర్చునట్టి ఓ పరమేశ్వరా! (త్వం హి) నీవు మాత్రమే (నః) మాయొక్క (పితా) తండ్రివి మరియు (త్వమ్) నీవు మాత్రమే (మాతా) తల్లివి (బభూవిథ) ఐ యున్నావు (అథ) కావుననే మేము (తే) నీతో (సుమ్నమ్) సుఖములను (ఈమహే) యాచించుచున్నాము.॥౨॥

భావార్థము : పరమేశ్వరుడు ఒక్కడేయై యుండియును అందరకు తండ్రివలె పాలనకర్త మరియు తల్లివలె స్నేహశీలి, లోక చరిత్ర నిర్మాతయై యున్నాడు. ఆయన తల్లి దండ్రులవలె అందరకు సుఖములనిచ్చుచున్నాడు.॥౨॥

1170. Thou art our Almighty Father Thou art our Mother Divine. To Thee alone we pray for peace We are children always Thine. ll2ll

౧౧౭౧. ఋషి-నృమేధః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-పుర ఉష్ణిక్ । స్వరః-ఋషభః.

అథ పునః పరమాత్మా ప్రార్థ్యతే.

౧ ౨ 3 ౨ 3 ౧ ౨
౧౧౭౧. త్వాం శుష్మిన్పురుహూత వాజయన్తముప బ్రువే సహస్కృత ।
౧ ౨ 3 ౧ ౨
స నో రాస్వ సువీర్యమ్ ॥3॥

ప. వి:- త్వామ్ । శుష్మిన్ । పురుహూత । పురు-హూత । వాజయన్తమ్ । ఉప । బ్రువే । సహస్కృత । సహః-కృత । సః । నః । రాస్వ । సువీర్యమ్ । సు-వీర్యమ్ ॥ 3 ॥

పదార్థః- హే **శుష్మిన్** బలవన్, **పురుహూత** బహుభిః ఆహూత, **సహస్కృత** బలప్రద జగదీశ్వర! **వాజయన్తం త్వామ్** బలం పరేషాం కామయమానమ్ త్వామ్, అహమ్ **ఉపబ్రువే** ప్రార్థయే. **సః** అసౌ త్వమ్ **నః** అస్మభ్యమ్ **సువీర్యమ్** సుబలోపేతం సన్తానమ్ **రాస్వ** ప్రయచ్ఛ ॥ 3 ॥

భావార్థః- వయమస్మాకం సన్తానాశ్చ బలవన్తో భూత్వా శత్రూన్ పరాజిత్య స్వకీయం చక్రవర్తిరాజ్యం సంస్థాప్య ధర్మేణ ప్రజాః పాలయేమహి ॥ 3 ॥

౧౧౭౧. ఈ మంత్రములో మరల పరమాత్మతో ప్రార్థించబడినది.

పదార్థము :-(శుష్మిన్) శక్తిశాలి (పురుహూత) అనేకులచే పిలిచికొనబడిన (సహస్కృత) బలప్రదాతవగు ఓ పరమేశ్వరా! (వాజయన్తం త్వామ్) ఇతరులకు బలమునీయదలచునట్టి నీతో నేను

(ఉపబ్రువే) ప్రార్థన చేయుచున్నాను. (సః) అట్టి నీవు (నః) మమ్ము (సువీర్యమ్) ఉత్కృష్టమగు వీరత్వముతో గూడిన సంతానమును (రాస్వ) ఈయుము.॥౩॥

భావార్థము :-మేము మరియు మా సంతానములు శక్తిశాలురుగనై శత్రువులను ఓడించి తమ చక్రవర్తిరాజ్యమును స్థాపించి ధర్మయుక్తముగ ప్రజాపాలన మొనర్చవలెను.॥౩॥

1171. To Thee O Almighty Much invoked God! Who desirest all to become mighty and wise and Who art meditated upon by all, do I speak. So grant us heroic power. II3II

౧౧౭౨. ఋషిః-అత్రిః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౩౪౫ క్రమాఙ్కే

పరమాత్మ నృపత్యోర్విషయే వ్యాఖ్యాతా.

అత్ర పరమాత్మన ఆచార్యస్య చ విషయో నిరూప్యతే.

౧ ౨ ౩౨ఉ ౩ ౧ ౨
౧౧౭౨. యదిన్ద్ర చిత్ర మ ఇహ నాస్తి త్వాదాతమద్రివః ।

౨ ౩౧౨ ౩ ౧ ౨
రాధస్తన్నో విదద్వస ఉభయాహస్త్యా భర ॥ ౧ ॥

౨ ౩ ౨ ౧౨ర ౧ ౨ర ౩
ప.వి:- యత్ । ఇన్ద్ర । చిత్ర । మే । ఇహ । న । అస్తి । త్వాదాతమ్ । త్వా -దాతమ్ ।
౧౨ర ౩ ౨
అద్రివః । అ -ద్రివః । రాధః । తత్ । నః । విదద్వసో । విదత్ - వసో । ఉభయాహస్తి । ఆ ।
౩
భర ॥ ౧ ॥

పదార్థః-హే **చిత్ర** అద్భుత, **అద్రివః** అవిదీర్ణగుణ. [న కేనాపి దీర్యతే యస్తత్సమ్బుద్ధౌ.] **విదద్వసో** లబ్ధధన **ఇన్ద్ర** జగదీశ ఆచార్య వా. **త్వాదాతమ్** త్వయా శోధితమ్. [దాతమ్ దైప్ శోధనే, నిష్ఠా.] **యత్ రాధః** యద్ ఆత్మబలధర్మవిద్యాదిధనమ్ **మే** మమ **ఇహ** అత్ర **న అస్తి** న విద్యతే, **తత్** ధనమ్ త్వమ్ **ఉభయాహస్తి** ఉభాభ్యాం హస్తాభ్యాం యథా కస్మైచిద్ దీయతే తథా **నః** అస్మభ్యమ్ **ఆ భర** ఆహర ॥ ౧ ॥

యాస్కాచార్యేణ మన్త్రోఽయం నిరుక్తే ౪ । ౪ ఇత్యత్ర వ్యాఖ్యాతః.

భావార్థః-పరమేశ్వరస్యాచార్యస్య చ కృపయా శుద్ధస్య భౌతికస్య చ ధనస్య వయమధిపతయః స్యామ ॥౧॥

౧౧౭౨. ఈ మంత్రముయొక్క వ్యాఖ్య పూర్వార్చికలోని ౩౪౫వ మంత్రమునకచ్చట పరమాత్మ మరియు రాజు విషయములో వ్యాఖ్యానించబడినది. ఇప్పుడిచ్చట పరమాత్మ మరియు ఆచార్యుల విషయములో వర్ణించబడుచున్నది.

పదార్థము :-(చిత్ర) అద్భుత (అద్రివః) అనష్ట [నష్టమునొందని] గుణములుగల (విదద్ వసో) ఐశ్వర్యవంతుడవగు (ఇన్ద్ర) ఓ జగదీశ్వరా! లేక ఆచార్యా! (త్వాదాతమ్) నీచే శోధింపబడిన (యత్ రాధః) ఏ ఆత్మబలము, ధర్మము, విద్య, మున్నగు ధనము (మే) నా వద్ద (ఇహ) ఇచ్చట (న అస్తి) లేదు (తత్) అట్టి ధనమును నీవు (ఉభయాహస్తి) రెండుచేతులతో ఇతరులకిచ్చునట్లు (నః) మాకు (ఆ భర) ఈయుము.॥౧॥

భావార్థము :-పరమేశ్వరుని మరియు ఆచార్యుల కృపచే శుద్ధము, దివ్యమగు భౌతిక ధనములకు మేము అధిపతులమగుదుముగాక!॥౧॥

1172. O Adorable Wonderful God. Destroyer of ignorance and sin, possessor of all wealth, fill us to full, with both Thy Hands (so to speak) with all the desirable riches (knowledge, devotion and Peace etc.) that I do not possess.II1II

౧౧౭౩. ఋషిః-అత్రిః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

అథ పునః పరమేశ్వరాచార్యయోర్విషయమాహ.

౧ ౨ర౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
౧౧౭౩. యన్మన్యసే వరేణ్యమిన్ద్ర ద్యుక్షం తదా భర ।

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
విద్యామ తస్య తే వయమకూపారస్య దావనః ॥ ౨ ॥

౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩
ప. విః- యత్ । మన్యసే । వరేణ్యమ్ । ఇన్ద్ర । ద్యుక్షమ్ । ద్యు -క్షమ్ । తత్ । ఆ । భర ।
౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨
విద్యామ। తస్య । తే । వయమ్ । అకూపారస్య । దావనః ॥ ౨ ॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమైశ్వర్యవన్ జగదీశ్వర ఆచార్య వా! **యత్** యత్ త్వమ్ **వరేణ్యమ్** వరితుం గ్రహీతుమర్హమ్ **మన్యసే** జానాసి **తత్ ద్యుక్షమ్** ధర్మవిద్యాప్రకాశనివాసకం స్వకీయం దానమ్. [ద్యాం

ప్రకాశం క్షాయయతి నివాసయతి యత్ తాదృశమ్.] **ఆ భర** అస్మాన్ ప్రాపయ. **తే** తవ **అకూపారస్య** అకుత్సితః పారః పూరణం సంగ్రహః యస్య తాదృశస్య **తస్యదావనః** దానస్య. [ద్వితీయార్థే షష్ఠీ.] **వయమ్** త్వదుపాసకాః **విద్యావు** లభేమహి. [''విద్యా మతస్య తే వయమకుపరణస్య దానస్య ఇతి నిరుక్తమ్ । ४ । ०८''.] ॥ ౨ ॥

భావార్థః-పరమేశ్వరస్యాచార్యస్య చ యత్ సద్గుణవిద్యాధర్మసదాచారాదిదానమస్తి తత్ ప్రాప్య వయం స్వాత్మానమున్నయేమ ॥ ౨ ॥

౧౧౭౩. ఈ మంత్రములో మరల పరమేశ్వరుడు మరియు ఆచార్యుల విషయమే కలదు.

పదార్థము :-(ఇన్ద్ర) పరమైశ్వర్యవంతులగు పరమేశ్వరా! లేక ఆచార్యా! (యత్) దేనిని నీవు (వరేణ్యమ్) గ్రహించదగినదిగా(మన్యసే) తలచెదవో (తత్) అట్టి (ద్యుక్షమ్) ధర్మము మరియు విద్యయొక్క ప్రకాశమునకు నివాసకుడవగు నీ దానమును (ఆ భర) మాకు ప్రాప్తింపజేయుము (తే) నీయొక్క (అకూ పారస్య) దేనిని భరించుట, లేక సంగ్రహమొనర్చుట దోషము కాకుండునో (తస్య) అట్టి (దావనః) దానమును (వయమ్) మేము (విద్యామ) పొందవలెను.॥౨॥

భావార్థము :-పరమేశ్వరుడు మరియు ఆచార్యుని ఏ సద్గుణములు, విద్య, ధర్మము, సదాచారము మున్నగువాని దానములుగలవో, వానిని పొంది మేము ఉన్నతులమగుదుముగాక!॥౨॥

1173. Bring soon what Thou deemest best O God! that which is Divine. So may we know Thee as Thou art, a Giver boundless in Thy gifts. II2II

౧౧౭౪. ఋషిః-అత్రిః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

అథ పునస్తమేవ విషయమాహ.

౧ ౨ ३ ౨ ३౨ ३ ౨ ३ ౧౨ ३ ౨ ३ ౨
౧౧౭౪. యత్తే దిక్షు ప్రరాధ్యం మనో అస్తి శ్రుతం బృహత్ ।
౧౨ ३ ౧ ౨ ३ ౧ ౨ర ३ ౧ ౨
తేన దృళ్హా చిదద్రివ ఆ వాజం దర్షి సాతయే ॥ ३ ॥

౨ ३ ౨ ३ ౧ ౨ ३ ౧ ౨ర ౧ ౨ర ౧౨ర ३ ౨
ప. విః-యత్ । తే । దిక్షు । ప్రరాధ్యమ్ । ప్ర - రాధ్యమ్ । మనః । అస్తి । శ్రుతమ్ ।
३ ౨ ౧౨ర ३ ౨ ३ ౨ ౧౨ర ३ ౧ ౨
బృహత్ । తేన । దృళ్హా । చిత్ । అద్రివః । అ - ద్రివః । ఆ । వాజమ్ । దర్షి । సాతయే ॥ ३ ॥

పదార్థః:- హే ఇన్ద్ర పరమాత్మన్ ఆచార్య వా! **యత్ తే** యత్ తవ **ప్రరాధ్యమ్** ప్రసాదయితుమర్హమ్ **బృహత్ మనః** విపులశక్తికం మానసమ్ **దిక్షు** దిశాసు **శ్రుతమ్** ప్రసిద్ధమ్ **అస్తి** విద్యతే, **తేన** మనసా, హే **అద్రివః** అవిదీర్ణబల! త్వమ్ **దృళ్హా చిత్** కఠినమపి దుష్ప్రాప్యమపి. [సుపాం సులుక్. అ. ౭।౧।౩౯ ఇతి ద్వితీయైకవచనస్య ఆకారాదేశః.] **వాజమ్** ధర్మవిద్యాదిధనమ్ **సాతయే** అస్మాసు ప్రాప్తయే **ఆదర్షి** ఆనయ. [దౄ విదారణే, క్ర్యాదిః, ఛాన్దసో వికరణస్య లుక్.] ॥ 3 ॥

భావార్థః:- **పరమేశ్వర ఆచార్యశ్చ సత్పాత్రేభ్యో జనేభ్యో ధర్మమార్గం సుశిక్ష్య విద్యాదిదానం కృత్వా పురుషార్థం ప్రేరయిత్వా తాన్ పరమైశ్వర్యవతః కురుతః ॥ 3 ॥**

అస్మిన్ ఖణ్డే పరమాత్మ ఆచార్యస్య చ గుణవర్ణనాత్ తదాహ్వానాత్ తతః ప్రార్థనాచ్చైతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిర్వేదితవ్యా.

౧౧౭౪. ఈ మంత్రమునందును మరలపై విషయమే కలదు.

పదార్థము :- ఓ ఇన్ద్ర పరమాత్మా, లేక ఆచార్యా! (యత్ తే) ఏ నిన్ను (ప్ర రాధ్యమ్) ప్రసన్నమొనర్చదగిన (బృహత్ మనః) విశాలమగు శక్తిగల మనస్సు (దిక్షు) దిశలలో (శ్రుతమ్) ప్రసిద్ధి (అస్తి) కలిగియున్నదో (తేన) ఆ మనస్సుతో (అద్రివః) నష్టము గాని ఓ శక్తిగలవాడా! నీవు (దృళ్హా చిత్) కఠినము మరియు దుర్లభమగు (వాజమ్) ధర్మము, విద్య మున్నగు ధనములను కూడ (సాతయే) మేము పొందుటకు (ఆదర్శి) తెమ్ము.॥3॥

భావార్థము :- పరమేశ్వరుడు మరియు ఆచార్యుడు సత్పాత్రులకు ధర్మమార్గముయొక్క ఉత్తమ శిక్షణనిచ్చి, విద్య మున్నగువానిని దానమొనర్చి పురుషార్థమును ప్రేరణనొనర్చి పరమైశ్వర్యవంతుల నొనర్చెదరు.॥3॥

ఈ ఖండములో పరమాత్మ మరియు ఆచార్యుల గుణముల వర్ణన ప్రార్థన మరియు వారి ఆహ్వానముండుటచేత ఈ ఖండమునకు పూర్వఖండమునకు సంబంధముగలదు.

ఎనిమిదవ అధ్యాయమునందలి ఆరవఖండము సమాప్తము.

ఉత్తరార్చిక యందలి చతుర్థ ప్రపాఠకము సమాప్తము.

1174. O God the Destroyer of all sin and misery, grant us that Thy knowledge Which is worth maditating upon, famed in all the regions and great, to be attained by all by which Thou rendest all evil, so that we may be benefited by it. II3II



ఐదవ ప్రపాఠకము

తొమ్మిదవ అధ్యాయము

౧౧౭౫. ఋషిః- ప్రతర్దనో దైవోదాసిః । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః- త్రిష్టుప్ । స్వరః- ధైవతః.

తత్రాదౌ పరమాత్మావిర్భావం వర్ణయతి.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩
౧౧౭౫. శిశుం జజ్ఞానం హర్యతం మృజన్తి శుమ్భన్తి

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర
విప్రం మరుతో గణేన । కవిర్గీర్భిః కావ్యేన

౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
కవిః సన్త్సోమః పవిత్రమత్యేతి రేభన్ ॥ ౧ ॥

ప. వి:– శిశుమ్ । జజ్ఞానమ్ । హర్యతమ్ । మృజన్తి । శుమ్భన్తి । విప్రమ్ । వి– ప్రమ్ । మరుతః । గణేన । కవిః । గీర్భిః । కావ్యేన । కవిః । సన్ । సోమః । పవిత్రమ్ । అతి – ఏతి । రేభన్ ॥ ౧ ॥

పదార్థః- శిశుం జజ్ఞానమ్ ఉత్పద్యమానం శిశుమివ అన్తరాత్మని ప్రకటీభవన్తమ్, **హర్యతమ్** ప్రియం తం సోమం పరమాత్మానమ్, ఉపాసకాః జనాః **మృజన్తి** స్తోత్రైః అలఙ్కుర్వన్తి. **విప్రమ్** విశేషేణ పూరకం మేధావినం తం పరమాత్మానమ్ **మరుతః** ప్రాణాః **గణేన** తరంగసమూహేన **శుమ్భన్తి** ప్రసాదయన్తి. **గీర్భిః** ప్రేరికాభిర్వాగ్భిః **కవిః** దివ్యసన్దేశప్రదాతా **కావ్యేన** వేదకావ్యేన చ **కవిః** కావ్యకారః **సన్** భవన్ **సోమః** సన్మార్గే ప్రేరకః పరమేశ్వరః **రేభన్** ఉపదిశన్ **పవిత్రమ్ అత్యేతి** పరిపూతం హృదయమతిక్రమ్య అన్తరాత్మానమ్ ప్రాప్నోతి ॥ ౧ ॥

'శిశుం జజ్ఞానమ్' ఇత్యత్ర లుప్తోపమాలఙ్కారః ॥ ౧ ॥

భావార్థః- స్వాన్తరాత్మని పరమేశ్వరమావిర్భావ్య స భక్తిభావభరితైః స్తోత్రైర్భూయోభూయోఽలఙ్కరణీయః ప్రసాదనీయశ్చ ॥ ౧ ॥

౧౧౭౫. ఈ మంత్రములో పరమాత్మయొక్క ఆవిర్భావ వర్ణన కలదు.

పదార్థము :-(శిశుం జజ్ఞానమ్) జన్మించుచున్న శిశువువలె అంతరాత్మయందు ప్రకటమగుచు (హర్యతమ్) ఆ ప్రియమైన సోమ పరమాత్మను ఉపాసకులు (మృజన్తి) స్తోత్రములచే అలంకరింతురు (విప్రమ్) విశేషరూపమున పూర్ణత్వమును ప్రదానమొనర్చు మేధావియగు ఆ పరమాత్మను (మరుతః) ప్రాణములు (గణేన) తమ తరంగ సమూహముచే (శుమ్భన్తి) శోభింపజేయును (గీర్భిః) ప్రేరకములగు వాణులచే (కవిః) దివ్యసందేశములనిచ్చు మరియు (కావ్యేన) వేదవాణులచే (కవిః) కావ్యకారుడు (సన్) అగుచు (సోమః) సన్మార్గప్రేరకుడగు పరమేశ్వరుడు (రేభన్) ఉపదేశించుచు (పవిత్రమ్ అత్యేతి) పవిత్ర హృదయమును లంఘించి అంతరాత్మయందు ప్రవేశించును.౹౧౹౹

ఇచ్చట 'శిశుం జిజ్ఞానమ్'లో లుప్తోపమాలంకారము గలదు.౹౧౹౹

భావార్థము :-మన అంతరాత్మలలో పరమేశ్వరుని దర్శించుచు భక్తిభావములచే, పరిపూర్ణ స్తోత్రములద్వారా ఆయనను అధికాధికముగ అలంకృతము మరియు ప్రసాదితమొనర్చవలెను.౹౧౹౹

1175. Learned shining priests with their band of discernment and dispassion etc. adorn, purify and brighten their souls which are desirous of acquiring knowledge, which dispel the darkness of ignorance with the acquired wisdom and which go from one place to another (to be united with the bodies according to their actions). They attain emancipation and induce others also to do the same. By songs a poet and a sage by wisdom, the soul of peaceful nature, repeating the Holy name of Om attains the Holiest God with the help of the knowledge got from the Vedas and the words of wisdom uttered by the seers. II1II

౧౧౭౬. ఋషిః-ప్రతర్దనో దైవోదాసిః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

అథ పరమాత్మనో గుణ కర్మాణి వర్ణయంతి.

౧ ౨ 3 ౧ ౨ 3౨ 3 ౨ 3౧ ౨
౧౧౭౬. ఋషిమనాయ ఋషికృత్స్వర్షాః సహస్ర

3౧ ౨3౨ 3 ౨ 3 ౧ ౨
నీథః పదవీః కవీనామ్ । తృతీయం ధామ

3 ౧ ౨ర3౧ ౨ 3౨ 3౧ ౨ 3 ౨
మహిషః సిషాసన్త్సోమో విరాజమనురాజతి ష్టుప్ ॥ ౨ ॥

ప. వి:- ఋషిమనాః । ఋషి-మనాః । యః । ఋషికృత్ । ఋషి-కృత్ । స్వర్షాః । స్వః-సాః । సహస్రనీథః । సహస్ర-నీథః । పదవీః । పద-వీః । కవీనామ్ । తృతీయమ్ । ధామ । మహిషః । సిషాసన్ । సోమః । విరాజమ్ । వి-రాజమ్ । అను । రాజతి । స్తుప్ ॥ ౨ ॥

పదార్థః-యః ఋషిమనాః ఋషిస్వభావః, **ఋషికృత్** ఉపాసకాన్ ఋషీన్ కరోతీతి సః, **స్వర్షాః** ఆనన్దప్రదాతా, **సహస్రనీథః** సహస్రనీతిః, **కవీనామ్** క్రాన్తదర్శినామ్ **పదవీః** ఉచ్చపదం ప్రాపయితా అస్తి, సః **మహిషః** మహాన్, **స్తుప్** సర్వేషామాధారస్తమ్భభూతః. [స్తుభు స్తమ్భే, భ్వాదిః.] **సోమః** జగదీశ్వరః **తృతీయం ధామ** ముక్తిపదమ్. [ప్రథమం ధామ ప్రకృతిః, ద్వితీయం ధామ జీవాత్మా, తృతీయం చ మోక్షః.] **సిషాసన్** దాతుమిచ్ఛన్. [షణుదానే, సని శత్రన్తః.] **విరాజమ్** విశేషేణ దీప్తిమన్తమ్ జనం **అనురాజతి** అనురఞ్జయతి. [రాజృదీప్తౌ, అత్ర రఞ్జన కర్మా.] ॥ ౨ ॥

అత్ర ఋషి ఇత్యస్యావృత్తౌ లాటానుప్రాసః 'రాజ' ఇత్యస్యావృత్తౌ చ యమకమ్ ॥ ౨ ॥

భావార్థః-యః పరమేశ్వరః జనానృషిపదం ప్రాపయ్య మోక్షం ప్రయచ్ఛతి తముపాస్య సర్వే సౌభాగ్యవన్తో జాయన్తామ్ ॥ ౨ ॥

౧౧౭౬. ఈ మంత్రములో పరమాత్మయొక్క గుణకర్మల వర్ణన కలదు.

పదార్థము :-(యః) ఎవరు (ఋషిమనాః) ఋషి స్వభావముగలవారో (ఋషికృత్) ఉపాసకులను ఋషులనుగ నొనర్చువారో (స్వర్షాః) ఆనంద ప్రదాతలో (సహస్రనీథః) వేలకొలది నీతులు గలవారో (కవీనామ్) క్రాంతదర్శులకు (పదవీః) ఉన్నతపదవిని ప్రాప్తింపజేయువారో, వారు (మహిషః) మహా (స్తుప్) అందరకు ఆధారస్తంభమువంటి (సోమః) జగదీశ్వరుడు (తృతీయం ధామ) ముక్తిపదవిని (సిషాసన్) ఈయదలచుచు (విరాజమ్) విశేషతేజముతో గూడ మనుష్యులను (అనురాజతి) అనురంజితము, అనగా ఆనందపరచుచుందరు.॥౨॥

దీనియందు ఋషియొక్క ఆవృత్తివల్ల లాటానుప్రాస మరియు రాజు ఆవృత్తిచే యమక అలంకారము లున్నవి.॥౨॥

భావార్థము :- పరమాత్మ మనుష్యులకు ఋషిపదవిని ప్రాప్తింపజేసి మోక్షము నిచ్చును. ఆయన నుపాసించి ఎల్లరును సౌభాగ్యవంతులు కావలెను.॥౨॥

1176. A great devotee of peaceful nature whose mind is in the study of the Vedas and in the meditation upon God, Who makes himself a seer, winner of true

haapiness, a leader of thousands of persons, a prince of sages, desirous of attaining emancipation which is above worldly pleasure and pain, praising God becomes a resplendent singer. II2II

౧౧౭౭. ఋషిః-ప్రతర్దనో దైవోదాసిః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

అత పునః పరమాత్మానం వర్ణయతి.

౩ ౨ ౩ ౨ ౨౩ ౧ ౩ ౧ ౨
౧౧౭౭. చమూషచ్ఛ్యేనః శకునో విభృత్వా

౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
గోవిన్దుర్ద్రప్స ఆయుధాని బిభ్రత్ ।

౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧
అపామూర్మిం సచమానః సముద్రం

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
తురీయం ధామ మహిషో వివక్తి ॥ ౩ ॥

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
ప. వి:– చమూషత్ । చమూ–సత్ । శ్యేనః । శకునః । విభృత్వా । వి–భృత్వా । గోవిన్దుః ।
౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౨
గో–విన్దుః । ద్రప్సః । ఆయుధాని । బిభ్రత్ । అపామ్ । ఊర్మిమ్ । సచమానః । సముద్రమ్ ।
౩ ౨ ౩ ౧ ౨ ౧౨ర ౩ ౨ ౩
సమ్–ఉద్రమ్ । తురీయమ్ । ధామ । మహిషః । వివక్తి ॥ ౩ ॥

పదార్థః-చమూషత్ చమ్వోః ద్యావాపృథివ్యోః సీదతి ఉపదిష్టోఽస్తి యః సః, **శ్యేనః** శంసనీయకర్మా. [శ్యేనః శంసనీయం గచ్ఛతి. నిరు. ౪ ।౨౩.] **శకునః** శక్తిశాలీ. [శక్నోతీతి శకునః. శక్లృ శక్తౌ ధాతోః శకేరునోన్తోన్త్యునయః' ఉ. ౩ ।౪౯ ఇత్యనేన ఉన్ ప్రత్యయః. **విభృత్వా** విశేషేణ భరణపోషణకర్తా. [అన్యేభ్యోఽపి దృశ్యన్తే. అ. ౩ ।౨ ।౭౫. ఇత్యనేన డుభృఞ్ ధారణపోషణయోః ఇత్యస్మాత్ క్వనిప్ ప్రత్యయః.] **గోవిన్దుః** గవాం ధేనూనాం భూమీనాం చ లమ్భకః. [విన్దుః ఇత్యత్ర ''విద్లృ లాభే ధాతోర్బాహులకాదౌణాదికః'' ఉః ప్రత్యయః.] **ద్రప్సః** ఆనన్దరసయుక్తః. [రసో వై సః. తై. ఉ. ౨ ।౭ ఇత్యుక్తేః. ద్రప్సః ఇతి జలబిన్దువాచకః, యథా నిరు. ౫ ।౧౪ ఇత్యత్ర.] **ఆయుధాని బిభ్రత్** శస్త్రాస్త్రాణి ధారయన్ సేనాపతిరివ దణ్డశక్తియుక్తః, **అపామ్ ఊర్మిమ్** ఉదకానామ్

అచ్ఛాదకమ్. [ఊర్మిః ఊర్ణోతేః. నిరు. ౫ ।౨౩.] **సముద్రమ్** అర్ణవమ్ అన్తరిక్షం వా **సచమానః** శ్రయమాణః. [షచ సేచనే సేవనే చ, భ్వాదిః.] **మహిషః** మహాన్ స సోమః జగత్పతిః పరమేశ్వరః **తురీయం ధామ** పురుషార్థచతుష్టయేషు చతుర్థం మోక్షమిత్యర్థః **వివక్తి** ఉపదిశతి. [వచ పరిభాషణే, అదాదేర్లటి 'జుహోత్యాదిభ్యః శ్లుః. బహులం ఛన్దసి' అ. ౨ ।౪ ।౭౬ ఇత్యనేన శపః శ్లుః. కుత్వం ఛాన్దసమ్.] ॥ ౩ ॥

నను పూర్వస్మిన్ మన్త్రే మోక్షః 'తృతీయం ధామ' ఇత్యుక్తమ్, అత్ర చ 'తురీయం ధామ' ఇతి, తత్ కథం సంగచ్ఛతే, ఇతి చేత్ బ్రూమహే - ప్రకృతిలోకః, జీవాత్మలోకః, మోక్షలోకః ఇతి తృతీయం ధామ. ధర్మః, అర్థః, కామః, మోక్షః ఇతి చతుర్థం ధామ ॥ ౩ ॥

భావార్థః- సర్వాన్తర్యామిణం సర్వశక్తిమన్తం సజ్జనానామున్నాయకం దుష్టానాం దణ్డకం జగదీశ్వరమనుభూయ సర్వదుఃఖేభ్యో ముక్తిః ప్రాప్తవ్యా ॥ ౩ ॥

౧౧౭౭. ఈ మంత్రములో మరల పరమాత్మ వర్ణనయే గలదు.

పదార్థము :- (చమూషత్) ద్యావాపృథివీలోకములందు స్థిరమైయున్న (శ్యేనః) ప్రశంసనీయ కర్మలుగల (శకునః) శక్తిశాలి (విభృత్వా) విశేషరూపములో భరణ పోషణముల నొనర్చునట్టి (గోవిన్దుః) గోవులను మరియు భూములను ప్రాప్తింపజేయునట్టి (ద్రప్సః) ఆనందరసముచే పరిపూర్ణుడైయున్న (ఆయుధాని బిభ్రత్) శస్త్రాస్త్రములను ధరించియున్న సేనాపతివలె దండించునట్టి శక్తితోగూడియున్న (అపామ్ ఊర్మిమ్) జలములను ధరించియున్న (సముద్రమ్) సముద్రము, లేక అంతరిక్షమునకు (సచమానః) ఆశ్రయస్థానము నేర్పరచుచు, అనగా వానియందు విద్యమానమైయుండి (మహిషః) మహనీయుడగు సోమనామక జగత్పతియగు పరమేశ్వరుడు (తురీయం ధామ) పురుషార్థచతుష్టయములందు నాల్గవదగు మోక్షమును గురించి (వివక్తి) ఉపదేశమొనర్చును.

పూర్వమంత్రములో మోక్షమునకు మూడవధామమని, ఈ మంత్రములో నాల్గవ ధామమని చెప్పబడినది. ఇది ఎట్లు సంగతమగునను శంకయుత్పన్నముకాగలదు. దీని సమాధానమేమన ప్రకృతిలోకము, జీవాత్మలోకము, మోక్షలోకము లను వర్గీకరణము ననుసరించి మోక్షము తృతీయధామమగును. ఇక ధర్మము, అర్థము, కామము మోక్షము లను ఈ వర్గీకరణములో చతుర్థధామ మనబడినది. కావున ఈ రెండును యుక్తమేయని ఎంచవలెను. ॥౩॥

భావార్థము :- సర్వాంతర్యామి, సర్వశక్తిశాలి, సజ్జనుల నున్నతి నొందించునట్టి, దుష్టులను దండించునట్టి జగదీశ్వరుని అనుభూతిని పొంది ఎల్లరును దుఃఖములనుండి విముక్తులు కావలెను. ॥౩॥

1177. The great soul which is seated in God, praiseworthy, mighty, roaming in the Lord, acquiring knowledge, full of devotional attitude, wielding weapons like peace, self control etc. meditating upon the Director of the world, attains emancipation which is absolute bliss. II3II

౧౧౭౮. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః- గాయత్రీ । స్వరః- షడ్జః.

అథ బ్రహ్మానన్దరసాన్ వర్ణయతి.

౩౧ ౨ర ౩౨ ౩౧ ౨ర౩ ౧౨
౧౧౭౮. ఏతే సోమా అభి ప్రియమిన్ద్రస్య కామమక్షరన్ ।

౧౨ ౩క౨ర
వర్ధన్తో అస్య వీ ర్యమ్ ॥ ౧ ॥

౩౨ ౧౨ర ౩౨ ౩౨ ౧౨ర ౧౨ర ౩ ౧౨ర ౩
ప. వి:- ఏతే । సోమాః । అభి । ప్రియమ్ । ఇన్ద్రస్య । కామమ్ । అక్షరన్ । వర్ధన్తః । అస్య ।

క౨
వీర్యమ్ ॥ ౧ ॥

పదార్థః- **ఏతే** ఇమే **సోమాః** బ్రహ్మానన్దరసాః **అస్య** ఏతస్య **ఇన్ద్రస్య** జీవాత్మనః **వీర్యమ్** బలమ్ **వర్ధన్తః** వర్ధయన్తః **ప్రియమ్** ప్రీతికరమ్ **కామమ్** అభ్యుదయనిఃశ్రేయసప్రాప్తిరూపమ్ అభిలాషమ్ **అభి అక్షరన్** ప్రపూరయన్తి ॥ ౧॥

భావార్థః- పరబ్రహ్మోపాసనయా బ్రహ్మానన్దం ప్రాప్య జనా ఆభ్యుదయికీం నైఃశ్రేయసీం చ సిద్ధిం ప్రాప్నువన్తి ॥ ౧ ॥

౧౧౭౮. ఈ మంత్రములో రసముల వర్ణన కలదు.

పదార్థము :- (ఏతే) ఈ (సోమాః) బ్రహ్మానందరసము (అస్య) ఈ (ఇన్ద్రస్య) జీవాత్మయొక్క (వీర్యమ్) బలమును (వర్ధన్తః) వృద్ధిపరచుచు (ప్రియమ్) ప్రియమైన (కామమ్) అభ్యుదయము మరియు నిఃశ్రేయస్సు అనగా ముక్తివిజ్ఞానప్రాప్తివంటి మనోరథములను (అభి అక్షరన్) పూర్తిజేయును. ॥౧॥

భావార్థము :- ఉపాసనచే మనుష్యులు బ్రహ్మానందమును పొంది అభ్యుదయము మరియు నిఃశ్రేయస్సును సాధించుకొనుట యోగ్యముగనుండును. ॥౧॥

1178. Obeying God's desires or commands (as expressed in the Vedas) these devotees of peaceful nature go forth everywhere, multiplying Him might (so to speak). They sing the glory of God and thus make people devoted to Him. II1II

౧౧౭౯. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పునరపి బ్రహ్మానన్దవిషయ ఉచ్యతే.

౧౧౭౯. పునానాసశ్చమూషదో గచ్ఛన్తో వాయుమశ్వినా।
తే నో ధత్త సువీర్యమ్ ॥ ౨ ॥

ప. వి: –పునానాసః । చమూషదః । చమూ–సదః । గచ్ఛన్తః । వాయుమ్ । అశ్వినా। తే । నః । ధత్త । సువీర్యమ్ । సు–వీర్యమ్ ॥ ౨ ॥

పదార్థః- **పునానాసః** పవిత్రతాం ప్రయచ్ఛన్తః, **చమూషదః** చమ్వోః ఆత్మబుద్ధిరూపయోః పాత్రయోః స్థితాః, కించ **వాయుమ్** గతిశీలం మనః **అశ్వినా** అశ్వినౌ ప్రాణాపానౌ చ **గచ్ఛన్తః** ప్రాప్నువన్తః **తే** తే యూయం సోమాః బ్రహ్మానన్దరసాః **నః** అస్మభ్యమ్ **సువీర్యమ్** శ్రేష్ఠవీర్యయుక్తం దివ్యం ధనమ్ **ధత్త** ప్రయచ్ఛత ॥ ౨ ॥

భావార్థః- బ్రహ్మానన్దే ప్రాప్తే సత్యాత్మమనోబుద్ధీనాం పవిత్రతా ప్రాణాపానయోః కార్యక్షమతాఽఽధ్యాత్మికం ధనం చ స్వయమేవోపాసకం ప్రతి ప్రద్రవన్తి ॥ ౨ ॥

౧౧౭౯. ఈ మంత్రమునందు మరల బ్రహ్మానంద విషయమే కలదు.

పదార్థము :-(పునానాసః) పవిత్రతనిచ్చుచు (చమూషదః) ఆత్మ మరియు బుద్ధిరూప కలశములలో చేరుచు మరియు (వాయుమ్) గతిశీలమగు మనస్సులో (అశ్వినా) ప్రాణ, అపానములలో (గచ్ఛన్తః) చేరుచుండు (తే) అట్టి నీవు సోమ, అనగా బ్రహ్మానందరసమును (నః) మాకు (సువీర్యమ్) శ్రేష్ఠ వీర్యవంతమగు దివ్యధనమును (ధత్త) మాకు ప్రదానమొనర్చుము.॥౨॥

భావార్థము :- బ్రహ్మానందము ప్రాప్తించిన పిదప మనస్సు మరియు బుద్ధియొక్క పవిత్రత, ప్రాణాపానముల కార్యముల క్షమత మరియు ఆధ్యాత్మిక ధనము మున్నగునవి స్వయముగనే ఉపాసకులవద్దికి పరుగెత్తుకొని వచ్చును.॥౨॥

1179. May those devotees, teachers and preachers who are established in God, give us great heroic strength, purifying us and thus enabling us to attain the Almighty God like them. II2II

౧౧౮౦. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జం.

అథ సోమః పరమాత్మా సమ్బోధ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
౧౧౮౦. ఇన్ద్రస్య సోమ రాధసే పునానో హార్ది చోదయ ।
౩౨౩ ౧ ౨౩ ౧౨
దేవానాం యోనిమాసదమ్ ॥ 3 ॥

౧౨ర ౩ ౧౨ర ౩ ౨ ౧౨ర ౩ ౧౨ ౧ ౨ర
ప. వి:– ఇన్ద్రస్య । సోమ । రాధసే । పునానః । హార్ది । చోదయ । దేవానామ్ । యోనిమ్ ।
౩౧౨ ౩ ౧౨ర
ఆసదమ్ । ఆ–సదమ్ ॥ 3 ॥

పదార్థః-హే **సోమ** రసాగార పరమాత్మన్! **ఇన్ద్రస్య** జీవాత్మనః **రాధసే** ఐశ్వర్యప్రాప్తయే సిద్ధి ప్రాప్తయే వా **పునానః** పవిత్రతాం ప్రయచ్ఛన్ త్వం **దేవానామ్** దివ్యానాం ముక్తజనానాం **యోనిమ్** గృహం, మోక్షలోకమిత్యర్థః **ఆసదమ్** ఆసాదయితుమ్ [అత్ర ఆఙ్ పూర్వాద్ నిజ్జర్భాత్ షద్ల్ప ధాతోః తుమర్థే బాహులకాచ్ఛాన్దసో ణముల్ ప్రత్యయః.] **హార్ది** సర్వాన్‌ప్రతి సౌహార్దమ్. [అత్ర ద్వితీయైకవచనస్య లుక్.] **చోదయ** అస్మాసు ప్రేరయ ॥ 3 ॥

భావార్థః-లోకవిద్వేషిణో జనా మోక్షం ప్రాప్తుం న క్షమన్తే ॥ 3 ॥

౧౧౮౦. ఈ మంత్రములో సోమ పరమాత్మను సంబోధించబడినది.

పదార్థము :-(సోమ) రసాగారమువగు ఓ పరమేశ్వరా! (ఇన్ద్రస్య) జీవాత్మయొక్క (రాధసే) ఐశ్వర్యప్రాప్తి మరియు సిద్ధుల ప్రాప్తికొరకు (పునానః) పవిత్రత నిచ్చుచు నీవు (దేవానామ్ యోనిమ్)

దివ్యముక్తిపరుల గృహములు, అనగా మోక్షలోకములను (ఆసదమ్) ప్రాప్తింపజేయుటకు (వార్ధి) అన్నిటియెడ సౌహృదయత్వమును (హృదయ) మాయందు ప్రేరేపింపుము.॥3॥

భావార్థము :-సామాన్యులను ద్వేషించువారు మోక్షమును పొందుటకు సమర్థులు కాజాలరు.॥3॥

1180. O pure soul of peaceful nature! for pleasing God, purifying me in such a manner that I may attain God Who is desired by all enlightened truthful persons. ॥3॥

౧౧౮౧. ఋషి:- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ జీవాత్మవిషయ ఉచ్యతే.

౧౧౮౧. 3 ౧౨ 3 ౨3 ౧౨ 3 ౧ ౨ 3౨ 3౧ ౨
మృజన్తి త్వా దశ క్షిపో హిన్వన్తి సప్త ధీతయః ।
౨3 ౧ ౨
అను విప్రా అమాదిషుః ॥ ౪ ॥

3 ౧౨ 3 ౧౨ర ౧౨ర 3 ౧ ౨ 3౨ 3౧ ౨ ౧౨ర ౧౨ర
ప. వి:-మృజన్తి । త్వా । దశ । క్షిపః । హిన్వన్తి । సప్త । ధీతయః । అను । విప్రాః । వి -
3
ప్రాః । అమాదిషుః ॥౪॥

పదార్థః-హే సోమ కర్మానుసారం మానవదేహ ప్రేరిత జీవాత్మన్! **దశ క్షిపః** దశసంఖ్యకాః ప్రాణాః **త్వా** త్వామ్ **మృజన్తి** అలం కుర్వన్తి [క్షిప్యన్తే స్వస్వస్థానేషు యాః తాః క్షిపః.] కిఞ్చ **సప్త ధీతయః** సప్తసంఖ్యకాని మనోబుద్ధిసహితాని పఞ్చ జ్ఞానేన్ద్రియాణి, త్వామ్ **హిన్వన్తి** ప్రీణయన్తి [హివి ప్రీణనార్థః, భ్వాదిః.] **విప్రాః** మేధావినో విద్వజ్జనాః త్వామ్ **అను అమాదిషుః** అనుహర్షయన్తి. [అత్ర లడర్థే లుఙ్.] ॥ ౪ ॥

భావార్థః- జీవాత్మా పరమేశ్వరేణ సర్వైః పరమోత్కృష్టైః సాధనైః సహ శరీరం ప్రవేశితోఽస్తి, అతస్తత్ర నివసతా తేన చరమోన్నతిః సాధనీయా ॥ ౪ ॥

౧౧౮౧. ఈ మంత్రములో జీవాత్మ విషయము కలదు.

పదార్థము :-కర్మానుసారము మానవశరీరమునకు పంపబడిన ఓ సోమ జీవాత్మా! (దశ క్షిపః) పదిప్రాణములు (త్వా) నిన్ను (మృజన్తి) అలంకృతమొనర్చును (సప్త ధీతయః) మనస్సు, బుద్ధి

మరియు ఐదు జ్ఞానేంద్రియములు అను ఈ ఏడు జ్ఞానసాధనములు నిన్ను (హిన్వన్తి) తృప్తిపరచును. (విప్రాః) మేధావులగు విద్వాంసులు నిన్ను (అను అమాదిషుః) వెనువెంట ఉల్లాసపరచుచుందురు. ॥४॥

భావార్థము :-పరమేశ్వరుడు జీవాత్మను సకల ఉత్కృష్ట సాధనములతోపాటు శరీరములో ప్రవేశపరచినాడు. కావున అచ్చట నివసించుచు అది దానిని పూర్ణముగ ఉన్నతిపరచవలసియుండును. ॥४॥

1181. O devotee! Ten characteristics of Dharma or 5 yamas and 5 Niyamas which throw away all impurity and evil, purify thee. Seven Senses of perception including mind and intellect lead thee forward and delight thee. II4II

౧౧౮౨. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ జగదీశ్వరః సమ్బోధ్యతే.

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩క ౨ర
౧౧౮౨. దేవేభ్యస్త్వా మదాయ కం సృజానమతి మేష్యః ।
౧ ౨ర
సం గోభిర్వాసయామసి ॥ ౫ ॥

౧ ౨ ౩ ౧౨ర ౩ ౨ ౧౨ర ౩క ౨ ౧ ౨ర
ప. విః - దేవేభ్యః । త్వా । మదాయ । కమ్ । సృజానమ్ । అతి । మేష్యః । సమ్ । గోభిః ।
౩
వాసయామసి ॥౫॥

పదార్థః-హే సోమ జగత్స్రష్టః పరమేశ్వర! **మేష్యః** మేషీః సేక్త్రీః ఆనన్దధారాః. [మిషు సేచనే, భ్వాదిః.] అత్ర వా ఛన్దసి సర్వే విధయో భవన్తీతి పూర్వసవర్ణదీర్ఘవికల్పనాద్ యణి రూపమ్.] **అతి** సృజనామ్ విసృజన్తమ్, **కమ్** సుఖస్వరూపమ్ **త్వా** త్వామ్ **దేవేభ్యః** ఆత్మమనోబుద్ధ్యాదిభ్యః. [షష్ఠ్యర్థే చతుర్థీ.] **మదాయ** హర్షాయ వయమ్ **గోభిః** స్తుతివాగ్భిః **సం వాసయామసి** సఞ్ఛాదయామః. [వస ఆచ్ఛాదనే, ణిజన్తః, ఇదన్తో మసి.] ॥ ౫ ॥

భావార్థః-జగత్పతిఃపరమేశ్వర ఉపాసకానానన్దధారాభిః సిఞ్చంస్తేషామాత్మమనో బుద్ధ్యాదీని చ తర్పయంస్తానుపకరోతి ॥ ౫ ॥

౧౧౮౨. ఇపుడు జగదీశ్వరుడు సంబోధింపబడుచున్నాడు.

పదార్థము :- ఓ సోమ, జగత్స్రష్టవగు పరమేశ్వరా! (మేష్యః) సేచనమొనర్చునట్టి ఆనందధారలు (అతి సృజానమ్) వదలివేయుచు (కమ్) సుఖస్వరూపుడవగు (త్వా) నిన్ను (దేవేభ్యః) ఆత్మ, మనస్సు, బుద్ధి మున్నగువాని (మదాయ) హర్షముకొరకు మేము (గోభిః) స్తుతివాణులచే (సంవాసయామసి) కప్పుకొందుము.।౫॥

భావార్థము :- జగన్నాయకుడగు పరమేశ్వరుడు ఉపాసకులను ఆనందధారలచే తడుపుచు మరియు మన ఆత్మ, మనస్సు, బుద్ధి మున్నగువానిని తృప్తిపరచుచు వానికి ఉపకారమొనర్చుచుండును.।౫॥

1182. O Soul! Thou art to be guarded well. Therefore we cover thee with noble words of advice to protect thee from the onslaughts of senses and thereby to attain true happiness. as thou createst rapturous joy when thou becomest pure. II5II

౧౧౮౩. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ జీవాత్మవిషయ ఉచ్యతే.

౩ ౨ ౩౨౩౧ ౨ర ౩౧ ౨ర
౧౧౮౩. పునానః కలశేష్వా వస్త్రాణ్యరుషో హరిః ।
౨౩ ౧౨
పరి గవ్యాన్యవ్యత ॥ ౬ ॥

౨ ౩౧౨ ౧౨ర ౩ ౨ ౧౨ర ౧౨ర ౧౨ర ౩
ప. వి:– పునానః । కలశేషు । ఆ । వస్త్రాణి । అరుషః । హరిః । పరి । గవ్యాని । అవ్యత ॥ ౬॥

పదార్థః- అరుషః ఆరోచమానః **హరిః** జీవాత్మా [హియతే దేహాద్ దేహాన్తరమితి హరిః] **కలశేషు** దేహరూపేషు **ఆ** ఆగమ్య **పునానః** మన ఆదీని పవిత్రాణి కుర్వన్ **గవ్యాని** గౌః సూర్యః తద్వదుజ్జ్వలాని **వస్త్రాణి** గుణకర్మస్వభావరూపాణి వాసాంసి **పరి అవ్యత** పర్యాచ్ఛాదయతి ॥ ౬ ॥

భావార్థః- తథైవ దేహధారిణో జన్మ సఫలం యదా స వ్యవహారే సముజ్జ్వలాన్ గుణకర్మస్వభావాన్ ప్రకటీకరోతి ॥ ౬ ॥

౧౧౮౩. ఈ మంత్రములో జీవాత్మ విషయము వర్ణించబడినది.

పదార్థము :-(అరుషః) తేజస్వియగు (హరిః) జీవాత్మ (కలశేషు) శరీరరూప కలశములలోనికి (ఆ) వచ్చి (పునానః) మనస్సు మున్నగువానిని పవిత్రపరచుచు (గవ్యాని) సూర్యునివలె ఉజ్వల (వస్త్రాణి) గుణకర్మ స్వభావరూప వస్త్రములను (పరి అవ్యత) ధరించును.।౬॥

భావార్థము :-దేహధారియగు జీవాత్మ వ్యవహారములందు అత్యంత ఉజ్వలమగు గుణకర్మ స్వభావములను ప్రకాశపరచినప్పుడు మాత్రమే దాని జన్మ సఫలవంతమగును.।౬॥

1183. (1) Being manifested in the hearts that are like jars sin - destroyer God When pleased, puts on clothes in the form of the Vedic speech and purifies His devotees.

(2) Purified in the recess of the heart, the beautiful soul, our saviour from miseries, puts on the clothes of the knowledge of the Vedas. II6II

౧౧౮౪. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమాత్మా సమ్బోధ్యతే.

3 2 3 1 2 3 2ఉ 3 23 1 2
౧౧౮౪. మఘోన ఆ పవస్వ నో జహి విశ్వా అప ద్విషః।

23 12 3 1 2
ఇన్దో సఖాయమా విశ ॥ ౭ ॥

1 2 3 2 12ర 12ర 12ర 12ర 12ర
ప. వి: –మఘోనః । ఆ । పవస్వ । నః । జహి । విశ్వాః । అప । ద్విషః । ఇన్దో । సఖాయమ్ ।
3 2 3
స–ఖాయమ్ । ఆ విశ ॥ ౭ ॥

పదార్థః-హే **ఇన్దో** తేజస్విన్ ఆనన్దరసేనక్లేదక పరమాత్మన్! త్వమ్ **మఘోనః** దానవతః. [మఘం మంహతేర్దానకర్మణః. నిరు. ౧ । ౭.] **నః** అస్మాన్ **ఆ పవస్వ** ఆయాహి, **విశ్వాః** సర్వాః **ద్విషః** ద్వేషవృత్తీః **అపజహి** వినాశయ. **సఖాయమ్** స్వమిత్రభూతం జీవాత్మానమ్ **ఆవిశ** ప్రవిశ ॥ ౭ ॥

భావార్థః-తదైవ పరమేశ్వరస్య పూజా సఫలా యదోపాసకః సర్వాన్ ద్వేషభావానపనీయ విశ్వైర్మిత్రవద్ వ్యవహరేత్ ॥ ౭ ॥

౧౧౮౪. ఈ మంత్రములో పరమాత్మను సంబోధించబడినది.

పదార్థము :-(ఇన్ద్రో) తేజస్వి, లేక ఆనందరసముచే తడుపునట్టి ఓ పరమేశ్వరా! నీవు (మఘోనః) దాతలమగు (నః) మా వద్దకి (ఆ పవస్వ) రమ్ము (విశ్వాః) సమస్త (ద్విషః) ద్వేషవృత్తులను (అప జహి) తన్ని తరిమివేయుము (సఖాయమ్) నీ మిత్రుడగు జీవాత్మలో (ఆవిశ) స్థిరపడుము.॥౭॥

భావార్థము :- ఉపాసకులెపుడు సమస్త ద్వేషభావములను తను నుండి తొలగించివేసి అందరితో మిత్రునివలె వ్యవహరించునప్పుడు మాత్రమే పరమేశ్వరుని పూజ సఫలమగును.॥౭॥

1184. O Resplendent God! Flow onward to us who by Thy Grace, possess the wealth of knowledge. Drive away and destory all our internal enemies in the form of lust, anger, jealousy etc. Enter into our hearts who are Thy friends. II7II

౧౧౮౫. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమాత్మానం ప్రార్థయతే.

౧౧౮౫. నృచక్షసం త్వా వయమిన్ద్రపీతం స్వర్విదమ్ ।
భక్షీమహి ప్రజామిషమ్ ॥౮॥

ప. వి:- నృచక్షసమ్ । నృ-చక్షసమ్ । త్వా । వయమ్ । ఇన్ద్రపీతమ్ । ఇన్ద్ర-పీతమ్ । స్వర్విదమ్ । స్వః-విదమ్ । భక్షీమహి । ప్రజామ్ । ప్ర-జామ్ । ఇషమ్ ॥౮॥

పదార్థః-హే సోమ జగత్స్రష్టః రసాగార పరమాత్మన్! **నృచక్షసమ్** నృణాం ద్రష్టారమ్, **ఇన్ద్రపీతమ్** ఇన్ద్రైః త్వదుపాసకైః జీవాత్మభిః ఆస్వాదితమ్, **స్వర్విదమ్** దివ్యప్రకాశస్య మోక్షసుఖస్య వా లమ్భకమ్ **త్వా** త్వామ్ **వయమ్** తవోపాసకాః ఆప్యాయామః ఇతి శేషః. వయం త్వత్ **ప్రజామ్** సద్గుణసన్తతిమ్ **ఇషమ్** ఆనన్దరసధారాం చ. [ఇషా అద్భిః ఇతి నిరుక్తమ్ ౧౦ । ౨౬.] **భక్షీమహి** ప్రాప్నుయామ. [భజ సేవాయామ్, భ్వాదిః, లిఙిచ్ఛాన్దసః శపో లుక్]॥౮॥

భావార్థః- పరమేశ్వరం ధ్యాయం ధ్యాయముపాసకో దివ్యానన్దరసం మోక్షం చ ప్రాప్తుం క్షమతే ॥ ౮ ॥

౧౧౮౫. ఈ మంత్రములో పరమాత్మతో ప్రార్థించబడినది.

పదార్థము :- ఓ సోమ, అనగా జగత్తును సృష్టించునట్టి రసనిధివగు పరమేశ్వరా! (నృచక్షసమ్) మనుష్యుల ద్రష్టవు (ఇన్ద్రపీతమ్) ఉపాసకులగు జీవాత్మలచే తన్మయత్వమునొంది త్రాగబడిన (స్వర్విదమ్) దివ్యప్రకాశము, లేక మోక్షసుఖమును ప్రాప్తింపజేయునట్టి (త్వా) నిన్ను (వయమ్) ఉపాసకులమగు మేము పిలుచుచున్నాము. మేము నీనుండి (ప్రజామ్) సద్గుణరూప సంతానము ను మరియు (ఇషమ్) అభీష్ట ఆనందరసముయొక్క ధారలను (భక్షీమహి) పొందుదుముగాక! ॥౮॥

భావార్థము :-పరమేశ్వరుని నిరంతరము ధ్యానమొనర్చుచు ఉపాసకులు దివ్యమగు ఆనందరసమును మరియు మోక్షమును ప్రాప్తించుకొనుటలో సమర్థులగుదురు. ॥౮॥

1185. O God! May we enjoy Thy bliss Who viewest men perfectly, satisfiest Thy Subjects well and givest true happiness, when realised by the noble souls. II8II

౧౧౮౬. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పునరపి తమేవ విషయమాహ.

3 2 3౧ 2ర 3 ౧ 2 3౧ 2ర
౧౧౮౬. వృష్టిం దివః పరి స్రవ ద్యుమ్నం పృథివ్యా అధి ।
౧ 2 3 ౧ 2
సహో నః సోమ పృత్సు ధాః ॥ ౯ ॥

3 2 3 2 ౧2ర 3 2 3 2 ౧2ర ౧2ర 3
ప. వి:- వృష్టిమ్ । దివః । పరి । స్రవ । ద్యుమ్నమ్ । పృథివ్యాః । అధి । సహః । నః ।
2 3
సోమ । పృత్సు । ధాః ॥ ౯ ॥

పదార్థః-హే **సోమ** సర్వసుఖప్రేరక పరమాత్మన్! త్వమ్ **దివః** దివ్యాత్ ఆనన్దమయకోశాత్ **వృష్టిమ్** ఆనన్దవర్షామ్ **పరిస్రవ** పరిక్షర. **పృథివ్యాః అధి** పృథివ్యామ్. [అధిసప్తమ్యర్థానువాదః.] **ద్యుమ్నమ్** యశః తేజః చ **పరిస్రవ** పరిక్షర **నః** అస్మాకమ్ **పృత్సు** సేనాసు [పదాదిషు మాంసపృత్స్నూనాముపసంఖ్యానమ్. అ. ౬ । ౧ । ౬౩ ఇతి వార్త్తికేన పృతనాశబ్దస్య పృదాదేశః.] **సహః** సాహసం బలం చ **ధాః** ధేహి. ॥ ౯ ॥

భావార్థః- జగదీశ్వరో యథాఽన్తరిక్షాద్ జలధారాం వర్షతి తథా స్వకీయాదానన్దకోశాదానన్దధారా వర్షేత్. యథా స పృథివ్యాం సువర్ణాదిధనం దధాతి తథా రాష్ట్రే కీర్తిం తేజస్వితాం చ దధాతు. యథా స రాష్ట్రస్య సేనాసు సాహసం ప్రేరయతి తథాఽస్మాకం సత్యాహింసాదిదివ్యసేనాసు బలం వేగం చ నిదధ్యాత్ ॥౯॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మన ఆవిర్భావస్య, తద్గుణకర్మణాం, బ్రహ్మానన్ద రసస్య జీవాత్మనశ్చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిరస్తి.

౧౧౮౬. ఈ మంత్రమునందును మరల పై విషయమే వర్ణించబడినది.

పదార్థము :- (సోమ) సకల సుఖములకు ప్రేరకుడవగు ఓ పరమేశ్వరా! (దివః) దివ్య ఆనందకోశమునుండి (వృష్టిమ్) ఆనందవర్షమును (పరిస్రవ) వర్షింపజేయుము (పృథివ్యాః అధి) పృథివిపై (ద్యుమ్నమ్) యశస్సు మరియు తేజమును (పరిస్రవ) ప్రవహింపజేయుము (నః) మా (పృత్సు) సేనలలో (సహః) సాహసము మరియు బలమును (ధాః) ధారణమొనర్చుము.॥౯॥

భావార్థము :- జగదీశ్వరు డెటుల అంతరిక్షమునుండి జలధారలను వర్షింపజేయునో అటులనే మనము మన ఆనందకోశములనుండి ఆనందధారలను వర్షింపజేయవలెను. ఆయన పృథివిపై ఎటుల స్వర్ణము మున్నగు ధనములను స్థాపితమొనర్చునో, అటులనే రాష్ట్రములో కీర్తి మరియు తేజస్సును స్థాపిత మొనర్చవలెను. ఎటుల ఆయన రాష్ట్రమునందలి సేనలలో సాహసమును ప్రేరిత మొనర్చునో అటులనే మనము మన సత్యము, అహింస మున్నగువానివంటి దివ్య సైన్యములందు బలము మరియు వేగమును ధారణమొనర్చజేయవలెను.॥౯॥

ఈ ఖండములో పరమాత్మయొక్క ఆవిర్భావము, ఆయన గుణ, కర్మ, బ్రహ్మానందరసము మరియు జీవాత్మయొక్క వర్ణన యుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధముకలదు.

తొమ్మిదవ అధ్యాయమందలి మొదటి ఖండము సమాప్తమైనది.

1186. (1) O God the Source of Peace! Send down the rain from heaven and make splendour upon the earth. Give us Victory in wars (internal and external).

(2) It also prays for the rain of happiness, peace, and bliss from God. II9II



౧౧౮౭. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా ।

దేవతా-పవమానః సోమః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

తత్రాదౌ పరమాత్మానం వర్ణయతి.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౧౮౭. సోమః పునానో అర్షతి సహస్రధారో అత్యవిః ।
౩ ౧ ౨ర ౩ ౨
వాయోరిన్ద్రస్య నిష్కృతమ్ ॥ ౧ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౩౧ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర
ప. వి:- సోమః । పునానః । అర్షతి । సహస్రధారః । సహస్ర - ధారః । అత్యవిః । అతి -
౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨
అవిః । వాయోః । ఇన్ద్రస్య । నిష్కృతమ్ । నిః - కృతమ్ ॥ ౧ ॥

పదార్థః- పునానః పవిత్రీకుర్వన్ **సహస్రధారః** అనన్తధారః **సోమః** రసనిధిః పరమేశ్వరః **అత్యవిః** అవిం భూమిమ్ ప్రార్థివతత్త్వప్రధానమ్ అన్నమయకోశమితి యావత్ అతిక్రాన్తః సన్. [అవిమ్ అతిక్రాన్తః ఇతి అత్యవిః. 'ప్రాదయో గతాద్యర్థే ద్వితీయయా'. అ. ౨ । ౨ । ౧౮ వా... ఇత్యనేన తత్పురుషసమాసః.] **వాయోః** ప్రాణస్య గతిశీలస్య మనసో వా **ఇన్ద్రస్య** బుద్ధేర్జీవాత్మనశ్చ **నిష్కృతమ్** గృహమ్, ప్రాణలోకం మనోలోకం విజ్ఞానలోకం జీవాత్మలోకం చేత్యర్థః **అర్షతి** గచ్ఛతి ॥ ౧ ॥

భావార్థః- ఉపాసకో యదా స్థూలాద్ దేహాన్మనో నివర్త్య ప్రాణే మనసి బుద్ధౌ జీవాత్మని చ పరమాత్మానం ప్రతిష్ఠాపయతి తదా తద్రసధారామగ్నః సన్ స పరమానన్దమనుభవతి ॥ ౧ ॥

ఈ మొదటి మంత్రములో పరమాత్మ వర్ణన కలదు.

౧౧౮౭. **పదార్థము** :-(పునానః) పవిత్రపరచుచు (సహస్రధారః) అనంత ఆనందధారలుగల (సోమః) రసనిధియగు పరమేశ్వరుడు (అత్యవిః) పృథివిని, అనగా పార్థివ తత్త్వప్రధానమగు అన్నమయకోశమును అతిక్రమించి (వాయోః) ప్రాణము, లేక గతిశీలమగు మనస్సుయొక్క మరియు (ఇన్ద్రస్య) బుద్ధి, లేక జీవాత్మయొక్క (నిష్కృతమ్) గృహములో అనగా ప్రాణమయకోశము, మనోమయకోశము, విజ్ఞానమయకోశము మరియు ఆనందమయకోశములకు (అర్షతి) చేరును.॥౧॥

భావార్థము :- ఉపాసకుడెపుడు స్థూల శరీరమునుండి మనస్సును తొలగించుకొని, ప్రాణము, మనస్సు, బుద్ధి మరియు జీవాత్మయందు పరమాత్మను ప్రతిష్ఠించుకొనునో అపుడు ఆతని ఆనందరసధారలందు మగ్నుడైన సాధకుడు పరమాత్మ అనుభూతిని పొందగలడు.॥౧॥

1187. God Whose streams of bliss are flowing in thousand ways and who is above the cover of Matter is manifested in the heart of the active soul, purifying it. II1II

౧౧౮౮. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః- షడ్జః.

అథ పరమాత్మ స్తుత్యర్థం ప్రేరయతి.

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
౧౧౮౮. పవమానమవస్యవో విప్రమభి ప్ర గాయత ।

౩ ౨ ౩ ౧ ౨
సుష్వాణం దేవవీతయే ॥ ౨ ॥

౧౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩ ౨
ప. విః – పవమానమ్ । అవస్యవః । విప్రమ్ । వి- ప్రమ్ । అభి । ప్ర । గాయత । సుష్వాణమ్ ।
౩౧౨ ౩౨ ౩
దేవవీతయే । దేవ-వీతయే ॥ ౨ ॥

పదార్థః-హే **అవస్యవః** రక్షణేచ్ఛవో జనాః ! యూయమ్ **దేవవీతయే** దివ్యగుణానాం ప్రాప్తయే **పవమానమ్** పవిత్రీకుర్వన్తమ్, **విప్రమ్** విశేషేణ ప్రీణయితారమ్ పూరకం వా. [విపూర్వాత్ ప్రీఞ్ తర్పణే, ప్రా పూరణే ఇతి వా ధాతోర్డప్రత్యయే రూపసిద్ధిః, పదపాఠే 'వి-ప్రమ్' ఇతి దర్శనాత్.] **సుష్వాణమ్** ఆనన్దరసం సుతవన్తమ్ సోమం రసాగారం పరమాత్మానమ్ **అభి** లక్ష్యీకృత్య **ప్ర గాయత** ప్రకర్షేణ గానం కురుత ॥ ౨ ॥

భావార్థః-పరమాత్మనో గుణగానేన ధ్యానేన చోపాసకై రక్షణం పవిత్రతా తృప్తిః పూర్ణతాఽఽనన్దశ్చ ప్రాప్యతే ॥౨॥

౧౧౮౮. ఇపుడు పరమాత్మ స్తుతికొరకు మనుష్యులను ప్రేరేపించబడినది.

పదార్థము :-(అవస్యవః) రక్షణనుకోరునట్టి ఓ మానవులారా! మీరు (దేవవీతయే) దివ్యగుణముల ప్రాప్తికొరకు (పవమానమ్) పవిత్రమొనర్చునట్టి (విప్రమ్) విశేషరూపమున తృప్తినిచ్చునట్టి లేక పూర్ణపరమునట్టి (సుష్వాణమ్) ఆనందరసమును శుభ్రపరచునట్టి పరమాత్మను (అభి) లక్ష్యమున నుంచుకొని (ప్ర గాయత) ఉత్కృష్టగానములచే కీర్తించుడు. ॥౨॥

భావార్థము :- పరమాత్మ గుణములను గానమొనర్చుట మరియు ధ్యానమొనర్చుటవల్ల ఉపాసకులు రక్షణ, పవిత్రత, తృప్తి, పూర్ణత్వము మరియు ఆనందమును పొందుచుండగలరు. ॥౨॥

1188. O men who long for protection! sing forth to God Who purifies all, Who fills all with bliss and Who prompts all wise men for the attainment of divine virtues. II2II

౧౧౮౯. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ బ్రహ్మానన్దరసాన్ వర్ణయతి.

౧౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨
౧౧౮౯. పవన్తే వాజసాతయే సోమాః సహస్రపాజసః ।

౩ ౨ ౩౧౨
గృణానా దేవవీతయే ॥ ౩ ॥

౧౨ర ౧౨ర ౧౨ర ౩ ౧౨ర ౩౧ ౨ ౩౧ ౨
ప. వి:– పవన్తే । వాజసాతయే । వాజ –సాతయే । సోమాః । సహస్రపాజసః । సహస్ర –
౩ ౨ ౩౧౨ ౩౨ ౩
పాజసః । గృణానాః । దేవవీతయే । దేవ – వీతయే ॥ ౩ ॥

పదార్థః- సహస్రపాజసః సహస్రబలాః. [పాజస్ ఇత్యత్రా పా రక్షణే ధాతోర్బలేఽర్థేఽభిధేయే 'పాతేర్బలే జుట్ చ' ఉ. ౪ । ౨౦౪ ఇత్యనేన అసున్ ప్రత్యయః జుడాగమశ్చ.] **సోమాః** పరమానన్దరసాః **గృణానాః** స్తూయమానాః సన్తః. [గృణాతేః స్తుత్యర్థకాత్ కర్మణి కర్తృప్రత్యయః. **వాజసాతయే** బలప్రదానాయ **దేవవీతయే** దివ్యగుణప్రజననాయ చ **పవన్తే** ప్రవహన్తి ॥ ౩ ॥

భావార్థః- పరబ్రహ్మణః సకాశాత్ పరమానన్దం ప్రాప్యోపాసకజనా బ్రహ్మబలయుక్తా దివ్యగుణాశ్చ జాయన్తే ॥౩॥

౧౧౮౯. ఈ మంత్రములో బ్రహ్మానందరసముయొక్క వర్ణన కలదు.

పదార్థము :-(సహస్రపాజసః) వేలాది శక్తులుగల (సోమాః) పరమానందరసము (గృణానాః) స్తుతించబడుచు (వాజసాతయే) బలమునిచ్చుటకు మరియు (దేవవీతయే) దివ్యగుణముల నుత్పన్నపరచుటకొరకు (పవన్తే) ప్రవహించుచున్నది.॥౩॥

భావార్థము :- పరబ్రహ్మవద్దనుండి పరమానందమును ప్రాప్తించుకొని ఉపాసకులు బ్రహ్మ బలయుక్తులై మరియు దివ్య గుణములు గలవారై పోవుదురు.॥౩॥

1189. Devotees of peaceful nature, possessing thousands of powers, praising God for the acquisition of wisdom, atrength and attainment of divine virtues go from place to place and purify all. II3II

౧౧౯౦. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।
ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.
అథ పరమేశ్వరః ప్రార్థ్యతే.

3 2 3 1 2 3 1 2 3 1 2ర
౧౧౯౦. ఉత నో వాజసాతయే పవస్వ బృహతీరిషః ।
3 1 2 3 1 2
ద్యుమదిన్దో సువీర్యమ్ ॥ ౪ ॥

2 3 1 2ర 1 2ర 3 1 2ర 3 2 1 2ర
ప. వి:- ఉత । నః । వాజ సాతయే । వాజ - సాతయే । పవస్వ । బృహతీః । ఇషః ।
3 2 3 1 2 3 1 2ర
ద్యుమత్। ఇన్దో । సువీర్యమ్ । సు-వీర్యమ్ ॥ ౪ ॥

పదార్థః- ఉత ఇదానీమ్ హే **ఇన్దో** రసక్లేదక పరమేశ్వర! త్వమ్ **వాజసాతయే** ఆత్మబలస్య మనోబలస్య చ ప్రదానాయ **నః** అస్మభ్యమ్ **బృహతీః** మహతీః **ఇషః** అభీష్టాః ఆనన్దరసధారాః, **ద్యుమత్** తేజోయుక్తమ్ **సువీర్యం** శ్రేష్ఠసామర్థ్యయుక్తమ్ ధనం చ **పవస్వ** ప్రవాహయ ॥ ౪ ॥

భావార్థః-జగదీశ్వర ఏవాత్మబలస్యానన్దస్య తేజసః శక్తేశ్చ దివ్యం స్రోతో వర్తతే ॥ ౪ ॥

౧౧౯౦. ఈ మంత్రములో పరమాత్మ ప్రార్థించబడుచున్నాడు.

పదార్థము :-(ఉత) ఇపుడు (ఇన్దో) రసముచే తడుపునట్టి ఓ పరమేశ్వరా! నీవు (వాజసాతయే) ఆత్మబలము మరియు మనోబలముల నిచ్చుటకొరకు (నః) మాకొరకు (బృహతీః) గొప్ప (ఇషః) అభీష్టమగు ఆనందరసముయొక్క ధారలను మరియు (ద్యుమత్) తేజోవంతమగు మరియు (సువీర్యమ్) శ్రేష్ఠ వీర్యవంతమగు ఐశ్వర్యమును (పవస్వ) ప్రవహింపజేయుము.॥౪॥

భావార్థము :- ఆత్మబలము, ఆనందము, తేజము మరియు శక్తియొక్క దివ్యస్రోత పరమేశ్వరుడేయని ఎరుగవలెను.॥౪॥

1190. O Resplendent God! Create in us great aspirations for the attainment of knowledge and bring to us splendid manly might. II4II

౧౧౯౧. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।
ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.
అథానన్దరసాన్ వర్ణయతి.

౧౧౯౧. అత్యా హియానా న హేతృభిరసృగ్రం వాజసాతయే ।
వి వారమవ్యమాశవః ॥ ౫ ॥

ప. వి:- అత్యాః । హియానాః । న । హేతృభిః । అసృగ్రమ్ । వాజసాతయే । వాజ - సాతయే । వి । వారమ్ । అవ్యమ్ । ఆశవః ॥౫॥

పదార్థః-వాజసాతయే సఙ్గ్రామాయ. [వాజసాతిః ఇతి సఙ్గ్రామనామ. నిఘం ౨ । ౧౭.] హేతృభిః ప్రేరకైః యోద్ధృభిః **హియానాః** ప్రేర్యమానాః. [హి గతౌ వృద్ధౌ చ, కర్మణి రూపమ్.] **అత్యాః న** అశ్వాః ఇవ. [అత్యః ఇత్యశ్వనామ. నిఘం ౧ । ౧౪] **హేతృభిః** ప్రేరకైః యోగాభ్యాసైః **హియానాః** ప్రేర్యమానాః **ఆశవః** ఆశుగామినః సోమాః పరమానన్దరసాః **వాజసాతయే** బలప్రదానాయ **వారమ్** దోషనివారకమ్ **అవ్యమ్** అవ్యయమ్ అవినశ్వరం జీవాత్మానం ప్రతి **వి అసృగ్రమ్** విసృజ్యన్తే ॥ ౫ ॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః ॥ ౫ ॥

భావార్థః-శీఘ్రగామినో బలవన్తోఽశ్వా యథా సఙ్గ్రామే విజయసాధనతాం యాన్తి తథా యోగాభ్యాస జనితాః పరమానన్దా ఆత్మబలప్రదానే కారణతాం ప్రపద్యన్తే ॥ ౫ ॥

౧౧౯౧. ఇపుడు ఆనందరసముల వర్ణన యొనర్చబడుచున్నది.

పదార్థము :-(వాజసాతయే) సంగ్రామముకొరకు (హేతృభిః) ప్రేరకులగు యోధులచే (హియానాః) ప్రేరేపించబడుచున్న (అత్యాః న) అశ్వములవలె (హేతృభిః) ప్రేరకమగు యోగాభ్యాసముచే (హియానాః) ప్రేరేపించబడుచు (ఆశవః) వేగవంతమగు సోమ, అనగా పరమానందరసము (వాజసాతయే) బలమునిచ్చుటకు (వారమ్) దోషనివారకము (అవ్యమ్) నాశరహితమగు జీవాత్మయెడ (వి అసృగ్రమ్) వదలివేయబడుచున్నది.॥౫॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము గలదు.॥౫॥

భావార్థము :- శీఘ్రగాములు, శక్తివంతములగు అశ్వము లెటుల యుద్ధములో విజయమునకు సాధనములుగ నగునో, అటులనే యోగాభ్యాసముచే ఉత్పన్నమొనర్చుకొనబడిన పరమానందము బలప్రదానమునందు కారణముగ నగును.॥౫॥

1191. As horses are urged by their drivers, so active disciples prompted by their preceptors for the acquirement of knowledge, are sent forth to God Who is to be always accepted as Lord and Who is to be desired. II5II

౧౧౯౨. ఋషిః-అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథానన్దరసాః కిం కుర్వన్తీత్యాహ.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర౩ ౨ ౩ ౧౨
౧౧౯౨. తే నః సహస్రిణం రయిం పవన్తామా సువీర్యమ్ ।

౩ ౨ ౩౨ ౩ ౧౨
స్వానాదేవ స ఇన్దవః ॥ ౬ ॥

౨ ౩ ౧ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౧౨ ౩ ౧౨ర
ప. వి:- తే । నః । సహస్రిణమ్ । రయిమ్ । పవన్తామ్ । ఆ । సువీర్యమ్ । సు-వీర్యమ్ ।
౩ ౨ ౩౧ ౨ ౧౨ర
స్వానాః । దేవాసః । ఇన్దవః ॥ ౬ ॥

పదార్థః-తే పూర్వోక్తాః, **స్వానాః** అభిషూయమాణాః, **దేవాసః** స్వయం దీప్తాః అన్యేషాం ప్రదీపకాశ్చ **ఇన్దవః** రసక్లేదకాః సోమాః పరమానన్దరసాః **నః** అస్మభ్యమ్ **సహస్రిణమ్** సహస్రసఙ్ఖ్యావన్తమ్, **సువీర్యమ్** సువీర్యోపేతమ్ **రయిమ్** అహింసా సత్యభూతదయాన్యాయ దాక్షిణ్యాదికం ధనమ్ **ఆ పవన్తామ్** ఆనయన్తు.।౬॥

భావార్థః-పరమాత్మోపాసనయా ప్రాప్యమాణాః పరమానన్దా అనన్తాం **దివ్యగుణసమ్పత్తిం లమ్భయన్తే.।౬॥**

౧౧౯౨. ఆనందరస మేమిచేయగలదను విషయ మీ మంత్రములో వర్ణించబడినది.

పదార్థము :-(తే) ఆ పూర్వోక్త (స్వానాః) శుద్ధపరచబడుచు (దేవాసః) స్వయముగ తేజస్వియై యుండి ఇతరులను తేజోవంతులనుగ నొనర్చునట్టి (ఇన్దవః) రసముచే తడుపునట్టి సోమును, అనగా పరమానందరసము (నః) మా కొరకు (సహస్రిణమ్) వేలాది సంఖ్యలో (సువీర్యమ్) ఉత్తమ వీర్యవంతమగు (రయిమ్) అహింస, సత్యము, భూతదయ, మాధుర్యత, న్యాయము, ఉదారత్వము మున్నగు ధనములను (ఆ పవన్తామ్) తీసికొని రావలెను.।౬॥

భావార్థము :-పరమాత్మయొక్క ఉపాసనచే లభ్యమైన పరమానందము అనంతదివ్యగుణ సంపదలను ప్రాప్తింపజేయును.।౬॥

1192. May these resplendent truthful learned persons give us wealth of wisdom in thousands of ways and heroic power. II6II

౧౧౯౩. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమానన్దప్రాప్తిం వర్ణయతి.

౩ ౧ ౨౩౧౨౩ ౨౩౨ఉ ౩ ౧౨
౧౧౯౩. వాశ్రా అర్షన్తీన్దవో౩ ఽభివత్సం న మాతరః ।
౩ ౧ ౨ర
దధన్విరే గభస్త్యోః ॥ ౭ ॥

౩ ౨ ౩ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౨
ప. వి:- వాశ్రాః । అర్షన్తి । ఇన్దవః । అభి । వత్సమ్ । న । మాతరః । దధన్విరే ।
౧ ౨ర
గభస్త్యోః ॥౭॥

పదార్థః-వాశ్రాః రమ్భాయమాణాః **మాతరః** ధేనవః **వత్సం న** వత్సం ప్రతి యథా గచ్ఛన్తి తథా **వాశ్రాః** ఉపదేష్టారః [వాశ్యన్తే శబ్దాయన్తే ఉపదిశన్తీతి వాశ్రాః. వాశృ శబ్దే, దివాదిః. 'స్ఫాయితఞ్చి'. ఉ. ౨।౧౩ ఇత్యనేన రక్ ప్రత్యయః.] **ఇన్దవః** క్లేదకాః బ్రహ్మానన్దరసాః **వత్సమ్ అభి** ప్రియమ్ ఉపాసకం ప్రతి **అర్షన్తి** గచ్ఛన్తి, కిఞ్చ **గభస్త్యోః** బాహ్వోః [గభస్తీ ఇతి బాహునామ. నిఘం. ౨।౪.] **దధన్విరే** ధియన్తే. తేషాం ప్రాప్తౌ ఉపాసకః బాహుభ్యాం కర్మపరాయణో జాయతే ఇత్యర్థః ॥ ౭ ॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః ॥ ౭ ॥

భావార్థః- బ్రహ్మానన్దా అపి సత్కర్మాణి వినా న శోభన్తే ॥ ౭ ॥

౧౧౯౩. ఈ మంత్రములో పరమానంద ప్రాప్తిని గురించి వర్ణించబడినది.

పదార్థము :-(వాశ్రాః) అంబాయని అరచుచు (మాతరః) గోవు (వత్సం న) ఎటుల వత్సమువైపునకు వెళ్లునో, అటులనే (వాశ్రాః) ఉపదేశించుచు (ఇన్దవః) రసముచే తడుపునట్టి బ్రహ్మానంద రసము (వత్సమ్ అభి) ప్రియ ఉపాసకులవైపు (అర్షన్తి) వెళ్లును. మరియు (గభస్త్యోః) బాహువులలో (దధన్విరే) ధారణమొనర్చుకొనును. అనగా బ్రహ్మానందరసము ప్రాప్తించిన పిమ్మట ఉపాసకులు భుజములచే కర్మనొనర్చుజేయుటయందు సంలీనమై పోవుదురు. ॥౭॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము గలదు.॥౭॥

భావార్థము :-సత్కర్మలు లేకుండ బ్రహ్మానందముకూడ శోభించజాలదు.॥౭॥

1193. Devotees of moon - like nature preaching right eousness to people, love God as milchkine love their calves. They make themselves mighty by having control upon Prana and Apana and by holding God in their arms so to speak. [Devotees always remember God and rely upon Him]. II7II

౧౧౯౪.ఋషిః-అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।
ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమేశ్వరం ప్రార్థయతే.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧౨
౧౧౯౪. జుష్ట ఇన్ద్రాయ మత్సరః పవమానః కనిక్రదత్ ।
౨౩ ౨ ౩ ౧ ౨
విశ్వా అప ద్విషో జహి ॥ ౮ ॥

౧౨ర ౧౨ర ౩ ౨ ౧౨ర ౧౨ర ౧౨ర ౧౨ర ౧౨ర
ప.విః– జుష్టః । ఇన్ద్రాయ । మత్సరః । పవమానః । కనిక్రదత్ । విశ్వాః । అప । ద్విషః ।
౩
జహి ॥ ౮ ॥

పదార్థః-హే సోమ ప్రేరక పరమాత్మన్! **ఇన్ద్రాయ** జీవాత్మనే **జుష్టః** ప్రియః. [జుషీ ప్రీతిసేవనయోః, తుదాదిః.] **మత్సరః** ఆనన్దజనకః. [మత్సరః సోమో, మన్దతేస్తృప్తికర్మణః ఇతి నిరుక్తమ్ ౨ । ౫.] **పవమానః** పవిత్రతాం ప్రయచ్ఛన్, **కనిక్రదత్** ఉపదిశన్. [దాధర్తిదర్ధర్తి... అ. ౭ । ౪ । ౬౫ ఇత్యనేన క్రన్దేర్యఙ్‌లుగన్తస్య శతరి అభ్యాసస్య చుత్వాభావో నిగాగమశ్చ నిపాత్యతే.] త్వమ్ **విశ్వాః ద్విషః** సర్వాః ద్వేషవృత్తీః ద్వేష్ట్రీః కామక్రోధాదీనాం సేనాః వా **అప జహి** వినాశయ ॥ ౮ ॥

భావార్థః-పరమాత్మోపాసనేనాన్తరాత్మని పవిత్రతాఽఽహ్లాదశ్చ జాయంతే, ద్వేషవృత్తయశ్చ స్వయమేవ నశ్యన్తి ॥ ౮ ॥

౧౧౯౪. ఇపుడు పరమేశ్వరునితో ప్రార్థించబడుచున్నది.

పదార్థము :-సోమ, అనగా ప్రేరకుడవగు ఓ పరమేశ్వరా! (ఇన్ద్రాయ) జీవాత్మకొరకు (జుష్టః) ప్రియమైన (మత్సరః) ఆనందజనకమగు (పవమానః) పవిత్రతనిచ్చునట్టి (కనిక్రదత్) ఉపదేశమొనర్చుచు నీవు (విశ్వాః ద్విషః) సకల ద్వేషవృత్తులను, లేక ద్వేషము నొనర్చునట్టి కామక్రోధములు మున్నగు సైన్యములను (అప జహి) నష్టమొనర్చివేయుము.।౮॥

భావార్థము :-పరమేశ్వరుని ఉపాసనచే అంతరాత్మయందు పవిత్రత మరియు ఆనందము ఉత్పన్నమగును మరియు ద్వేష వృత్తులు స్వయముగనే నష్టమైపోవును.।౮॥

1194. A devotee loved by God, full of rapturous joy and purigying all, preaches righteousness and prays to the Almighty. Drive away all ideas of enmity from me. II8II

౧౧౯౫. ఋషిః- అసితః కాశ్యపో వాదేవలో వా । దేవతా- పవమానః సోమః ।
ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ బ్రహ్మానన్దప్రాప్తేః ఫలం వర్ణయతి.

3 ౨ 3 ౧౨3 ౧౨ 3 ౧ ౨
౧౧౯౫. అపఘ్నన్తో అరాణ్ణః పవమానాః స్వర్దృశః ।
౧ ౨3 ౧౨
యోనావృతస్య సీదత ॥ ౬ ॥

3 ౧ ౨ 3 ౧ ౨ ౧౨ర 3 ౧౨ర 3 ౧ ౨
ప.వి:- అపఘ్నన్తః । అప -ఘ్నన్తః । అరాణ్ణః । అ -రాణ్ణః । పవ మానాః । స్వర్దృశః ।
3 ౧౨ర ౧ ౨ర 3 ౧౨ 3
స్వః- దృశః । యోనౌ । ఋతస్య । సీదత ॥ ౬ ॥

పదార్థః-హే సోమాః పరమానన్దరసాః! **అరాణ్ణః** అదానభావాన్. [న రాన్తి ఇతి అరావాణః తాన్, నఞ్పూర్వాద్ రాతేర్దానకర్మణః 'అతో మనిన్ క్వనిబ్వనిపశ్చ'. అ. 3 । ౨ । ౭౪ ఇతి వనిప్ ప్రత్యయః.] అపఘ్నన్తః వినాశయన్తః, **పవమానాః** పవిత్రతాం ప్రయచ్ఛన్తః, **స్వర్దృశః** అన్తః ప్రకాశస్య దర్శయితారః యూయమ్ **ఋతస్య యోనౌ** సత్యస్య మన్దిరే జీవాత్మని **సీదత** ఉపవిశత ॥ ౬ ॥

భావార్థః-బ్రహ్మానన్దో యదాన్తరాత్మని ప్రతితిష్ఠతి తదా స్వార్థవృత్తయః సర్వా నశ్యన్తి, పరార్థభావనాసముదేఽతి, పవిత్రతాఽన్తః ప్రకాశశ్చ పరిస్ఫురతి ॥ ౬ ॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మవిషయస్య బ్రహ్మానన్దవిషయస్య చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

౧౧౯౫. ఇపుడు బ్రహ్మానందమును పొందిన ఫలమును వర్ణించబడుచున్నది.


పదార్థము :- ఓ బ్రహ్మానందరసమా (అరాణ్ణః) పిసినారి భావములను (అపఘ్నన్తః) నష్టమొనర్చుచు (పవమానాః) పవిత్రత నిచ్చుచు (స్వర్దృశః) అంతః ప్రకాశమును చూపునట్టి నీవు (ఋతస్య యోనౌ) సత్యమునకు మందిరముగు జీవాత్మయందు (సీదత) కూర్చుండుము.।౬॥

భావార్థము :- ఎపుడు బ్రహ్మానందము అంతరాత్మయందు ప్రతిష్ఠితమైపోవునో, అపుడు స్వార్థ వృత్తులు నష్టమైపోవును. పరార్థభావన ఉత్పన్నమగును. మరియు పవిత్రత, అంతఃప్రకాశము నలువైపుల స్ఫురితమగుచుండును.।౬॥

ఈ ఖండములో పరమాత్మ మరియు బ్రహ్మానందవిషయవర్ణన యుండుటవల్ల ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధముగలదని ఎరుగవలెను.

తొమ్మిదవ అధ్యాయమందలి రెండవఖండము సమాప్తమైనది.

1195. O wise men! showing the path of happiness, driving away all miserliness and purifying all, take shelter in God the True. II9II



౧౧౯౬. ఋషిః- అసితః కాశ్యపో దేవలో వా । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః. తత్రాదౌ బ్రహ్మానన్దరసాన్ వర్ణయతి.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨౩ ౧ ౨
౧౧౯౬. సోమా అసృగ్రమిన్దవః సుతా ఋతస్య ధారయా ।
౧ ౨ ౩ ౧ ౨
ఇన్ద్రాయ మధు మత్తమాః ॥ ౧ ॥

౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩ ౧౨ ౧౨ర ౧ ౨ర
ప. వి: - సోమాః । అసృగ్రమ్ । ఇన్దవః । సుతాః । ఋతస్య । ధారయా । ఇన్ద్రాయ ।
౧ ౨ర
మధుమత్తమాః ॥ ౧ ॥

పదార్థః-సుతాః అభిషుతాః, **ఇన్దవః** క్లేదకాః, **మధుమత్తమాః** మధురతమాః **సోమాః** పరమానన్దరసాః **ఋతస్య** సత్యస్య **ధారయా** ప్రవాహసన్తత్యా **ఇన్ద్రాయ** జీవాత్మనే **అసృగ్రమ్** సృజ్యన్తే ॥ ౧ ॥

భావార్థః- బ్రహ్మానన్దే నిమగ్న ఏవ జనస్తన్మాధుర్యమనుభవితుం శక్నోతి ॥ ౧ ॥

౧౧౯౬. ఇపుడు బ్రహ్మానందరసము వర్ణించబడుచున్నది.

పదార్థము :- (సుతాః) ఊరినట్టి (ఇన్దవః) తడుపునట్టి (మధుమత్తమాః) అత్యంత మధురమగు (సోమాః) పరమానందరసము (ఋతస్య) సత్యముయొక్క (ధారయా) ధారలతోగూడ (ఇన్ద్రాయ) జీవాత్మకొరకు (అసృగ్రమ్) వదలివేయబడుచున్నది.॥౧॥

భావార్థము :- బ్రహ్మానందమునందు మునిగిన పిదపనే మనుష్యునకు దాని మాధుర్యమును గురించి బోధపడగలదు.॥౧॥

1196. Devotees of peaceful nature, exceedingly rich in sweetness of temper, trained in the Vedic speech and therefore shining are created or prepared for the attainment of God. [They are so trained by their preceptors as to attain God easily]. II1II

౧౧౯౭. ఋషిః-అసితః కాశ్యపో దేవలో వా । దేవతా-పవమానః సోమః ।

1247. Come unto us, O God, be Thou manifest in our souls. O Beloved, Ever victorious, Unconcealable, Thou art wide as a mountain spread on all sides, Lord of intelligence and Radiance. II1II

౧౨౪౮. ఋషిః-నృమేధః। దేవతా-ఇన్ద్రః। ఛన్దః-ఉష్ణిక్। స్వరః-ఋషభః.

అథ పునరపి పరమాత్మవిషయమాహ.

3౧ ౨ర 3౨ 3౨ 3 ౧౨
౧౨౪౮. అభి హి సత్య సోమపా ఉభే బభూథ రోదసీ ।

౧ ౨ర 3 ౨3 ౧ ౨ర3౨
ఇన్ద్రాసి సున్వతో వృధః పతి ర్దివః ॥ ౨ ॥

3౨ 3 ౧ ౨ 3౧ ౨ ౧౨ర3 ౧౨
ప.వి:- అభి । హి । సత్య । సోమపాః । సోమ-పాః । ఉభే ఇతి । బభూథ । రోద సీ ఇతి ।

౧౨ర ౧౨ర 3 ౨ 3౨ ౧౨ర 3౨
ఇన్ద్ర । అసి । సున్వతః । వృధః । పతిః-దివః ।౨॥

పదార్థః-హే **సత్య** సత్యగుణకర్మస్వభావ, **సోమపాః** శాన్తిరక్షక జగదీశ్వర! త్వమ్ **హి** నిశ్చయేన **ఉభే రోదసీ** ఉభే ద్యావాపృథివ్యౌ **అభి బభూథ** తిరస్కృ తవానసి. ['బభూవిథ ఇతిప్రాప్తే 'బభూథా తతన్థ జగృమ్భవవర్థేతినిగమే. అ. ౭।౨।౬౪, ఇతీట్ప్రతిషేధోనిపాత్యతే.] **హే ఇన్ద్ర** సర్వాన్తర్యామిన్! త్వమ్ **సున్వతః** శాన్తిస్థాపనాయజ్ఞం కుర్వతః **వృధః** వర్ధయితా, **దివః పతిః** తేజస్వినో జనస్య చ రక్షకః **అసి** విద్యసే ॥ ౨ ॥

భావార్థః- జగతి యే శాన్తిస్థాపనాయ యతన్తే తేషామేవ పరమేశ్వరః సఖా భవతి ॥ ౧ ॥

౧౨౪౮. ఈ మంత్రములో మరల పరమాత్మ వర్ణనయే కలదు.

పదార్థము :-(సత్య) సత్య, గుణ, కర్మ, స్వభావములు గల (సోమపాః) శాంతిరక్షకుడవగు ఓ జగదీశ్వరా! నీవు (హి) నిశ్చయముగనే (ఉభే రోదసీ) ద్యావాపృథివిరెండింటిని (అభి బభూథ) తిరస్కరించినావు (ఇన్ద్ర) ఓ సర్వాంతర్యామీ! నీవు (సున్వతః) శాంతిస్థాపనయజ్ఞము నొనర్చువారిని (వృధః) వృద్ధిపరచు మరియు (దివః పతిః) తేజోవంతులగు జనుల రక్షకుడవై (అసి) ఉన్నావు.॥౨॥

భావార్థము :-ప్రపంచమునందు శాంతిస్థాపనకు ప్రయత్నించువారికి పరమేశ్వరుడు మిత్రుడై యుండును.॥౨॥

1248. O true Protector of the devotees of peaceful nature! Thou pervadest both earth and heaven. Thou strengthenest him who offers himself to Thyself. Thou art Lord of heaven and the Lord of joy and Radiance. II2II

౧౨౪౯. ఋషిః-నృమేధః। దేవతా-ఇన్ద్రః। ఛన్దః-ఉష్ణిక్। స్వరః-ఋషభః.

అథ పరమేశ్వరస్య నరేశస్య చ వీరకర్మాణి వర్ణ్యన్తే.

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర
౧౨౪౯. త్వం హి శశ్వతీనామిన్ద్ర ధర్తా పురామసి ।

౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
హన్తా దస్యోర్మనోర్వృధః పతి ర్దివః ॥ ౩ ॥

౨ ౧౨ర ౧౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౨ ౧౨ర
ప.వి:- త్వమ్ । హి । శశ్వతీనామ్ । ఇన్ద్ర । ధర్తా। పురామ్ । అసి । హన్తా । దస్యోః ।
౧ ౨ర ౩ ౨ ౧౨ర ౩ ౨
మనోః । వృధః । పతిః- దివః ॥ ౩ ॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమవీర జగదీశ్వర రాజన్ వా! **త్వం హి** త్వం ఖలు **శశ్వతీనామ్** బహ్వీనామ్. [శశ్వదితి బహునామ. నిఘం .3 ।1.] **పురామ్** శత్రునగరీణామ్ **ధర్తా** భేత్తా, **దస్యోః** హింసకస్య శత్రోః **హన్తా** వినాశయితా, **మనోః** మననశీలస్య శాన్తిప్రియస్య **వృధః** వర్ధయితా, **దివః** తేజస్వినః జనస్య చ **పతిః** రక్షకః **అసి** భవసి ॥ 3 ॥

భావార్థః-యథా జగదీశ్వరో దుష్టానాం భఞ్జకః సజ్జనానాం చ రక్షకో భవతి తథైవ నృపతినాపి భావ్యమ్.॥3॥

1248. ఈ మంత్రములో పరమేశ్వరుడు మరియు రాజుయొక్క వీరకర్మల వర్ణన కలదు.

పదార్థము :-(ఇన్ద్ర) పరమవీరులగు ఓ జగదీశ్వరా లేక రాజా! (త్వం హి) మీరు నిశ్చయముగనే (శశ్వతీనామ్) అనేక (పురామ్) శత్రునగరములను (ధర్తా) విభేదనమొనర్చునట్టి (దస్యోః) హింసకులగు శత్రువుల (హన్తా) వినాశకులు (మనోః) మననశీలురు, శాంతిప్రియులగు మనుష్యులను (వృధః) వృద్ధినొందించువారు మరియు (దివః) తేజోవంతుల (పతిః) రక్షకుడవై (అసి) ఉన్నావు.॥3॥

భావార్థము :-జగదీశ్వరుడెటుల దుష్టుల భంజకుడు మరియు శత్రువుల రక్షకుడునై యున్నాడో, అటులనే రాజుకూడ ఉండవలెను.॥3॥

1249. O God! Thou art the Upholder of the eternal perfect powers which make up the deficiencies of men. Thou art the slayer of the wicked and their evil tendencies, art the sustainer of thoughtful men and the lord of light and joy. II3II

1250. ఋషిః-జేతామాధుచ్ఛన్దసః। దేవతా-ఇన్ద్రః।

ఛన్దః-అనుష్టుప్। స్వరః-గాన్ధారః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే 359 క్రమాఙ్కే

పరమేశ్వర నృపతిసేనాపతిసూర్యవిషయే వ్యాఖ్యాతా.

అత్ర జీవాత్మవిషయ ఉచ్యతే.

3 2 3 1 2ర 3 1 2ర 1
1250. పురాం భిన్దుర్యువా కవిరమితౌజా అజాయత ।

2 3 1 2 3 1 2 3 2 3 1 2 3 2
ఇన్ద్రో విశ్వస్య కర్మణో ధర్తావజ్రీ పురుష్టుతః ॥ 1 ॥

౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
ప. విః – పురామ్ । భిన్దుః । యువా । కవిః । అమితౌజాః । అమిత– ఓజాః । అజాయత ।
౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨
ఇన్ద్రః । విశ్వస్య । కర్మణః । ధర్తా । వజ్రీ । పురుష్టుతః । పురు–స్తుతః ॥ ౧ ॥

పదార్థః- ఇన్ద్రః ఏష దేహధారీ జీవాత్మా **పురామ్** శత్రునగరీణామ్ **భిన్దుః** భేత్తా, **యువా** యౌవ్వన సమ్పన్నః, **కవిః** క్రాన్తద్రష్టా, **అమితౌజాః** అపరిమితబలః, **విశ్వస్య** సర్వస్య కర్మణః క్రియాకాణ్డస్య **ధర్తా** ధారణకర్తా, **వజ్రీ** శస్త్రాస్త్రపాణిః, **పురుష్టుతః** బహుస్తుతశ్చ **అజాయత** జాతోఽస్తి ॥ ౧ ॥

భావార్థః- జీవాత్మని ఖల్వపూర్వా శక్తిర్నిహితా. స్వశక్తిం పరిచిత్య స మహాన్తి కర్మాణి కర్తుం శక్నోతి ॥౧॥

౧౨౫౦. ఈ ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి 3౪౯వ మంత్రమునకు పరమేశ్వరుడు, రాజు, సేనాపతి మరియు సూర్యుని విషయములో చేయబడినది. ఇపుడిచ్చట జీవాత్మ విషయములో కలదు.

పదార్థము :- (ఇన్ద్రః) ఈ దేహధారియగు జీవాత్మ (పురామ్) శత్రునగరములను (భిన్దుః) భేదనమొనర్చునేయు (యువా) యవ్వనసంపన్నుడు (కవిః) క్రాంతదర్శి (అమితౌజాః) అపరిమిత శక్తివంతుడు (విశ్వస్య) సమస్త (కర్మణః) క్రియాకాండల (ధర్తా) ధారణకర్త (వజ్రీ) శస్త్రాస్త్రములను చేతధరించిన మరియు (పురుష్టుతః) బహుస్తుతులను (అజాయత) చేయువాడైయున్నాడు. ॥౧॥

భావార్థము :- జీవాత్మయందు అపూర్వశక్తి నిహితమైయున్నది. తన శక్తిని తెలిసికొని అది మహా గొప్ప కార్యములనుకూడ చేయగలుగును. ॥౧॥

1250. God is the Disintegrator of the bodies (causal, subtle and gross) by making us enjoy the bliss of emancipation for a very ling period. He is Ever Young, of incalculable might,. Comrade of all, Master Poet, the Creator of the universe, All-Knowing, All-seering, the Sustainer of the working of the whole universe, the Holder of the thunder-bolt or punishment for the wicked and the Recipient of the praises of mysiads. II1II

౧౨౫౧. ఋషిః- జేతా మాధుచ్ఛన్దసః। దేవతా- ఇన్ద్రః।

ఛన్దః- అనుష్టుప్। స్వరః- గాన్ధారః.

అథ పరమేశ్వరో జీవాత్మా చ సమ్బోధ్యతే.

౧౨౫౧. త్వం వలస్య గోమతో౽పావరద్రివో బిలమ్ ।

త్వాం దేవా అబిభ్యుషస్తుజ్యామానాస ఆవిషుః ॥ ౨ ॥

ప.వి:- త్వమ్ । వలస్య । గోమతః । అప । అవః । అద్రివః । అ - ద్రివః । బిలమ్ । త్వామ్ । దేవాః । అబి భ్యుషః । అ- బిభ్యుషః । తుజ్యమానాసః । ఆవిషుః ॥ ౨ ॥

పదార్థః-హే **అద్రివః** అవినశ్వర పరమేశ్వర జీవాత్మన్ వా! త్వమ్ **గోమతః** పిహితసత్త్వగుణప్రకాశస్య, **వలస్య** ఆవరకస్య తమోగుణస్య **బిలమ్** గుహామ్ **అపావః** అపవృణోషి విదారయసి. [అపపూర్వాద్ వృణోతేః లడర్థే లుఙ్ 'మన్త్రే ఘసహ్వర.అ.౨ । ౪ । ౮౦' ఇతి చ్లేర్లుక్.] **తుజ్యమానాసః** హింస్యమానాః. [తుజ హింసాయామ్, భ్వాదిః.] **దేవాః** ప్రకాశకాని మనోబుద్ధిసహితాని జ్ఞానేన్ద్రియాణి విద్వాంసో వా **అబిభ్యుషః** భయమకుర్వాణాః **త్వామ్** పరమాత్మానం జీవాత్మానం వా **ఆవిషుః**, ప్రాప్నువన్తి, శరణం గచ్ఛన్తి. [అవతే ర్వ్యాప్త్యర్థస్య రూపమ్. లడర్థే లుఙ్.] ॥ ౨ ॥

భావార్థః-మనసి తమోగుణాతిరేకేణ యదా సత్త్వగుణో నిర్బలో జాయతే తదా తమః ప్రకాశమావృణోతి తదావరణం పరమాత్మప్రేరణయా జీవాత్మనో వా పురుషార్థేన విదారయితుం శక్యతే ॥ ౨॥

౧౨౫౧. ఈ మంత్రములో పరమేశ్వరుడు మరియు జీవాత్మయు సంబోధించబడినది.

పదార్థము :-(అద్రివః) అవినశ్వరులగు ఓ పరమాత్మా, లేక జీవాత్మా! (త్వమ్) మీరు (గోమతః) సత్త్వగుణముల ప్రకాశము నడ్డుకొని (వలస్య) కప్పివేయు తమోగుణముయొక్క (బిలమ్) గుహను (అపావః) కూల్చివేసి తెరచివేయుదురు (తుజ్యమానాసః) హింసనొనర్చుచుండు (దేవాః) ప్రకాశవంతమగు మనస్సు, బుద్ధిసహితమగు జ్ఞానేంద్రియములు, లేక విద్వాంసులు (అబిభ్యుషః) భయభీతులు గాకుండ అనగా ధైర్యముతో (త్వామ్) పరమాత్మ, లేక జీవాత్మలగు మీయొక్క (ఆవిషుః) శరణమునకు చేరుదురు.॥౨॥

భావార్థము :-మనస్సులో తమోగుణ ఆధిక్యత యగుట జరిగినప్పుడు సత్త్వగుణము దుర్బలమైపోవును. అపుడు తమోగుణ ప్రకాశమును నిలిపివేయుటకు అట్టి ఆవరణను పరమేశ్వరుని ప్రేరణచే మరియు జీవాత్మయొక్క పురుషార్థముచే తొలగించివేయవచ్చును.॥౨॥

1251. O Almighty God! Thou makest up the deficiency (literally fillest up the hole) of even a great scholar who is covered with nescience. Therefore enlightened persons take shelter in Thee fearlessly when ever they are teased by others or are in difficulties. ll2ll

౧౨౫౨. ఋషిః- జేతా మాధుచ్ఛన్దసః। దేవతా- ఇన్ద్రః।

ఛన్దః- అనుష్టుప్। స్వరః- గాన్ధారః.

అథ పునరపి పరమాత్మజీవాత్మనోర్విషయమాహ.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
౧౨౫౨. ఇన్ద్ర మీశానమోజసాభి స్తోమైరనూషత ।

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
సహస్రం యస్య రాతయ ఉత వా సన్తి భూయసీః ॥ ౩ ॥

౧౨ర ౧ ౨ర ౧౨ర ౩ ౨ ౧౨ర ౩ ౩ ౧ ౨ ౧౨ర
ప. వి:– ఇన్ద్రమ్ । ఈశానమ్ । ఓజసా । అభి । స్తోమైః । అనూషత । సహస్రమ్ । యస్య ।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧౨ర ౧ ౨ర
రాతయః । ఉత । వా । సన్తి । భూయసీః ॥ ౩ ॥

పదార్థః- ఓజసా బలేన ప్రతాపేన వా **ఈశానమ్** జగతో దేహస్య వా శాసకమ్ **ఇన్ద్రమ్** పరమేశ్వరం జీవాత్మానం వా, సర్వే జనాః **స్తోమైః** తద్గుణకీర్తనపరైః స్తోత్రైః **అభి అనూషత** అభిష్టువన్తి, **యస్య** పరమేశ్వరస్య జీవాత్మనో వా **సహస్రమ్** సహస్రసంఖ్యాకాః **ఉత వా** అథవా **భూయసీః** తతోఽప్యధికాః **రాతయః** దత్తయః **సన్తి** భవన్తి ॥ ౩ ॥

భావార్థః- పరమేశ్వరముపాస్య జీవాత్మానం చ ప్రోద్బోధ్య తయోర్దానాని సర్వే ప్రాప్తుమర్హన్తి ॥ ౩ ॥

అస్మిన్ఖణ్డే పరమాత్మనో జీవాత్మనో నృపతేశ్చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిరస్తి.

౧౨౫౨. దీనియందును మరల పరమాత్మ మరియు జీవాత్మల విషయమే కలదు.

పదార్థము :- (ఓజసా) బలము లేక ప్రతాపముచే (ఈశానమ్) జగత్తు లేక శరీరముయొక్క శాసకులగు (ఇన్ద్రమ్) పరమేశ్వరుడు లేక జీవాత్మను మానవులెల్లరును (స్తోమైః) వారి గుణవర్ణన నొనర్చునట్టి స్తోత్రములచే (అభి అనూషత) స్తుతినొనర్చుదురు (యస్య) ఏ పరమేశ్వరుడు లేక

జీవాత్మయొక్క (సహస్రమ్) వేలాది (ఉత వా) లేక (భూయసీః) దానికన్నను గొప్పవియగు అధికమగు (రాతయః) దానములై (సన్తి) యున్నవి.॥3॥

భావార్థము :-పరమాత్మయొక్క ఉపాసననొనర్చి, జీవాత్మకు ఉద్బోధననిచ్చి వారి దానములను పొందుట మానవులందరకు యోగ్యమని ఎరుగవలెను.॥3॥

ఈ ఖండములో పరమాత్మ జీవాత్మ మరియు రాజుయొక్క వర్ణనయుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధముగలదని ఎరుగవలెను.

తొమ్మిదవ అధ్యాయమందలి తొమ్మిదవ ఖండము సమాప్తమైనది

తొమ్మిదవ అధ్యాయము కూడ సమాప్తమైనది.

ఐదవ ప్రపాఠకమునందలి మొదటి అర్ధము (సగము) సమాప్తము.

1252. Glorify the Lord O devotees, For all the gifts He grants. His gifts are thousand fold and more Wise man His praises chants. II3II



అథ దశమోఽధ్యాయః పఞ్చమే ప్రపాఠకే ద్వితీయోఽర్ధశ్చ.

పదవ అధ్యాయము, ఐదవ ప్రపాఠకము యొక్క రెండవఅర్ధము.

౧౨౫౩. ఋషిః-పరాశరః। దేవతా-పవమానః సోమః।

ఛన్ద-త్రిష్టుప్। స్వరః-ధైవతః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౫౨౯ క్రమాఙ్కే

పరమాత్మ పర్జన్యయోర్విషయే వ్యాఖ్యాతా.

అత్ర పునః పరమాత్మ విషయ ఉచ్యతే.

౧ ౨ ౩ ౧ ౩౩ ౧ ౨ర ౩ ౧ ౨
౧౨౫౩. అక్రాన్త్సముద్రః ప్రథమే విధర్మన్ జనయన్
౩ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ ౩౨ ౩ ౨౩౨ ౩
ప్రజా భువనస్య గోపాః। వృషా పవిత్రే అధిసానో
౧౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర
అవ్యే బృహత్సోమో వావృధే స్వానో అద్రిః ॥౧॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨
ప. వి:- అక్రాన్ । సముద్రః । సమ్- ఉద్రః । ప్రథమే । విధర్మన్ । వి-ధర్మన్ । జనయన్ ।
౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
ప్రజాః । ప్ర-జాః । భువనస్య । గోపాః । గో-పాః । వృషా । పవిత్రే । అధి । సానౌ । అవ్యే ।
౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౨
బృహత్ । సోమః । వావృధే । స్వానః । అద్రిః । అ-ద్రిః ॥ ౧ ॥

పదార్థః- అస్యైవ సోమస్య పరమాత్మనః శాసనే **సముద్రః** ఆదిత్యః. [సముద్ర ఆదిత్యః ఇతి నిరుక్తమ్ ౧౩ । ౧౬.] **పరమే** ఉచ్చే **విధర్మణి** విశేషేణధారకే ద్యులోకే **అక్రాన్** క్రామ్యతి, స్వధురి భ్రమతి, యః ఆదిత్యః **ప్రజాః జనయన్** ప్రజాః ఉత్పాదయన్ **భువనస్య** సౌరమణ్డలస్య **గోపాః** రక్షకోఽస్తి. **పవిత్రే** అన్తరిక్షే. [అన్తరిక్షం వై పవిత్రమ్. కాఠ. ౨౬ । ౧౦.] **అవ్యే సానౌ అధి** పార్థివే ఉన్నతప్రదేశే చ **వృషా** వృష్టికర్తా, **స్వానః** సువానః, భూమ్యాదిలోకాన్ స్వస్వకక్షాయాం సూర్యం పరితః ప్రేరయన్ **అద్రిః** అవినశ్వరః **సోమః** జగత్స్రష్టా పరమాత్మా **బృహత్** బహు **వావృధే** మహిమానమాప్నోతి. [వృధు వృద్ధౌ, లిటి 'తుజాదీనాం దీర్ఘోఽభ్యాసస్య. అ. ౬ । ౧ । ౭ ఇత్యభ్యాసదీర్ఘః.] ॥౧॥

భావార్థః-పరమేశ్వర ఏవ స్వమహిమ్నా సూర్యం తం పరితో భూమిచన్ద్రాదీన్ గ్రహోపగ్రహాంశ్చ భ్రామయతి ॥ ౧ ॥

౧౨౫౩. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౫౨౮వ మంత్రముపై పరమాత్మ మరియు మేఘముల విషయమున జరిగియుండెను. ఇప్పుడిచ్చట పరమాత్మ విషయమే వ్యాఖ్యానించబడుచున్నది.

పదార్థము :- ఈ సోమ పరమాత్మయొక్క శాసనమునందే (సముద్రః) సూర్యుడు (పరమే) ఉన్నత (విధర్మణి) విశేషధారణ నొనర్చు ద్యులోకమునందు (అక్రాన్) తన అక్షరేఖపై తిరుగుచుండును. ఆ సూర్యుడు (ప్రజాః జనయన్) ప్రజలనుత్పన్నమొనర్చుచు (భువనస్య) సౌరమండలముయొక్క (గోపాః) రక్షకుడైయున్నాడు. (పవిత్రే) అంతరిక్షములో మరియు (అవ్యే, సానౌ, అధి) పృథివియొక్క ఉన్నత ప్రదేశములో (వృషా) వర్షమును కురిపించునట్టి (స్వానః) భూమి మున్నగు లోకములకు అనగా ఆ యా లోకములను వాని వాని కక్షలలో సూర్యునికి నలువైపులకు ప్రేరణ నొనర్చుచు (అద్రిః) నాశరహితుడగు (సోమః) జగత్స్రష్టయగు పరమాత్మ (బృహత్) అత్యధిక (వావృధే) మహిమాన్వితుడైయున్నాడు. ॥౧॥

భావార్థము :- పరమాత్మయే తన మహిమతో సూర్యుని మరియు ఆయన నలువైపుల భూమి, చంద్రుడు మున్నగు గ్రహ ఉపగ్రహములను భ్రమింపజేయుచున్నాడు. ॥౧॥

1253. Protector of all beings, generating creatures in His best Eternal Law, the ocean of noble virtues, God surpasses all.. He the Showerer of bliss, being manifest in pure hearts, Indestructible, busy with His work of protection is the Source of peace and is ever victorious over evils. ll1ll

౧౨౫౪. ఋషిః- పరాశరః। దేవతా- పవమానః సోమః।

ఛన్దః- త్రిష్టుప్। స్వరః- ధైవతః.

అథ పరమాత్మనః కర్మ వర్ణయతి.

౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౨౫౪. మత్సి వాయుమిష్టయే రాధసే నో మత్సి

౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩
మిత్రావరుణా పూయమానః। మత్సి శర్ధో మారుతం

౧ ౨ ౩ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
మత్సి దేవాన్ మత్సి ద్యావాపృథివీ దేవ సోమ ॥ ౨ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧ ౨ర
ప. వి: – మత్సి । వాయుమ్ । ఇష్టయే। రాధసే । నః । మత్సి । మిత్రా। మి – త్రా। వరుణా।
౩ ౧ ౨ ౧ ౨ర ౧౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
పూయమానః । మత్సి । శర్ధః । మారుతమ్ । మత్సి । దేవాన్ । మత్సి। ద్యావా। పృథివీ ఇతి।
౩
దేవ । సోమ ॥ ౨ ॥

పదార్థః-హే **దేవ** మోదప్రద **సోమ** జగత్స్రష్టః పరమాత్మన్! త్వమ్ **నః** అస్మాకమ్ **ఇష్టయే** అభీష్టసిద్ధయే **రాధసే** ఐశ్వర్యాయ చ **వాయుమ్** పవనమ్ **మత్సి** హర్షయసి **పూయమానః** ప్రాప్యమాణః త్వమ్. [పవతే గతికర్మా. నిఘం.౨।౧౪.] **మిత్రావరణా** ప్రాణాపానౌ **మత్సి** హర్షయసి. **మారుతం శర్ధః** సైనికానాం బలమ్. [శర్ధ ఇతి బలనామ. నిఘం. ౨।౯.] **మత్సి** హర్షయసి, **దేవాన్** విద్వజ్జనాన్ **మత్సి** హర్షయసి, **ద్యావాపృథివీ** దివం ధరిత్రీం చ **మత్సి** హర్షయసి. [మదీ హర్షగ్లేపనయోః భ్వాదిః. బహులం ఛన్దసి. అ. ౨।౪।౭౩ ఇతి శపో లుక్] ॥ ౨ ॥

భావార్థః- యదిదం ప్రకృతౌ సూర్యచన్ద్రపవనభూమ్యాదిషు, సమాజే బ్రహ్మక్షత్రవిడాదిషు, దేహే చ జీవాత్మ మనోబుద్ధిప్రాణాపానాదిషు హర్షః స్ఫూర్తిః కర్మనిష్ఠాది చ దృశ్యతే తత్సర్వం పరమాత్మకృతమేవ ॥ ౨॥

౧౨౫౪. ఈ మంత్రములో పరమాత్మయొక్క కార్యములవర్ణన కలదు.

పదార్థము :-(దేవ) ఆనందదాయకుడవు (సోమ) ప్రపంచరచయితవగు ఓ పరమేశ్వరా! నీవు (నః) మాయొక్క (ఇష్టయే) కోరికలసిద్ధికొరకు మరియు (రాధసే) ఐశ్వర్యములకొరకు (వాయుమ్) వాయువును (మత్సి) హర్షితమొనర్చెదవు (పూయమానః) ప్రాప్తింపజేసికొనబడుచు నీవు (మిత్రావరుణా) ప్రాణ అపానములను (మత్సి) హర్షమొనర్పజేయుదువు (మారుతం శర్ధః) సైనికుల బలమునను (మత్సి) ఆనందపరచెదవు (దేవాన్) విద్వాంసులను (మత్సి) హర్షితమొనర్చుదువు. (ద్యావాపృథివీ) లోకములను అనగా ఆకాశము మరియు భూలోకములను (మత్సి) ఆనందపరచెదవు.॥౨॥

భావార్థము :- ఈ ప్రకృతియందలి సూర్యుడు, చంద్రుడు, వాయువు, భూమి మున్నగువానియందు సమాజమందలి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు మున్నగువారియందు మరియు శరీరమందలి జీవాత్మ, మనస్సు, బుద్ధి, ప్రాణము మున్నగువానియందు హర్షము, స్ఫూర్తి, కర్మనిష్ఠ ఏ హర్షము మున్నగునవి కాన్పించుచున్నవియో, అవియన్నియును పరమాత్మ ద్వారానే జరుగుచున్నవి.॥౨॥

1254. O God! Thou Who art perfectly pure, gladdenest us by infusing a kind of life in the air, day and night of Prana and Udana for the furtherance of our object. Thou makest the strength of the devotees and learned persons grow. Thou makest all creatures in Heaven and Earth rejoice. II2II

౧౨౫౫. ఋషిః-పరాశరః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

తృతీయా ఋక్ పూర్వార్చికే ౫౪౨ క్రమాఙ్కే

పరమాత్మవిషయే వ్యాఖ్యాతపూర్వా.

అత్రాపి స ఏవ విషయో వర్ణ్యతే.

౧౨౫౫. మహత్తత్సోమో మహిషశ్చకారాపాం యద్గర్భోఽవృణీత

దేవాన్। అదధాదిన్ద్రే పవమాన

ఓజోఽజనయత్సూర్యే జ్యోతిరిన్దుః ॥ 3 ॥

౩ ౨ ౧౨ర ౩ ౨ ౩ ౩ ౨ ౧౨ర ౧౨ర
ప.వి:- మహత్ । తత్ । సోమః । మహిషః । చకార । అపామ్ । యత్ - గర్భః । అవృణీత।

౩ ౨ ౧౨ర ౧౨ర ౧౨ర ౧౨ర ౧౨ర ౧ ౨ర ౧ ౨ర ౧౨ర
దేవాన్ । అదధాత్ । ఇన్ద్రే । పవ మానః । ఓజః । అజనయత్ । సూర్యే । జ్యోతిః । ఇన్దుః ॥ ౩ ॥

పదార్థః-మహిషః మహాన్, **సోమః** జగత్స్రష్టా పరమేశ్వరః **తత్** వర్ణ్యమానమ్ **మహత్** మహత్త్వపూర్ణం కర్మ **చకార** కరోతి **యత్ అపామ్** ఉదకాదీనాం పదార్థానామ్ **గర్భః** గర్భరూపేణ విద్యమానః సః **దేవాన్** సూర్యచన్ద్రవాయువిద్యుదాదీన్ ప్రాణమనశ్చక్షుశ్శ్రోత్రాదీన్ వా **అవృణీత** రక్ష్యత్వేన వృణీతే. **పవమానః** కర్మశూరః సః. [పవతే గతికర్మా. నిఘం.౨।౧౪.] **ఇన్ద్రే** ప్రాణే, పవనే, మనసి వా. [ప్రాణ ఇవేన్ద్రః. శ. ౧౨।౯।౧।౧౪. యో వై వాయుః స ఇన్ద్రో య ఇన్ద్రః స వాయుః. శ. ౪।౧।౩।౧౯. మన ఏవేన్ద్రః. శ. ౧౨।౯।౧।౧౩.] **ఓజః** బలమ్ **అదధాత్** అస్థాపయత్. **ఇన్దుః** జ్యోతిష్మాన్ సః **సూర్యే** ఆదిత్యే **జ్యోతిః** దీప్తిమ్ **అజనయత్** ఉదపాదయత్ ॥ ౩ ॥

భావార్థః-పరమాత్మనో మహాన్తి కర్మాణ్యాశ్చర్యకరాణి ఖలు. ప్రాణే ప్రాణనశక్తిం, పవనే గతిం, మనసి సంకల్పం, సూర్యే దీప్తిం, చన్ద్రే జ్యోత్స్నాం, సరిత్సు ప్రవాహం, పర్వతేషు దృఢతాం స ఏవ స్థాపయతి.॥౩॥

౧౨౫౫. ఈ మూడవ ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౫౪౨వ మంత్రమునకు పరమాత్మ విషయములో చేయబడియుండెను. ఇచ్చటకూడ ఆ విషయవర్ణనయే కలదు.

పదార్థము :-(మహిషః) మహాగొప్ప (సోమః) విశ్వజగద్రచయిత యగు పరమేశ్వరుడు (తత్) పైనవర్ణించబడిన (మహత్) మహత్వపూర్ణమగు కర్మలను (చకార) చేయును (యత్) అనగా (అపామ్) జలమున్నగు పదార్థములందు (గర్భః) గర్భరూపమున విద్యమానమైయున్న ఆ (దేవాన్) సూర్యుడు, చంద్రుడు, వాయువు, విద్యుత్తు మున్నగువానిని, లేక ప్రాణము, మనస్సు, చక్షువులు, శ్రోత్రములు మున్నగువానిని (అవృణీత) రక్షణరూపములో వరించును (పవమానః) ఆ కర్మశూరులగు (ఇన్ద్రే) ప్రాణము పవనము లేక మనస్సులో (ఓజః) బలము (అదధాత్) స్థాపించినాడు (ఇన్దుః) ఆ జ్యోతిష్మంతుడు (సూర్యే) సూర్యునియందు (జ్యోతిః) జ్యోతిని (అజనయత్) ఉత్పన్నమొనర్చినాడు.॥౩॥

భావార్థము :-పరమాత్మయొక్క మహాకార్యములు గొప్ప ఆశ్చర్యజనకములైయున్నవి. ప్రాణములందు ఉచ్ఛ్వాస నిశ్వాసకశక్తి, గాలియందు వీచు (నడక) శక్తి, మనస్సునందు సంకల్పము, సూర్యునియందు దీప్తి, చంద్రునిలో వెన్నెల, నదులందు ప్రవాహకము, పర్వతములందు దృఢత్వము మున్నగునవన్నింటిని ఆయనయే స్థాపించినాడు.॥౩॥

1255. God performed that mighty deed when out of the womb of Primordial Matter, He created the Sun and other luminaries. He the Purifier, granted strength to the soul and produced the solar radiance. II3II

౧౨౫౬. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

తత్రాదౌ జీవాత్మగతిర్వర్ణ్యతే.

౧౨౫౬. ఏష దేవో అమర్త్యః పర్ణవీరివ దీయతే ।
అభి ద్రోణాన్యాసదమ్ ॥ ౧ ॥

ప.విః- ఏషః । దేవః । అమర్త్యః । అ-మర్త్యః । పర్ణవీః । పర్ణ-వీః । ఇవ । దీయతే । అభి। ద్రోణాని । ఆసదమ్ । ఆ-సదమ్ ॥ ౧ ॥

పదార్థః- **ఏషః** అయమ్ **అమర్త్యః** అమరః **దేవః** కర్మఫలభోక్తా జీవాత్మరూపః సోమః [దివు ధాతుః ఖాదనార్థేఽపి పఠితః.] కర్మానుసారమ్ **ద్రోణాని** దేహరూపాన్ ద్రోణకలశాన్ **అభి ఆసదమ్** అభ్యాసత్తుమ్ **పర్ణవీః ఇవ** పక్షీ ఇవ. [పర్ణాభ్యాం పతత్రాభ్యాం వేతి ఉడ్డీయతే ఇతి పర్ణవీః పక్షీ] **దీయతే** ఉడ్డీయ గచ్ఛతి. [దీయతే గతికర్మా. నిఘం.౨।౧౪.] ॥ ౧ ॥

అత్రోపమాలఙ్కారః ॥ ౧ ॥

భావార్థః-పక్షీ యథోడ్డయమానో వృక్షాద్ వృక్షాన్తరం గచ్ఛతి తథైష జీవాత్మా పూర్వం దేహముత్సృజ్య కర్మఫలాని భోక్తుం మాతుర్గర్భే ద్వితీయం శరీరం గచ్ఛతి ॥ ౧ ॥

౧౨౫౬. ఈ మంత్రములో జీవాత్మయొక్క నడకను గురించిన వర్ణనకలదు.

పదార్థము :- (ఏషః) ఈ (అమర్త్యః) అమరుడు (దేవః) కర్మ ఫలములననుభవించునట్టి జీవాత్మరూప సోముడు కర్మలననుసరించి (ద్రోణాని) శరీరరూపద్రోణకలశములందు (అభి ఆసదమ్) కూర్చుండుటకు (పర్ణవీః ఇవ) పక్షివలె (దీయత) లేచి ఎగిరిపోవును.॥౧।

ఈ మంత్రములో ఉపమాలంకారము కలదు.॥౧॥

భావార్థము :-పక్షి ఎగురుచు ఒక వృక్షమునుండి రెండవ వృక్షముపైకి వెళ్లి ఎటుల కూర్చుండునో, అటులనే జీవాత్మ మొదటి శరీరమును వదలివేసి కర్మ ఫలములననుభవించుటకు తల్లి గర్భములో రెండవశరీరమును పొందుచుండును.॥౧॥

1256. Present everywhere this Immortal God flies (so to speak) like a bird upon her wings to deliver His true devotees from the bonds of ignorance and sin. (God's flying is to be taken as a poetical expression, metaphorically) II1II

౧౨౫౭. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పరమాత్మనః కర్మఫలదాతృత్వమాహ.

౩౧ ౨ర౩౧౨ ౩ ౨ ౩౧ ౨ర
౧౨౫౭. ఏష విప్రైరభిష్టుతో ऽపో దేవో వి గాహతే।
౨౩౧౨ ౩౧౨
దధద్రత్నాని దాశుషే ॥౨॥

౩౨ ౧౨ర ౩ ౧౨ ౩౨ ౩ ౨ ౩౨ ౩
ప.విః- ఏషః। విప్రైః। వి-ప్రైః। అభిష్టుతః। అభి-స్తుతః। అపః। దేవః। వి। గాహతే।
౧౨ర ౧౨ర ౩౧౨
దధత్। రత్నాని। దాశుషే ॥౨॥

పదార్థః-విప్రైః విపశ్చిద్భిః ఉపాసకైః **అభిష్టుతః** ఆభిముఖ్యేన స్తుతః **ఏషః** అయమ్ **దేవః** కర్మఫలప్రదాతా సోమః పరమేశ్వరః **అపః** మనుష్యైః కృతాని కర్మాణి **వి గాహతే** ఆలోడయతి, నిరీక్షతే ఇత్యర్థః. అథ చ **దాశుషే** దానినే ఆత్మసమర్పకాయ శుభకర్మకారిణే జనాయ **రత్నాని** రమణీయాని ఫలాని **దధత్** దదాతి ॥౨॥

భావార్థః-న్యాయకారీ పరమేశ్వరః శుభకర్మణాం శుభం ఫలమశుభకర్మణాం చాశుభం ఫలం కర్మకర్త్రే ప్రయచ్ఛతి ॥౨॥

౧౨౫౭. ఈ మంత్రములో పరమాత్మద్వారా కర్మఫలమీయబడు వర్ణన యుండును.

పదార్థము :-(విప్రైః) విద్వాంసులగు ఉపాసకులచే (అభిష్టుతః) అభిముఖమునునుండి స్తుతించబడిన (ఏషః) ఈ (దేవః) కర్మఫల ప్రదాతయగు పరమేశ్వరుడు (అపః) మనుష్యులచే చేయబడిన కర్మలను (వి గాహతే) పరిశీలించుచు, అనగా నిరీక్షణమొనర్చును మరియు

(దాశుషే) ఆత్మసమర్పణమొనర్చు శుభకర్మలొనర్చుమనుష్యులకు (రత్నాని) రమణీయ ఫలమును (దధత్) ప్రదానమొనర్చును.॥2॥

భావార్థము :-న్యాయకారియగు పరమేశ్వరుడు శుభకర్మలకు శుభఫలము మరియు అశుభకర్మలకు అశుభఫలమును ఇచ్చును.॥2॥

1257. Praised by wise men, this God bestows rich gifts of truth, peace and self - control etc. upon the worshipper and thus does His work of protecting the sincere devotee. II2II

౧౨౫౮. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః- గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ జీవాత్మవిషయమాహ.

3౧ ౨ర 3 ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨
౧౨౫౮. ఏష విశ్వాని వార్యా శూరోయన్నివ సత్వభిః ।
౧ ౨
పవమానః సిషాసతి ॥ 3 ॥

3 ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨ర ౧౨ర 3
ప. వి:– ఏషః । విశ్వాని । వార్యా । శూరః । యన్ । ఇవ । సత్వభిః । పవమానః । సిషాసతి ॥3॥

పదార్థః-పవమానః స్వాత్మానం పవిత్రీకుర్వన్ **ఏషః** అయమ్ జీవాత్మా **సత్వభిః** స్వకీయైః పురుషార్థైః **విశ్వాని** సర్వాణి **వార్యా** వార్యాణి, వరణీయాని వస్తూని **సిషాసతి** సంభక్తుం ప్రాప్తుమ్ ఇచ్ఛతి. [షణ సమ్భక్తౌ, సన్నన్తం రూపమ్.] కథమివ? యన్ **ఇవ** గచ్ఛన్ యథా **శూరః** వీరః కశ్చిజ్జనః **విశ్వాని వార్యా** సర్వాణి వరణీయాని ప్రాప్తవ్యాని స్థానాని ప్రాప్నోతి, తద్వత్ ॥ 3 ॥

అత్రోపమాలఙ్కారః ॥3॥

భావార్థః-మనుష్యః స్వకీయేన పురుషార్థేన నిఖిలాన్యప్యభీష్టాని ప్రాప్తుం శక్నోతి ॥ 3 ॥

౧౨౫౮. ఈ మంత్రములో జీవాత్మ విషయము కలదు.

పదార్థము :-(పవమానః) తనను పవిత్రపరచుకొనుచు (ఏషః) ఈ జీవాత్మ (సత్వభిః) తన పురుషార్థములచే (విశ్వాని) సకల (వార్యా) వరించదగిన వస్తువులను (సిషాసతి) పొందదలచును (యన్ ఇవ) ఎటుల నడచుచు (శూరః) శూరవీరుడు (విశ్వాని వార్యా) సమస్త పొందదగిన స్థానములను ఎటుల దర్శించుకొనునో, అటుల కర్మఫలము ననుభవించును.॥3॥

దీనిలో ఉపమాలంకారము కలదు. ॥3॥

భావార్థము :-తమ పురుషార్థముచే మనుష్యులు తమ కోరికలను పూర్తిచేసికొనగలరు. ॥3॥

1258. God the Purifier and Destroyer of all evils, desires to distribute all desirable virtues like the truth and good conduct among His devotees. ॥3॥

౧౨౫౯. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పునర్జీవాత్మ విషయమాహ.

౧౨౫౯. ఏష దేవో రథర్యతి పవమానో దిశస్యతి ।

ఆవిష్కృణోతి వగ్వనుమ్ ॥ ४ ॥

ప. విః- ఏషః । దేవః । రథర్యతి । పవ మానః । దిశస్యతి । ఆవిః । ఆ-విః । కృణోతి ।

వగ్వనుమ్ ॥ ४ ॥

పదార్థః- **ఏషః** అయం **దేవః** కర్మఫలభోక్తా జీవః **రథర్యతి** కర్మఫలాని భోక్తుం దేహరథం కామయతే. [రథర్యతీతి సిద్ధ స్త(త్రే)ప్సుః, రథం కామయత ఇతి వా ఇతి నిరుక్తమ్. ६ । ౨౮. క్యచి రథీయతి ఇతి ప్రాప్తే ఛాన్దసం రూపమ్.] **పవమానః** దేహరథం గచ్ఛన్ అయమ్ **దిశస్యతి** మనోబుద్ధిప్రాణేన్ద్రియాదీనాం దిఙ్ నిర్దేశం కరోతి. [దిశ అతిసర్జనే. దిశస్ శబ్దః కణ్డ్వాదిషు పఠితవ్యః.] కిఞ్చ **వగ్వనుమ్** వ్యక్తాం వాచమ్ **ఆవిష్కృణోతి** ప్రకటయతి, ఉచ్చారయతి. [వచ ధాతోర్నుప్రత్యయేన సిద్ధః 'వగ్ను' శబ్దో వాఙ్నామసు పఠితః. నిఘం.౧ । ౧౧. వచేర్వనుచ్ ప్రత్యయే వగ్వనుర్జ్ఞేయః.] ॥ ४ ॥

భావార్థః-జీవాత్మా మానవదేహం ప్రాప్య జ్ఞానసఞ్చయం సత్కర్మాచరణం వ్యక్తయా వాచా పరోపదేశం చ యది కరోతి తదా తస్య మానవజన్మప్రాప్తిః సఫలా జాయతే ॥ ४ ॥

౧౨౫౯. దీనియందును మరల జీవాత్మ విషయమే వర్ణించబడినది.

పదార్థము :-(ఏషః) ఈ (దేవః) కర్మఫలభోక్తయగు జీవాత్మ కర్మఫలము ననుభవించుటకు (రథర్యతి) శరీరరూప రథమును కోరుకొనును. (పవమానః) శరీరరూప రథమున పయనించుచు ఇది (దిశస్యతి) మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియములు మున్నగువానికి దిశానిర్దేశ మొనర్చును.

మరియు (వగ్వనుమ్) వ్యక్తమగు వాణులను (ఆవిష్కృణోతి) ప్రకటించును. అనగా ఉచ్చరించును. ॥౪॥

భావార్థము :- జీవాత్మ మానవశరీరమును పొంది జ్ఞానసంచయము, సత్కర్మల ఆచరణము మరియు వ్యక్త (తెలిసిన) వాణులచే ఇతరులకుపదేశించును. అట్లగునప్పుడది మనుష్యజన్మమును పొందుట సఫలమగును. ॥౪॥

1259. This God Who purifies is Omniscient and present everywhere. He gives His aid to the true devotees. He manifests the Vedic Speech and lets His voice (message) be heard by all wise men of pure hearts. II4II

౧౨౬౦. ఋషిః-శునం శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పునర్జీవాత్మవిషయమాహ.

3 2 3 1 2 3 2 3 1 2 3 1 2
౧౨౬౦. ఏష దేవో విపన్యుభిః పవమాన ఋతాయుభిః ।
2 3 1 2
హరిర్వాజాయ మృజ్యతే ॥ ౫ ॥

3 2 3 2 3 1 2 12ర 3 1 2 1 2ర 1 2ర
ప. వి:- ఏషః । దేవః । విపన్యుభిః । పవమానః । ఋతాయుభిః । హరిః । వాజాయ ।
3
మృజ్యతే ॥ ౫ ॥

పదార్థః- **ఏషః** అయమ్ **దేవః** విజిగీషుః. [దీవ్యతేర్విజిగీషాకర్మణో రూపమ్.] **పవమానః** పురుషార్థీ **హరిః** కర్మఫలభోగాయ దేహాద్ దేహాన్తరం హృతో జీవాత్మా **ఋతాయుభిః** సత్యాచరణైః **విపన్యుభిః** పరమాత్మస్తోతృభిః విద్వద్భిః **వాజాయ** బలప్రదానాయ **మృజ్యతే** పవిత్రీక్రియతే ॥ ౫ ॥

భావార్థః-మానవదేహం ప్రాప్తో జీవాత్మా పరమాత్మస్తోతౄణాం సత్యాచరణవతాం విదుషాం సంగతిం కృత్వా స్వమున్నయేత్ ॥ ౫ ॥

౧౨౬౦. ఈ మంత్రమునందును మరల జీవాత్మ విషయమే కలదు.

పదార్థము :-(ఏషః) ఈ (దేవః) విజయమును కోరునట్టి (పవమానః) పురుషార్థి (హరిః) కర్మఫల భోగములకొరకు ఒకశరీరమునుండి రెండవ శరీరమునకు కొనిపోబడిన జీవాత్మ

(ఋతాయుభిః) సత్య ఆచరణగల (విపన్యుభిః) పరమాత్మ విద్వాంసులగు స్తోతలద్వారా (వాజాయ) ఫలము నిచ్చుటకొరకు (మృజ్యతే) శుద్ధమొనర్చబడును.౫॥

భావార్థము :- మానవశరీరమును పొందినజీవాత్మ సత్యాచారియగు పరమాత్మ స్తోతలతో సంబంధమేర్పరచుకొని స్వయముగ ఉన్నతి నొందవలెను.౫॥

1260. This God the purifier is adored and sought after by all wise devotees who desire to seek truth for the attainment of knowledge and power, as He is the Destroyer of all sin and misery. II5II

౧౨౬౧. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పునరపి తమేవ జీవాత్మవిషయమాహ.

౩౨ ౩౨ ౩౨ ౩ ౨ ౩ ౧ ౨
౧౨౬౧. ఏష దేవో విపా కృతోఽతి హ్వరాంసి ధావతి ।
౧౨ ౩ ౧౨
పవమానో అదాభ్యః ॥ ౬ ॥

౩౨ ౩౨ ౩౨ ౩ ౨ ౧౨ర ౧ ౨ర ౩ ౧౨ర ౩ ౧౨ర
ప. వి:- ఏషః । దేవః । విపా । కృతః । అతి । హ్వరాంసి । ధావతి । పవ మానః । అదాభ్యః ।
౩
అ - దాభ్యః ॥ ౬ ॥

పదార్థః- **ఏషః** అయమ్ **విపా** మేధావినా విదుషా. [విప ఇతి మేధావినామ. నిఘం.౩ । ౧౫.] **కృతః** సంస్కృతః **పవమానః** పురుషార్థీ. [పవతే గతికర్మా. నిఘం.౨ । ౧౪.] అత ఏవ **అదాభ్యః** కేనాపి పరాజేతుమశక్యః **దేవః** తేజస్వీ జీవాత్మా **హ్వరాంసి** కుటిలాని కర్మాణి, కుటిలాన్ శత్రూన్ వా. [హ్వృ కౌటిల్యే, ఔణాదికః అసున్ ప్రత్యయః.] **అతి** అతీత్య **ధావతి** అగ్రే సరతి ॥ ౬ ॥

భావార్థః-విదుషాఽఽచార్యేణ యదా మనుష్యస్యాత్మా సంస్క్రియతే తదా మనుష్యః సబలో భూత్వా సర్వా అపి బాధాః పరాజిత్య సమాజేఽగ్రగణ్యో జాయతే ॥ ౬ ॥

౧౨౬౧. ఈ మంత్రమునందును మరల అదేవిషయము కలదు.

పదార్థము :- (ఏషః) ఈ (విపా) మేధావులగు విద్వాంసులద్వార (కృతః) సంస్కరించబడిన (పవమానః) పురుషార్థి, అనగా (అదాభ్యః) ఎవ్వరినుండియును పరాజయపరచజాలనట్టి (దేవః) తేజస్వియగు జీవాత్మ (హ్వరాంసి) కుటిలకర్మలను లేక కుటిలశత్రువులను (అతి) తొలగించుకొని (ధావతి) ముందుకు సాగిపోవుచుండును.౬॥

భావార్థము :- విద్వాంసులగు ఆచార్యులద్వారా మనుష్యులెపుడు ఆత్మసంస్కారము నొనర్చుకొనెదరో అపుడు మనుష్యులు శక్తిసంపన్నులై బాధలనన్నిటిని తొలగించుకొని సమాజమునందు అగ్రగణ్యులుగ రాణించెదరు.॥౬॥

1261. This God When meditated upon by the wise, being by nature the Purifier and Inviolable, drives away all crookedness and thus purifies His devotees. II6II

౧౨౬౨. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః॥

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పునరపి తమేవ విషయమాహ.

౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
౧౨౬౨. ఏష దివం వి ధావతి తిరోరజాంసి ధారయా।

౧ ౨ ౩ ౧ ౨
పవమానః కనిక్రదత్ ॥ ౭ ॥

౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ ౩
ప. విః- ఏషః । దివ మ్ । వి । ధావతి । తిరః । రజాంసి । ధార యా । పవమానః ।
౧ ౨ర
కని క్రదత్ ॥ ౭ ॥

పదార్థః- **ఏషః** అయమ్ **పవమానః** పురుషార్థీ జీవాత్మా **కనిక్రదత్** స్తోత్రగీతిం ధ్వనయన్ **రజాంసి** రజోగుణాన్ **తిరః** ఉల్లఙ్ఘ్య **ధారయా** సత్త్వగుణస్య ధారయా **దివమ్** ద్యుతిమన్తం పరమాత్మానమ్ ప్రతి **వి ధావతి** వేగేన గచ్ఛతి ॥ ౭॥

భావార్థః-రజస్తమోఽభిభవేన సత్త్వప్రబలతయైవ జీవాత్మా పరమాత్మానమధి గచ్ఛతి ॥ ౭ ॥

౧౨౬౨. దీనియందును మరల అదే విషయము కలదు.

పదార్థము :-(ఏషః) ఈ (పవమానః) పురుషార్థియగు జీవాత్మ (కనిక్రదత్) స్తోత్రములను ధ్వనింపజేయుచు (రజాంసి) రజోగుణములను (తిరః) దాటివేసి (ధారయా) సత్యగుణముల ద్వారముగుండ (దివమ్) తేజస్వియగు పరమాత్మదిశకు (వి ధావతి) అతివేగముగ వెళ్లిపోవును.॥౭॥

భావార్థము :-రజోగుణ, తమోగుణముల నణచివేసి సత్వగుణమును ప్రబలమొనర్చుకొనియే జీవాత్మ పరమాత్మను పొందగలుగును.॥౭॥

1262. When prayed by the devotees with noble speech, this God dispels all their darkness and purifying them roars (so to speak) consoling them never to fear. II7II

౧౨౬౩. ఋషిః- శునః శేపః। దేవతా- పవమానః సోమః।

ఛన్దః- గాయత్రీ। స్వరః- షడ్జః.

అథ పునరపి జీవాత్మవిషయ ఉచ్యతే.

౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
౧౨౬౩. ఏష దివం వ్యాసరత్తిరో రజాంస్యస్తృతః।

౧౨ ౩ ౨
పవమానః స్వధ్వరః ॥ ౮ ॥

౩ ౨ ౧౨ర ౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨ ౧౨ర ౩ ౨ర
ప. వి:– ఏషః। దివమ్। వ్యాసరత్। వి – అసరత్। తిరః। రజాంసి। అస్తృతః। అ –
౩ ౧౨ర ౩ ౨ ౩ ౨
స్తృతః। పవమానః। స్వధ్వరః। సు – అధ్వరః ॥ ౮ ॥

పదార్థః- **ఏషః** అయమ్ **స్వధ్వరః** సూపాసనాయజ్ఞః, **అస్తృతః** విఘ్నైరహింసితః **పవమానః** పురుషార్థీ జీవాత్మా **రజాంసి** రజస్తమోగుణాన్. [అత్ర ఏకశేషః.] **తిరః** తిరస్కృత్య **దివమ్** ద్యుతిమన్తం పరమాత్మానం **వ్యాసరత్** వేగేన ప్రాప్నోతి ॥ ౮ ॥

భావార్థః- మనుష్యం విఘ్నాస్తదైవమార్గాత్ ప్రచ్యావయన్తి యదా స రజస్తమోభ్యామభిభూతో భవతి.॥౮॥

౧౨౬౩. ఈ మంత్రమందును మరల జీవాత్మ విషయమే కలదు.

పదార్థము :- (ఏషః) ఈ (స్వధ్వరః) శుభకరమగు ఉపాసనారూప యజ్ఞకర్త (అస్తృతః) విఘ్నములచే హింసించబడని (పవమానః) పురుషార్థియగు జీవాత్మ (రజాంసి) రజోగుణ తమోగుణములను (తిరః) తిరస్కరించి (దివమ్) తేజస్వియగు పరమాత్మను (వ్యాసరత్) శీఘ్రముగ పొందగలుగును.॥౮॥

భావార్థము :- మనుష్యులు రజోగుణ, తమోగుణములను అణచివేసికొనినప్పుడు మాత్రమే విఘ్నములను తన మార్గమునుండి తొలగించుకొనగలడు.॥౮॥

1263. This God Who is never over - thrown Who is Purifier and Whose devotees are non - violent, enables His worshippers to acquire the light of knowledge and joy, driving away all darkness. II8II

౧౨౬౪. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

నవమీ ఋక్ పూర్వం ౭౫౮ క్రమాఙ్కే పరమాత్మ విషయే వ్యాఖ్యాతా.

అత్ర మనుష్యస్య ద్వితీయజన్మ విషయమాహ.

౩౨ ౩౨ ౩ ౧౨ ౩౨ ౩౧౨ ౩ ౨
౧౨౬౪. ఏష ప్రత్నేన జన్మనా దేవో దేవేభ్యః సుతః।

౧ ౨ ౩౧ ౨
హరిః పవిత్రే అర్షతి ॥ ౯ ॥

౩ ౨ ౩౧ ౨ ౧౨ర ౩౨ ౩౧ ౨ ౩ ౨ ౧ ౨ర ౩౧ ౨
ప. వి:– ఏషః । ప్రత్నేన । జన్మనా । దేవః । దేవేభ్యః । సుతః । హరిః । పవిత్రే ।
౩
అర్షతి ॥ ౯ ॥

పదార్థః-ప్రత్నేన జన్మనా ఆచార్యాత్ ప్రాప్తేన శ్రేష్ఠేన జనుషా **దేవేభ్యః** దివ్యగుణేభ్యః, దివ్యగుణానాం ప్రచారాయేత్యర్థః **సుతః** ఉత్పాదితః **ఏషః** అయమ్ **హరిః** దీనానాం దుఃఖహర్తా మనుష్యః. [హరయః ఇతి మనుష్యనామసు పఠితమ్. నిఘం.౨।౩.] **పవిత్రే** పవిత్రే కర్మణి **అర్షతి** గచ్ఛతి, వ్యాప్రియతే. ఆచార్య ఉపనయమానో బ్రహ్మచారిణం కృణుతే గర్భమన్తః. తం రాత్రీస్తిస్ర ఉదరే బిభర్తి తం జాతం ద్రష్టుమభిసంయన్తి దేవాః. అథ. ౧౧।౫।౩, యస్మాద్ ధర్మానాచినోతి స ఆచార్యః స హి విద్యాతస్తం జనయతి. తచ్ఛ్రేష్ఠం జన్మ. శరీరమేవ మాతాపితరౌ జనయతః. ఆప. ధ. సూ. ౧।౧।౧।౧౪-౧౮. అత్రాస్య మాతా సావిత్రీ పితా త్వాచార్య ఉచ్యతే. మను. ౨।౧౭౦. ఇత్యాదిప్రామాణ్యాద్ ఆచార్య సావిత్ర్యోః సకాశాద్ యద్ ద్వితీయం జన్మ ప్రాప్యతే తచ్ఛ్రేష్ఠమ్ ॥ ౯ ॥

భావార్థః-ప్రథమం జన్మ మాతాపితృభ్యాం ప్రాప్యతే, తచ్చ ముఖ్యతో దేహస్య జన్మ భవతి. ద్వితీయం విద్యాయాః సదాచారస్య చ జన్మాచార్యసావిత్ర్యోః సకాశాజ్జాయతే. ద్వితీయం జన్మ ప్రాప్య నరః పవిత్రాచరణత్వం ప్రతిపద్యతే. తేన ద్వితీయేన జన్మనా మనుష్యో ద్విజస్తజ్జన్మప్రాప్తిం వినా చ శూద్ర ఉచ్యతే ।౯॥

౧౨౬౪. ఈ తొమ్మిదవ ఋచ ౭౫౮వ మంత్రముపై మొదట పరమాత్మ విషయములో వ్యాఖ్యానించబడియుండెను. ఇప్పుడిచ్చట మనుష్యుల రెండవజన్మ విషయమున వ్యాఖ్యానించబడుచున్నది.

పదార్థము :- (ప్రత్నేన జన్మనా) ఆచార్యులచే ప్రాప్తించిన శ్రేష్ఠమగు జన్మచే (దేవేభ్యః) దివ్యగుణముల ప్రసారార్థము (సుతః) ఉత్పన్నమొనర్చబడిన (ఏషః) ఈ (హరిః) దీనులదుఃఖములను హరించునట్టి మనుష్యులు (పవిత్రే) పవిత్రమగు కర్మలలో (అర్షతి) సంలీనమైపోవుదురు.

ఆచార్యుడు బాలకుని ఉపనయన సంస్కారమొనర్చినప్పుడు వానిని తన గర్భమునందు ధారణమొనర్చుకొనును. మూడు రాత్రులవరకు తన గర్భమునందు ఉంచుకొనును. ఆతడు జననమొందినప్పుడు, అనగా స్నాతకుడైనప్పుడు వానిని చూచుటకు నలుదిశలనుండి విద్వాంసులు అచ్చటికి చేరుకొందురు. (అథ.౧౧-౫-3) ఆచార్యుడు విద్యచే విద్యార్థికి రెండవజన్మనిచ్చును. అదియే శ్రేష్ఠజన్మ. తల్లిదండ్రులు శరీరమును మాత్రమే యిత్తురు. (ఆప.౧-౧-౧-౧౪,౧౮) ఈ రెండవజన్మలో సావిత్రి (గాయత్రి) తల్లియగును. మరియు ఆచార్యుడు తండ్రి (మను,౨-౧౭౦) మున్నగు ప్రమాణముల ఆధారముపై ఆచార్యుడు మరియు సావిత్రిద్వారా ఏ రెండవజన్మ లభించునో అదియే శ్రేష్ఠమగు జన్మ.।౯॥

భావార్థము :- మొదటిజన్మ తల్లిదండ్రులచే లభించును. అది ముఖ్య రూపముగ శరీర జన్మమై యుండును. రెండవది విద్య మరియు సదాచార జన్మమైయున్నది. అది ఆచార్యుడు మరియు సావిత్రిచే యగును. రెండవజన్మను పొందిన మనుష్యుడు పవిత్రాచరణగలవాడైపోవును. రెండవ జన్మచేతనే యతడు ద్విజుడగును. మరియు అట్టి జన్మ ప్రాప్తించనిచో యాతడు శూద్రుడుగానే యుండిపోవును.।౯॥

1264. This God by His eternal manifestation is illustrious for the enlightened wise men. He the Destroyer of sin is manifested only in pure hearts. II9II

౧౨౬౫. ఋషిః-శునః శేపః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పునస్తమేవ విషయం వర్ణయతి.

3 2 3 1 2 3 1 2 3 2 3 2 3 1 2

౧౨౬౫. ఏష ఉ స్య పురువ్రతో జజ్ఞానో జనయన్నిషః ।

1 2 3 2

ధారయా పవతే సుతః ॥ ౧౦ ॥

3 2 3 2 3 2 3 2 3 2 3 1 2 1 2 ర
ప. వి:- ఏషః । ఉ । స్యః । పురువ్రతః । పురు - వ్రతః । జజ్ఞానః । జనయన్ । ఇషః ।
1 2 ర 3 2
ధార యా । పవతే । సుతః ॥ ౧౦ ॥

పదార్థః- **ఏషః ఉ** అయం ఖలు **స్యః** సః **పురువ్రతః** బ్రహ్మచర్యాశ్రమే బహువ్రతపాలకః **జజ్ఞానః** ఆచార్యాద్ నవం జన్మగృహ్ణానః ఛాత్రః **సుతః** ఉత్పన్నః సన్ ఇషః ప్రాప్తా విద్యాః **జనయన్** అన్యేషామ్ అధ్యాపయన్ **ధారయా** వాచా. [ధారా ఇతి వాఙ్నామ. నిఘం.౧ । ౧౧.] **పవతే** తాన్ పునాతు ॥ ౧౦ ॥

భావార్థః- ఆచార్యముఖాత్ సర్వా విద్యా అధీత్య ఛాత్రః పవిత్రాచరణో ద్విజో భూత్వా స్నాతకః సన్నాన్యానపి సకలా విద్యా అధ్యాపయన్ పవిత్రాచరణాన్ విదధ్యాత్ ॥ ౧౦ ॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మన్ జీవాత్మనో ఆచార్యాత్ ప్రాప్తవ్యస్య ద్వితీయంజన్మనశ్చ విషయస్య వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిర్వేద్యా.

౧౨౬౫. దీనియందును పై విషయవర్ణనయే కలదు.

పదార్థము :- (ఏషః ఉ) ఈతడు (స్యః) ఆ (పురువ్రతః) బ్రహ్మచర్యాశ్రమములో అనేక వ్రతములను పాలనమొనర్చునట్టి (యజ్ఞానః) ఆచార్యునిచే క్రొత్తజన్మమును గ్రహణమొనర్చుచు ఆ శిష్యుడు (సుతః) ఉత్పన్నమై, అనగా స్నాతకుడై (ఇషః) పొందిన విద్యలను (జనయన్) ఇతరులకు చదివించుచు (ధారయా) వాణులచే (పవతే) వారిని పవిత్రమొనర్చవలెను.॥౧౦॥

భావార్థము :- ఆచార్యులచే సకలవిద్యలను చదవుకొని శిష్యుడు పవిత్ర ఆచరణగల ద్విజుడుగనై స్నాతకులుగనై ఇతరులకు కూడ సమస్త విద్యలను చదివించుచు వారిని పవిత్రాచరణ గలవారనుగ నొనర్చవలెను.॥౧౦॥

ఈ ఖండములో పరమాత్మ, జీవాత్మ మరియు ఆచార్యులచే పొందిన రెండవజన్మముయొక్క విషయ వర్ణనయుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పదవ అధ్యాయమందలి మొదటిఖండము సమాప్తమైనది.

1265. This Lord of many holy laws, being manifested creating all desirable objects, purifies His devotees with the stream of bliss. ll10ll



౧౨౬౬. ఋషిః- అసితః కాశ్యపోదేవలో వా। దేవాత-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

తత్రాదౌ ముక్తివిషయమాహ.

౩౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩౧౨ ౩ ౧౨
౧౨౬౬. ఏష ధియా యాత్యణ్వ్యా శూరోరథేభిరాశుభిః ।

౨౩ ౧ ౨ ౩ ౨
గచ్ఛన్నిన్ద్రస్య నిష్కృతమ్ ॥౧॥

౩౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧౨ర ౩౧ ౨ ౧౨ర ౧౨ర
ప. వి: – ఏషః । ధియా। యాతి । అణ్వ్యా । శూరః । రథే భిః । ఆశుభిః । గచ్ఛన్ । ఇన్ద్రస్య।

౩ ౨ ౩ ౨
నిష్కృతమ్ । నిః-కృతమ్ ॥౧॥

పదార్థః- **ఇన్ద్రస్య** పరమేశ్వరస్య **నిష్కృతమ్** పరమం ధామ **గచ్ఛన్** వ్రజన్ **ఏషః** అయం సోమః జీవాత్మా **అణ్వ్యా** సూక్ష్మయా **ధియా** ఋతమ్భరయా ప్రజ్ఞయా **యాతి** ఉచ్ఛ్రితిం ప్రాప్నోతి. యథా **శూరః** కశ్చిద్ వీరో జనః **ఆశుభిః** వేగవద్భిః రథైః స్యన్దనైః యాతి తద్వదితి లుప్తోపమమ్ ॥౧॥

అత్ర లుప్తోపమాలఙ్కారః ॥౧॥

భావార్థః- కైవల్యప్రాప్తౌ ఋతమ్భరా ప్రజ్ఞా పరమసహాయికా జాయతే ॥౧॥

౧౨౬౬. ఈ మొదటి మంత్రములో ముక్తివిషయ వర్ణన కలదు.

పదార్థము :-(ఇన్ద్రస్య) పరమేశ్వరుని (నిష్కృతమ్) పరమధామమునకు (గచ్ఛన్) వెళ్లుచు (ఏషః) ఈ సోమజీవాత్మ (అణ్వ్యా) సూక్ష్మమగు (ధియా) ఋతంభరాప్రజ్ఞద్వార (యాతి) లక్ష్యమును పొందగలడు. ఎటుల (శూరః) శూరుడైనవాడు (ఆశుభిః) వేగవంతమగు (రథైః) రథముల ద్వార లక్ష్యమునకు చేరుకొనునో అటుల చేరుకొనును.॥౧॥

దీనియందు లుప్తోపమాలంకారము గలదు.॥౧॥

భావార్థము :-ముక్తిప్రాప్తియందు ఋతంభరాప్రజ్ఞ ఎంతయో సహాయకమైయుండును.॥౧॥

1266. As a hero goes to the battlefield with rapid cars, this devotee of peaceful nature goes to God's Blissful State (emancipation) with subtle intellect and good actions. II1II

౧౨౬౭. ఋషిః- అసితః కాశ్యపోదేవలో వా। దేవతా- పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పునరపి తమేవ విషయమాహ.

౩౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩౧౨
౧౨౬౭. ఏష పురూ ధియాయతే బృహతే దేవతాతయే ।

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
యత్రామృతాస ఆశత ॥ ౨ ॥

౩౨ ౩ ౨ ౩ ౨ ౩౧౨ ౧౨ర ౩ ౧ ౨
ప. వి:- ఏషః । పురూ । ధియాయతే । బృహతే । దేవతాతయే । యత్ర । అమృతాసః ।
౩ ౧ ౨ర ౧౨ర
అ - మృతాసః । ఆశ త ॥ ౨ ॥

పదార్థః-ఏషః అయం సోమః జీవాత్మా **బృహతే** మహతే **దేవతాతయే** మోక్షప్రదలాభాయ. [అత్ర ''సర్వదేవాత్ తాతిల్''. అ.౪ । ౪ । ౧౪౨ ఇత్యనేన తాతిల్ ప్రత్యయః. తస్య చ లిత్వాత్ 'లితి' అ.. ౬ । ౧ । ౧౯౩ ఇతి ప్రత్యయాత్ పూర్వముదాత్తమ్.] **పురు** బహు **ధియాయతే** ఋతమ్భరాం ప్రజ్ఞాం కామయతే. [ధియమ్ ఆత్మనః కామయతే ఇతి ధియాయతే, ఈకారస్య ఇయాదేశః ఛాన్దసః.] **యత్ర** యస్మిన్ మోక్షపదే **అమృతాసః** పూర్వే అమరా జీవాత్మానః **ఆశత** ఆసతే. [అశ్నుతే వ్యాప్తికర్మా. నిఘం.౨ । ౧౮.] ॥ ౨ ॥

భావార్థః-మోక్షప్రాప్తయే ముముక్షుతా యోగాభ్యాసః సదాచారశ్చాపేక్ష్యతే ॥ ౨ ॥

౧౨౬౭. దీనియందును మరల పై విషయమే కలదు.

పదార్థము :- (ఏషః) ఈ సోమజీవాత్మ (బృహతే) మహోగొప్పదగు (దేవతాతయే) మోక్షపదమును పొందుటకు (పురు) అత్యధిక (ధియాయతే) ఋతంభరాప్రజ్ఞను పొందదలచును. (యత్ర) ఆ మోక్ష పదమునందు (అమృతాసః) పూర్వపు అమరులగు జీవాత్మలు (ఆశత) విద్యమానమైయున్నవి. ॥౨॥

భావార్థము :- మోక్షప్రాప్తికొరకు మోక్షముయొక్క అభిలాష యోగాభ్యాసము మరియు సదాచారము ఎంతయో అవసరమై యుండును. ॥౨॥

1267. This devotee meditates upon God for the full development of divine virtues, in Whom (God) the immortals have their seat or Whose bliss the emancipated souls enjoy in the state of salvation. ll2ll

౧౨౬౮. ఋషిః- అసితః కాశ్యపోదేవలో వా। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః. అథాత్మశుద్ధివిషయ ఉచ్యతే.

౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౨౬౮. ఏతం మృజన్తి మర్జ్యముప ద్రోణేష్వాయవః।

౩ ౨ ౩ ౧ ౨ర
ప్రచక్రాణం మహీరిషః ॥ ౩ ॥

౩ ౨ ౩ ౧ ౨ర ౧౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨
ప. వి:- ఏతమ్ । మృజన్తి । మర్జ్యమ్ । ఉప । ద్రోణేషు । ఆయవః । ప్రచక్రాణమ్ ।
౩ ౨ ౩ ౨ ౧౨ర
ప్ర-చక్రాణమ్ । మహీః । ఇషః ॥ ౩ ॥

పదార్థః-మహీః మహతీః **ఇషః** జ్ఞానకర్మసమ్పత్తీః **ప్రచక్రాణమ్** ప్రకర్షేణ సఞ్చితవన్తమ్. [ప్రపూర్వాత్ కరోతేర్లిటి కానజాదేశః.] **మర్జ్యమ్** శోధ్యమ్. [మృజూ శౌచాలంకారయోః, యత్ ప్రత్యయః.] **ఏతమ్** ఇమం జీవాత్మానమ్ **ఆయవః** మనుష్యాః **ద్రోణేషు** ఉపాసనారసకుణ్డేషు **ఉపమృజన్తి** ఉపశోధయన్తి ॥ ౩ ॥

భావార్థః- జీవాత్మా యదాఽవిద్యాపాపాదిభిర్లిప్యతే తదా తస్య శోధనాయ పరమేశ్వరోపాసనమపేక్ష్యతే.॥౩॥

౧౨౬౮. ఈ మంత్రములో ఆత్మశుద్ధిని గురించిన విషయముండును.

పదార్థము :-(మహీః) గొప్ప (ఇషః) జ్ఞానము మరియు కర్మయొక్క సంపదలను (ప్రచక్రాణమ్) అధికాధికముగ సంచితమొనర్చుకొనిన (మర్జ్యమ్) శుద్ధిపరచదగిన (ఏతమ్) ఈ జీవాత్మను (ఆయవః) మనుష్యులు (ద్రోణేషు) ఉపాసనారసపు గిన్నెలలో (ఉపమృజన్తి) శోధనమొనర్చుకొందురు. ॥౩॥

భావార్థము :-జీవాత్మ, అవిద్య, పాపములు మున్నగువానియందు లిప్తమైయున్నప్పుడు వాని శుద్ధికొరకు పరమేశ్వరుని ఉపాసన ఎంతయో అవసరమైయుండును. ॥౩॥

1268. Men of discrimination, purify this devotee of God, one among the kind-hearted persons, who is engaged in continuously performing various internal! and external sacrifices and who is worthy to be made perfectly pure. II3II

౧౨౬౯. ఋషిః అసితః కాశ్యపోదేవలో వా। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-స్వరః-షడ్జః.

అథపునస్తమేవ విషయమాహ.

౩౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩౧ ౨ ౩౨
౧౨౬౯. ఏష హితో వి నీయతే ఽన్తః శున్ధ్యావతా పథా ।

౧ ౨ ౩ ౨౩ ౧ ౨
యదీ తుఞ్జన్తి భూర్ణయః ॥ ౪ ॥

౩౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨ ౩౨ ౧౨ర ౩౧౨
ప. వి:– ఏషః । హితః । వి । నీయతే । అన్తరితి । శున్ధ్యావతా । పథా । యది । తుఞ్జన్తి ।
౧ ౨ర
భూర్ణ యః ॥ ౪ ॥

పదార్థః-యది చేత్ **భూర్ణయః** జ్ఞానాదిభిః పరిపూర్ణాః జనాః. [బిభ్రతి పుష్ణన్తి స్వాత్మానం యే తే భూర్ణయః. బిభర్తేః 'ఘృణిపృశ్నిపార్ష్ణిచూర్ణిభూర్ణయః. ఉ. ౪ । ౫౩ ఇతి ని ప్రత్యయః.] **తుఞ్జన్తి** పరమేశ్వరాయ ఆత్మానం సమర్పయన్తి. [తుఞ్జతిర్దానకర్మా. నిఘం.౩ । ౨౦.] తదా అనేన **శున్ధ్యావతా పథా** శుద్ధియుక్తేన మార్గేణ. [శున్ధ శుద్ధౌ, భ్వాదిః.] **అన్తః హితః** అన్తర్ముఖీకృతః **ఏషః** అయం సోమః జీవాత్మా **వి నీయతే** విశేషేణ ముక్తిం ప్రతి నీయతే ॥ ౪ ॥

భావార్థః- అహంకారం పరిత్యజ్య పరమాత్మానం ప్రతి స్వాత్మసమర్పణేన మోక్షమార్గః సరలీభవతి ॥ ౪॥

౧౨౬౯. దీనియందును అదేవిషయము గలదు.

పదార్థము :- (యది) ఒకవేళ (భూర్ణయః) జ్ఞానము మున్నగువానిచే పూర్ణమైయున్న మనుష్యులు (తుఞ్జన్తి) తాము స్వయముగ పరమేశ్వరునకు సమర్పించుకొనినప్పుడు ఈ (శున్ధ్యావతా పథా) శుద్ధియుక్తమార్గమున (అన్తః హితః) అంతర్ముఖమొనర్చబడిన (ఏషః) ఈ సోమజీవాత్మ (వి నీయతే) విశేషరూపములో మోక్షమువైపునకు కొనిపోబడును.॥౪॥

భావార్థము :- అహంకారమును వదలివేసి పరమాత్మయెడ ఆత్మసమర్పణమువల్ల మోక్షమునకు మార్గము సరళము, సుగమముగ నగును.॥౪॥

1269. When great souls who uphold humanity, give him proper instructions, this devotee who brings about others's welfare is led along the concerated path towards God Who is within. ॥4॥

౧౨౭౦. ఋషిః- అసితః కాశ్యపోదేవలో వా। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ జీవాత్మనం వర్ణయతి.

౩౨ ౩౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨౩ ౧ ౨
౧౨౭౦. ఏష రుక్మిభిరీయతే వాజీ శుభ్రే భిరంశుభిః।

౨౩ ౧ ౨ ౩ ౧౨
పతిః సింధూనాం భవన్ ॥ ౫ ॥

౩ ౨ ౩౧ ౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ ౧౨ర ౧౨ర
ప. విః - ఏషః। రుక్మిభిః। ఈయతే। వాజీ। శుభ్రేభిః। అంశుభిః। పతిః। సిన్ధూనామ్।
౧౨ర
భవన్ ॥ ౫ ॥

పదార్థః- వాజీ బలవాన్ **ఏషః** అయం సోమః జీవాత్మా **సిన్ధూనామ్** దేహస్థానాం రక్తవహానాం నాడీనామ్ **పతిః** స్వామీ **భవన్** జాయమానః సన్ **రుక్మిభిః** తేజోమద్భిః. [రోచతే ఇతి రుక్మః, రుచ దీప్తౌ, యుజిరుచితిజాం కుశ్చ. ఉ. ౧।౧౪౬ ఇతి మక్ ప్రత్యయః, చకారస్య కుత్వం చ.] **శుభ్రేభిః** స్వచ్ఛైః **అంశుభిః** మనోబుద్ధిప్రాణేన్ద్రియాదిభిః **ఈయతే** వ్యాపారం కరోతి ॥ ౫ ॥

భావార్థః-దేహాధిష్ఠాత్రా జీవాత్మనా దేహస్థాని మనోబుద్ధ్యాదీని బాహ్యాని చ సాధనాని ప్రయుజ్య సదైవోన్నతిః కార్యా ॥ ౫ ॥

౧౨౭౦. ఈ మంత్రములో జీవాత్మను గురించి వర్ణించబడుచున్నది.

పదార్థము :-(వాజీ) శక్తిమంతమగు (ఏషః) ఈ సోమజీవాత్మ (సిన్ధూనామ్) శరీరమునందు గల రక్తవాహినిలగు నాడుల (పతిః) స్వామి (భవన్) యగుచు (రుక్మిభిః) తేజోవంతము (శుభ్రేభిః) స్వచ్ఛమగు (అంశుభిః) మనస్సు, బుద్ధి, ఇంద్రియములు మున్నగువానితో (ఈయతే) కార్యము లొనర్చును.॥౫॥

భావార్థము :-శరీరముయొక్క అధికారియగు జీవాత్మను శరీరమునందున్న మనస్సు, బుద్ధి మున్నగువానిని మరియు బ్రహ్మసాధనములను ప్రయోగమొనర్చుకొనుచు నిరంతరము ఉన్నతి నొనర్చుకొనుచుండవలెను.॥౫॥

1270. This vigorous devotee full of knowledge moves along with men shining with pure rays of truth, non - violence and pure character and himself becoming like an ocean of virtues and controlling all his nerves. II5II

౧౨౭౧. ఋషిః- అసితః కాశ్యపోదేవలో వా। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ వృషభవర్ణనముఖేన దేహధారిణం జీవాత్మానం వర్ణయతి.

౩౧ ౨ర౩ ౧ ౨ ౩౧ ౨ ౩ ౨ ౧ ౨
౧౨౭౧. ఏష శృఙ్గాణి దోధువచ్ఛిశీతే యూథ్యో౩వృషా ।

౩ ౧ ౨ర౩ ౧౨
నృమ్ణా దధాన ఓజసా ॥ ౬ ॥

౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧౨ర ౩క ౨ ౧ ౨ర ౩ ౨ ౧౨ర
ప. విః - ఏషః । శృఙ్గాణి । దోధువత్ । శిశీ తే । యూథ్యః । వృషా । నృమ్ణా। దధానః ।
౧౨ర
ఓజసా ॥ ౬ ॥

పదార్థః- **ప్రథమః** వృషభపక్షే. **ఓజసా** ప్రాబల్యేన **నృమ్ణా** నృమ్ణాని బలాని. [నృమ్ణమితి బలనామ. నిఘం.౨।౯.] **దధానః** ధారయన్ **ఏషః** అయమ్ **యూథ్యః** యూథార్హః **వృషా** వృషభః **శృంగాణి** విషాణాని **దోధువత్** కమ్పయన్ **శిశీతే** పర్వతస్తమ్భాదౌ తీక్ష్ణీకరోతి ॥

ద్వితీయః మనుష్యపక్షే. **ఓజసా** బలేన **నృమ్ణా** నృమ్ణాని ధనాని. [నృమ్ణమితి ధననామ. నిఘం.౨।౧౦] **దధానః** అర్జయన్ **ఏషః** అయమ్ **యూథ్యః** యూథార్హః, సామాజికః **వృషా** అన్యేషు సుఖవర్షకో మానవః **దోధువత్** దోషాన్ కమ్పయన్ **శృంగాణి** చతురఃపురుషార్థాన్ ధర్మార్థకామమోక్షరూపాన్. [చత్వారి శృంగా ఋ. ౪।౫౮।౩, య. ౧౭।౯౧ ఇతి వచనాత్.] **శిశీతే** అభ్యస్యతి ॥ ౬ ॥

అత్రశ్లేషః, ప్రథమేఽర్థే చ స్వభావోక్తిరలఙ్కారః ॥ ౬ ॥

భావార్థః- యథా బలవాన్ వృషభః స్వభావానుసారం శిరః కమ్పయన్ స్వకీయే శృంగే పర్వతాదౌ తీక్ష్ణయతి తథా బలవాన్ మానవో ధర్మార్థకామమోక్షాన్ తీక్ష్ణయేత్ ॥ ౬ ॥

౧౨౭౧. ఈ మంత్రములో ఆబోతు వర్ణనయొనర్చుచు దేహధారియగు జీవాత్మ వర్ణన యొనర్చబడినది.

పదార్థము :-మొదట ఆబోతుపక్షములో:- (ఓజసా) శక్తివంతముగ (నృమ్ణా) బలములను (దధానః) ధారణమొనర్చుచు (ఏషః) ఈ (యూథ్యః) గోవులమందలో యుండునట్టి (వృషా) ఆబోతు (శృఙ్గాణి) కొమ్ములను (దోధువత్) ఊపుచు (శిశీతే) పర్వతము (ఖమ్బే) మున్నగువానిపై పదునుపెట్టుకొనుచున్నది.

రెండవది మనుష్యుని పక్షములో :-(ఓజసా) శక్తిద్వారా (నృమ్ణా) ధనమును (దధానః) సంపాదించుచు (ఏషః) ఈ (యూథ్యః) సమాజము మరియు (వృషా) ఇతరులపై సుఖవర్షమును కురిపించు మనుష్యుడు (దోధువత్) దోషములను కంపింపజేయుచు (శృఙ్గాణి) ధర్మ, అర్థ, కామ, మోక్షము లను ఈ నాలుగు పురుషార్థములను (శిశీతే) అభ్యసించును.॥౬॥

ఇచ్చట శ్లేషము మరియు మొదటి అర్థములో స్వభావోక్తి అలంకారములు గలవు.॥౬॥

భావార్థము :- బలిష్ఠియగు ఆబోతుస్వభావము ననుసరించి శిరమును ఊపుచు తనకొమ్ముల నెటుల పర్వతము మున్నగువానిపై తీక్షణమొనర్చుకొనునో, అటులనే శక్తిమంతుడగు మనుష్యుడు ధర్మార్థకామ మోక్షములు అను పురుషార్థములను తీక్ష్ణమొనర్చుకొనును.॥౬॥

1271. This devotee doing with might, heroic deeds and able to lead the masses, rainer of blessing, shakes off or destroys all wicked tendencies of violence which burn the people. II6II

౧౨౭౨. ఋషిః- అసితః కాశ్యపోదేవలో వా। దేవతా- పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ కీదృశో జీవాత్మా కుత్ర పరమాత్మానమనుభవతీత్యాహ.

౩౧ ౨ర ౩౧ ౨ర ౩ ౧ ౨ర
౧౨౭౨. ఏష వసూని పిబ్దనః పరుషా యయివాఀ అతి ।
౨౩ ౧ ౨
అవ శాదేషు గచ్ఛతి ॥ ౭ ॥

౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౧౨ర ౩ ౨ ౧౨ర ౧౨ర ౧ ౨ర
ప. వి:- ఏషః । వసూని । పిబ్దనః । పరుషా । యయివాన్ । అతి । అవ । శాదేషు ।
౩
గచ్ఛతి ॥ ౭ ॥

పదార్థః- పిబ్దనః స్వయముపాసనారసమాస్వాదయన్ తమ్ అన్యేభ్యో దదాతి యః సః **ఏషః** అయం జీవాత్మా **పరుషా** పరుషాణి పరిణతౌ కఠోరాణి **వసూని** భౌతికధనాని **అతి యయివాన్** అతిక్రాన్తవాన్ సన్ **శాదేషు** శాద్వలేషు శష్పప్రదేశేషు **అవగచ్ఛతి** పరమాత్మానం జానాతి అనుభవతి ॥ ౭ ॥

భావార్థః- శష్పాదినా హరితేషు రమణీకేషు స్థలేషు పరమాత్మనో విభూతిదర్శనం
౩ ౧ ౨౩౧ ౨ ౩౧ ౨ ౩౧౨ ౩ ౧ ౨ర
సుకరం భవతి. తథా చ శ్రుతిః ఉపహ్వరే గిరీణాం సంగమే చ నదీనామ్ ధియా విప్రో

అజాయత [సామ ౧౪౩] ఇతి ॥ ౭ ॥

౧౨౭౨. ఈ మంత్రములో ఎట్టి జీవాత్మ ఎచ్చట పరమాత్మయొక్క అనుభూతిని పొందగలదను విషయము గలదు.

పదార్థము :-(పిబ్దనః) స్వయముగ ఉపాసనరుచిని అనుభవించుచున్నట్టి (ఏషః) ఈ జీవాత్మ (పరుషా) కఠిన పరిణామములుగల (వసూని) భౌతిక ధనములను (అతి యయివాన్) వదలివేసి (శాదేషు) ప్రశాంత పచ్చని స్థలములందు (అవగచ్ఛతి) పరమాత్మయొక్క అనుభూతిని పొందుచుండును. ॥౭॥

భావార్థము :-గడ్డిగాదము మున్నగు పైరుపచ్చులుగల రమణీయ ప్రదేశములందు పరమాత్మయొక్క విభూతి, అనగా ఆయన శక్తియొక్క అనుభూతి సుగమముగ నుండును. 'పర్వతముల ఏకాంతస్థలములందు, నదుల సంగమములందు ధ్యానముద్వార పరమాత్మ దర్శనము సుగమముగనుండు'నని సామవేదము, అనగా దీనియందలి ౧౪౩వ మంత్రములో ఉపదేశించబడినది. ॥౭॥

1272. This devotee controlling the Pranas (Vital breaths) through the practice of Pranayama, overcomes all hard obstacles and is engaged in battles with evil tendencies. II7II

౧౨౭౩. ఋషిః-అసితః కాశ్యపోదేవలో వా। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పునర్దేహధారి జీవాత్మవిషయమాహ.

౩ ౨ ౩ ౨ఉ ౩ ౨౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౨౭౩. ఏతము త్యం దశ క్షిపో హరిం హిన్వన్తి యాతవే।
౩ ౨ ౩ ౧ ౨
స్వాయుధం మదిన్తమమ్ ॥ ౮ ॥

౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర
ప. వి:- ఏతమ్। ఉ। త్యమ్। దశ। క్షిపః। హరి మ్। హిన్వన్తి। యాత వే।
౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
స్వాయుధమ్। సు - ఆయుధమ్। మదిన్తమమ్ ॥ ౮ ॥

పదార్థః- **ఏతమ్ ఉ** ఇమం ఖలు **త్యమ్** తమ్ **స్వాయుధమ్** శోభనశస్త్రాస్త్రోపేతమ్, **మదిన్తమమ్** అతిశయేన ఉత్సాహభాజమ్ **హరిమ్** మానవమ్. [హరయ ఇతి మనుష్యనామసు

పఠితమ్. నిఘం ౨ । ౩.] **దశ క్షిపః** ప్రేరకాః దశ ప్రాణాః, దశ ప్రేరకాణి ఇన్ద్రియాణి వా **యాతవే** యాతుమ్, జ్ఞానం సమ్పాదయితుం పురుషార్థం చ కర్తుమ్ **హిన్వన్తి** ప్రేరయన్తి ॥ ౮ ॥

భావార్థః- యథా క్షేపకాః ప్రతోదా అశ్వం యాతుం ప్రేరయన్తి తథా దశ ప్రాణా దశేన్ద్రియాణి వా దేహధారిణం జీవాత్మానం కార్యం కర్తుం ప్రేరయన్తి ॥ ౮ ॥

అస్మిన్ ఖణ్డే ఆత్మశుద్ధేః పరమాత్మానుభవస్య మోక్షస్య చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిరస్తి ॥

౧౨౭౩. ఈ మంత్రములో మరల దేహధారియగు జీవాత్మ విషయమే గలదు.

పదార్థము :-(ఏతమ్ ఉ) ఈ (త్యమ్) అట్టి (స్వాయుధమ్) ఉత్తమ శస్త్రాస్త్రములను ధరించిన (మదిన్తమమ్) అత్యంత ఉత్సాహవంతులగు (హరిమ్) మనుష్యులను (దశ క్షిపః) పది ప్రేరక ప్రాణములు, లేక పది ప్రేరక ఇంద్రియములు (యాతవే) జ్ఞానసంపాదనకు అనగా పురుషార్థము నొనర్చుటకొరకు (హిన్వన్తి) ప్రేరణనిచ్చుచుండును.।౮॥

భావార్థము :-కొరడా (బెత్తము) అశ్వములను నడుపుటకు ప్రేరణ నిచ్చునటులనే పదిప్రాణములు, పది ఇంద్రియములు దేహధారియగు జీవాత్మను కర్మనొనర్చుటకు ప్రేరణనిచ్చుచుండును.।౮॥

ఈ ఖండములో ఆత్మశుద్ధి, పరమాత్మానుభూతి మరియు మోక్ష విషయముల వర్ణనయుండుటవల్ల ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పదవ అధ్యాయమందలి రెండవఖండము సమాప్తమైనది.

1273. To this devotee, who is equipped well with weapons of discrimination and dispassion, best giver of delight, ten senses (5 of perception and 5 of action) lead forward to go to the path of God, Who is the Destroyer of all sins and miseries. II8II



౧౨౭౪. ఋషిః- రాహూగణః। దేవతా- పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

తత్రాదౌ జీవాత్మవిషయ ఉచ్యతే.

౧౨౭౪. ఏష ఉ స్య వృషా రథోఽవ్యో వారేభిరవ్యత ।
గచ్ఛన్ వాజం సహస్రిణమ్ ॥ ౧ ॥

ప.వి:- ఏషః । ఉ । స్యః । వృషా । రథః । అవ్యాః । వారే భిః । అవ్యత । గచ్ఛన్ । వాజ మ్ । సహస్రిణమ్ ॥ ౧ ॥

పదార్థః- సహస్రిణమ్ సహస్రైశ్వర్యోపేతమ్ **వాజమ్** బలమ్ **గచ్ఛన్** ప్రాప్నువన్ **ఏషః ఉ** అయం ఖలు **స్యః** సః **వృషా** సుఖవర్షకః, **రథః** రంహణశీలః సోమః జీవాత్మా. [రథో రంహతేర్గతికర్మణం నిరు. ౯ । ౧౧] **అవ్యాః వారేభిః** రక్షికాయా జగన్మాతుః దోషనివారకైరుపాయైః **అవ్యత** రక్ష్యతే. [అవతేః రక్షణార్థాత్ కర్మణి లఙ్గి రూపమ్. ఆడాగమాభావశ్ఛాన్దసః.] ॥ ౧ ॥

భావార్థః- జగదమ్బాయా ఉపాసనేన మానవస్య దోషా అపగచ్ఛన్తి సద్గుణాశ్చ తస్మిన్ సమాయాన్తి ॥ ౧॥

౧౨౭౪. ఈ మొదటి మంత్రములో జీవాత్మ విషయము వర్ణించబడినది.

పదార్థము :- (సహస్రిణమ్) వేలాది ఐశ్వర్యములతోగూడిన (వాజమ్) బలమును (గచ్ఛన్) పొందుచు (ఏషః ఉ) ఈ (స్యః) అట్టి (వృషా) సుఖములను కురిపించు (రథః) గతిశీలమగు సోమజీవాత్మ (అవ్యాః వారేభిః) రక్షణయొనర్చునట్టి జగన్మాత దోషనివారక ఉపాయములతో (అవ్యత) రక్షణయొనర్చబడును. ॥౧॥

భావార్థము :- జగన్మాతయొక్క ఉపాసనచే మనుష్యుల దోషములు దూరము కాగలవు. మరియు వారిలో సద్గుణములు సమకూరుచుండగలవు. ॥౧॥

1274. This mighty and active devotee is protected from the bonds of Matter, while going towards the Almighty. II1II

౧౨౭౫. ఋషిః- రాహూగణః। దేవతా- పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః- షడ్జః.

అథ పరమాత్మదర్శనవిషయమాహ.

౧౨౭౫. ఏతం త్రితస్య యోషణో హరిం హిన్వన్త్యద్రిభిః ।
ఇన్దుమిన్ద్రాయ పీతయే ॥ ౨ ॥

ప. వి:– ఏతమ్ । త్రితస్య । యోషణః । హరిమ్ । హిన్వన్తి । అద్రిభిః । అ–ద్రిభిః ।
ఇన్దుమ్ । ఇన్ద్రాయ । పీతయే ॥ ౨ ॥

పదార్థః- **త్రితస్య** మేధయా తీర్ణతమస్య ఉపాసకస్య. [త్రితస్తీర్ణతమో మేధయా. నిరు. ౪ ।౬.] **యోషణః** ధ్యానవృత్తయః. [యాః యువన్తి మేలయన్తి పరమాత్మానం జీవాత్మనా సహ తాః యోషణః. యు మిశ్రణామిశ్రణయోః, అదాదిః.] **ఏతమ్** ఇమమ్ **హరిమ్** దోషహర్తారమ్ **ఇన్దుమ్** రసనిధిం పరమేశ్వరమ్ **ఇన్ద్రాయ పీతయే** జీవాత్మనః పానాయ **అద్రిభిః** ప్రణవజపాదిరూపైః పాషాణైః **హిన్వన్తి** ప్రేరయన్తి ॥ ౨ ॥

భావార్థః- యోగాభ్యాసేన మనుష్యః పరమాత్మానం సాక్షాత్కర్తుం క్షమతే ॥ ౨ ॥

౧౨౭౫. ఈ మంత్రములో పరమాత్మదర్శనవిషయము కలదు.

పదార్థము :- (త్రితస్య) ధారణావతి బుద్ధిలో అత్యధికముగ పెంపొందిన ఉపాసకుల (యోషణః) ధ్యానవృత్తులు (ఏతమ్) ఈ (హరిమ్) దోషరహితుడు (ఇన్దుమ్) రసనిధియగు పరమేశ్వరుని (ఇన్ద్రాయ పీతయే) జీవాత్మ ద్వారా త్రాగుటకొరకు (అద్రిభిః) ప్రణవజపము మున్నగు కల్వములు, జల్లెడలద్వార (హిన్వన్తి) ప్రేరితమొనర్చును.।౨॥

భావార్థము :- యోగాభ్యాసము ద్వార మనుష్యులు పరమాత్మ సాక్షాత్కారమును పొందుటకు సమర్థులు కాగలుగుదురు.।౨॥

1275. To this devotee of moon - like nature who is destroyer of other's miseries, the senses belonging to the person who makes people enjoy physical, vocal and mental happiness or possesses physical, mental and spiritual powers lead on with un - shakable Yogic practices to drink deep the nectar of God's bliss. II2II

౧౨౭౬. ఋషిః-రాహూగణః। దేవతా-పవమానః సోమః।

ఛన్దః-గాయత్రీ। స్వరః-షడ్జః.

అథ పరమాత్మనోఽనుగ్రహం ప్రదర్శయతి.

౩౧ ౨ర౩ ౨ ౩ ౨ఉ ౩౧ ౨
౧౨౭౬. ఏష స్య మానుషీష్వా శ్యేనో న విక్షు సీదతి ।

౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
గచ్ఛఞ్జారో న యోషితమ్ ॥ ౩ ॥

౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ర ౩ ౨
ప. వి:- ఏషః । స్యః । మానుషీషు । ఆ । శ్యేనః । న । విక్షు । సీదతి । గచ్ఛన్ । జారః । న ।
౩ ౧ ౨
యోషితమ్ ॥ ౩ ॥

పదకొండవ అధ్యాయమునందలి మొదటి ఖండము సమాప్తమైనది.

1356. O God! Thou art the Lord of those who are devoted to Thee and possess the wealth of wisdom and truth; Thou art the Lord of the souls and the Matter which are never born. Thou art the Sovereign of all people and other beings. ll3ll



౧౩౫౭. ఋషిః-పరాశరః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

తత్రాదౌ పరమాత్మవిషయమాహ.

౧ ౨ర౩౧ ౨ ౩ ౧ ౨౩౧
౧౩౫౭. ఆ జాగృవిర్విప్ర ఋతం మతీనాం
౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
సోమః పునానో అసదచ్చమూషు ।
౧౨౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧౨
సపన్తి యం మిథునాసో నికామా
౩ ౧ ౨ ౩౧౨ ౩ ౧ ౨
అధ్వర్యవో రథిరాసః సుహస్తాః ॥ ౧ ॥

౨ ౧౨ర ౧౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౨
ప. వి:- ఆ - జాగృవిః । విప్రః । వి-ప్రః । ఋతమ్ । మతీనామ్ । సోమః । పునానః ।
౩ ౧ ౨ ౧౨ర ౩ ౧౨ ౧౨ర ౩ ౧ ౨
అసదత్ । చమూషు । సపన్తి । యమ్ । మిథునాసః । నికామాః । ని - కామాః । అధ్వర్యవః ।
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
రథిరాసః । సుహస్తాః । సు - హస్తాః ॥ ౧ ॥

పదార్థః-జాగృవిః జాగరూకః, **విప్రః** విశేషేణ పూరకః **మతీనామ్** బుద్ధీనామ్ **ఋతమ్** వ్యాపారమ్. [ఋ గతి ప్రాపణయోః, నిష్ఠాయాం రూపమ్.] **పునానః** పవిత్రీ కుర్వన్, **సోమః** సత్కర్మసు ప్రేరకః పరమేశ్వరః **చమూషు** ఆత్మమనఃప్రాణాదిషు సూర్యచన్ద్రభూమణ్డలాదిషు వా లోకేషు **ఆ అసదత్** నియామకత్వేన ఆనిషణ్ణోఽస్తి, **యమ్** సోమం పరమేశ్వరమ్ **నికామాః** నిరన్తరం కామయమానాః **రథిరాసః** ఉత్కృష్టదేహరథవన్తః, **సుహస్తాః** సిద్ధహస్తాః **అధ్వర్యవః** ఉపాసనాయజ్ఞకామాః. [అధ్వర్యుః అధ్వరయుః, అధ్వరం యునక్తి, అధ్వరస్య నేతా, అధ్వరం కామయత ఇతి వా. నిరు. ౧।౭.] **మిథునాసః** స్త్రీ పురుషాః **సపన్తి** ప్రాప్నువన్తి. [షప సమవాయే, భ్వాదిః. 'సపతిః స్పృశతికర్మా' ఇతి నిరుక్తమ్.౫।౧౬] ॥౧॥

భావార్థః-దేహస్య బాహ్యజగతశ్చ సఞ్చాలనం యః కరోతి స జగదీశ్వరః సర్వైః సముపాసనీయః ॥ ౧ ॥

౧౩౫౭. ఈ మంత్రములో పరమాత్మ విషయము కలదు.

పదార్థము :- (జాగృవిః) జాగ్రత్తగా (విప్రః) విశేషరూపమున పూర్ణత్వమును ప్రదానమొనర్చువాడు (మతీనామ్) బుద్ధుల (ఋతమ్) వ్యాపారమును (పునానః) పవిత్రమొనర్చువాడు (సోమః) సత్కర్మలకు ప్రేరణ నిచ్చువాడగు పరమేశ్వరుడు (చమూషు) ఆత్మ, మనస్సు, ప్రాణము మున్నగువానియందు లేక సూర్యుడు, చంద్రుడు, భూమండలము మున్నగు లోకములలో (ఆ అసదత్) నియామకరూపమున స్థిరమైయున్నాడు. (యమ్) ఏ పరమేశ్వరుని (నికామాః) నిరంతరము దర్శించునట్టి కోరికగలిగియుండి (రథిరాసః) ఉత్కృష్టమగు శరీరరథముగల (సుహస్తాః) సిద్ధహస్తుల (అధ్వర్యవః) ఉపాసనాయజ్ఞముయొక్క ఇచ్ఛగల (మిథునాసః) స్త్రీ పురుషులు (సపన్తి) పొందుచుందురు.॥౧॥

భావార్థము :- శరీరము మరియు బాహ్యజగత్తును సంచాలనమొనర్చుచుండు ఆ జగదీశ్వరుని మానవులెల్లరును ఉత్తమరూపములో ఉపాసనయొనర్చవలెను.॥౧॥

1357. God is seated in the hearts of His true devotees who enjoy the juice of devotion. He is ever watchful (Omniscient) making up the deficiencies of those who are devoted to Him and purifying the truth of wise men. He is the true object of our hymns. Him the performers of non - violent sacrifices who are masters of the chariot of their bodies and skillful - handed paired (accompanied by their wives), and eager, follow and attain. II1II

౧౩౫౮. ఋషిః-పరాశరః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

అథ పరమాత్మమహిమానమాచష్టే

౧ ౨ ౩ ౨ఉ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
౧౩౫౮. స పునాన ఉప సూరే దధాన ఓభే అప్రా రోదసీ వీ ష ఆవః ।
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ర
ప్రియా చిద్యస్య ప్రియసాస ఊతీ సతో
౨ర ౩ ౨ ౩ ౧ ౨ర
ధనం కారిణే న ప్ర యంసత్ ॥ ౨ ॥

౨ ౩ ౨ ౧౨ర ౧ ౨ర ౧౨ర ౩౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨
స. విః- సః । పునానః । ఉప । సూరే । దధానః । ఆ - ఉభేఇతి । అప్రాః । రోదసీఇతి ।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౧౨ర
వి - సః । ఆవరితి । ప్రియా । చిత్ । యస్య । ప్రియసాసః । ఊతీ । సతః । ధనమ్ ।
౩ ౧ ౨ ౩
కారిణే । న । ప్ర । యంసత్ ॥ ౨ ॥

పదార్థః- **సః** అసౌ సోమః జగత్స్రష్టా పరమేశ్వరః **ఉభే రోదసీ** ఉభే ద్యావాపృథివ్యౌ, పృథివీం ద్యులోకవర్తినః అన్యాన్ గ్రహోపగ్రహాంశ్చేత్యర్థః **పునానః** పవిత్రీకుర్వాణః **సూరే ఉప** సూర్యస్య నియన్త్రణకక్షాయామ్ **దధానః** ధారయన్ **ఆ ప్రాః** సూర్యప్రకాశేన ఆపూరితవానస్తి. **సః** అసౌ తే ద్యావాపృథివ్యౌ **వి ఆవః చ** వివృతవాన్ అస్తి చ. [వృణోతేః లుఙి. 'మన్త్రే ఘసహ్వర.' అ. ౨ । ౪ । ౮౦ ఇతి చ్లేర్లుక్. 'ఛన్దస్యపి దృశ్యతే'. అ. ౬ । ౪ । ౭౩ ఇత్యాడాగమః. సంహితాయాం 'వీ' ఇతి ఛాన్దసో దీర్ఘః, షః ఇత్యత్ర 'పూర్వపదాత్' అ. ౮ । ౩ । ౧౦౬ ఇతి షత్వమ్.] **సతః** విద్యమానస్య **యస్య** యస్య సోమస్య పరమేశ్వరస్య, యేన సోమేన పరమేశ్వరేణ రచితా ఇత్యర్థః **ప్రియా** ప్రియాః. [సుపాం సులుక్. అ. ౭ । ౧ । ౩౯ ఇతి జసః ఆకారాదేశః.] **ప్రియసాసః** ప్రియస్య అభీష్టస్య దాతారః పదార్థాః. [ప్రియం సన్వన్తి దదతి ఇతి ప్రియసాః. జసో౽సుగాగమే ప్రియసాసః.] **ఊతీ** సర్వేషామ్ ఊత్యై రక్షాయై భవన్తి, సః అస్మభ్యమ్ **ధనమ్** ఐశ్వర్యమ్ **ప్ర యంసత్** ప్రయచ్ఛతు, **కారిణే న** యథా కర్మకరాయ వేతనం దీయతే తథా. [యంసత్ ఇత్యత్ర యచ్ఛతేర్లేటితిపి సిప్ అడాగమశ్చ.] ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. 'ప్రియా, ప్రియ' ఇతి ఛేకానుప్రాసః.

భావార్థః- **బ్రహ్మాణ్డే౽స్మిన్ ద్యావాపృథివీధారణాదిరూపా యాపి వ్యవస్థా దృశ్యతే సా సర్వాపి పరమాత్మకృతైవ. యథా కర్మకరాయ వేతనం ప్రదీయతే తథా స్తోత్రే పరమాత్మా పురుషార్థ మైశ్వర్యం చ ప్రయచ్ఛతి ॥ ౨ ॥**

౧౩౫౮. ఈ మంత్రములో పరమాత్మయొక్క మహిమను గురించి వర్ణించబడినది.

పదార్థము :-(సః) ఆ సోముడు, అనగా జగత్తునురచించిన పరమేశ్వరుడు (ఉభే రోదసీ) ద్యావా పృథివి రెండింటిని అనగా పృథివిని మరియు ద్యులోకమునందలి ఇతర గ్రహోప గ్రహములను (పునానః) పవిత్రపరచుచు మరియు (సూరే ఉప) సూర్యుని నియంత్రణకక్షయందు (దధానః) ధారణమొనర్చుచు (ఆ పప్రాః) సూర్యుని ప్రకాశముచే పరిపూర్ణమొనర్చును (సః) ఆయన ఆ ద్యావాపృథివీలోకములను (వి ఆవః చ) విస్పష్టముగకూడ చేయును. (సతః) విద్యమానమైయున్న (యస్య) ఏ సోమ పరమేశ్వరుడు రచించియున్న (ప్రియా) ప్రియమైయున్న (ప్రియసాసః) ప్రియమైన అభీష్టములను ప్రదానమొనర్చునట్టి ఏ పదార్థము (ఊతీ) అది అందరి రక్షణకొరకైయున్నదో దానిని మనము (ధనమ్) ధనమువలె (ప్ర యంసత్) ప్రదానమొనర్చవలెను. (కారిణే న) కర్మనొనర్చు సేవకులకు వేతనమునిచ్చునటుల ఇచ్చుచుండవలెను.॥౨॥

ఇచ్చట ఉపమాలంకారము గలదు. 'ప్రియా, ప్రియ'లలో ఛేకానుప్రాసము గలదు.॥౨॥

భావార్థము :- ఈ బ్రహ్మాండములో ద్యులోక, పృథివీలోకముల ధారణ మున్నగువాని ఏ వ్యవహారము చూడబడుచున్నదో, అదంతయును పరమాత్మద్వారానే చేయబడినది. సేవకులకెటుల వేతనమీయబడునో, అటులనే స్తోతలకు పరమాత్మ పురుషార్థము మరియు ఐశ్వర్యములనిచ్చును.॥౨॥

1358. The devotee of God purifies all, meditating upon the Divine Sun, he fills heaven and earth with his light and he can go freely everywhere. He discloses the secret of both worlds. May he whose dear and beneficial desires are for the protection of the world, grant us who are like his servants, the wealth of wisdom. II2II

౧౩౫౯. ఋషిః-పరాశరః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః. అథోపాసకః స్వకామనాం ప్రకటయతి.

౧ ౨౩౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౧౩౫౯. స వర్ధితా వర్ధనః పూయమానః సోమో మీఢ్వాఀ

౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
అభి నో జ్యోతిషావీత్। యత్ర నః పూర్వే పితరః

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
పదజ్ఞాః స్వర్విదో అభిగా అద్రిమిష్ణన్ ॥ ౩ ॥

౨ 3 ౨ ౧౨ర 3 ౧ ౨ ౧౨ర 3 ౨ 3 ౨ 3
ప. వి:- సః । వర్ధితా । వర్ధ నః । పూయమానః । సోమః । మీఢ్వాన్ । అభి । నః ।
౧ ౨ర 3 ౧ ౨ర 3 ౧ ౨ర 3 ౧ ౨ 3 ౨ 3 ౨ 3 ౧ ౨
జ్యోతిషా । ఆవీత్ । యత్ర । నః । పూర్వే । పితరః । పదజ్ఞాః – పద – జ్ఞాః । స్వర్విదః --
3 ౧౨ర 3 ౨ ౧౨ర 3 ౨
స్వః-విదః । అభి । గాః । అద్రిమ్ – అ – ద్రిమ్ । ఇష్ణన్ ॥ 3 ॥

పదార్థః-వర్ధితా వర్ధయితా **వర్ధనః** స్వయం వృద్ధః ప్రాప్తమహిమః ఇత్యర్థః, **పూయమానః** ఉపాసకైః గమ్యమానః. [పవతే గతికర్మా. నిఘం ౨ ।౧౪.] **మీఢ్వాన్** సుఖసేక్తా. [మిహ సేచనే, లిటః క్వసుః.] **సోమః** జగత్స్రష్టా పరమేశ్వరః **జ్యోతిషా** తేజసా **నః** అస్మాన్ **అభి ఆవీత్** అభిరక్షతు. **యత్ర** యస్యాశ్రయే విద్యమానాః పదజ్ఞాః మోక్షమార్గస్య జ్ఞాతారః **నః** అస్మాకమ్ **పూర్వే పితరః** శ్రేష్ఠాః పితృజనాః **గాః అభి** దివ్యప్రకాశరశ్మీన్ ప్రాప్తుమ్ **అద్రిమ్** పర్వతవత్ ప్రతిబన్ధకం తమోజాలమ్ **ఇష్ణన్** ఐష్ణన్ అపనయన్తి. [ఇష ఆభీక్ష్ణ్యే క్ర్యాదిః, వర్తమానే లఙ్.] **స్వర్విదః** ప్రాప్తమోక్షానన్దాశ్చ జాయన్తే ॥ 3 ॥

భావార్థః-జ్యోతిర్మయస్య పరమాత్మన ఉపాసనయా మనుష్యా అపి జ్యోతిష్మన్తో భూత్వా మోక్షం లభన్తే ॥ 3॥

౧౩౫౯. ఈ మంత్రములో ఉపాసకులు తమ అభీష్టములను ప్రకటించుచున్నారు.

పదార్థము :-(వర్ధితా) వృద్ధిపరచునట్టి (వర్ధన) స్వయముగ వృద్ధియైనట్టి, అనగా మహిమను పొందిన (పూయమానః) ఉపాసకులచే ప్రాప్తించుకొనబడుచు (మీఢ్వాన్) సుఖములను సేచనమొనర్చు (సోమః) జగద్రచయితయగు పరమేశ్వరుడు (జ్యోతిషా) జ్యోతిద్వార (నః) మమ్మ (అభి ఆవీత్) రక్షించుగాక (యత్ర) ఎవరి ఆశ్రయమున విద్యమానమైయున్న (పదజ్ఞాః) మోక్షపదమునెరిగిన (నః) మాయొక్క (పూర్వే పితరః) శ్రేష్ఠులగు పితృజనము (గాః అభి) దివ్య ప్రకాశకకిరణములను పొందుటకొరకు (అద్రిమ్) పర్వతములవంటి ఆటంకములను గలిగించునట్టి తమోజాలములను (ఇష్ణన్) దూరమొనర్చెదరో, వారు (స్వర్విదః) మోక్షానందమును ప్రాప్తింపజేయువారగుదురు. ॥3॥

భావార్థము :-జ్యోతిర్మయ పరమాత్మయొక్క ఉపాసనచే మనుష్యులుకూడ జ్యోతిష్మంతులై మోక్షమును పొందగలరు. ॥3॥

1359. May he an emancipated being on earth, having been perfectly purified by his preceptors, the strengthener and increaser of knowledge, bountiful embodiment of peace, help us with his light of wisdom, where in our sires of old who knew the meanings of the Vedic words thoroughly and therefore knew the path of true happiness, attained the Invincible Immortal God. [Such verses teach respect for experienced persons by the young]. ll3ll

౧౩౬౦. ఋషిః-ప్రగాథో ఘౌరః కాణ్వః । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః-మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౪౨

క్రమాఙ్కే పరమేశ్వరోపాసనావిషయే వ్యాఖ్యాతా.

అత్రాపి స ఏవ విషయ ఉచ్యతే.

౧ ౨౩౧ ౨ర ౩౧౨ ౩ ౧ ౨
౧౩౬౦. మాచిదన్యద్వి శంసత సఖాయో మారిషణ్యత ।
౨౩౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
ఇన్ద్రమిత్ స్తోతా వృషణం సచా సుతే ముహురుక్థా చ శంసత ॥ ౧ ॥

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ర ౩
ప. విః-మా । చిత్ । అన్యత్ । అన్ - యత్ । వి - శంసత । సఖాయః । స - ఖాయః ।
౨ ౩ ౧౨ర ౩ ౧౨ర ౧౨ర ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩
మా । రిషణ్యత । ఇన్ద్రమ్ । ఇత్ । స్తోత । వృషణమ్ । సచా । సుతే । ముహుః । ఉక్థ్యా । చ ।

శంసత ॥ ౧ ॥

పదార్థః-హే **సఖాయః** సుహృదః, యూయమ్ **అన్యత్** పరమేశ్వరాతిరిక్తం సూర్యచన్ద్రవృక్షస్థాణప్రతి మాదికమ్ **మా చిత్** నైవ ఖలు **వి శంసత** అర్చత, **మా రిషణ్యత** అనర్చనీయానామర్చనేన **మా రిషణ్యత** హింసితా న భవత. **సుతే** శ్రద్ధారసే అభిషుతే సతి **సచా** సంభూయ **వృషణమ్** ఆనన్దవర్షకమ్ **ఇన్ద్రమ్ ఇత్** పరమైశ్వర్యశాలినం పరమేశ్వరమేవ **స్తోత** స్తువీధ్వమ్, **ముహుః** పునః పునః **ఉక్థా చ** ఉక్థ్యాని చ, స్తోత్రాణీత్యర్థః **శంసత** కీర్తయత ॥ ౧ ॥

భావార్థః-ఏకస్య సర్వజ్ఞస్య సర్వాన్తర్యామినో న్యాయకారిణః. పరమేశ్వరస్యైవ పూజా సర్వైర్విధేయా. వేదేష్విన్ద్ర మిత్రవరుణాదిభిరనేకైర్నామభిరేక ఏవ పరమేశ్వరః ప్రతిపాదితో ఽస్తి ॥ ౧ ॥

౧౩౬౦. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౨౪౨వ మంత్రముపై పరమాత్మ ఉపాసన విషయములో చేయబడినది. ఇచ్చటకూడ అదేవిషయము వర్ణించబడుచున్నది.॥౧॥

పదార్థము :-(సఖాయః) ఓ మిత్రులారా! మీరు (అన్యత్) పరమేశ్వరుని తప్ప ఇతరములగు సూర్యుడు, చంద్రుడు, వృక్షములు, స్థాణువులు, ప్రతిమలు మున్నగువానిని (మా చిత్ (విశంసత) మా రిషణ్యత) పూజించదగనివాని పూజలచే హానిగ్రస్తులుగాకుండుడు. (సుతే)

శ్రద్ధారసముయొక్క అభిషుతము తరువాత (సచా) అందరును కలిసి (వృషణమ్) ఆనందవర్షమును కలిగించునట్టి (ఇన్ద్రం ఇత్) పరమైశ్వర్యవంతుడగు పరమేశ్వరుని (స్తోత) స్తుతినొనర్చుడు. మరియు (ముహుః ముహుః) మాటిమాటికి (ఉక్థా చ) స్తోత్రమును (శంసత) కీర్తించుచుండుడు.॥౧॥

భావార్థము :- సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి, న్యాయకారి, ఏకేశ్వరుడగు ఆ పరమేశ్వరుని మనుష్యులెల్లరును పూజించవలెను. వేదములందు ఇన్ద్ర, మిత్ర, వరుణ మున్నగు అనేక నామములచే ఆ పరమేశ్వరు డొక్కనిప్రతిపాదనయే కలదు.॥౧॥

1360. Glorify naught besides O friends except God, so shall no sin trouble you. Praise only Mighty God Who is the Rainer of peace and happiness, in solitude and in gatherings when the Juice of devotion is shed and say your lauds repeatedly. II1II

౧౩౬౧. ఋషిః- ప్రగాథో ఘౌరః కాణ్వః । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః-పఞ్చమః.

అథ కీదృశః స పరమేశ్వరోఽస్తీత్యాహ.

3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ర 3 ౧ ౨
౧౩౬౧. అవక్రక్షిణం వృషభం యథా జువం గాం న చర్షణీసహమ్ ।
3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧
విద్వేషణం సంవననముభయఙ్కరం
౨ర 3 ౧ ౨
మంహిష్ఠముభయావినమ్ ॥ ౨ ॥

3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧౨ర
ప. వి:- అవక్రక్షిణమ్ । అవ - క్రక్షిణమ్ । వృషభమ్ । యథా । జువమ్ । గామ్ । న ।
3 ౧ ౨ 3 ౧౨ర 3 ౧ ౨ 3 ౧౨ర 3 ౧ ౨ 3
చర్షణీసహమ్ - చర్షణి - సహమ్ । విద్వేషణమ్ - వి - ద్వేషణమ్ । సంవననమ్ । సమ్ -
౧౨ర 3 ౨ 3 ౨ ౧ ౨ర 3 ౧ ౨
వననమ్ । ఉభయఙ్కరమ్ - ఉభయమ్ - కరమ్ । మంహిష్ఠమ్ । ఉభయావినమ్ ॥ ౨ ॥

పదార్థః- అవక్రక్షిణమ్ అవక్రష్టుం సూర్యాదిలోకాన్ పరస్పరాకర్షణేన ధారయితుం శీలమస్యేతి అవక్రక్షీ తమ్, **వృషభం యథా** వర్షకం మేఘమివ **జువమ్** గన్తారమ్, మేఘోయథా వృష్టిజలేన భూమిముపగచ్ఛతి తథా ఆనన్దోపహారైః ఉపాసకాన్ ఉపగన్తారమిత్యర్థః, **గాం న** విద్యుతమివ **చర్షణీసహమ్** దుర్జనానాం పరాభవితారమ్, **విద్వేషణమ్** విగతద్వేషమ్, **సంవననమ్** స్తోతృభిః

సంభజనీయమ్, **ఉభయంకరమ్** ఉభయస్య ద్యావాపృథివీరూపస్యకర్తారమ్, **మంహిష్ఠమ్** దాతృతమమ్, **ఉభయావినమ్** నిగ్రహానుగ్రహోభయగుణోపేతమ్, ఇన్ద్రం పరమాత్మానం స్తోతా ఇతి పూర్వమన్త్రాదాకృష్యతే. [బహులం ఛన్దసి. అ. ౭ । ౨ । ౧౨౨ ఇత్యత్ర 'ఛన్దసివినిప్రకరణేఽష్ట్రామేఖలాద్వయోభయరుజాహృదయానాం దీర్ఘశ్చేతి వక్తవ్యమ్' ఇతి వార్తికేన ఉభయశబ్దాన్మత్వర్థే విని ప్రత్యయో దీర్ఘత్వం చ.] ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః ॥ ౨ ॥

భావార్థః-గగనే నిరాధారమాకర్షణరజ్జ్వా లోకలోకాన్తరాణాం ధారయితా, సజ్జనానాముత్సాహయితా, దుర్జనానాం దణ్డయితా, జగత్స్రష్టా, పరమైశ్వర్యవాన్ జగదీశ్వరః సర్వైః సముపాస్యః ॥ ౨ ॥

౧౩౬౧. ఈ మంత్రములో ఆ పరమేశ్వరుడెట్లుండు నను విషయముకలదు.

పదార్థము :-(అవక్రక్షిణమ్) సూర్యుడు మున్నగు లోకములను ఆకర్షణద్వారా ధారణమొనర్చునట్టి (వృషభం, యథా) వర్షములను కురిపించు మేఘములవలె (జువమ్) ఉపాసకులవద్దికి చేరునట్టి, అనగా వర్షజలముల ద్వారా భూమిపైచేరునటులనే ఆనందముల ఉపహారములతో చేరునట్టి (గాం న) విద్యుత్తువలె (చర్షణీసహమ్) దుర్జనులను తిరస్కరించునట్టి (విద్వేషణమ్) ద్వేషరహితులగు (సంవననమ్) స్తోతలచే భజించదగిన (ఉభయఙ్కరమ్) ద్యులోక, భూలోకముల రచయిత (మంహిష్ఠమ్) మహాదాత (ఉభయావినమ్) నిగ్రహము మరియు అనుగ్రహ మను రెండుగుణములచే గూడిన ఇంద్రపరమాత్మయొక్క (స్తోత) స్తుతులనొనర్చుడు. [ఇచ్చట 'స్తోత'యను పదము పూర్వమంత్రమునుండి గ్రహించబడినది].।౨॥

దీనియందు ఉపమాలంకారము గలదు.

భావార్థము :-ఆకాశమునందు ఎట్టి ఆధారములేకుండనే ఆకర్షణరూపదారముతో లోకలోకాంతరములను ధారణమొనర్చునట్టి, సజ్జనులను ఉత్సాహపరచునట్టి, దుర్జనులను దండించునట్టి, జగద్రచయితయగు పరమైశ్వర్యవంతుడగు జగదీశ్వరుని మనుష్యులెల్లరును ఉత్తమరీతిలో ఉపాసనయొనర్చవలెను.।౨॥

1361. Glorify Him O friends, Who controls all worlds. Who is Powerful and Swift like a Bull, Conqueror of men and Bounteous like a cow; Who is free from enmity towards any one, is the object of our devotion, Cause of both creation and dissolution of the universe, Most Munificent and Protector of the life of good as well as wicked people. II2II

౧౩౬౨. ఋషిః-మేధాతిథిః కాణ్వః । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః-మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౫౧

క్రమాఙ్కే స్తోత్రవిషయే వ్యాఖ్యాతా. అత్ర స్తోతృవిషయ ఉచ్యతే.

౨ ౩ ౧ ౨ర ౩ ౨౩ ౧ ౨
౧౩౬౨. ఉదుత్యే మధుమత్తమా గిరః స్తోమాస ఈరతే ।
౩ ౧౨ ౩౧ ౨ర ౩ ౨ ౩ ౧౨
సత్రాజితో ధనసా అక్షితోతయో వాజయన్తో రథా ఇవ ॥ ౧ ॥

౨ ౩ ౨ ౧౨ర ౧౨ర ౧ ౨ర ౩ ౧౨
ప. వి:- ఉత్ - ఉ । త్యే । మధుమత్తమాః । గిరః । స్తోమాసః । ఈరతే । సత్రాజితః -
౩ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౧౨ర ౩
సత్రా - జితః । ధనసాః -ధన - సాః । అక్షితోతయః - అక్షిత - ఊతయః ।
౧ ౨ ౧౨ర ౩
వాజయన్తః । రథాః । ఇవ ॥ ౧ ॥

పదార్థః-సత్రాజితః సత్యజితః, **ధనసాః** భౌతికమాధ్యాత్మికం చ ధనం సంభజమానాః ప్రయచ్ఛన్తశ్చ. [షణ సమ్భక్తౌ, భ్వాదిః. షణుదానే, తనాదిః.] **అక్షితోతయః** అక్షీణరక్షాః **వాజయన్తః,** బలకార్యాణి కుర్వన్తః **త్యే** తే **మధుమత్తమాః** మధురతమ వ్యవహారాః, **స్తోమాసః** స్తోతారః. [స్తోమాసః స్తుతికర్తారః ఇతి ఋ. ౫ ।౮౪ ।౨ భాష్యే ద...] **గిరః** విద్వాంసః. [గృణన్తి యే తే గిరో విద్వాంసః ఇతి ఋ. ౧ ।౬ ।౬ భాష్యే ద...] **రథాః ఇవ** విమానయానానీవ **ఉదీరతే ఉ** ఉద్గచ్ఛన్తి, ఉద్యమినో భవన్తి ఖలు ॥ ౧ ॥

అత్రోపమాలఙ్కారః ॥ ౧ ॥

భావార్థః- పరమాత్మోపాసకా మనసా వాచా కర్మణా చ సత్యాః పరోపకారిణో మధురా బలినః పురుషార్థినశ్చ భూత్వా స్వకీయం పరేషాం చోత్కర్షం సాధయన్తి ॥ ౧ ॥

౧౩౬౨. ఈ మొదటి ఋచయొక్క వాఖ్య పూర్వార్చికయందలి ౨౫౧వ మంత్రముపై స్తోత్రములవిషయములో యొనర్చబడినది. ఇప్పుడిచట స్తోతల విషయములో వర్ణించబడుచున్నది.।

పదార్థము :-(సత్రాజితః) సత్యమును జయించువాడు (ధనసాః) భౌతిక మరియు ఆధ్యాత్మిక ధనములను పొందు మరియు దానమొనర్చునట్టి (త్యే) ఆ (మధుమత్తమాః) అత్యంత మధుర వ్యవహారములుగల (స్తోమాసః) స్తోతలగు (గిరః) విద్వాంసులు (రథాః ఇవ) విమానయానములవలె (ఉదీరతే ఉ) పైకివెళ్లుదురు, అనగా ప్రయత్నశీలురగుదురు.॥౧॥

దీనిలో ఉపమాలంకారము గలదు.

భావార్థము :-పరమాత్మ ఉపాసకులు మనస్సు, వాణి మరియు కర్మలద్వార సత్యము, పరోపకారము, మధురము, శక్తిమంతులుగ మరి పురుషార్థపరులుగనై స్వయముగ ఉన్నతినొందుచు ఇతరుల ఉన్నతికిని సహకరించుచుందురు.॥౧॥

1362. These Vedic songs which are exceedingly sweet, these hymns of praise ascend to Thee O God, like ever - conquering chariots which display their strength, gain wealth and give un - failing help. II1II

౧౩౬౩. ఋషిః-మేధాతిథిః కాణ్వః । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః-ప్రగాథః (సతోబృహతి) । స్వరః-పఞ్చమః.

అథ స్తోతౄణాముపలబ్ధిమాహ.

౧౨ ౩ ౧ ౨౩ ౧ ౨ ౩ ౨౩ ౨ ౩౧౨
౧౩౬౩. కణ్వా ఇవ భృగవః సూర్యా ఇవ విశ్వమిద్ధీతమాశత ।
౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ఇన్ద్రం స్తోమేభిర్మహయన్త ఆయవః
౩ ౧ ౨
ప్రియమేధాసో అస్వరన్ ॥ ౨ ॥

౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨
ప.వి:- కణ్వాః । ఇవ । భృగవః । సూర్యాః - ఇవ । విశ్వమ్ । ఇత్ - ధీతమ్ ।
౩ ౧౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
ఆశత । ఇన్ద్రమ్ । స్తోమేభిః । మహయన్తః । ఆయవః । ప్రియమేధాసః । ప్రియ -
౩
మేధాసః । అస్వరన్ ॥ ౨ ॥

పదార్థః-ప్రియమేధాసః ప్రియప్రజ్ఞాః. [ప్రియమేధః ప్రియా అస్య మేధా. నిరు. ౩ । ౧.] **ఆయవః** మనుష్యాః **ఇన్ద్రమ్** పరమేశ్వరమ్ **మహయన్తః** పూజయన్తః **స్తోమేభిః** సామస్తోత్రైః **అస్వరన్** స్తువన్తి. [స్వృశబ్దోపతాపయోః, భ్వాదిః.] తతశ్చ **కణ్వాః ఇవ** మేధావినో బ్రహ్మవర్చస్వినో బ్రాహ్మణాః ఇవ, **సూర్యాః ఇవ** ఆదిత్యాః ఇవ చ **భృగవః** తేజస్వినః సన్తః. [భ్రస్జపాకే. ప్రథిమ్రదిభ్రస్జాం సమ్ప్రసారణం సలోపశ్చ. ఉ. ౧ । ౨౮ ఇత్యనేన కుః ప్రత్యయః సమ్ప్రసారణం సలోపశ్చ.] **విశ్వమ్ ఇత్** సర్వమేవ **ధీతమ్** ఆధ్యాతమ్, అభీష్టమ్ **ఆశత** ప్రాప్నువన్తి ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః ॥౨॥

భావార్థః-పరమాత్మోపాసకాస్తేజస్వితామాత్మవిశ్వాసం చ ప్రాప్య పురుషార్థం కుర్వాణాః సర్వం సమీహితం లభన్తే ॥ ౨ ॥

౧౩౬౩. ఈ మంత్రములో స్తోతల ఉపలబ్ధిని గురించి వర్ణించబడినది.

పదార్థము :-(ప్రియమేధాసః) ఎవరికి మేధ ప్రియమై యున్నదియో అట్టి (ఆయవః) మనుష్యులు (ఇన్ద్రమ్) పరమేశ్వరుని (మహయన్తః) స్తోత్రమొనర్చుచు (స్తోమేభిః) సామగాన స్తోత్రములచే (అస్వరన్) ఆయనను స్తుతియొనర్చెదరు. ఆ తరువాత వారు (కణ్వాః ఇవ) మేధావి బ్రహ్మవర్చస్వియగు బ్రాహ్మణులవలె మరియు (సూర్యాః ఇవ) సూర్యునివలె (భృగవః) తేజస్విగనగుచు (విశ్వం ఇత్) సమస్త (ధీతమ్) ఆలోచించిన అభీష్టములను (ఆశత) పొందుదురు.॥౨॥

దీనియందు ఉపమాలంకారముగలదు.॥౨॥

భావార్థము :-పరమాత్మ ఉపాసకులు తేజస్వితము మరియు ఆత్మవిశ్వాసమును పొంది పురుషార్థ పూర్వకముగ సకలకోరికలను పొందుదురు.॥౨॥

1363. Those persons who like wise men have destroyed all their sins and ignorance and have become like the suns, attain God Who is All - pervading and worthy of meditation. The men who love pure intellect, sing the glory of God with their lauds and chant the Vedic hymns. II2II

౧౩౬౪. ఋషిః-త్ర్యరుణత్రసదస్యూ । దేవతా-పవమానః సోమః ।
ఛన్దః-పిపీలికామధ్యా అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ४౭౭

క్రమాజ్కో స్వాన్తరాత్మనో వీరపురషస్య చ విషయే వ్యాఖ్యాతా.

అత్ర పరమాత్మ విషయ ఉచ్యతే.

౨౩ ౧ ౨ర౩ ౧౨ ౩ ౧౨ ౩ ౧ ౨ ౩౧౨
౧౩౬౪. పర్యూ షు ప్ర ధన్వ వాజసాతయే పరి వృత్రాణి సక్షణిః ।

౩ ౨౩౧౨ ౩ ౧ ౨
ద్విషస్తరధ్యా ఋణయా న ఈరసే ॥౧॥

౧౨ర 3 ౨ 3 ౧౨ర ౧౨ర 3 ౧౨ర 3 ౧ ౨
ప.వి:–పరి । ఊ॰ । సు । ప్ర । ధన్వ । వాజసాతయే । వాజ–సాతయే । పరి । వృత్రాణి ।

3౧ ౨ 3 ౧౨ర 3 ౨ 3౧ ౨ 3 ౨ 3 ౨ 3
సక్షణిః– స – క్షణిః । ద్విషః । తరధ్యై । ఋణయాః –ఋణ – యాః । నః । ఈరసే ॥౧॥

పదార్థః- హే పవమాన సోమ పవిత్రకారిన్ జగత్స్రష్టః పరమాత్మన్! త్వమ్ **వాజసాతయే** బలప్రదానాయ, అస్మాన్ **సు** సమ్యక్ **పరి ప్ర ధన్వ ఉ** పరిప్రాప్నుహి ఖలు, **సక్షణిః** విఘ్నవినాశకః త్వమ్ **వృత్రాణి** జీవనమార్గే యోగమార్గే వా సమాగతాన్ విఘ్నాన్ **పరి ప్ర ధన్వ** పరితః ఆక్రామస్వ. **ఋణయాః** అస్మాకం ఋషిఋణ-దేవఋణ-పితృ ఋణానామ్ అన్యేషాం చ ఋణానాం యాపయితా త్వమ్ **ద్విషః** ద్వేషవృత్తీః **తరధ్యై** తరీతుమ్ **నః ఈరసే** అస్మాన్ ప్రాప్నుహి ॥

ఋణాని చ త్రీణి యథా -[జాయమానో వై బ్రాహ్మణస్త్రిభిర్ఋణవా జాయతే. బ్రహ్మచర్యేణ ఋషిభ్యో, యజ్ఞేన దేవేభ్యః, ప్రజయా పితృభ్యః, ఏష వా అనృణో యః పుత్రీ యజ్వా బ్రహ్మచారివాసీ [తై. సం. ౬ । 3 । ౧౦ । ౫.] ఇతి. ॥౧॥

భావార్థః-మనుష్యోఽన్యేషాం సహాయతాముపయుజ్య తాన్ ప్రతి ఋణవాన్ జాయతే. మాతాపితరౌ గురూన్ సమాజం రాష్ట్రమన్యాంశ్చ ప్రతి తస్య యాని ఋణాని భవన్తి తాని పరమేశ్వరప్రేరణయా స సోపకారస్మరణం సధన్యవాదం యాపయతి ॥ ౧ ॥

౧3౬౫. ఈ ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౪౨౮ వ మంత్రముపై మన అన్తరాత్మ, వీరుల ప్రోత్సాహవిషయములో మరియు ఇచ్చట పరమేశ్వరవిషయములో చేయబడినది.

పదార్థము:- ఓ పవమాన సోమ అనగా పవిత్రమొనర్చు, జగత్స్రష్టవగు పరమాత్మా; నీవు (వాజసాతయే) బలము నిచ్చుటకు మమ్మ (సు) ఉత్తమముగ (పరి ప్ర ధన్వ) నలువైపులనుండి ప్రాప్తించుము. (సక్షణిః) విఘ్నవినాశకుడవగు నీవు (వృత్రాణి) జీవనమార్గము, లేక యోగమార్గములకు అడ్డుతగులునట్టి విఘ్నములపై (పరి ప్ర ధన్వ) నలుదిశలనుండి ఆక్రమణ మొనర్చుము(ఋణయాః) మాయొక్క ఋషిఋణము, దేవఋణము, పితృఋణములను మరియు ఇతర ఋణములనుండి విముక్తమొనర్చుజేయు నీవు (ద్విషః) ద్వేషవృత్తులను (తరధ్యై) పరాస్తమొనర్చుటకు (నః ఈరసే) మాకు లభ్యమగుము.

తైత్తిరీయ సంహితయందు మూడు ఋణముల లెక్కించుచు ఇట్లు చెప్పబడినది. అనగా ఉత్పన్నమగుచు బ్రాహ్మణుడు మూడు విధములుగా ఋణగ్రస్తుడగుచున్నాడు. ఋషులయెడ బ్రహ్మచర్యముచే, దేవతలయెడ యజ్ఞములచే మరియు పితృజనులయెడ సంతానము (ప్రజ)లచే.

వారు ఆచార్యాధీనములో బ్రహ్మచర్యావాస మొనర్చునప్పుడు, యజ్ఞమొనర్చునప్పుడు మరియు సంతానవంతుడైనప్పుడు క్రమముగ ఈ ఋణములనుండి విముక్తుడగుచుండును. (తైత్తి. సం. ౬ -3-౧౦-౫) ॥ ౧ ॥

భావార్థము:- మనుష్యులు ఇతరుల సహాయము నుపయోగించుకొని వారియెడ ఋణగ్రస్తులైపోవుదురు. తల్లిదండ్రులు, గురుజనులు, సమాజము, రాష్ట్రము ఇతర ఉపకారులగు వారియెడ ఏ ఋణములుండునో వానిని పరమాత్మప్రేరణచే అట్టి ఉపకారములను స్మరణ పూర్వకముగ ధన్యవాదములతో గూడ చెల్లించుకొనుచుండవలెను. ॥ ౧ ॥

1364. O God, grant us strength to grow for the acqisition of true knowledge and destroy all our sins as Thou art Omnipresent and Omniscient. Thou speedest to quell all feeling of animosity, like one exacting debts. II1II

౧౩౬౫. ఋషిః-త్ర్యరుణత్రసదస్యూ । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-పిపీలికామధ్యా అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

అథ పరమేశ్వరం స్తౌతి.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౩౬౫. అజీజనో హి పవమాన సూర్యం విధారే శక్మనా పయః ।

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
గోజీరయా రంహమాణః పురన్ధ్యా ॥ ౨ ॥

౧౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧౨ర ౧౨ర
ప. వి:- అజీజనః । హి । పవమాన । సూర్యమ్ । విధారే - వి - ధారే । శక్మనా ।
౧౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర ౧౨ర ౧౨ర ౩
పయః । గోజీరయా - గో - జీరయా । రంహమాణః । పురన్ధ్యా - పురమ్ - ధ్యా ॥౨॥

పదార్థః-హే **పవమాన** పావక సర్వాన్తర్యామిన్ పరమేశ్వర! త్వమ్ **సూర్యమ్** ఆదిత్యమ్ **అజీజనః హి** ఉత్పాదితవానసి ఖలు, అపి చ **శక్మనా** శ్వశక్త్యా **విధారే** విధారకే అన్తరిక్షే **పయః** మేఘజలమ్ **అజీజనః** ఉత్పాదితవానసి. త్వమ్ **గోజీరయా** గోజీవయా, భూమణ్డలస్య జీవనేచ్ఛయా పురన్ధ్యా భూయస్యా ప్రజ్ఞయా క్రియయా చ. [పురన్ధిర్బహుధీః. నిరు. ౬ । ౧౩. ధీః ఇతి కర్మనామ ప్రజ్ఞానామ చ. నిఘం.౨ । ౧ , ౩ । ౯.] **రంహమాణః** త్వరమాణః భవసీతి శేషః ॥ ౨ ॥

భావార్థః- బ్రహ్మాణ్డస్థాని సూర్యవిద్యున్నక్షత్రపర్జన్యాదీని సర్వాణి విలక్షణాని వస్తూని పరమాత్మనైవ విరచితాని, నైషాం నిర్మాణే కస్యచిన్మనుష్యస్య సామర్థ్యమస్తి. స సర్వేషాం హితకామ్యయా బుద్ధిపూర్వకం చేష్టమానో వర్తతే ॥ ౨ ॥

౧౩౬౫. ఈ మంత్రములో పరమేశ్వరుని స్తుతించబడినది.॥౨॥

పదార్థము :-(పవమాన) పవిత్రకర్తవు, సర్వాంతర్యామివగు ఓ పరమేశ్వరా! నీవు (సూర్యమ్) సూర్యుని (అజీజనః హి) ఉత్పన్నమొనర్చినావు. మరియు (శక్మనా) నీ శక్తిచే (విధారే) ఆధారరహితమగు అంతరిక్షములో (పయః) మేఘజలములను (అజీజనః) ఉత్పన్నమొనర్చినావు. నీవు (గోజీరయా) భూమండలముయొక్క జీవితేచ్ఛతో (పురన్ధ్యా) అత్యధికయజ్ఞముల మరియు క్రియలద్వార (రంహమాణః) శీఘ్రకారివగుచుందువు.॥౨॥

భావార్థము :- బ్రహ్మాండములో స్థిరమైన సూర్యుడు, విద్యుత్తు, నక్షత్రములు, మేఘములు మున్నగువాని నన్నింటిని మరియు విలక్షణమగు వస్తువులను పరమాత్మయే రచించినాడు. వీని నిర్మాణములో ఏ మనుష్యుని సామర్థ్యములేదు. ఆయన అందరి హితమునుగోరుచు బుద్ధిపూర్వకములగు చేష్టలను చేయును.॥౨॥

1365. O Purifier, Thou hast created the sun with rain in un-supported sky by Thy vivifying Power which upholds the whole World. Thou art Almighty. II2II

౧౩౬౬. ఋషిః- త్ర్యరుణత్రసదస్యూ । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-పిపీలికామధ్యా అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

తత్ర తృతీయా ఋక్ పూర్వార్చికే ४३२

క్రమాఙ్కే పరమాత్మానం జీవాత్మానం రాజానం చ సమ్బోధితా.

అత్ర పరమాత్మవిషయే వ్యాఖ్యాయతే.

౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౩౬౬. అను హిత్వా సుతం సోమ మదామసి మహే సమర్యరాజ్యే ।

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
వాజాఀ అభి పవమాన ప్ర గాహసే ॥ ३ ॥

ప. వి:- అను । హి । త్వా । సుతమ్ । సోమ । మదామసి । మహే। సమర్యరాజ్యే - సమర్య - రాజ్యే । వాజాన్ । అభి । పవమాన । ప్ర - గాహసే ॥ 3 ॥

పదార్థః-హే **సోమ** బ్రహ్మాణ్డస్య సమ్రాట్ జగదీశ్వర! **మహే** మహతి **సమర్యరాజ్యే** సమరేణ దేవాసురసఙ్గ్రామేణ ప్రాప్తం సమర్యం తస్మిన్ రాజ్యే, అన్తరే స్వరాజ్యే ఇత్యర్థః, వయమ్ **సుతం త్వా** హృదయే ప్రకటీభూతం త్వామ్ **అను** అనులక్ష **మదామసి హి** మోదామహే ఖలు. [మదీ హర్ష గ్లేపనయోః, భ్వాదిః.] హే **పవమాన** పావక పరమాత్మన్! త్వమ్ **వాజాన్** బలాని, **అభి ప్ర గాహసే** అవగాహసే, అతోఽస్మభ్యమపి బలాని దేహీతి భావః ॥ 3 ॥

భావార్థః-స్వాన్తరాత్మని ప్రచ్ఛన్నం పరమాత్మానం ప్రకటీకృత్యాత్మబలం పరమాహ్లాదశ్చ ప్రాప్తుం శక్యతే ॥3॥

౧౩౬౬. ఈ మూడవ ఋచ పూర్వార్చికయందలి ౪౩౨వ మంత్రము. అచ్చట పరమాత్మ, జీవాత్మలను సంబోధన మొనర్చబడినది. ఇపుడిచ్చట పరమాత్మవిషయములో వ్యాఖ్యానించబడుచున్నది.

పదార్థము :-(సోమ) బ్రహ్మాండముయొక్క చక్రవర్తివగు ఓ జగదీశ్వరా! (మహే) మహా (సమర్యరాజ్యే) దేవాసురసంగ్రామముచే సంప్రాప్తించిన అంతరిక్షసామ్రాజ్యములో మేము (సుతం త్వా) హృదయమునందు ప్రకాశితమైన నిన్ను (అను) లక్ష్యమునందుంచుకొని (మదామసి హి) ఆనందితులమగుచుందుము. (పవమాన) పవిత్రమొనర్చునట్టి ఓ పరమేశ్వర! నీవు (వాజాన్) బలములందు (అభి ప్ర గాహసే) అవగాహనమొనర్చెదవు. కావున మాకు బలమునిమ్ము అని దీనిభావము. ॥3॥

భావార్థము :-మన అంతరాత్మయందు దాగియున్న పరమాత్మను ప్రత్యక్షపరచి అనగా మేల్కొలిపి ఆత్మబలము మరియు పరమ ఆనందమును ప్రాప్తించుకొనవచ్చును. ॥3॥

1366. May we rejoice living under the protection of good kings, realising Thy presence in our hearts. O Purifier, Thou enterest into mighty deeds. (It is by the Grace and help of the Omnipotent God), that a man is able to do mighty works. II3II

౧౩౬౭. ఋషిః- అగ్నయోధిష్ణ్యా ఐశ్వరాః । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః- ద్విపదావిరాట్ పఙ్క్తిః । స్వరః- పఞ్చమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౪౨౭

క్రమాఙ్కే పరమాత్మవిషయే వ్యాఖ్యాతా.

అత్ర బ్రహ్మానన్దవిషయ ఉచ్యతే.

౨౩ ౨ ౩౧ ౨ ౩ ౨౩
౧౩౬౭. పరి ప్ర ధన్వేన్ద్రాయ సోమ స్వాదుర్మి

౧ ౨ ౩ ౧ ౨ర
త్రాయ పూష్ణే భగాయ ॥ ౧ ॥

౧౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
ప. వి:– పరి । ప్ర । ధన్వ । ఇన్ద్రాయ । సోమ । స్వాదుః । మిత్రాయ – మి – త్రాయ ।
౩ ౨ ౧౨ర
పూష్ణే । భగాయ ॥౧॥

పదార్థః- హే **సోమ** బ్రహ్మానన్దరస! **స్వాదుః** మధురః త్వమ్ **మిత్రాయ** మిత్రభూతాయ, **పూష్ణే** పోషకాయ, **భగాయ** సేవనీయాయ **ఇన్ద్రాయ** జీవాత్మనే **పరి ప్ర ధన్వ** పరి ప్రస్రవ ॥౧॥

భావార్థః- పరమేశ్వరస్య సకాశాత్ ప్రస్రుతం పరమానన్దరసం పీత్వా జీవాత్మని కాచిదపూర్వా శక్తిః సముదేతి ॥౧॥

౧౩౬౭. ఈ ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౪౨౭వ మంత్రమునకచట పరమాత్మ విషయములో చేయబడియుండెను. ఇపుడిచ్చట బ్రహ్మానందమువిషయములో జరిగినది.

పదార్థము :-(సోమ) ఓ బ్రహ్మానందరసమా! (స్వాదుః) మధురమగు రుచిగల నీవు (మిత్రాయ) మిత్రుడు (పూష్ణే) పోషణకర్త (భగాయ) సేవనీయుడగు (ఇన్ద్రాయ) జీవాత్మకొరకు (పరి ప్ర ధన్వ) ప్రవహించుము.॥౧॥

భావార్థము :-పరమేశ్వరునుండి ప్రవహించునట్టి పరమానందరసమును పానమొనర్చిన జీవాత్మలో ఒక విలక్షణమగు శక్తి ఉత్పన్నమైపోవును.॥౧॥

1367. O God source of peace, flow Thou on to the soul which is friendly to all creatures, which nourishes all and is to be adored by all on account of its virtues. Thou art Sweetness Perfect. II1II

౧౩౬౮. ఋషిః- అగ్నయో ధిష్ణ్యా ఐశ్వరాః । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః- ద్విపదావిరాట్ పఙ్క్తిః । స్వరః- పఞ్చమః.

అథ పునర్ బ్రహ్మానన్దవిషయమాహ.

౧౩౬౮. ఏవా మృతాయ మహే క్షయాయ స
శుక్రో అర్ష దివ్యః పీయూషః ॥ ౨ ॥

ప.వి:- ఏవ । అమృతాయ । అ - మృతాయ । మహే । క్షయాయ । సః । శుక్రః ।
అర్ష - దివ్యః । పీయూషః ॥ ౨ ॥

పదార్థః:- హే సోమ! హే బ్రహ్మానన్ద! **సః** అసౌ **శుక్రః** పవిత్రః, **దివ్యః** అలౌకికః **పీయూషః** పాతుం యోగ్యః. [అత్ర పీఙ్ పానే ధాతోః 'పీయేరూషన్' ఉ. ౪ ।౭౭. ఇతి ఊషన్ ప్రత్యయః.] త్వమ్ **ఏవ** సత్యమ్ **అమృతాయ** అస్మాకమ్ అమరపదలాభాయ **మహే** మహతే **క్షయాయ** నివాసకాయ ధర్మార్థకామలాభాయ చ **అర్ష** ప్రస్రవ ।౨॥

భావార్థః:- బ్రహ్మానన్దరసపానేన మనుష్యో ధర్మార్థకామమోక్షాన్ సాద్ధుం క్షమతే ।౨॥

౧౩౬౮. ఈ మంత్రములో మరల బ్రహ్మానందరస విషయమే కలదు.

పదార్థము :- ఓ సోమ! ఓ బ్రహ్మానందమా! (సః) అట్టి (శక్రః) పవిత్రమగు (దివ్యః) అలౌకికమగు (పీయూషః) పానమొనర్చదగిన నీవు (ఏవ) వాస్తవముగ (అమృతాయ) మా అమరపదవి ప్రాప్తికొరకు మరియు (మహే) మహాగొప్ప (క్షయాయ) నివాసకధర్మము, అర్థము మరియు కామముల ప్రాప్తికొరకు (అర్ష) ప్రవహించవలెను. ।౨॥

భావార్థము :- బ్రహ్మానందరసముయొక్క పానమువల్ల మనుష్యులు ధర్మ, అర్థ, కామ, మోక్షములను సాధించుకొనగలరు. ।౨॥

1368. O God! Thou Who art Perfectly pure and like the Divine Nectar of Bliss, enable us to attain Immortality and Emancipation which is a Great Shelter. II2II

౧౩౬౯. ఋషిః- అగ్నయోధిష్ణ్యా ఐశ్వరాః । దేవతా- పవమానః సోమః ।

ఛన్దః- ద్విపదావిరాట్ పఙ్క్తిః । స్వరః- పఞ్చమః.

అథ పునరపి స ఏవ విషయ ఉచ్యతే.

౧౩౬౯. ఇన్ద్రస్తే సోమ సుతస్య పేయాత్ క్రత్వే
దక్షాయ విశ్వే చ దేవాః ॥ 3 ॥

ప. వి:– ఇన్ద్రః । తే । సోమ । సుతస్య । పేయాత్ । క్రత్వే । దక్షాయ । విశ్వే । చ ।
దేవాః ॥ 3 ॥

పదార్థః- హే **సోమ** బ్రహ్మానన్దరస! **సుతస్య** పరమాత్మనః సకాశాత్ ప్రస్రుతస్య **తే** త్వామ్ **క్రత్వే** కర్మణే **దక్షాయ** బలాయ చ **ఇన్ద్రః** జీవాత్మా **పేయాత్** ఆస్వాదయేత్, **విశ్వే చ దేవాః** అన్యే చ ప్రకాశకాః మనోబుద్ధి జ్ఞానేన్ద్రియాదయః పేయాసుః ఆస్వాదయేయుః ॥ 3 ॥

భావార్థః- బ్రహ్మానన్దరసపానేన మనుష్య ఆత్మబలీ కర్మయోగీ చ జాయతే ॥ 3 ॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మనో బ్రహ్మానన్దస్య చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిర్వేద్యా.

౧౩౬౯. ఈ మంత్రమునందును మరల పై విషయమే కలదు.

పదార్థము :-(సోమ) ఓ బ్రహ్మానందరసమా! (సుతస్య) పరమాత్మవద్దినుండి ప్రవాహితమైనట్టి (తే) నిన్ను (క్రత్వే) కర్మలొనర్చుటకొరకు మరియు (బలాయ) శక్తులప్రాప్తికొరకు (ఇన్ద్రః) జీవాత్మ (పేయాత్) పానమొనర్చవలెను. (విశ్వే చ దేవాః) మరియు ఇతరములగు సమస్త ప్రకాశకమగు మనస్సు, బుద్ధి, జ్ఞానేంద్రియములు మున్నగునవియును పానమొనర్చవలెను. ॥3॥

భావార్థము:- బ్రహ్మానందరసపానమువల్ల మనుష్యులు, ఆత్మబలురు మరియు కర్మయోగులగుదురు. ॥3॥

ఈ ఖండములో పరమాత్మ మరియు బ్రహ్మానందవిషయము వర్ణించబడియున్నందున ఈ ఖండమునకు పూర్వఖండముతో గూడ సంబంధము గలదని ఎరుగవలెను.

పదకొండవ అధ్యాయమందలి రెండవఖండము ముగిసినది.

1369. Let the soul O God! drink deep of Thy juice (of devotion) for wisdom and all enlightened truthful persons for strength. II3II

★★★

౧౩౭౦. ఋషిః-హిరణ్య స్తూపః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-జగతీ । స్వరః-నిషాదః.

తత్రాదౌ పరమాత్మోపాసనావిషయమాహ.

౧ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨
౧౩౭౦. సూర్యస్యేవ రశ్మయో ద్రావయిత్నవో మత్సరాసః
౩ ౧ ౨ ౩౧ ౨ ౧ ౨ ౩ ౨ఉ ౩౧ ౨
ప్రసుతః సాకమీరతే । తన్తుం తతం పరిసర్గాస
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨
ఆశవో నేన్ద్రాదృతే పవతే ధామ కిం చన ॥ ౧ ॥

ప. వి:- సూర్యస్య । ఇవ । రశ్మయః । ద్రావయిత్నవః । మత్సరాసః । ప్రసుతః । ప్ర - సుతః । సాకమ్ । ఈరతే । తన్తుమ్ । తతమ్ । పరి । సర్గాసః । ఆశవః । న । ఇన్ద్రాత్ । ఋతే । పవతే । ధామ । కిమ్ । చ । న ॥ ౧ ॥

పదార్థః-సూర్యస్య ఆదిత్యస్య **రశ్మయః ఇవ** కిరణాః ఇవ **ద్రావయిత్నవః** ద్రావణశీలాః. [ద్రు గతౌ, ణిజన్తాద్ ఇత్నుచ్ ప్రత్యయః.] **ప్రసుతః** అభిషుతాః. [ప్ర పూర్వాత్ సువతేః క్విపి ప్రథమాబహువచనే రూపమ్.] **మత్సరాసః** తృప్తిజనకాః, **ఆశవః** సద్యోగామినః, **సర్గాసః** సృష్టాః భక్తిరసాః **సాకమ్** యుగపత్ **తతమ్** సర్వత్ర వితతమ్ **తన్తుమ్** మణిషు సూత్రవద్ వ్యాప్తమ్ ఇన్ద్రం పరమాత్మానమ్ **పరి ఈరతే** పరి గచ్ఛన్తి. యతః **ఇన్ద్రాత్ ఋతే** పరమాత్మానోఽతిరిక్తమ్ **కిం చ న ధామ** కిమపి జ్యోతిః **న పవతే** న పునాతి ॥ ౧ ॥

అత్రోపమాలఙ్కారః కావ్యలిఙ్గం చ ॥ ౧ ॥

భావార్థః-పరమాత్మన ఏవోపాసనయా కృపయా చ మనుష్యస్యాంతఃకరణం పవిత్రం జాయతే ॥ ౧ ॥

౧౩౭౦. దీని ప్రారంభములో ఉపాసనావిషయము వర్ణించబడినది.

పదార్థము :-(సూర్యస్య) సూర్యుని (రశ్మయః ఇవ) కిరణములవలె (ద్రావయిత్నవః) ద్రవితమొనర్చు, లేక కార్చునట్టి (మత్సరాసః) తృప్తినిచ్చునట్టి (ఆశవః) వేగవంతమగు (ప్రసుతః) ప్రేరితమగు (సర్గాసః) మాయొక్క భక్తిరస ప్రవాహము (సాకమ్) ఒక్కసారిగ (తతమ్) సర్వత్ర వ్యాపించినట్టి (తన్తుమ్) మణులలో గ్రుచ్చబడినదారమువలె వ్యాప్తమైయున్న ఇంద్రపరమాత్మను (పరి

ఈరతే) నలుదిశలనుండి ప్రాప్తించుచున్నది. ఏలన (ఇన్ద్రాత్ ఋతే) పరమాత్మగాక (కిం చన ధామ) మరే జ్యోతియును (న పవతే) పవిత్రతను ఈయజాలవు.॥౧॥

ఇచ్చట ఉపమా మరియు కావ్యలింగ అలంకారములు గలవు.॥౧॥

భావార్థము :-పరమాత్మయొక్క ఉపాసన మరియు కృపవల్లనే మనుష్యుల అంతఃకరణములు పవిత్రమగుచుండును.॥౧॥

1370. These worlds which are moving like the beams of the sun, urging men to speed and gladdening them, as created by God, point out to Him as All - pervading Thread. No place is pure without the meditation on God, as He is Perfectly Pure. Power and Glory emanate from no other source but God. II1II

౧౩౭౧. ఋషిః-హిరణ్యస్తూపః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-జగతీ । స్వరః-నిషాదః.

అథ పరమాత్మోపాసనాయాః ఫలమాహ.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౩౭౧. ఉపో మతిః పృచ్యతే సిచ్యతే మధు మన్ద్రాజనీ
౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
చోదతే అన్తరాసని । పవమానః సన్తనిః సున్వతామివ
౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
మధుమాన్ ద్రప్సః పరి వారమర్షతి ॥ ౨ ॥

౧౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧౨ర ౩ ౧ ౨ ౩ ౧౨ర
ప. వి:– ఉప – ఉ । మతిః । పృచ్యతే । సిచ్యతే । మధు । మన్ద్రాజనీ –మన్ద్ర – అజనీ ।
౩ ౨ ౩ ౧ ౨ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ర
చోదతే । అన్తః । ఆసని । పవమానః । సన్తనిః । సమ్ – తనిః । సున్వతామ్ । ఇవ । మధుమాన్ ।
౩ ౨ ౧౨ర ౧౨ర ౩
ద్రప్సః । పరి । వారమ్ । అర్షతి ॥౨॥

పదార్థః-మతిః మనీషా **ఉప పృచ్యతే ఉ** సంపృచ్యతే ఖలు. [పృచీ సమ్పర్కే.] **మధు** మాధుర్యం **సిచ్యతే** క్షార్యతే, **ఆసని అన్తః** ముఖాభ్యన్తరే **మన్ద్రాజనీ** మన్ద్రాన్ ఆనన్దకరాన్ శబ్దాన్ ఓంకారవ్యాహృతిగాయత్ర్యాదీన్ అజతి ప్రేరయతీతి సా జిహ్వా. [మది స్తుతిమోదమదస్వప్నకాన్తిగతిషు, భ్వాదిః, 'స్ఫాయితఞ్చి'. ఉ. ౨ । ౧౩ ఇతి రక్ ప్రత్యయః. అజ గతిక్షేపణయోః, భ్వాదిః.] **చోదతే**

స్తుతిమన్త్రాన్ ప్రేరయతి. [చుద సంచోదనే, చురాదిః, వైదికో భ్వాదావపి పఠితవ్యః.] **పవమానః** ప్రస్రవన్ అన్తఃకరణం పవిత్రీకుర్వన్ వా **సన్తనిః** సమ్యగ్ విస్తరణశీలః, **మధుమాన్** మధురః **ద్రప్సః** బ్రహ్మానన్దరసః **వారమ్** దోషనివారకమ్ అన్తరాత్మానమ్ **పరి అర్షతి** పరి గచ్ఛతి, **సువ్రతామ్ ఇవ** యథా యజమానానామ్ **పవమానః** గురుకుల నివాసేన స్వాత్మానం పునానః **మధుమాన్** మధురజ్ఞానవాన్ మధురవ్యవహారో వా **సన్తనిః** సన్తానః స్నాతకో భూత్వా **వారమ్** జనసమాజమ్ **పరి అర్షతి** పరిగచ్ఛతి ॥ ౨ ॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః. ఉత్తరార్ధగతేన కారణేన పూర్వార్ధగతస్య కార్యస్య సమర్థనాదర్థాన్తరన్యాసః. పకార-మకార-నకార - తకార - సకారాణాం పృథక్ పృథగావృత్త్యా వృత్త్యనుప్రాసః. 'చ్యతే' ఇత్యస్యావృత్త్యా యమకం చ. శాన్తోరసః ॥౨॥

భావార్థః- ఉపాసకస్యాన్తరాత్మం బ్రహ్మానన్దరసప్రవాహే సతి విలక్షణా మతిర్విలక్షణం మాధుర్యం చానుభూయతే ॥ ౨ ॥

౧౩౭౧. ఈ మంత్రములో పరమాత్మ ఉపాసనఫలము వర్ణించబడినది.

పదార్థము :-(మతిః) బుద్ధి (ఉపపృచ్యతే ఉ) ప్రాప్తించుచున్నది (మధు) మాధుర్యము (సిచ్యతే) సేచనమొనర్చబడుచున్నది. (ఆసని అన్తః) ముఖములోపల (మన్ద్రాజనీ) ఆనందజనకమగు శబ్దములు, ఓంకారము, వ్యాహృతి, గాయత్రీ మున్నగువానిని ప్రేరణనొనర్చునట్టి నాలుక (చోదతే) స్తుతిమంత్రములను ప్రేరితమొనర్చుచున్నది (పవమానః) ప్రవహించుచు, లేక అంతఃకరణమును పవిత్రమొనర్చు (సన్తనిః) ఉత్తమముగ వ్యాపించునట్టి (మధుమాన్) మధురముగు (ద్రప్సః) బ్రహ్మానందరసము (వారమ్) దోషనివారకమగు అంతరాత్మను (పరి అర్షతి) చేరుచున్నది. (సువ్రతామ్ ఇవ) అటులనే యజమానులు (పవమానః) గురుకులనివాసమునుండి స్వయముగ పవిత్రులగుచు (మధుమాన్) మధురమగు వ్యవహారములతోగూడిన (సన్తనిః) సంతాన స్నాతకులగుచు (వారమ్) జనసమాజమును (పరి అర్షతి) చేరుచుందురు.॥౨॥

దీనియందు శ్లిష్టోపమాలంకారము గలదు. ఉత్తరార్ధగత కారణముచే పూర్వార్ధగత కార్యములు సమర్థమగుటవల్ల అర్థాంతరన్యాసమైనది, ప్, మ్, న్, త్, స్ ల వేర్వేరు ఆవృత్తులవల్ల వృత్త్యనుప్రాసమైనది. 'చ్యతే' యొక్క ఆవృత్తిలో యమకముగలదు, శాంతరసము గలదు.॥౨॥

భావార్థము :- ఉపాసకుల అంతరాత్మలలో బ్రహ్మానందరసముయొక్క ధారాప్రవాహ మగునప్పుడు విలక్షణమగు బుద్ధి మరియు విలక్షణమగు మాధుర్యానుభూతి కలుగగలదు.॥౨॥

1371. When intellect is deeply fixed in God, the juice of divine joy is shed within. The tongue with joyous sound is stirring in the mouth. God the Purifier Who pervades all and is the Source of Sweet joy is realised in the noble heart of a true devotee. II2II

౧౩౭౨. ఋషిః-హిరణ్యస్తూపః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-జగతీ । స్వరః-నిషాదః.

అథ పునరపి తమేవ విషయమాహ.

౩ ౧ ౨ ౩ ౧౨ ౩౧౨ ౩౧౨ ౩౧ ౨ర
౧౩౭౨. ఉక్షామిమేతి ప్రతి యన్తి ధేనవోదేవస్య దేవీ రుప
౩ ౨ ౧౨ ౩ ౧౨౩
యన్తి నిష్కృతమ్। అత్యక్రమీదర్జునం
౧౨౩౨ ౩ ౨౩ ౨ ౩౨ఉ ౩ ౧ ౨
వారమవ్యయమత్కం న నిక్తం పరి సోమో అవ్యత ॥ ౩ ॥

౨ ౩ ౧౨ర ౩ ౧౨ ౩౧౨ ౩౨ ౧౨ర ౩
ప.వి:- ఉక్షా । మిమేతి । ప్రతి । యన్తి । ధేనవః । దేవస్య । దేవీః । ఉప । యన్తి ।
౨ ౩ ౨ ౧౨ర ౩ ౧౨ర ౧౨ర ౩౧ ౨
నిష్కృతమ్ - నిః - కృతమ్ । అతి । అక్రమీత్ । అర్జునమ్ । వారమ్ । అవ్యయమ్ ।
౧౨ర ౩౨ ౧౨ర ౧౨ర ౩
అత్కమ్ । న । నిక్తమ్ । పరి । సోమః । అవ్యత ॥౩॥

పదార్థః- **ఉక్షా** ప్రాణరూపో వృషభః. [అనడ్వాన్ ప్రాణ ఉచ్యతే. అథ. ౧౧ । ౪.] **మిమేతి** శబ్దాయతే. [మాఙ్ మానే శబ్దే చ జుహోత్యాదిః. పరస్మైపదం ఛాన్దసమ్.] **ధేనవః** ఇన్ద్రియరూపాః గావః **ప్రతి యన్తి** బాహ్యవిషయేభ్యో నివర్తన్తే. **దేవీః** దివ్యగుణా మనోవృత్తయః **దేవస్య** ప్రకాశకస్య జీవాత్మనః **నిష్కృతమ్** గృహమ్, ఆశ్రయమ్ **ఉప యన్తి** ఉపగచ్ఛన్తి. ఏతత్ సర్వం కుతో జాయతే? యతః **సోమః** జీవాత్మా **అతి** విఘ్నానతిక్రమ్య **అర్జునమ్** శ్వేతం, నిష్కలుషమ్ **అవ్యయమ్** అవినశ్వరమ్ **వారమ్** వరణీయం పరమాత్మానం **ప్రతి అక్రమీత్** పాదవిక్షేపం కృతవాన్ అస్తి, అపి చ **నిక్తమ్** శుద్ధమ్. [ణిజిర్ శౌచపోషణయోః, నిష్ఠా.] **అత్కం న** కవచమివ తమ్, **పరి అవ్యత** పరిధారితవాన్ అస్తి. [వ్యేఞ్ సంవరణే, భ్వాదిః.] ॥ ౩ ॥

చతుర్థే పాదే ఉపమాలఙ్కారః, ఉత్తరార్ధగతేన కారణేన పూర్వార్ధగతస్య కార్యస్య సమర్థనాదర్థాన్తరన్యాసశ్చ. ॥౩॥

భావార్థః-పరమాత్మని ప్రాప్తే జీవః కవచధర ఇవ రక్షితో జాయతే ॥ ౩ ॥

౧౩౭౨. ఈ మంత్రములో మరల పై విషయమే కలదు.

పదార్థము :-(ఉక్షా) ప్రాణరూపమగు ఎద్దు (మిమేతి) రంకె వేయుచున్నది. (ధేనవః) ఇంద్రియముల వంటి గోవులు (ప్రతి యన్తి) బయటివిషయములనుండి తిరిగి వచ్చుచున్నవి (దేవీః) దివ్యగుణములుగల మనోవృత్తులు (దేవస్య) ప్రకాశవంతమగు (నిష్కృతమ్) ఆశ్రయమును

(ఉప యన్తి) పొందుచున్నవి. ఇవన్నియును ఏలయగుచున్నవి? ఏలన అవి (సోమః) జీవాత్మ (అతి) విఘ్నములను అతిక్రమణమొనర్చి (అర్జునమ్) శ్వేతము, నిర్మలము (అవ్యయమ్) నాశరహితమునగు (వారమ్) వరణీయుడగు పరమాత్మవైపునకు (అక్రమీత్) ముందడుగు వేయుచున్నవి. మరియునది (నిక్తమ్) శుద్ధమైన (అత్కం న) కవచమువంటి దానిని (పరి అవ్యత) నలువైపుల ధారణమొనర్చుకొనినది.॥౩॥

నాల్గవచరణములో ఉపమాలంకారము గలదు. ఉత్తరార్ధగత కారణమువల్ల పూర్వార్ధగత కార్యముల సమర్థనమగుటవల్ల అర్థాంతరన్యాసముకూడ గలదు.॥౩॥

భావార్థము :-పరమాత్మ ప్రాప్తించినపిదప జీవుడు కవచధారివలె రక్షితుడగుచున్నాడు.॥౩॥

1372. The soul gives utterance to devotional sounds. The cows in the form of the senses follow her. Her divine powers approach God's own nature. [The soul becomes like God in purity and truth etc.] The soul goes beyond the vital sheath called Prana maya and then being free from bondge, attains God Who is like a pure Armour, Bright like the thunder bolt and Indestructible. II3II

౧౩౭౩. ఋషిః-వసిష్ఠః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-విరాడనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౭౨

క్రమాంఙ్కే పరమాత్మవిషయే వ్యాఖ్యాతా.

అత్ర జీవాత్మ విషయో విద్యుద్విషయశ్చోచ్యతే.

౩౨ఉ ౩ ౧౨ ౩౨౩ ౧౨
౧౩౭౩. అగ్నిం నరో దీధితిభిరరణ్యోర్హస్తచ్యుతం జనయత
౩౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
ప్రశస్తమ్ । దూరే దృశం గృహపతి మథవ్యుమ్ ॥ ౧ ॥

౩ ౨ ౧౨ర ౧౨ర ౩౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
ప. వి:- అగ్నిమ్ । నరః । దీధితిభిః । అరణ్యోః । హస్తచ్యుతమ్ । హస్త - చ్యుతమ్ ।
౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౧౨ర ౩ ౧ ౨
జనయత । ప్రశస్తమ్ - ప్ర-శస్తమ్ । దూరేదృశమ్ - దూరే - దృశమ్ । గృహపతిమ్ -
౩ ౨ ౩ ౨ ౩ ౨
గృహ- పతిమ్ । అథవ్యుమ్ - అ - థవ్యుమ్ ॥౧॥

పదార్థః-ప్రథమో జీవాత్మపరః. హే మానవాః! **నరః** పౌరుషయుక్తా యూయమ్ **అరణ్యోః** గతిమతోః క్రియాశీలయోః మనోబుద్ధ్యోః. [అర్తేర్గత్యర్థాద్ 'అర్తిసృధృధమ్యమ్యశ్య వితృభ్యోఽనిః'. ఉ. ౨ । ౧౦౪ ఇత్యనేన అని ప్రత్యయః.] **దీధితిభిః** క్రియాభిః, మనసః సంకల్పైః బుద్ధేరధ్యవసాయైశ్చేత్యర్థః **అగ్నిమ్** దేహస్య నేతారం జీవాత్మానమ్ **హస్తచ్యుతమ్** హస్తాభ్యాం చ్యావయతి పరాజయతే శత్రూన్ యస్తమ్, **ప్రశస్తమ్** ప్రశంసాస్పదమ్, **దూరేదృశమ్** దూరదర్శినమ్, **గృహపతిమ్** దేహరూపస్య గృహస్య పాలకమ్ **అథవ్యుమ్** అవిచలం చ **జనయత** కురుత.

ద్వితీయః విద్యుత్పరః. హే మనుష్యాః! **నరః** విద్యుద్విద్యోన్నాయకాః యూయమ్ **దీధితిభిః** సూర్యకిరణైః. [దీధితయః ఇతి రశ్మినామ. నిఘం ౧ । ౫.] **అరణ్యోః** విద్యుదుత్పాదకయన్త్రయోః **హస్తచ్యుతమ్** సంఘర్షణపూర్వకమ్ **ప్రశస్తమ్** ఉత్కృష్టమ్, **దూరేదృశమ్** దూరం యావద్ దర్శయితారం ప్రకాశకరమ్, **గృహపతిమ్** గృహాణాం రక్షకమ్, **అథవ్యుమ్** గతిశీలమ్. [అతనవన్తమ్ ఇత్యథర్యుశబ్దవ్యాఖ్యానే యాస్కః. నిరు.. ౫ । ౯ । అథర్యురేవ అథవ్యుః.] **అగ్నిమ్** విద్యుతమ్ **జనయత** ఉత్పాదయత ॥ ౧ ॥

అత్ర శ్లేషాలఙ్కారః ॥ ౧ ॥

భావార్థః-మనుష్యైః సంకల్పసాధనం మనోనిశ్చయసాధనభూతాం బుద్ధిం చ ప్రయుజ్య స్వాత్మా ప్రబోధనీయో, విద్యుద్విద్యావిద్భిః శిల్పిభిశ్చ సూర్యరశ్మిద్వారా యన్త్రాణి సంచాల్య విద్యుతముత్పాద్య గృహాదిషు ప్రకాశః కరణీయో, విద్యుత్తారద్వారా దూరం సమాచారాః ప్రేషణీయా విమానాదియానాని చ చాలనీయాని ॥౧॥

౧౩౭౩. ఈ మొదటి ఋచ పూర్వార్చికయందలి ౭౩వ మంత్రమునకు పరమాత్మవిషయములో వ్యాఖ్యాన మొనర్చబడియుండెను. ఇప్పుడిచట జీవాత్మ మరియు విద్యుత్తువిషయములో వర్ణించబడినది.

పదార్థము :-మొదట జీవాత్మపక్షములో :- ఓ మానవులారా! (నరః) పౌరుషవంతుడవగు నీవు (అరణ్యోః) క్రియాశీలమగు మనస్సు మరియు బుద్ధియొక్క (దీధితిభిః) క్రియలచే అనగా మనస్సుద్వార యొనర్చబడిన నిశ్చయములచే (అగ్నిమ్) శరీరములనేతయగు జీవాత్మను (హస్తచ్యుతమ్) హస్తములతో శత్రువులను పరాజయమొనర్చునట్టి (ప్రశస్తమ్) ప్రశంసాపాత్రుడు (దూరేదృశమ్) దూరదర్శి (గృహపతిమ్) శరీరసదనముయొక్క పాలనకర్త మరియు (అథవ్యుమ్) విచలితముగానిదిగ (జనయత) చేయుము.

రెండవది విద్యుత్తు పక్షములో:- ఓ మానవులారా! (నరః) విద్యుత్తువిద్యను ఉన్నతినొనర్చు మీరు (దీధితిభిః) సూర్యకిరణములద్వార (అరణ్యోః) విద్యుత్తు నుత్పన్నమొనర్చునట్టి యంత్రములను (హస్తచ్యుతమ్) సంఘర్షణపూర్వక (ప్రశస్తమ్) ఉత్కృష్టముగ (దూరే దృశమ్) దూరమువరకు ప్రకాశమొనర్చునట్టి (గృహపతిమ్) గృహముల రక్షకము (అథర్వ్యుమ్) గతిశీలమగు (అగ్నిమ్) విద్యుద్రూప అగ్నిని (జనయత) ఉత్పన్నమొనర్చుడు.॥౧॥

దీనిలో శ్లేషాలంకారము గలదు.॥౧॥

భావార్థము :- మనుష్యులు సంకల్పముల సాధనమగు మనస్సును మరియు నిశ్చయముల సాధనమగు బుద్ధిని ప్రయుక్తమొనర్చి తమ ఆత్మలను జాగృతమొనర్చవలెను. మరియు విద్యుత్తువిద్యయొక్క విశేషజ్ఞులగు శిల్పులు సూర్యకిరణములద్వార యంత్రములను నడుపుచు విద్యుత్తు నుత్పన్నమొనర్చి గృహము మున్నగువానిని ప్రకాశమొనర్చవలెను. విద్యుత్తుతంతువులద్వారా దూరమువరకు సమాచారములను పంపవలెను. మరియు విమానములు మున్నగు యానములను నడుపుకొనుచుండవలెను.॥౧॥

1373. As from two fire sticks men engender with fingers, urged by the hand, the glorious fire, far-seen, with pointed flame, lord of the homestead, so wise leaders manifest within their hearts with religious attention and devotional thoughts, the Omniscient God who sees far and near, who is the protector of this vast house (the world) and who pervades this universe but is not realised by the ignorant. The two fire sticks (Aranis) to kindle the Divine Fire are self and the recitation of Om through meditation. II1II

౧౩౭౪. ఋషిః-వసిష్ఠః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-విరాడనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

అథ పునర్జీవాత్మవిద్యుతోర్విషయో వర్ణ్యతే.

౨ ౩౨ఉ ౩ ౧౨౩క ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౩౭౪. తమగ్నిమస్తే వసవో న్యృణ్వన్త్సుప్రతిచక్షమవసే కుతశ్చిత్ ।

౩ ౨ ౩ ౨ఉ ౩ ౨ ౩ ౧ ౨
దక్షాయ్యో యో దమ ఆస నిత్యః ॥ ౨ ॥

ప. వి:- తమ్ । అగ్నిమ్ । అస్తే । వసవః । ని । ఋణ్వన్ । సుప్రతిచక్షమ్ - సు - ప్రతిచక్షమ్ । అవసే । కుతః । చిత్ । దక్షాయ్యః । యః । దమే । ఆస । నిత్యః ॥ ౨ ॥

పదార్థః- ప్రథమః జీవాత్మపరః. **వసవః** స్వేషు సద్గుణకర్మస్వభావానాం నివాసకాః మోక్షపథపథికాః జనాః **కుతశ్చిత్** యతః కుతోఽపి **అవసే** శత్రోః స్వాత్మనో రక్షణాయ **తమ్ సుప్రతిచక్షమ్** సమ్యగ్ ద్రష్టారమ్ **అగ్నిమ్** జీవాత్మానమ్ **అస్తే** మోక్షధామ్ని. [అస్తమితి గృహనామ. నిఘం.3 । ౪.] **న్యృణ్వన్** ప్రేషయన్తి. [ఋణోతిర్గతికర్మా. నిఘం.౨ । ౧౪.] **యః దక్షాయ్యః** బలవర్ధకః. [దక్షయతి వర్ధయతి యః సః దక్షాయ్యః. శ్రుదక్షిస్పృహి గృహిభ్య ఆయ్యః. ఉ. 3 । ౯౬ ఇతి దక్షతేః ఆయ్యప్రత్యయః.] **నిత్యః** అవినశ్వరో జీవాత్మా **దమే** దేహగృహే. [దమ ఇతి గృహనామ. నిఘం.3 । ౪.] **ఆస** బభూవ ॥ ౨ ॥

ద్వితీయో విద్యుత్పరః. **వసవః** విద్యుద్విద్యాయాం కృతనివాసాః శిల్పినః **కుతశ్చిత్** కుతోఽపి భయహేతోః **అవసే** రక్షణాయ తం **సుప్రతిచక్ష** సుప్రకాశకరమ్ **అగ్నిమ్** విద్యుద్రూపం **అస్తే** నివాసగృహే. [జాతావేకవచనమ్, గృహే గృహే ఇత్యర్థః.] **న్యృణ్వన్** ప్రేషయన్తి, **యః దక్షాయ్యః** బలవాన్ **నిత్యః** అక్షయః విద్యుదగ్నిః **దమే** ఉత్పాదనగృహే **ఆస** బభూవ ॥ ౨ ॥

అత్ర శ్లేషాలఙ్కారః ॥ ౨ ॥

భావార్థః- రాష్ట్రే యథా ప్రజాజనా అభ్యుదయనిఃశ్రేయసయోః పథికాః స్యుస్తథైవ శిల్పినో విద్యుతముత్పాద్య ప్రకాశనార్థం యన్త్రాదిచాలనార్థం చ తారద్వారా గృహే గృహే సంయోజయన్తు ॥ ౨ ॥

౧౩౭౪ ఈ మంత్రమునందును మరల జీవాత్మ మరియు విద్యుత్తు విషయమే కలదు.

పదార్థము :-మొదట జీవాత్మ పక్షములో :- (వసవః) తమయందు శ్రేష్ఠమగు గుణ, కర్మ, స్వభావములను నివసింపజేసుకొనినట్టి మోక్షమార్గపథికులు (కృతశ్చిత్) ఎచ్చటినుండియైనను (అవసే) శత్రువులనుండి తమ రక్షణకొరకు (తమ్) అట్టి (సుప్రతిచక్షమ్) శ్రేష్ఠ ద్రష్టయగు (అగ్నిమ్) జీవాత్మను (అస్తే) మోక్షధామములోనికి (న్యృణ్వన్) పంపించెదరు (యః) ఏ (దక్షాయ్యః) శక్తులను పెంచునట్టి (నిత్యః) నిత్యుడు, అవినాశి యగు జీవాత్మ ముక్తికిపూర్వము (దమే) శరీరరూప గృహములో(ఆస) ఉండెను.

రెండవది విద్యుత్తు పక్షములో :-(వసవః) విద్యుత్తు విద్యయందు నివసింపజేయబడిన శిల్పులు (కుతశ్చిత్) ఏ భయముతోనైనను(అవసే) రక్షణకొరకు (తమ్) అట్టి (సుప్రతిచక్షమ్) శుభప్రకాశమొనర్చునట్టి (అగ్నిమ్) విద్యుద్రూప అగ్నిని (అస్తే) ప్రతినివాసగృహమందును (న్యృణ్వన్) చేరుచుందురు (యః) ఆ (దక్షాయ్యః) శక్తివంతమగు (నిత్యః) నిత్యమగు విద్యుద్రూపాగ్ని (దమే) కర్మాగారములందు (ఆస) ఉండెడిది.॥౨॥

దీనియందు శ్లేషాలంకారము గలదు.॥౨॥

భావార్థము:-రాష్ట్రములందు ప్రజలెటుల అభ్యుదయము మరియు నిఃశ్రేయస బాటసారులుగ నుండవలెనో, అటులనే శిల్పులు విద్యుత్తును ఉత్పన్నమొనర్చి ప్రకాశముకొరకు మరియు యంత్రములు మున్నగువానిని నడుపుటకొరకు తంతువులద్వార దానిని ప్రతి గృహమునందును, స్థిరపరచవలెను.॥౨॥

1374. Brahmacharis (Who observe the vow of continence for at least 25 years and practise Pranayama) seek God within their house (in the form of heart) for their protection from all sides. God is Resplendent, giving light to all to see things of the world. It is He Who being Eternal gives strength and Who pervading the whole universe which is like His house, must be adored for ever. II2II

౧౩౭౫. ఋషిః-వసిష్ఠః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-విరాడనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

అథ పునస్తమేవ విషయమాహ.

౧౨ ౩౧ ౨ర ౩క ౨ర
౧౩౭౫. ప్రేద్ధో అగ్నే దీదిహి పురో నోఽజస్రయా సూర్మ్యా యవిష్ఠ ।

౧ ౨ర౩ ౧౨ ౩ ౧ ౨
త్వాం శశ్వన్త ఉపయన్తి వాజాః ॥౩॥

౧౨ర ౩ ౨ ౩ ౧౨ర
ప. వి:– ప్రేద్ధః । ప్ర – ఇద్ధః । అగ్నే । దీదిహి । పురః । నః । అజస్రయా – అ –
౩ ౨క ౩ ౨ ౧౨ర ౧౨ర ౩ ౧౨ర
జస్రయా । సూర్మ్యా । యవిష్ఠ । త్వామ్ । శశ్వన్తః । ఉప । యన్తి । వాజాః ॥ 3 ॥

పదార్థః-హే **యవిష్ఠ** యువతమ **అగ్నే** జీవాత్మన్ విద్యుద్ వా! **ప్రేద్ధః** ప్రదీపితః త్వమ్ **అజస్రయా** అక్షీణయా **సూర్మ్యా** జ్వాలయా, తేజస్వితయా ఇత్యర్థః **నః పురః** అస్మాకమగ్రే **దీదిహి**

దీప్యస్వ. [దీదయతిః జ్వలతికర్మా. నిఘం.౧।౧౬.] **త్వామ్** భవన్తం. **శశ్వన్తః** బహవః. [శశ్వదితి బహునామ. నిఘం.౩।౧.] **వాజాః** బలాని **ఉపయన్తి** ఉపగచ్ఛన్తి ॥ 3 ॥

భావార్థః- జీవాత్మని విద్యుతీవ మహతీ శక్తిర్నిహితాఽస్తి. తాముపయుజ్య మానవస్తేజస్వీ ప్రతాపవానగ్రగన్తా మహాంశ్చ భవితుమర్హతి ॥ 3 ॥

౧౩౭౫. ఈ మంత్రములో మరల పై విషయమే గలదు.

పదార్థము :- (యవిష్ఠ) అత్యంత యవ్వనముతోనున్న (అగ్నే) ఓ జీవాత్మా, లేక విద్యుదగ్నీ (ప్రేద్ధః) ప్రదీప్తమొనర్చబడిన నీవు (అజస్రయా) క్షీణించని (సూర్మ్యా) తేజముతో (నః పురః) మా యెదుట (దీదిహి) ప్రకాశకుడవగు (త్వామ్) నీవు (శశ్వన్తః) అత్యధికమగు (వాజాః) బలము (ఉపయన్తి) కలిగియున్నావు.॥3॥

భావార్థము :- జీవాత్మయందు విద్యుత్తువంటి మహాశక్తి నిహితమైయున్నది. మనుష్యులు దానిని తెలిసికొని, ఉపయోగించుకొని తేజోవంతులు, ప్రతాపశాలురు, అగ్రగాములు మరియు మహనీయులుగ కావలెను.॥3॥

1375. O Ever Youthful God, Shine Thou before us, well - kindled with the flame of knowledge that never fadeth. Eternal knowledge and Powers dwell in Thee and wise men in large numbers always approach Thee. II3II

౧౩౭౬. ఋషిః-సార్పరాజ్ఞీ । దేవతా-సూర్యః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౬౩౦ క్రమాఙ్కే సూర్య- భూలోక - పరమాత్మ - జీవాత్మ - స్తోతృవిషయే పఞ్చధా వ్యాఖ్యాతా.

అత్ర చన్ద్ర సూర్యసమ్బన్ధో వర్ణ్యతే.

౧ ２ర ３ ౧２ ３ ౧２ ３２
౧౩౭౬. ఆ యం గౌః పృశ్నిరక్రమీదసదన్మాతరం పురః ।
３ ౧２ ３ ౧ ２
పితరం చ ప్రయన్త్స్వః ॥ ౧ ॥

２ ３ ２ ౧２ర ３ ౧２ర ３ ౧２ ３２
ప.వి:- ఆ । అయమ్ । గౌః । పృశ్నిః । అక్రమీత్ । అసదత్ । మాతరమ్ । పురః ।
３౧２ ３ ２ ３ ２ ౧２
పితరమ్ । చ । ప్రయన్ । ప్ర - యన్ । స్వ౩రితి ॥ ౧ ॥

పదార్థః-అయమ్ ఏషః **పృశ్నిః** ప్రాప్తవర్ణః **గౌః** గతిమయః చన్ద్రలోకః **ఆ అక్రమీత్** ఉదితో౽స్తి, **యః పురః** పశ్చిమతః పూర్వం ప్రతి **మాతరమ్** మాతృభూతాం పృథివీమ్ పరితః **అసదత్** గచ్ఛతి. [షద్ల్ఌ విశరణగత్యవసాదనేషు.] **పితరమ్** పితృస్థానీయమ్ **స్వః చ** సూర్యం చ **ప్రయన్** పరిక్రామ్యన్ భవతి ॥ ౧ ॥

భావార్థః-చన్ద్రో హి పృథివ్యాః పృథగ్భూతం పిణ్డమస్తీతి వైజ్ఞానికా మన్యన్తే. అతః పృథివీ చన్ద్రస్య మాతా. సూర్యస్య ప్రభావాదేవ తత్ పిణ్డం పృథివ్యాః పృథగ్భూతమితి సూర్యశ్చన్ద్రస్య పితా. చన్ద్రః పృథివీం పరిక్రామ్యన్ తయా సహ సూర్యమపి పరిక్రామతీతి ఖగోల శాస్త్రవిదాం నిరీక్షణమస్తి ॥ ౧ ॥

౧౩౭౬. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౬౩౦వ మంత్రముపై భూగోళము, పరమాత్మ, జీవాత్మ మరియు స్తోతల విషయములో చేయబడియుండెను. ఇప్పుడిచట సూర్యచంద్రుల సంబంధములో వర్ణించబడుచున్నది.

పదార్థము :-(అయమ్) ఈ (పృశ్నిః) సొగసైన (గౌః) గతిశీలమగు చంద్రలోకము (ఆ అక్రమీత్) ఉదయించినది. అది (పురః) పడమరనుండి తూరుపుదిశకు (మాతరమ్) మాతయగు పృథివికి నలువైపుల (అసదత్) నడచుచుండును మరియు (పితరమ్) పితృస్థానమగు (స్వః చ) సూర్యుని (ప్రయన్) పరిక్రమముకూడ చేయును.॥౧॥

భావార్థము :-చంద్రుడు పృథివినుండి వేరైన ఒక పిండమని వైజ్ఞానికులు విశ్వసింతురు. కావున పృథివి చంద్రుని తల్లియై యున్నది. సూర్యుని ప్రభావమువల్లనే ఆ పిండము పృథివినుండి వేరైనది. ఈ దృష్టిచే సూర్యుడు చంద్రునకు తండ్రివలె యైనాడు. చంద్రుడు పృథివియొక్క పరిక్రమనొనర్చుచునే పృథివితోగూడ సూర్యుని ప్రదక్షిణ చేయునని ఖగోళ శాస్త్రజ్ఞుల నిర్ణయమై యున్నది.॥౧॥

1376. (1) This Earth revolves in the space, it revolves with its mother water in its orbit . It moves round its father, the Sun.

[Water is the Mother of Earth, as Earth is produced by the mixture of the particles and remains pregnant with water. Sun is the father of the earth, as from the Sun, it derives all light and sustenance.]

(2) This active seeker after Truth, goes to the river that is flowing in front of his abode, while preparing himself to go to or meditate upon his Blissful Father i.e. God. II1II

౧౩౭౭. ఋషిః-సార్పరాజ్ఞీ । దేవతా-సూర్యః । ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

ద్వితీయ ఋక్ పూర్వార్చికే ౬౩౧ క్రమాఙ్కే

సూర్యస్య పరమాత్మనశ్చ విషయే వ్యాఖ్యాతా.

అత్ర ప్రాణరూపం సూర్యం వర్ణయతి.

౩ ౧ ౨   ౩ ౨ఉ   ౩ ౧ ౨   ౩ ౨
౧౩౭౭. అన్తశ్చరతి రోచనాస్య ప్రాణాదపానతీ ।
౨ర   ౩ ౧   ౨ర
వ్యఖ్యన్ మహిషో దివమ్ ॥ ౨ ॥

౩౧ ౨   ౩   ౨   ౩ ౨   ౩ ౨   ౩   ౨   ౩ ౨
ప.వి:- అన్తరితి - చరతి । రోచనా । అస్య । ప్రాణాత్ - ప్ర - అనాత్ । అపానతీ ।
౩   ౨   ౩   ౨   ౧౨ర
అప - అనతీ । వి - అఖ్యత్ । మహిషః । దివమ్ ॥ ౨ ॥

పదార్థః- **అస్య** ప్రాణాత్మనః సూర్యస్య **రోచనా** దీప్తిః ప్రభావశక్తిరితి యావత్ **ప్రాణాద్ అపానతీ** ప్రాణనక్రియోత్తరమ్ అపాన క్రియాం కుర్వతీ **అన్తః** శరీరాభ్యన్తరే **చరతి** విచరతి. **మహిషః** మహాన్ ప్రాణః **దివమ్** దేహస్థం మూర్ధానమపి **వ్యఖ్యత్** ప్రకాశయతి ॥ ౨ ॥

భావార్థః- యథా బాహ్యే సౌరజగతి సూర్యో గ్రహోపగ్రహాన్ ధారయతి, తథైవ మానవదేహే జీవాత్మనా సహచరితః ప్రాణమనోబుద్ధిమస్తిష్కేన్ద్రియాదీని ధారయతి ॥౨॥

౧౩౭౭. ఈ మూడవ ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౬౩౧వ మంత్రమున సూర్యుడు మరియు పరమాత్మ విషయములో చేయబడినది. ఇప్పుడిచట ప్రాణరూప సూర్యుని వర్ణన గలదు.

పదార్థము :- (అస్య) ఈ ప్రాణరూప సూర్యుని (రోచనా) దీప్తి, అనగా ప్రకాశము అనగా ప్రభావశక్తి (ప్రాణాద్ అపానతీ) ప్రాణక్రియ తరువాత అపానక్రియనొనర్చుచు (అన్తః) శరీరములో (చరతి) తిరుగుచుండును. (మహిషః) ఈ మహాప్రాణము (దివమ్) శరీరముయొక్క తలనుకూడ (వ్యఖ్యత్) ప్రకాశపరచును. ॥౨॥

1401. Noble and more illustrious than the noble and illustrious, dear, the Yogi though born on this earth yet established in great spiritual height which is ever to be guarded, becomes more and more pure for doing good to us. Roar out as thou art purifier O great Yogin, becoming Sanyasi. Protect us ever more with your blessings and instructions O learned persons. II3II

౧౪౦౨. ఋషిః- తిరశ్చీః । దేవతా- ఇన్ద్రః । ఛన్దః- అనుష్టుప్ । స్వరః- గాన్ధారః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే 3౫౦

క్రమాఙ్కేఽధ్యాత్మ విషయే వ్యాఖ్యాతా.

అత్ర పరమేశ్వరస్యాచార్యస్య నృపతేశ్చ విషయ ఉచ్యతే.

౧౪౦౨. ఏతోన్విన్ద్రం స్తవామ శుద్ధం శుద్ధేన సామ్నా ।

శుద్ధైరుక్థైర్వావృధ్వాంసం శుద్ధైరాశీర్వాన్మమత్తు ॥ ౧ ॥

ప. విః – ఆ । ఇత । ఉ । ను । ఇన్ద్రమ్ । స్తవామ । శుద్ధమ్ । శుద్ధేన । సామ్నా । శుద్ధైః । ఉక్థైః । వావృధ్వాంసమ్ । శుద్ధైః । ఆశీర్వాన్ – ఆ – శీర్వాన్ । మమత్తు ॥ ౧ ॥

పదార్థః- హే సఖాయః! **ఏత ఉ** ఆగచ్ఛత ఖలు, **ను** క్షిప్రమ్, యూయం వయం చ సంభూయ **శుద్ధేన సామ్నా** పవిత్రేణ స్తోత్రేణ **శుద్ధమ్** పవిత్రమ్ **ఇన్ద్రమ్** పరమాత్మానమ్ ఆచార్యం నృపతిం వా **స్తవామ** స్తుయామ. **శుద్ధైః ఉక్థైః** పవిత్రైః స్తోత్రైః వేదపాఠైర్వా **వావృధ్వాంసమ్** వృద్ధం ప్రత్యేకం స్తోతారం శిష్యం ప్రజాజనం వా **ఆశీర్వాన్** ఆశిషాం గోపయసాం వా అధిపతిః స పరమాత్మా, ఆచార్యః, నృపతిర్వా **శుద్ధైః** శుద్ధైరాశీర్వాదైః శుద్ధైః గోపయోభిర్వా **మమత్తు** ఆనన్దయతు. ॥౧॥

భావార్థః- స్తుతాః పరమేశ్వర, ఆచార్యో నృపతిశ్చ స్తోతౄనాశీర్వాదప్రదానేన దుగ్ధ ఘృతాద్యైశ్వర్యప్రదానేన చ వర్ధయన్తి. ॥ ౧ ॥

౧౪౦౨. ఈ మొదటిఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి 3౫౦వ మంత్రముపై అధ్యాత్మ విషయములో చేయబడినది. ఇప్పుడిచట పరమేశ్వరుడు, ఆచార్యుడు, రాజువిషయములో చేయబడుచున్నది.

పదార్థము :- ఓ స్నేహితులారా! (ఏత ఉ) రండు (ను) శీఘ్రముగానే మీరు, మేము కలిసి (శుద్ధేన సామ్నా) శుద్ధమగు (శుద్ధమ్) శుద్ధ స్తోత్రములతో (ఇన్ద్రమ్) పరమాత్మ, ఆచార్యుడు, లేక రాజుయొక్క (స్తవామ) గుణములను వర్ణించవలెను (శుద్ధైః ఉక్థైః) శుద్ధ స్తోత్రముల, లేక వేదపాఠములచే (వావృధ్వాంసమ్) వృద్ధిని పొందిన ప్రతి స్తోతలు, శిష్యులు, లేక ప్రజాజనులను (ఆశీర్వాన్) ఆశీర్వాదములు, లేక గోక్షీరముల అధిపతులను ఆ పరమేశ్వరుడు, ఆచార్యుడు, లేక రాజు (శుద్ధైః) శుద్ధ ఆశీర్వాదములు, లేక గోక్షీరములచే (మమత్తు) ఆనందితులనొనర్చవలెను.॥౧॥

భావార్థము :-స్తుతియొనర్చబడిన పరమేశ్వరుడు, ఆచార్యుడు మరియు రాజు స్తోతలకు ఆశీర్వాదములనిచ్చి మరియు పాలు, నేయి మున్నగు ఐశ్వర్యముల నిచ్చి వృద్ధినొందించును.॥౧॥

1402. Friends, come soon. Let us worship the Great Holy God with pious songs of the Sama Veda, with harmonious devotion and witth pure Vedic hymns. May He be quickly pleased and may He shower His blessings on us-His devotees. Our esteemed friend Principle A.C.Bose has translated the mantra in verse as follows:-

To Thee song lover, our songs have gone,
Like a charioteer, When Sama flows.
They Call Thee Indra, like mother cows.
Lowing together to their calf. II1II

౧౪౦౩. ఋషిః-తిరశ్చీః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

అథ పునః పరమేశ్వరాచార్య నృపతీనాం విషయమాహ.

౧౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౪౦౩. ఇన్ద్ర శుద్ధోన ఆ గహి శుద్ధః శుద్ధాభిరూతిభిః ।
౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
శుద్ధోరయిం ని ధారయ శుద్ధోమమద్ధి సోమ్య ॥ ౨ ॥

౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
ప. వి:- ఇన్ద్ర । శుద్ధః । నః । ఆ । గహి । శుద్ధః । శుద్ధాభిః । ఊతిభిః । శుద్ధః । రయిమ్ ।
౩ ౨ ౩
ని - ధారయ । శుద్ధః । మమద్ధి । సోమ్య ॥ ౨ ॥

పదార్థః-మే **ఇన్ద్ర** పరమేశ్వర ఆచార్య నృపతే వా! **శుద్ధః** పవిత్రః త్వమ్ **నః** అస్మాన్ **ఆ గహి** ఆగచ్ఛ, **శుద్ధః** పవిత్రః త్వమ్ **శుద్ధాభిః** పవిత్రాభిః **ఊతిభిః** రక్షాభిః సహ ఆగచ్ఛ. **శుద్ధః** పవిత్రః త్వమ్, అస్మాసు **రయిమ్** ఆధ్యాత్మికం భౌతికం చ ఐశ్వర్యమ్ **ని ధారయ** నిధేహి. **శుద్ధః** పవిత్రః త్వమ్, హే **సోమ్య** సౌమ్య పరమేశ్వర ఆచార్య నృపతే వా! అస్మాన్ **మమద్ధి** ఆనన్దయ. ॥ ౨ ॥

భావార్థః-యః స్వయం జ్ఞానేన, శరీరేణ, మనసా, వాచా, కర్మణా చ శుద్ధః స ఏవాన్యాన్ శుద్ధాన్ కర్తుం పారయతి. ॥ ౨ ॥

౧౪౦౩. ఈ మంత్రమునందును పరమేశ్వరుడు, ఆచార్యుడు మరియు రాజు విషయమే కలదు.

పదార్థము :- (ఇన్ద్ర) ఓ పరమేశ్వరా! ఆచార్యా! మరియు రాజా! (శుద్ధః) శుద్ధులగు మీరు (నః) మా వద్దికి (ఆ గహి) విచ్చేయుడు (శుద్ధః) శుద్ధులగు మీరు (శుద్ధాభిః) శుద్ధమగు (ఊతిభిః) రక్షణలతో విచ్చేయుడు (శుద్ధః) పరిశుద్ధులగు మీరు మమ్ము (రయిమ్) ఆధ్యాత్మిక లేక భౌతిక ఐశ్వర్యములను (ని ధారయ) ప్రాప్తింపజేయుడు (శుద్ధః) శుద్ధులగు మీరు (సోమ్య) సౌమ్యులగు ఓ పరమేశ్వరా, ఆచార్యా! లేక రాజా! (అస్మాన్) మమ్ము (మమద్ధి) ఆనందితులనుగ చేయుడు.॥౨॥

భావార్థము :- స్వయముగ ఎవరు జ్ఞానము, శరీరము, మనస్సు, వచనము, కర్మలచే శుద్ధులైయుందురో, అట్టివారే ఇతరులనుకూడ శుద్ధిపరచగలుగుదురు.॥౨॥

1403. O devotee possessing the wealth of Yoga, come thou pure to us, with pure protective powers, being perfectly pure thyself. Pure, send thou wealth of wisdom to us and enjoy the bliss of God, being of pure and calm nature. II2II

౧౪౦౪. ఋషిః-తిరశ్చీః । దేవతా-ఇన్ద్రః । ఛన్దః-అనుష్టుప్ । స్వరః-గాన్ధారః.

అథ పునరపి తమేవ విషయమాహ.

౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
౧౪౦౪. ఇన్ద్ర శుద్ధో హి నో రయిం శుద్ధో రత్నాని దాశుషే ।
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
శుద్ధో వృత్రాణి జిఘ్నసే శుద్ధో వాజం సిషాససి ॥ ౩ ॥

౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩ ౧ ౨ ౩ ౨
ప.వి:- ఇన్ద్ర । శుద్ధః । హి । నః । రయిమ్ । శుద్ధః । రత్నాని । దాశుషే । శుద్ధః ।
౩ ౧ ౨ ౩ ౨ ౧౨ర ౩
వృత్రాణి । జిఘ్నసే । శుద్ధః । వాజమ్ । సిషాససి ॥ ౩ ॥

పదార్థః- హే **ఇన్ద్ర** జగదీశ్వర ఆచార్య నృపతే వా! **శుద్ధః హి** పవిత్రః ఖలు, త్వమ్ **నః** అస్మభ్యమ్ **రయిమ్** విద్యాధనధాన్యారోగ్యాద్యైశ్వర్యమ్ దదాసి. **శుద్ధః** పవిత్రః త్వమ్ **దాశుషే** ఆత్మసమర్పణం పరోపకారం వా కుర్వతే **రత్నాని** రమణీయాని అహింసాసత్యాదీని భౌతికాని వా రత్నాని ప్రయచ్ఛసి. [రత్నధాతమం రమణీయానాం ధనానాం దాతృతమమ్ ఇతి యాస్కః. నిరు. ౭ । ౧౫.] **శుద్ధః** పవిత్రస్త్వమ్ **వృత్రాణి** విఘ్నాన్ శత్రూన్ వా **జిఘ్నసే** హంసి. [హన్ హింసాగత్యోః, అదాదిః, 'బహులం

ఛన్దసి' అ. ౨। ౪। ౭౬ ఇతి శపః శ్లుర్వ్యత్యయే నాత్మనేపదం చ.] **శుద్ధః** పవిత్రస్త్వమ్ **వాజమ్** బలమ్ **సిషాససి** దాతుమిచ్ఛసి. [షణు, దానే, సనిరూపమ్]. ॥3॥

భావార్థః-పరమేశ్వర ఆచార్యో రాజా చ జ్ఞానేన కర్మణా చరిత్రేణ చ శుద్ధాః సన్త ఏవ విద్యాసత్యాహింసారోగ్యధనబలాదిప్రదానం విఘ్నదోషశత్ర్వాదినాశనం చ కర్తుం క్షమన్తే. ॥3॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మ మహిమవర్ణణాదాచార్యస్య నృపతేశ్చాపి గుణవర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిరస్తి.

౧౪౦౪. ఈ మంత్రమునందును మరల ఆ విషయమే చెప్పబడినది.

పదార్థము :-(ఇన్ద్ర) ఓ జగదీశ్వరా, ఆచార్యా లేక రాజా! (శుద్ధః హి) శుద్ధులగు మీరు (నః) మాకు (రయిమ్) విద్య, ధనము, ధాన్యములు, ఆరోగ్యము మున్నగు ఐశ్వర్యముల నిచ్చెదరు (శుద్ధః) పవిత్రులగు మీరు (దాశుషే) ఆత్మసమర్పణమొనర్చునట్టి, లేక పరోపకారమొనర్చునట్టివారికి (రత్నాని) అహింస, సత్యము మున్నగు రత్నములను, లేక భౌతిక సంపదలను ఇచ్చెదరు (శుద్ధః) శుద్ధులగు మీరు (వృత్రాణి) విఘ్నములు, దోషములు, లేక శత్రువులను (జిఘ్నసే) నష్టమొనర్చెదరు (శుద్ధః) పరిశుద్ధులగు మీరు (వాజమ్) బలమును (సిషాససి) ఈయదలచెదరు. ॥3॥

భావార్థము :-పరమేశ్వరుడు, ఆచార్యుడు మరియు రాజు, జ్ఞాన, కర్మ, ఉపాసన; చరిత్రలచే శుద్ధులగుచూనే విద్య, సత్యము, అహింస, ఆరోగ్యము, ధనము, బలము మున్నగునవి ఇచ్చుటలో మరియు విఘ్నములు, దోషములు, శత్రువుల వినాశము మున్నగునవి చేయుటయందును సమర్థులైయుందురు. ॥3॥

ఈ ఖండములో పరమాత్మ మహిమ, ఆచార్యులు మరియు రాజుయొక్క గుణకర్మల వర్ణన యుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పంన్నెండవ అధ్యాయములో మూడవఖండము సమాప్తమైనది.

1404. O devotee possessing the wealth of wisdom! vouchsafe us wealth of wisdom and being pure, enrich the worshipper with truth, character, love, kindness and other virtues. Pure, thou doest strike the sin dead and being embodiment of purity, thou desirest to distribute the spiritual power and the wealth of knowledge to others. II3II



౧౪౦౫. ఋషిః-సుతమ్భర ఆత్రేయః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

తత్రాదౌ పరమాత్మ స్తుతి విషయమాహ.

3 ౧ ౨ర 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨
౧౪౦౫. అగ్నే స్తోమం మనామహే సిధ్రమద్య దివిస్పృశః ।

3 ౧ ౨ 3 ౧ ౨
దేవస్య ద్రవిణస్యవః ॥ ౧ ॥

3 ౨ ౧ ౨ర 3 ౨ 3 ౨ ౨ ౨ 3 ౧ ౨
ప. వి:- అగ్నేః । స్తోమమ్ । మనామహే । సిధ్రమ్ । అద్య । అ - ద్య । దివిస్పృశః ।
3 ౧ ౨ర 3 ౧ ౨ 3 ౧ ౨
దివి - స్పృశః । దేవస్య । ద్రవిణస్యవః ॥ ౧ ॥

పదార్థః- ద్రవిణస్యవః ధనబలకామాః వయమ్. [ద్రవిణః ధనం బలం వా కామయన్తే యే తే ద్రవిణస్యవః. ద్రవిణస్ శబ్దాద్ ఆత్మన ఇచ్ఛాయామర్థే క్యచి 'క్యాచ్ఛన్దసి' అ. 3 । ౨ । ౧౭౦ ఇతి ఉ ప్రత్యయః.] **అద్య** అస్మిన్ దినే **దివిస్పృశః** దివి తేజసి స్పర్శయతి ప్రవేశయతి యః తస్య **దేవస్య** తేజస్వినః **అగ్నేః** అగ్రనాయకస్య పరమాత్మనః **సిధ్రమ్** స్వభావసిద్ధమ్ **స్తోమమ్** గుణసమూహమ్ **మనామహే** ముహుర్ముహుర్గాయామః. [మ్నా అభ్యాసే, పాఘ్రాధ్మాస్థామ్నా... అ. ౭ । 3 । ౭౮ ఇతి ధాతోర్మనాదేశః, వ్యత్యయేనాత్మనే పదమ్]. ॥ ౧ ॥

భావార్థః-పరమేశ్వరస్యోపాసనయా తదీయగుణగానేన చ మనుష్య ఆధ్యాత్మికమైశ్వర్యమాత్మ బలం చ ప్రాప్నోతి. ॥ ౧ ॥

౧౪౦౫. ఈ మంత్రములో పరమాత్మస్తుతివిషయము కలదు.

పదార్థము :-(ద్రవిణస్యవః) ధనము మరియు బలముల కోరికగల మేము (అద్య) నేడు (దివిస్పృశః) తేజమునందు ప్రవేశమొనర్చజేయునట్టి (దేవస్య) తేజస్వి (అగ్నేః) అగ్రనాయకుడగు పరమాత్మయొక్క (సిధ్రమ్) స్వభావసిద్ధమగు (స్తోమమ్) గుణసమూహములను (మనామహే) నిరంతరము గానమొనర్చెదము.॥౧॥

భావార్థము :-పరమేశ్వరుని ఉపాసనలచే మరియు ఆయన గుణగానములచే మనుష్యులు ఆధ్యాత్మిక ఐశ్వర్యములు మరియు ఆత్మబలమును పొందుచుందురు.॥౧॥

1405. Eager for wealth of knowledge and power, we meditate upon god's effectual laud to - day and the knowledge revealed by Him for the welfare of humanity, which helps us to accomplish all noble objects. God being Omni-present touches heaven. II1II

౧౪౦౬. ఋషిః-సుతవమ్భర ఆత్రేయః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమేశ్వరోఽస్మభ్యం కిం కుర్యాదిత్యాశాస్యతే.

౩౧ ౨ ౩ ౨౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
౧౪౦౬. అగ్నిర్జుషత నో గిరో హోతా యో మానుషేష్వా ।

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
స యక్షద్దైవ్యం జనమ్ ॥ ౨ ॥

ప. వి:- అగ్నిః । జుషత । నః । గిరః । హోతా । యః । మానుషేషు । ఆ । సః । యక్షత్ । దైవ్యమ్ । జనమ్ ॥౨॥

పదార్థః-అగ్నిః అగ్రనాయకః పరమేశ్వరః **నః** అస్మాకమ్ **గిరః** స్తుతివాచః ప్రార్థనావాచో వా జుషత సేవేత, స్వీకుర్యాత్. [జుషీ ప్రీతిసేవనయోః తుదాదిః, విధ్యర్థే లజి. అడాగమాభావః.] **యః** పరమేశ్వరః **మానుషేషు** మనుష్యేషు **హోతా** [తేషాం జీవనయజ్ఞస్య నిష్పాదకః సన్.] **ఆ** ఆవసతి [ఉపసర్గశ్రుత్యా యోగ్యక్రియాధ్యాహారః.] **సః** అసౌ **దైవ్యమ్** దివ్యేషు గుణేషు నిష్ణాతమ్ **జనమ్** విద్వాంసమ్ యక్షత్ అస్మభ్యం ప్రదద్యాత్. [యజ దానార్థః, సిబ్బహులం లేటి. అ. ౩ । ౧ । ౩౪ ఇతి సిబాగమే రూపమ్]. ॥ ౨ ॥

భావార్థః-యస్మిన్ రాష్ట్రే దివ్యగుణా విద్వాంసో జనా భవన్తి తద్ రాష్ట్రం సమున్నతం జాయతే. ॥ ౨ ॥

౧౪౦౬. ఈ మంత్రములో పరమేశ్వరుడు మనకొరకేమిచేయవలెనను విషయము కలదు.

పదార్థము :-(అగ్నిః) అగ్రనాయకుడగు పరమేశ్వరుడు (నః) మాయొక్క (గిరః) స్తుతి, లేక ప్రార్థనల వాణులను (జుషత) స్వీకరించవలెను (యః) ఆ పరమాత్మ (మానుషేషు) మనుష్యులందు (హోతా) వారి జీవనయజ్ఞముల హోతయగుచు (ఆ) నివసించుచున్నాడు. (సః) ఆయన దివ్యగుణములలో నిష్ణాతుడు (జనమ్) విద్వాంసులకు (యక్షత్) మమ్ము దానమొనర్చుగాక! ॥౨॥

భావార్థము :-విద్వాంసులుగల రాజ్యము అత్యంత ఉన్నతి గలిగియుండును.॥౨॥

1406. May the Omniscient God, Who is the Giver of happiness and the fruit of actions among men accept our earnest prayers. He gives peace and bliss to divine persons who possess noble virtues. II2II

౧౪౦౭. ఋషిః-సుతమ్భర ఆత్రేయః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమేశ్వరం స్తౌతి.

౧ ౨ ౩ ౧౨ ౩ ౨౩ ౨ ౩ ౧౨
౧౪౦౭. త్వమగ్నే సప్రథా అసి జుష్టో హోతా వరేణ్యః ।

౧ ౨ ౩ ౧ర ౨ర
త్వయా యజ్ఞం వి తన్వతే ॥ 3 ॥

౨ ౩ ౧౨ర ౩ ౧౨ర ౧ ౨ర ౧౨ర ౧ ౨ర
ప. వి:- త్వమ్ । అగ్నే । సప్రథాః । అసి । జుష్టః । హోతా । వరేణ్యః । త్వయా ।
3 ౨ 3
యజ్ఞమ్ । వి । తన్వతే ॥ 3 ॥

పదార్థః-హే **అగ్నే** అగ్రనాయక తేజోమయ పరమాత్మన్! త్వమ్ **సప్రథాః** యశస్వీ. [ప్రథ ప్రఖ్యానే, సర్వధాతుభ్యోఽసున్. ఉ. ౪ । ౧౯౦ ఇత్యసున్. ప్రథసా సహ వర్తతే ఇతి సప్రథాః. జుష్టః ప్రియః [జుషీ ప్రీతి సేవనయోః.] **హోతా** సుఖప్రదాతా, **వరేణ్యః** సర్వైః వరణీయశ్చ **అసి** విద్యసే. ఉపాసకాః **త్వయా** త్వత్సాహాయ్యేన **యజ్ఞమ్** జీవనయజ్ఞమ్ **వితన్వతే** విస్తారయన్తి. ॥ 3 ॥

భావార్థః-మానవాః స్వకీయం జీవనయజ్ఞం పరమయశసః పరమేశ్వరస్య సహయోగేనైవ పూర్ణతాం నేతుం పారయన్తి. ॥ 3 ॥

౧౪౦౭. ఈ మంత్రములో పరమేశ్వరుడు స్తుతింపబడినాడు.

పదార్థము :-(అగ్నే) అగ్రనాయకుడవు, తేజస్వివిగు ఓ పరమాత్మా! నీవు (సప్రథాః) యశస్వివి (జుష్టః) ప్రియుడవు (హోతా) సుఖప్రదాతవు మరియు (వరేణ్యః) అందరిచే వరించదగినవాడవు (అసి) ఐ యున్నావు. ఉపాసకులు (త్వయా) నీ సహాయముతోనే (యజ్ఞమ్) జీవనయజ్ఞమును (వితన్వతే) వ్యాప్తపరచెదరు.॥3॥

భావార్థము :-మనుష్యులు తమ జీవనరూపయజ్ఞమును పరమయశోవంతుడగు పరమేశ్వరుని సహకారము వల్లనే పూర్ణమొనర్చుకొనగలుగుదురు.॥3॥

1407. Thou O Supreme Leader, art Omnipresent. Thou art Dear and excellent Giver of peace. It is through Thee or by Thy assistance, that men make the yajna (self sacrifice) complete. II3II

౧౪౦౮. ఋషిః-వసిష్ఠః । దేవతా -పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః- ధైవతః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౫౨౮

క్రమాఙ్కే పరమాత్మవిషయే వ్యాఖ్యాతా. అత్ర నృపతే ర్జీవాత్మనశ్చ విషయ ఉచ్యతే.

౩౧ ౨౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౪౦౮. అభి త్రిపృష్ఠం వృషణం వయోధా మఙ్గోషిణ
౩ ౧ ౨ ౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ఉ
మవావశన్త వాణీః । వనా వసానో వరుణో న
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సిన్ధుర్వి రత్నధా దయతే వార్యాణి ॥ ౧ ॥

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨
ప. వి:- అభి । త్రిపృష్ఠమ్ - త్రి-పృష్ఠమ్ । వృషణమ్ । వయోధామ్ - వయః-ధామ్ ।
౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
అఙ్గోషిణమ్ । అవావశన్త । వాణీః । వనా । వసానః । వరుణః । న । సిన్ధుః । వి । రత్నధాః -
౩ ౨ ౩ ౧ ౨ర
రత్న-ధాః । దయతే । వార్యాణి ॥ ౧ ॥

పదార్థః- ప్రథమో నృపతిపరః. వాణీః వాణ్యః, ప్రజానాం వాచః **త్రిపృష్ఠమ్** త్రీణి పృష్ఠాని యస్య తమ్ - విశః ఏకం పృష్ఠమ్, సభాసమితీ ద్వితీయం పృష్ఠమ్, సేనా తృతీయం పృష్ఠమ్. [స విశోఽనువ్యచలత్, తం సభా చ సమితిశ్చ సేనా చ. (అథ. ౧౫. ౯ । ౧, ౨) ఇతి వచనాత్.] **వృషణమ్** బలవన్తం సుఖవర్షకం వా, **వయోధామ్** వయసః అన్నస్య ధాతారం ప్రదాతారమ్. [వయః ఇత్యన్ననామ. నిరు. ౬ । ౪.] **అఙ్గోషిణమ్** సర్వేషు రాజ్యాఙ్గేషు కృతనివాసమ్. [అఙ్గపూర్వాద్ వసతేరిన్ ప్రత్యయః ధాతోః సమ్ప్రసారణం చ. 'స్వామ్యమాత్యసుహృత్కోశ రాష్ట్ర దుర్గబలాని చ రాజ్యాఙ్గాని' ఇత్యమరః [౨ । ౮ । ౧౮.] ఏతాదృశం సోమం నృపతిమ్ **అభి అవావశన్త** అభి స్తువన్తి. [వాశృశబ్దే, యఙ్లుగన్తాలఙ్. 'వావశానః వష్టేర్వా వాశ్యతేర్వా' ఇతి నిరుక్తమ్ ౫.౧.] **వనా** వనాని అరణ్యాని **వసానః** ఆచ్ఛాదయన్ **వరుణః న** అగ్నిరివ. [త్వమగ్నేవరుణోజాయసే. ఋ. ౫ । ౩ । ౧ ఇతి శ్రుతేః. 'యో వై వరుణః సోఽగ్నిః' ఇతి చ బ్రాహ్మణమ్. [శ. ౫ । ౨ । ౪ । ౧౩.] **వనా** వనాని తేజాంసి. [వనమితి రశ్మినామ. నిఘం...౧ । ౫.] **వసానః** ధారయన్ సం సోమో నృపతిః **సిన్ధుః** సముద్ర ఇవ ఇతి లుప్తోపమమ్ **రత్నధాః** రత్నాకరః సన్ **వార్యాణి** వరణీయాని రత్నాని రమణీయాని ఐశ్వర్యాణి **వి దయతే** విశేషేణ ప్రజాభ్యో దదాతి.

ద్వితీయో జీవాత్మపరః. **త్రిపృష్ఠమ్** త్రీణి పృష్ఠాని జ్ఞానకర్మోపాసనారూపాణి యస్య తమ్, **వృషణమ్** బలినమ్ బల వర్షకం వా, **వయోధామ్** వయసః ఆయుష ధారయితారమ్ **అఙ్గోషిణమ్** ఈశస్తో మవన్తం సోమం జీవాత్మానమ్. [ఆఙ్గూషః స్తోమః ఆఘోషః ఇతి యాస్కః. నిరు. ౫।౧౧.] **వాణీః** వేదవాచః **అభి అవావశన్త** స్తువన్తి, మహత్తాం వర్ణయన్తీత్యర్థః - సూరిరసి వర్చోధా అసి తనూపానో ఽసి. ఆప్నుహిశ్రేయాంసమతి సమంక్రామ. అథ. ౨ । ౧౧ । ౪ ఇత్యాదిభిరుత్సాహప్రదైర్వచోభిరుద్ బోధయన్తీత్యర్థః. **వరుణః న** సూర్య ఇవ **వనా** తేజాంసి **వసానః**, ధారయన్, **సిన్ధుః** రత్నాకరః ఇవ **రత్నధా** రమణీయానాం సద్గుణరత్నానాం ధారయితా స సోమః జీవాత్మా **వార్యాణి** వారయితవ్యాని విఘ్నాదీని **విదయతే** విశేషేణ హినస్తి. ॥ ౧ ॥

అత్ర శ్లేషః శ్లిష్టోపమా లుప్తోపమాచాలఙ్కారః.

భావార్థః-యో రాజా ప్రజా అనురఞ్జయతి ప్రజా అపి తస్య గుణాన్ గాయన్తి. తథైవ యో దేహధారీ జీవాత్మా స్వశక్తిం పరిచిత్య స్వకీయతేజోభిః సర్వానాన్తరాన్ బాహ్యాంశ్చ విఘ్నానున్మూలయతి స సర్వత్ర విజయతే. ॥ ౧ ॥

౧౪౦౮. ఈ మొదటి మంత్రము పూర్వార్చికయందలి ౫౨౦వ మంత్రముపై పరమాత్మ విషయముపై వ్యాఖ్యానించబడియుండెను. ఇప్పుడిచ్చట రాజు మరియు జీవాత్మవిషయములో వర్ణించబడినది.

పదార్థము :-మొదట రాజు పక్షములో :- (వాణీః) ప్రజల వాణులు (త్రిపృష్ఠమ్) ప్రజలు, సభ లేక సమితి మరియు సైన్యము అను నీ మూడు శక్తులుగల (వృషణమ్) శక్తిశాలి, లేక సుఖవర్షకుడు (వయోధామ్) అన్నముల ప్రదానమొనర్చు (అఙ్గోషిణమ్) రాజ్యముయొక్క సర్వాంగములందు వ్యాప్తమై యున్నట్టి రాజును (అభి అవావశన్త) ప్రశంసించుచుందురు. (వనా) అరణ్యములను (వసానః) ఆచ్ఛాదన మొనర్చుచు (వరుణః న) అగ్నివలె (వనా) తేజములను (వసానః) ధారణమొనర్చుచున్న ఆ రాజు (సిన్ధుః) సముద్రమువలె (రత్నధాః) రత్నములను ధారణమొనర్చువాడగుచు (వార్యాణి) వరించదగిన రత్నములు, అనగా రమణీయమగు ఐశ్వర్యములను (వి దయతే) విశేషరూపమున ప్రజలకు ప్రదానమొనర్చుచుండును.

రెండవది జీవాత్మపక్షములో :-(వాణీః) వేదవాణులు (త్రిపృష్ఠమ్) జ్ఞాన, కర్మ, ఉపాసనరూప మూడుశక్తులు గలవిగ (వృషణమ్) శక్తివంతము మరియు బలమును వర్షించునవియై (వయోధామ్) ఆయువును ధరించునట్టి (అఙ్గోషిణమ్) ఈశ్వరస్తుతి నొనర్చునట్టి జీవాత్మయొక్క (అభి అవావశన్త) స్తుతియొనర్చును అనగా మహత్వమును వర్ణన మొనర్చుచుండును. ''నీవు విద్వాంసుడవు, వర్చస్వివి, శరీరరక్షకుడవైయున్నావు. శ్రేష్ఠులను కలుసుకొనుము. సమానులలో ముందుకు సాగిపొమ్ము అథ.౨-౧౧-౪'' మున్నగు మంత్రములచే ఆత్మను ఉద్బోధనమొనర్చబడినది (వరుణః న) సూర్యునివలె (వనా) తేజములను (వసానః) ధారణమొనర్చుచు (సిన్ధుః) రత్నముల

నిధియగు సముద్రమువలె (రత్నధాః) రమణీయమగు రత్నములవంటి సద్గుణములను ధారణమొనర్చునట్టి ఆ సోమజీవాత్మ (వార్యాణి) నివారించదగిన విఘ్నములు మున్నగువానిని (విదయతే) విశేషరూపములో నష్టమొనర్చివేయును. ॥౧॥

దీనిలో శ్లేష, శ్లిష్టోపమా మరియు లుప్తోపమాలంకారములు గలవు.॥౧॥

భావార్థము :- ప్రజలను ఆనందముగనుంచునట్టి రాజును ప్రజలు ఆయన గుణగానముల నొనర్చుచుందురు. అటులనే ఆ దేహధారియగు జీవాత్మ తన శక్తిని తెలిసికొని తన తేజముతో సకల ఆంతరిక మరియు బాహ్యవిఘ్నములను నిర్మూలన మొనర్చివేయును. మరియు సర్వత్ర విజయలాభమును పొందుచుండును.॥౧॥

1408. The speeches of devotion desire and invoke God Who pervades the earth, the heaven and the middle regions, Who is showerer of happiness and bliss and Who is the Spport of life. Dwelling in the rays of the sun or the hearts of the devotees, God Who is the Ocean of noble virtues and is possessor of every thing that gives joy, gives to the wise devotees all desirable objects and blessings. II1II

౧౪౦౯. ఋషిః-వసిష్ఠః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

అథ నృపతిం జీవాత్మానం చోద్బోధయతి.

౧ ౨ ౩ ౧౨ ౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧౨౩ ౧౨
౧౪౦౯. శూర గ్రామః సర్వవీరః సహావాన్ జేతా పవస్వ సనితా ధనాని ।

౩౧ ౨ ౩ ౧౨ ౩౧ ౨ర
తిగ్మాయుధః క్షిప్రధన్వా సమత్స్వషాఢః

౩ ౧ ౨ర ౩ ౧ ౨
సాహ్వాన్ పృతనాసు శత్రూన్ ॥ ౨ ॥

౧ ౨ర ౧ ౨ర ౩ ౧౨ర ౧౨ర ౩ ౧౨ర ౧౨ర
ప. వి:- శూరగ్రామః - శూర - గ్రామః । సర్వవీరః - సర్వ - వీరః । సహావాన్ । జేతా ।
౩ ౧౨ర ౧౨ర ౩౧ ౨ ౩౨ ౩ ౧౨ ౩౨ ౩
పవస్వ । సనితా । ధనాని । తిగ్మాయుధః । తిగ్మ-ఆయుధః । క్షిప్రధన్వా - క్షిప్ర - ధన్వా ।
౧ ౨ ౩ ౧ ౨ర ౧౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర
సమత్సు - స - మత్సు । అషాఢః । సాహ్వాన్ । పృతనాసు । శత్రూన్ ॥ ౨ ॥

పదార్థః-ప్రథమో నృపతిపరః! హే సోమవీరరాజన్! **శూరగ్రామః** శూరో గ్రామో యోద్ధృసంఘః యస్య సః, **సర్వవీరః** సర్వే ప్రజాజనా వీరా యస్య సః, **సహావాన్** సహనశీలః, **జేతా** విజయశీలః, **ధనాని** ఐశ్వర్యాణి **సనితా** దాతా, **తిగ్మాయుధః** తీక్ష్ణశస్త్రాస్త్రః, **క్షిప్రధన్వా** ఆశుధనుష్కః, **సమత్సు** యుద్ధేషు **అషాఢః** అనభిభూతః, **పృతనాసు** రిపుసేనాసు **శత్రూన్** రిపూన్ **సాహ్వాన్** పరాజేతా, త్వమ్. [దాశ్వాన్ సాహ్వాన్ మీఢ్వాంశ్చ. అ. ౬।౧।౧౨ ఇతి షహ మర్షణే ఇత్యేతస్య క్వసౌ పరస్మైపదముపధా దీర్ఘత్వమద్విర్వచనమనిట్త్వం చ నిపాత్యతే.] **పవస్వ** విక్రమస్వ. [పవతే గతికర్మా. నిఘ. ౨।౧౪].

ద్వితీయో జీవాత్మపరః. హే సోమ జీవాత్మన్! **శూరగ్రామః** శూరో గ్రామః ప్రాణసమూహో యస్య సః, **సర్వవీరః** సర్వే మనో బుద్ధ్యాదయో వీరాః యస్య సః, **సహావాన్** ఉత్సాహవాన్, **జేతా** విజయశీలః, **ధనాని** సద్గుణరూపాణి ఐశ్వర్యాణి **సనితా** సంభక్తా, **తిగ్మాయుధః** తిగ్మాని తీక్ష్ణాని ఆయుధాని శత్రుభర్జకతేజాంసి యస్య సః, **క్షిప్రధన్వా** క్షిప్రప్రణవజపరూపధనుష్కః. [ప్రణవో ధనుః. ము. ౨।౨।౪ ఇతి ప్రామాణ్యాత్]. **సమత్సు** ఆన్తరికేషు దేవాసురసఙ్గ్రామేషు **అషాఢః** అపరాజితః, **పృతనాసు** కామక్రోధాదీనాం సేనాసు **శత్రూన్** రిపూన్ **సాహ్వాన్** పరాజితవాన్ త్వమ్ **పవస్వ** క్రియాశీలో భవ, స్వాత్మానం పునీహి వా. ॥ ౨ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. విశేషణానాం సాభిప్రాయత్వాత్ పరికరోఽపి. ఏతాదృశ విలక్షణ గుణవిరాజితస్త్వం చేత్ విక్రమం న దర్శయసి క్రియాశీలో న భవసి పవిత్రాచారో వా న జాయసే తర్హీమే గుణా భారభూతా ఏవేత్యాశయః ॥ ౨ ॥

భావార్థః-దేహే మనుష్యస్యాత్మా రాష్ట్రే చ రాజా యది శత్రూన్ పరాజిత్య యోగం క్షేమం చ విధత్తస్తర్హి దేహస్య రాష్ట్రస్య చ స్వరాజ్యమక్షుణ్ణం జాయతే. ॥ ౨ ॥

౧౪౯. ఈ మంత్రములో రాజు మరియు జీవాత్మ నుద్బోధించబడినది.

పదార్థము :-మొదట రాజుపక్షములో :- ఓ సోమ, అనగా వీరుడవగు రాజా! (శూరగ్రామః) శూరులగు యోధసమూహములుగల (సర్వవీరాః) సమస్త వీరులగు ప్రజలు గల (సహావాన్) సహనశీలురు (జేతా) విజయశీలురు (ధనాని) ఐశ్వర్యముల (సనితా) దాతలు, (తిగ్మాయుధః) తీక్ష్ణములగు శస్త్రాస్త్రములుగల (క్షిప్రధన్వా) శీఘ్రకారియగు ధనుస్సుగల (సమత్సు) యుద్ధములందు (అషాఢః) పరాజయము పొందునట్టి (పృతనాసు) శత్రుసైన్యముల (శత్రూన్) శత్రువులను (సాహ్వాన్) పరాజయమొనర్చునట్టి నీవు (పవస్వ) పరాక్రమమును ప్రదర్శించుము.

రెండవది జీవాత్మపక్షములో :- సోముడవగు ఓ జీవాత్మా! (శూరగ్రామః) శూరులగు వీరులుగల (సర్వవీరః) ఎవరి మనస్సు, బుద్ధి మున్నగువానియందు వీరత్వము నిండియుండునో, అట్టి (సహావాన్) ఉత్సాహవంతుడగు (జేతా) విజయశీలుడు (ధనాని) సద్గుణరూప ఐశ్వర్యములను

(సనితా) పొందునట్టి (తిగ్మాయుధః) తీక్షణమగు శత్రువులను దహించివేయు తేజముగల (క్షిప్రధన్వా) వేగముగ నడుచునట్టి ప్రణవజపమువంటి ధనుస్సు గలిగిన (సమత్సు) అంతరిక దేవాసుర సంగ్రామములందు (అషాఢః) పరాజితులుగానట్టి (పృతనాసు) కామక్రోధములు మున్నగు (శత్రూన్) శత్రుసైన్యముల (సాహ్వాన్) పరాజయమొనర్చునట్టి మీరు (పవస్వ) క్రియాశీలురగుడు. అనగా స్వయముగ పవిత్రమొనర్చుకొనుడు.॥౨॥

దీనియందు శ్లేషాలంకారము గలదు. విశేషణములు సాభిప్రాయముగ నుండుటచే పరికర అలంకారము కూడ కలదు. ఇట్టి విలక్షణ గుణములచే సుశోభితుడవైయుండియును నీవొకవేళ విక్రమడవు గాన్పించకుండినచో క్రియశీలుడవుగ గాకుండెదవు. అనగా పవిత్రాచరణ యుంచకుండినచో ఈ గుణములు భారముగ నుండిపోగలవనియే దీనియాశయము.॥౨॥

భావార్థము :-శరీరములో మనుష్యుల ఆత్మ మరియు రాష్ట్రములో రాజు ఒకవేళ శత్రువులను పరాజయమొనర్చి యోగక్షేమములనొనర్చినచో దేహము మరియు రాష్ట్రముయొక్క స్వరాజ్యత్వము అవిచ్ఛిన్న రూపమున నుండగలవు.॥౨॥

1409. O God! Great Conqueror, warrior-girt, Lord of all heroes, flow on Thy way and purify us as he who winneth the wealth of wisdom. Thou art the Destroyer of the cruel, overthrower of the wicked, never - vanquished in battles, vanquishing in fight all internal foes in the form of lust, anger, ignorance, pride and jealousy etc. II2II

౧౪౧౦. ఋషిః-వసిష్ఠః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

అథ పరమాత్మానం రాజానం చ ప్రార్థయతే.

౩౧ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨ర ౩
౧౪౧౦. ఉరుగవ్యూతిరభయాని కృణ్వన్సమీచీనే ఆ పవస్వా

౧ ౨ ౩౧ ౨ర ౩ ౧౩ ౨ ౧
పురన్ధీ । అపః సిషా సన్నుషసః స్వా౨౩ర్గాః సం

౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
చిక్రదో మహో అస్మభ్యం వాజాన్ ॥ ౩ ॥

౩౧౨ ౩౨ ౩ ౧౨ర ౩ ౨
ప. వి:– ఉరుగవ్యూతిః – ఉరు – గవ్యూతిః । అభయాని – అ – భయాని । కృణ్వన్ ।
౩ ౨ ౩ ౧ ౨ ౨ ౧౨ర ౧౨ర ౩౧౨ ౩౨
సమీచీనే – సమ్ – ఈచీనే ఇతి । ఆ । పవస్వ । పురన్ధీ – పురమ్ – ధీ ఇతి । అపః ।
౧౨ర ౩౧౨ ౧౨ ౩ ౨ ౩౧ ౨ ౧౨ర
సిషాసన్ । ఉషసః । స్వః । గాః । సమ్ । చిక్రదః । మహః । అస్మభ్యమ్ । వాజాన్ ॥ ౩ ॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. హే సోమ సర్వాన్తర్యామిన్ పరమాత్మన్! **ఉరు గవ్యూతిః** విస్తీర్ణమార్గః విస్తీర్ణకార్యక్షేత్రః ఇత్యర్థః, సర్వేషామ్ **అభయాని** భయరాహిత్యాని **కృణ్వన్** కుర్వన్ త్వమ్ **సమీచీనే** పరస్పరం సఙ్గతే **పురన్ధీ** ద్యావాపృథివ్యౌ. [పురన్ధీ ఇతి ద్యావాపృథివ్యోర్నామ. నిఘం...౩ ।౩౦.] దేహపుర్యాః ధారకౌ ప్రాణాపానౌ వా **ఆ పవస్వ** ఆ పునీహి. **అపః** ఉదకాని, **ఉషసః** ప్రభాత కాన్తీః, **స్వః** సూర్యమ్, **గాః** భూమీశ్చ **సిషాసన్** ప్రయచ్ఛన్ త్వమ్. [షణుదానే స్వార్థికః సన్] **అస్మభ్యమ్** అస్మత్కృతే **మహః వాజాన్** మహాన్తి అన్నధనబలాదీని **సంచిక్రదః** ఆహ్వయసి దదాసీత్యర్థః. [సంపూర్వః క్రది ఆహ్వానే రోదనే చ ణిజన్తస్య లుఙి రూపమ్, అడాగమాభావశ్ఛాన్దసః].

ద్వితీయః నృపతిపరః. హే సోమ ప్రజాపాలక రాజన్ **ఉరుగవ్యూతిః** రాష్ట్రే యాతాయాతాయ విస్తీర్ణ మార్గాణాం నిర్మాపయితా, తేషు మార్గేషు **అభయాని** భయరాహిత్యాని **కృణ్వన్** కుర్వన్ త్వమ్ **సమీచీనే** సమ్యక్ కార్యతత్పరౌ **పురన్ధీ** స్త్రీ పురుషౌ **ఆ పవస్వ** సహాయతార్థమ్ ఆగచ్ఛ. త్వమ్ **అపః** నదీప్రపాతాదీనామ్ ఉదకాని, **ఉషసః** విద్యుతః. [ఉషా వస్తేః కాన్తికర్మణః, ఉచ్చైతేరితరా మాధ్యమికా. నిరు... ౧౨ । ౬. అపోషా అనసః సరత్ సంపిష్టాదహ విభ్యయుషీ (ఋ. ౪ ।౩౦ । ౧౦) అపాసరదుషా అనసః సంపిష్టాన్మేఘాద్ బిభ్యుషీ. నిరు ౧౧ ।౪౩.] **స్వః** సూర్యమ్ **గాః** భూమీశ్చ **సిషాసన్** సంభక్తుమ్ ఉపయోక్తుమ్ ఇచ్ఛన్ **అస్మభ్యమ్** ప్రజాభ్యః **మహో వాజాన్** మహాన్తి అన్నధనాదీని **సంచిక్రదః** సమాహ్వాయ, సమానయేత్యర్థః. ॥ ౩ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ౩ ॥

భావార్థః-పరమేశ్వరేణాస్మభ్యం భూవ్యుదకవాయువిద్యుత్సూర్యరశ్మ్యాదయః పదార్థా నిఃశుల్కం ప్రదత్తాః సన్తి. రాజ్ఞః కర్తవ్యమస్తి యత్తాన్ శిల్పకార్యేషూపయుజ్య రాష్ట్రవాసినః సుఖయేత్. ॥ ౩ ॥

౧౪౧౦. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజును ప్రార్థించు విషయము గలదు.

పదార్థము :-మొదట పరమాత్మపక్షములో :- సోమ, అనగా సర్వాంతర్యామివగు ఓ పరమేశ్వరా! (ఉరుగవ్యూతి) విస్తీర్ణమార్గము, లేక కార్యక్షేత్రముగలవారందరిని (అభయాని) నిర్భయత్వముగ (కృణ్వన్) నుంచునట్టి నీవు (సమీచీనే) పరస్పరము కలిసియుండునట్టి (పురన్ధీ)

ద్యులోక, భూలోకములను మరియు శరీరపురికి ధారణకర్తలగు ప్రాణ, అపానములను (ఆ పవస్వ) పవిత్రమొనర్చుము (అపః) జలములను (ఉషసః) ఉషలను (స్వః) సూర్యుని మరియు (గాః) భూములను (సిషాసన్) ఇచ్చునట్టి నీవు (అస్మభ్యమ్) మాకొరకు (మహః వాజాన్) మహనీయమగు అన్నము, ధనము, బలము మున్నగువానిని (సం చిక్రదః) పిలిచెదవు, ప్రదానమొనర్చెదవు.

రెండవది రాజు పక్షములో :- సోమ, అనగా ప్రజాపాలకుడవగు ఓ రాజా! (ఉరుగవ్యూతిః) రాష్ట్రములో రాకపోకలకొరకు విశాలమగు మార్గములను నిర్మించునట్టి మరియు ఆ మార్గములపై (అభయాని) నిర్భయత్వముగ ఆవాగమనములనొనర్చునట్లు (కృణ్వన్) చేయునట్టి నీవు (సమీచీనే) నిర్భయముగ ఉత్తమరీతిలో కార్యములందు తత్పరులగు (పురన్ధీ) స్త్రీపురుషుల (ఆ పవస్వ) సహాయముకొరకు ప్రయత్నించుము. నీవు (అపః) నదులు, సెలయేర్లు మున్నగువాని జలములను (ఉషసః) విద్యుత్తులను (సవః) సూర్యుని మరియు (గాః) భూములను (సిషాసన్) ఉపయోగమునకు తెచ్చుటకు యోజనలను సిద్ధపరచుచు (అస్మభ్యమ్) ప్రజలమగు మాకొరకు (మహః వాజాన్) గొప్ప అన్నము, ధనము మున్నగువానిని (సంచిక్రదః) సాధించుచు ప్రజలకు ప్రాప్తింపజేయుము.॥3॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు.॥3॥

భావార్థము :- పరమేశ్వరుడు మనకొరకు భూమి, జలము, వాయువు, సూర్యుడు, కిరణములు మున్నగు పదార్థములను ఎట్టి మూల్యము లేకుండనే ఇచ్చినాడు. ఇక రాజుకర్తవ్య మేమనగా వానిని శిల్పకార్యములందు ఉపయోగించి రాష్ట్రప్రజలను సుఖవంతులనుగ నొనర్చవలెను.॥3॥

1410. Giving fearlessness and security, O Lord of wide dominion, send us both heaven and earth with all their fullness. Making proper distribution of the deeds and the Dawns of Divine Illumination and happiness, Thou givest us the Vedic Revelation so that we may acquire great wealth of wisdom, food and power. II3II

౧౪౧౧. ఋషిః-నృమేధా పురుమేధౌ । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః-మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౪౮

క్రమాజ్కే పరమాత్మ నృపత్యోర్విషయే వ్యాఖ్యాతా.

అత్ర యుగపత్ పరమాత్మ నృపత్యాచార్యాణాం విషయో వర్ణ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨ర౩౧ ౨
౧౪౧౧. త్వమిన్ద్ర యశా అస్యృజీషీ శవసస్పతిః ।

౨ ౩ ౧ ౨ ౩౨ఉ ౩
త్వం వృత్రాణి హంస్యప్రతీన్యేక

౨౩ ౧ ౨ ౩౧ ౨
ఇత్పుర్వనుత్తశ్చర్షణీధృతిః ॥ ౧ ॥

౨ ౩ ౨ ౩ ౨ ౧౨ర ౧౨ర ౩ ౧ ౨
ప.వి:– త్వమ్ । ఇన్ద్ర । యశాః । అసి । ఋజీషీ । శవసః । పతిః । త్వమ్ । వృత్రాణి ।
౩ ౩౨ ౩ ౧౨ ౧౨ర ౩ ౨ ౧౨ర ౩
హంసి । అప్రతీని – అ – ప్రతీని । ఏకః । ఇత్ । పురు । అనుత్తః – అ – నుత్తః ।
౩ ౨ ౩ ౧ ౨ర
చర్షణీధృతిః – చర్షణి – ధృతిః ॥ ౧ ॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమాత్మన్ రాజన్ ఆచార్య వా! **త్వమ్ యశాః** యశస్వీ, **ఋజీషీ** ఋజునీతిః, **శవసః పతిః** ఆత్మబలస్య దేహబలస్య విద్యాబలస్య వా స్వామీ చ **అసి** వర్తసే. **ఏకః ఇత్** అద్వితీయః ఏవ **త్వమ్ పురు** పురూణి బహూని **అప్రతీని** అప్రతిద్వన్ద్వీని **వృత్రాణి** అజ్ఞానపాపదుఃఖదుర్వ్యసనాదీని **హంసి** వినాశయసి. హే పరమాత్మన్, రాజన్, ఆచార్య వా! త్వమ్ **అనుత్తః** కేనాపి అప్రేరితః, స్వత ఏవ **చర్షణీధృతిః** మనుష్యాణాం ధారకో భవసి. ॥ ౧ ॥

భావార్థః-యథా పరమేశ్వరో జగదుపకారకైః స్వకార్యైః కీర్తిమాన్ సన్ ఋజునీత్యా సర్వేషాం దోషదుఃఖదుర్వ్యసనాదీని హన్తి తథైవ నృపతినా గురుణా చ కార్యమ్. ॥ ౧ ॥

౧౪౧౧. ఈ ప్రథమ ఋచ, అనగా మంత్రముయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౨౪౮వ మంత్రమున పరమాత్మ మరియు రాజు విషయములో చేయబడియుండెను. ఇచ్చట పరమాత్మ, రాజు మరియు ఆచార్యులను కలిపిన విషయము వర్ణించబడియున్నది.

పదార్థము :- ఓ (ఇంద్ర) పరమేశ్వరా, రాజా, లేక ఆచార్యులారా! (త్వమ్) మీరు (యశాః) యశస్వీ, (ఋజీషీ) సరళనీతి మరియు (శవసః పతిః) ఆత్మబలము, శరీర బలము, లేక విద్యాబలముల స్వాములై (అసి)యున్నారు (ఏకః ఇత్) అద్వితీయులుగానే (త్వమ్) మీరు (పురు) అనేకములగు (అప్రతీని) అప్రతిద్వంద్వులగు అజ్ఞానము, పాపములు, దుఃఖములు, దుర్వ్యసనములను (హంసి) నష్టమొనర్చెదరు. ఓ పరమాత్మా, రాజా, లేక ఆచార్యులారా! మీరు (అనుత్తః) ఎవ్వరిచేతను ప్రేరితులుగాకుండనే స్వయముగనే (చర్షణీధృతిః) మనుష్యులను ధరింపజేయువారలై యున్నారు.॥౧॥

భావార్థము :- ఏ విధముగ ప్రపంచమునకు ఉపకారమొనర్చు, తమ కార్యములచే యశోవంతులగుచు సరళనీతితో సమస్త దోషములు, దుఃఖములు, దుర్వ్యసనములు మున్నగువానిని పరమాత్మ నష్టమొనర్చివేయునో, అటులనే రాజు మరియు గురువుకూడ ఆచరించవలెను.॥౧॥

1411. O God! Thou art fair renowned, impetuous Lord of power and might. Alone, the never conquered guardian of mankind, Thou smitest down all resistless sins and sinners. ll1ll

౧౪౧౨. ఋషిః-నృమేధాపురుమేధౌ ౹ దేవతా-ఇన్ద్రః ౹

ఛన్దః-బార్హతః ప్రగాథః (సతోబృహతీ) ౹ స్వరః-పఞ్చమః.

అథ పునరపి పరమాత్మానం నృపతిమాచార్యం చాహ.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౪౧౨. తము త్వా నూనమసుర ప్రచేతసం రాధో భాగమివేమహే ౹

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
మహీవ కృత్తిః శరణాత ఇన్ద్ర ప్ర తే సుమ్నా నో అశ్నవన్ ॥ ౨ ॥

౨ ౩ ౨ ౩ ౧౨ర
ప. వి:- తమ్ - ఉ ౹ త్వా ౹ నూనమ్ ౹ అసుర - అ - సుర ౹ ప్రచేతసమ్ - ప్ర -
౩ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ర ౩ ౨ ౩
చేతసమ్ ౹ రాధః ౹ భాగమ్ ౹ ఇవ ౹ ఈమహే ౹ మహీ ౹ ఇవ ౹ కృత్తిః ౹ శరణా ౹ తే ౹ ఇన్ద్ర ౹
౨ ౩ ౨ ౩
ప్ర ౹ తే ౹ సుమ్నా ౹ నః ౹ అశ్నవన్ ॥ ౨ ॥

పదార్థః-హే **అసుర** ప్రశస్తప్రాణవన్ దోషాణాం ప్రక్షేప్తర్వా పరమాత్మన్ నృపతే ఆచార్య వా! [అసు శబ్దాత్ ప్రశస్తార్థే మత్వర్థీయో రః. యద్వా అస్యతి ప్రక్షిపతి దోషాదీని యః సః. అసే రురన్ ఉ.౧ ౹ ౪౨ ఇతి అస్యతేః ఉరన్ ప్రత్యయః.] **ప్రచేతసమ్** ప్రకృష్టచిత్తమ్ **తమ్ ఉ త్వా** తం ప్రసిద్ధం త్వామ్ **నూనమ్** నిశ్చయేన వయమ్ **రాధః** దివ్యం భౌతికం చ ఐశ్వర్యమ్ విద్యాదిధనం వా **ఈమహే** యాచామహే. [ఈమహే యాఞ్చాకర్మా. నిఘం. ౩ ౹ ౧౯.] కథమ్? **భాగమ్ ఇవ** యథా పుత్రః పితుః సకాశాత్ దాయాంశం యాచతే తథా. హే **ఇన్ద్ర** పరమైశ్వర్యవన్ పరమాత్మన్ నృపతే ఆచార్య వా! **తే** తవ కృత్తిః కీర్తిః. [కృత్తిః కృన్తతేః యశో వా అన్నం వా. నిరు. ౫ ౹ ౨౨.] **శరణా** శరణం చ. [సుపాం సులుక్... అ. ౭ ౹ ౧ ౹ ౩౯ ఇతి సోరాకారాదేశః.] **మహీ ఇవ** మహతీ పృథివీవ విశాలా వర్తతే. **తే** తవ **సుమ్నా** సుమ్నాని సుఖాని **నః** అస్మాన్ **అశ్నవన్** ప్రాప్నువన్తు. ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా పరమేశ్వరో యశస్వీ శరణప్రదాతా సుఖదాతా దోషాపహారకః ప్రాణదాయకో ధనదశ్చాస్తి తథైవ నృపతినాఽఽచార్యేణ చ భావ్యమ్. ॥ ౨ ॥

౧౪౧౨ ఈ మంత్రములో మరల పరమాత్మ, రాజు మరియు ఆచార్యుల విషయము కలదు.

పదార్థము :-(అసుర) ప్రశస్తమగు ప్రాణములుగల లేక దోషములను తొలగించునట్టి ఓ పరమాత్మా, రాజా, లేక ఆచార్యా! (ప్రచేతసమ్) ఉత్కృష్టమగు చిత్తముగల (తమ్ ఉ త్వా) అట్టి ప్రసిద్ధులగు మీనుండి (నూనమ్) నిశ్చయముగనే మేము (రాధః) భవ్యము మరియు భౌతిక ఐశ్వర్యములను, లేక విద్యమున్నగు ధనములను (ఈమహే) యాచించుచున్నాము. (భాగమ్ ఇవ) పుత్రుడు తండ్రితో దాయభాగమును కోరునటులనే (ఇన్ద్ర) పరమైశ్వర్యశాలురగు ఓ పరమాత్మా, రాజా, లేక ఆచార్యా! (తే) మీయొక్క (కృత్తిః) కీర్తి మరియు (శరణా) శరణము (మహీ ఇవ) గొప్పదగు పృథివివలె విశాలమైనది (తే) మీయొక్క (సుమ్నా) సుఖము (నః) మాకు (అశ్నవన్) ప్రాప్తించుగాక! ॥౨॥

దీనిలో ఉపమాలంకారము గలదు.॥౨॥

భావార్థము :-పరమేశ్వరు డెటుల యశస్వీ, శరణప్రదాత, సుఖదాత, దోషములను తొలగించువాడు, ప్రాణదాత మరియు ధనదాతయై యున్నాడో, అటులనే రాజు మరియు ఆచార్యుడును ఉండవలెను.॥౨॥

1412. We seek Thee O giver of life, Thee most wise, craving Thy bounty as our share. Great is Thy glory. It is like a cloak to give us shelter. May we enjoy Thy ever-lasting pleasure. II2II

౧౪౧౩. ఋషిః-సోభరిఃకాణ్వః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-కాకుభః ప్రగాథః (కకుబుష్ణిక్) । స్వరః-ఋషభః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౧౨

క్రమాజ్కే పరమాత్మనృపత్యోర్విషయే వ్యాఖ్యాతా.

అత్రాచార్య విషయో వర్ణ్యతే.

౧౪౧౩. యజిష్ఠం త్వా వవృమహే దేవం దేవత్రా హోతారమర్త్యమ్।
అస్య యజ్ఞస్య సుక్రతుమ్ ॥ ౧ ॥

ప.వి:- యజిష్ఠమ్ । త్వా । వవృమహే । దేవమ్ । దేవత్రా । హోతారమ్ । అమర్త్యమ్ ।
అ - మర్త్యమ్ । అస్య । యజ్ఞస్య । సుక్రతుమ్ । సు- క్రతుమ్ ॥ ౧ ॥

పదార్థః-హే అగ్నే తేజస్విన్ విద్వన్! **యజిష్ఠమ్** అతిశయేన యష్టారం పఞ్చమహాయజ్ఞానాం కర్తారం వా, **దేవత్రా దేవమ్** జ్ఞానప్రకాశకేషు విద్వత్స్వపి విశిష్టం విద్వాంసమ్, **హోతారమ్** సుఖస్యప్రదాతారమ్, **అమర్త్యమ్** యశః శరీరేణ అమరమ్, **అస్య యజ్ఞస్య** అస్య విద్యాయజ్ఞస్య **సుక్రతుమ్** సుకర్తారమ్ **త్వా** త్వామ్, వయమ్ విద్యార్థినః **వవృమహే** ఆచార్యత్వేన వృణీమహే. ॥ ౧ ॥

భావార్థః- ఆస్తికో యాజ్ఞికశ్చరిత్రవాన్ శిక్షణకలాకుశలో విద్వానేవ జనోఽధ్యాపనకర్మణి నియోజ్యః. ॥౧॥

౧౪౧౩. ఈ మంత్రముయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౧౧౨వ మంత్రమున పరమాత్మ మరియు రాజు విషయములో చేయబడినది. ఇపుడిచట ఆచార్యులవిషయములో వర్ణించబడుచున్నది.

పదార్థము :-అగ్ని, అనగా తేజోవంతుడవగు ఓ విద్వాంసా! (యజిష్ఠమ్) అతిశయముగ పరమేశ్వర పూజకుడవు, లేక పంచమహాయజ్ఞములనొనర్చు (దేవత్రా దేవమ్) జ్ఞానప్రకాశక విద్వాంసులందును విశిష్టమగు విద్వాంసుడవు (హోతారమ్) సుఖప్రదాతవు (అమర్త్యమ్) యశః శరీరముచే అమరమగు (అస్య యజ్ఞస్య) ఈ విద్యాయజ్ఞముయొక్క (సుక్రతుమ్) ఉత్తమకర్తవునగు (త్వా) నిన్ను విద్యార్థులగు మేము (వవృమహే) ఆచార్యరూపములో వరించుచుందుము.॥౧॥

భావార్థము :- ఆస్తికము, యాజ్ఞికము, చరిత్రవంతమగు శిక్షణకళయందు కుశలురగు విద్వాంసులకు మాత్రమే చదివించుకార్యములో నియుక్తమొనర్చవలెను.॥౧॥

1413. We choose Beloved God for worship Giver of light, Creator of world Immortal and Lord of all His Grace is like an armour Saving us from every fall. O God. We accept Thee as the Most Venerable, the Greatest among the wise, Giver of peace, Immortal and Wise performer of this great Yajna (non - violent sacrifice) in the form of the universe. II1II

౧౪౧౪. ఋషిః-సోభరిఃకాణ్వః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-కాకుభః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః-పఞ్చమః.

అథ యుగపత్ పరమాత్మనృపత్యాచార్యాణాం విషయమాహ.

౩ ౧ ౨ర ౩ ౧౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౧౨
౧౪౧౪. అపాం నపాతం సుభగం సుదీదితి మగ్నిము శ్రేష్ఠశోచిషమ్ ।

౧౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౨ ౩౨ఉ ౩ ౧ ౨ ౩౨
సనో మిత్రస్య వరుణస్య సో అపా మా సుమ్నం యక్షతే దివి ॥౨॥

౩౨ ౧౨ర ౩ ౧౨ ౩ ౧౨ర ౩ ౧౨ ౩
ప. వి:– అపామ్ । నపాతమ్ । సుభగమ్ – సు – భగమ్ । సుదీదితిమ్ – సు –
౧౨ర ౩౨ ౩ ౧౨ర ౧౨ర ౩ ౨ ౩ ౧౨ ౩
దీదితిమ్। అగ్నిమ్ । ఉ । శ్రేష్ఠశోచిషమ్ । శ్రేష్ఠ – శోచిషమ్ । సః । నః । మిత్రస్య । మి –
౧౨ర ౧౨ర ౩౨ ౩ ౨ ౩ ౨
త్రస్య । వరుణస్య । సః । అపామ్ । ఆ । సుమ్నమ్ । యక్షతే । దివి ॥ ౨ ॥

పదార్థః-అపామ్ ఉత్కృష్ట ప్రాణానామ్ ఉత్కృష్ట కర్మణాం వా **నపాతమ్** అధో న పాతయితారమ్, **సుభగమ్** సుయశసమ్, **సుదీదితిమ్** శోభన దీప్తిప్రదమ్. [దీదయతి జ్వలతికర్మా. నిఘం. ౧ । ౧౬.] **శ్రేష్ఠశోచిషమ్** ఉత్తమ వర్చసమ్ **అగ్నిమ్ ఉ** మార్గదర్శకమ్ పరమాత్మానం నృపతిమ్ ఆచార్యం చ వయం **వవృమహే** వృణ్మహే ఇతి పూర్వేణ సమ్బన్ధః **సః** అసౌ పరమాత్మా నృపతిరాచార్యోవా **మిత్రస్య** సూర్యస్య, ప్రాణస్య వా, **వరుణస్య** వాయోః విద్యుతోఽపానస్య వా, **సః** అసౌ పరమాత్మా నృపతిః ఆచార్యో వా **అపామ్** ఉదకానామ్, వ్యాప్తానాం లోకానాం, ప్రాణానాం వా **సుమ్నమ్** సుఖమ్, సుఖకరం జ్ఞానమ్ **నః** అస్మాకమ్ **దివి** ద్యోతమానే ఆత్మని **ఆ యక్షతే** ఆగమయేత్. [యజతే ర్విద్యర్థే లేటి సిపి ప్రథమైకవచనే రూపమ్]. ॥ ౨ ॥

భావార్థః- యథా జగదీశ్వరః సర్వేషామున్నాయకో యశస్వీ తేజస్వీ తేజః ప్రదాతా సుఖయితా జ్ఞానప్రదాతా చాస్తి తథైవ నృపతినాఽఽచార్యేణ చ భావ్యమ్. ॥ ౨ ॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మనృపత్యాచార్యాణాం విషయవర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సఙ్గతిరస్తి. ॥

౧౪౧౪. ఈ మంత్రములో పరమాత్మ, రాజు, ఆచార్యులు ముగ్గురివిషయము కలిపి వర్ణించబడినది.

పదార్థము :-(అపామ్) ఉత్తమ ప్రాణములు, లేక ఉత్కృష్టమగు కర్మలను (నపాతమ్) పతనమొనర్చునట్టి (సుభగమ్) గొప్ప యశస్వి (సుదీదితిమ్) ఉత్కృష్టమగు తేజము నిచ్చునట్టి

(శ్రేష్ఠశోచిషమ్) ఉత్తమ తేజోవంతుడగు (అగ్నిమ్ ఉ) మార్గదర్శకుడగు పరమాత్మ, రాజు లేక ఆచార్యులను మేము (వవృమహే) వరించుదుము (సః) ఆ పరమాత్మ, రాజు, లేక ఆచార్యుడు (మిత్రస్య) సూర్యుడు లేక ప్రాణముల (వరుణస్య) వాయువు, విద్యుత్తు లేక అపానముల (సః) ఆ పరమాత్మ, రాజు, లేక ఆచార్యుడు (అపామ్) జలములయొక్క వ్యాప్తలోకముల, లేక ప్రాణముల (సుమ్నమ్) సుఖము, లేక సుఖదాయకమగు జ్ఞానమును (నః) మాకొరకు (దివి) తేజోమయుడగు జీవాత్మయందు (ఆ యక్షతే) ప్రాప్తిగలిగించవలెను. [ఇచ్చట 'వవృమహే' అను పదమును పూర్వమంత్రమునుండి తేబడినది].౹౨౹౹

భావార్థము :- జగదీశ్వరు డెటుల అందరకు ఉన్నతిని గలిగించువాడు, తేజస్వియై, తేజస్సును ప్రదానమొనర్చువాడో, సుఖదాత మరియు జ్ఞానప్రదాతయైయున్నాడో, అటులనే రాజు మరియ ఆచార్యులుకూడ యుండవలెను.౹౨౹౹

ఈ ఖండములో పరమాత్మ, రాజు మరియు ఆచార్యులగుణముల వర్ణన యుండుటవల్ల ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పన్నెండవ అధ్యాయమునందలి నాల్గవఖండము ముగిసినది.

1414. We choose God Who is the Protector of His subjects, Adorable, Brightly Shining one, the Supreme Leader whose light is excellent. He gives us the benefit and pleasure of the sun, the moon and the waters in heaven. II2II



౧౪౧౫. ఋషిః-శునః శేప ఆజీగర్తిః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

తత్రాదౌ అగ్నినామ్నా జగదీశ్వరం స్తౌతి.

౧ ౨ ౩ ౨ఉ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
౧౪౧౫. యమగ్నే పృత్సు మర్త్యమవా వాజేషు యం జునాః ।
౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨
స యన్తా శశ్వతీరిషః ॥ ౧ ॥

౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ప. విః- యమ్ । అగ్నే । పృత్సు । మర్త్యమ్ । అవాః । వాజేషు । యమ్ । జునాః । సః ।
౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
యన్తా । శశ్వతీః । ఇషః ॥ ౧ ॥

పదార్థః-హే **అగ్నే** అగ్రనాయకతేజస్విన్ సర్వాన్తర్యామిన్ జగదీశ్వర! త్వమ్ **యం మర్త్యమ్** యం మనుష్యమ్ **పృత్సు** దేవాసురసఙ్గ్రామేషు **అవాః** రక్షేః, **యమ్** యం చ **వాజేషు** ఆత్మికదైహికసామాజిక బలప్రాప్త్యర్థమ్. [నిమిత్త సప్తమ్యేషా.] **జునాః** ప్రేరయేః, **సః** అసౌ **శశ్వతీః** బహ్వీః. [శశ్వదితి బహునామధేయమ్. నిఘం. 3 । ౧.] **ఇషః** అధ్యాత్మసమ్పత్తీః **యన్తా** లబ్ధాస్యాత్. [అవాః, జునాః ఇతి అవ రక్షణాదౌ, జున గతౌ ఇత్యేతయోర్లేటి ఆడాగమే సిపి ఇకారలోపే రూపమ్. యన్తా ఇత్యత్ర యము ఉపరమే ధాతోస్తృన్]. ॥ ౧ ॥

భావార్థః-మనుష్యేణ విజయార్థమైహికపారలౌకికసమృద్ధ్యర్థం చ స్వపురుషార్థాతిరిక్తం పరమాత్మనః కృపాప్యపేక్ష్యతే. ॥ ౧ ॥

౧౪౧౫ ఈ మంత్రములో అగ్నినామముచే పరమేశ్వరుని స్తుతి కలదు.

పదార్థము :-(అగ్నే) అగ్రనాయకుడవు, సర్వాంతర్యామివగు ఓ పరమాత్మా! నీవు (యం మర్త్యమ్) ఏ మనుష్యుల (పృత్సు) దేవాసురసంగ్రామములలో (అవాః) రక్షణచేయుదువో (యమ్) ఎవరి (వాజేషు) ఆత్మిక, శారీరిక మరియు సామాజిక బలప్రాప్తికొరకు (జునాః) ప్రేరితుల నొనర్తువో (సః) వారు (శశ్వతీః) అనేక (ఇషః) ఆధ్యాత్మికసంపదలను (యన్తా) ప్రాప్తించుకొందురు.॥౧॥

భావార్థము :-విజయముకొరకు, ఐహిక మరియు పారలౌకిక సమృద్ధికొరకు తన పురుషార్థముతోనేగాక పరమేశ్వరుని కృపనుకూడ అపేక్షించవలసియుండును.॥౧॥

1415. O God ! The man whom Thou protectest in battles (internal as well as external) and urgest to acquire strength and knowledge, becomes the lord of eternal food (of wisdom). II1II

౧౪౧౬. ఋషిః-శునః శేప ఆజీగర్తిః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పరమేశ్వరానుగ్రహస్య ఫలమాహ.

౧ ౨ ౩ ౧ ౨ ర
౧౪౧౬. నకిరస్య సహన్త్య పర్యేతా కయస్య చిత్ ।
౧ ౨ ౩ ౧ ౨
వాజో అస్తి శ్రవాయ్యః ॥ ౨ ॥

౩ ౨ ౩ ౨ ౧ ౨ ర ౩ ౧ ౨ ర
ప.వి:- న । కిః । అస్య । సహన్త్య । పర్యేతా । పరి - ఏతా । కయస్య । చిత్ । వాజః ।
౩ ౧ ౨
అస్తి । శ్రవాయ్యః ॥ ౨ ॥

పదార్థః-హే **సహన్త్య** శత్రూణామభి భవితః అగ్నే అగ్రణీః పరమాత్మన్! **కయస్య చిత్** యుద్ధవిద్యాయా జ్ఞాతుః. [కి జ్ఞానే, జుహోత్యాదిః. చికేతి జానాతి యోద్ధుం యః స కయః.] **అస్య** తవ స్తోతుః **పర్యేతా** పరివారకః ఆక్రమితా వా **న కిః** న కశ్చిదపి భవతి. ప్రత్యుత **వాజః** సంగ్రామః, తస్య **శ్రవాయ్యః** శ్రోతుం యోగ్యః యశస్కరః **భవతి** జాయతే. ॥ 2 ॥

భావార్థః-యం జగదీశ్వరోఽను గృహ్ణాతి తం సఙ్గ్రామే కశ్చిత్ పరాజేతుం న క్షమతే, ప్రత్యుత స విజయశ్రియం లభతే. ॥ 2 ॥

౧౪౧౬. ఈ మంత్రములో పరమేశ్వరకృపయొక్క ఫలము వర్ణించబడియున్నది.

పదార్థము :-(సహన్త్య) శత్రువులను తిరస్కరించు అగ్రణివగు ఓ పరమేశ్వరా! (కయస్య చిత్) యుద్ధ విద్యనెరిగినవాడవగు నీవు (అస్య) నీయొక్క స్తోతలను (పర్యేతా) చుట్టుముట్టు, లేక వారిపై ఆక్రమణమొనర్చువారు (న కిః) ఎవ్వరును యుండరు. కాని (వాజః) యుద్ధము (శ్రవాయ్యః) వారి యశస్సును వ్యాప్తపరచునదై (భవతి) యుండును.॥2॥

భావార్థము :-పరమేశ్వరు డెవరిపై కృపను చూపునో, వారిని యుద్ధములో ఎవ్వరును ఓడించజాలరు. ఐనను వారు విజయశ్రీని పొందుచునేయుందురు.॥2॥

1416. O Destroyer of all obstacles! There is none who can vanquish Thy worshipper. His wealth of Wisdom and power is glorious. II2II

౧౪౧౭. ఋషిః-శునః శేప ఆజీగర్తిః । దేవతా-అగ్నిః ।

ఛన్దః-గాయత్రీ । స్వరః-షడ్జః. అథ పరమేశ్వరం ప్రార్థయతే.

౧ ౨ర ౩౧ ౨ ౩౧౨ ౩ ౧ ౨
౧౪౧౭. స వాజం విశ్వచర్షణిరర్వద్భిరస్తు తరుతా ।
౧ ౨ ౩ ౧ ౨
విప్రేభిరస్తు సనితా ॥ 3 ॥

౨ ౧౨ర ౩౧ ౨ ౩ ౨ ౩ ౧౨ర ౩ ౧౨ర
ప.విః- సః । వాజమ్ । విశ్వచర్షణిః - విశ్వ - చర్షణిః । అర్వద్భిః । అస్తు । తరుతా ।
౧౨ర ౩ ౧౨ర
విప్రేభిః - వి - ప్రేభిః । అస్తు । సనితా ॥ 3 ॥

పదార్థః-విశ్వచర్షణిః విశ్వే సర్వే చర్షణయః మనుష్యాః అనుగ్రాహ్యా యస్య తథా విధః. [చర్షణయః ఇతి మనుష్యనామ. నిఘ. 2 । 3. బహువ్రీహౌ విశ్వం సంజ్ఞాయామ్. అ. 6 । 2 । 106 ఇతి పూర్వపదాన్తోదాత్తత్వమ్.] **సః** అసౌ అగ్నిః అగ్రణీః జగదీశ్వరః **అర్వద్భిః** ఆక్రామకైః క్షత్రియైః

యోద్ధృభిః. [ఋ గతౌ. ఋచ్ఛతి ఆక్రామతీతి అర్వా. స్నామదిపద్యర్తిపృశాకిభ్యో వనిప్. ४ ।११४ ఇతి వనిప్ ప్రత్యయః.] **వాజమ్** సఙ్గ్రామమ్ **తరుతా** తారయితా, పారం గమయితా. [గ్రసితస్కభిత... అ. ७ । २ । ३४ ఇతి తరతేస్తృని ఉడాగమో నిపాత్యతే]. **అస్తు** భవతు. అపి చ, **విప్రేభిః** మేధావిభిర్బ్రాహ్మణైః **సనితా** జ్ఞానాదికస్య ప్రదాతా **అస్తు** భవతు. ॥ ३ ॥

భావార్థః-నిరాకారః పరమేశ్వరో విప్రాణాం మాధ్యమేన జ్ఞానదానం, క్షత్రియాణాం మాధ్యమేణ రక్షాం, వైశ్యానాం మాధ్యమేన పోషకద్రవ్యప్రదానం కుర్వన్ జనానుపకరోతి. ॥३॥

१४१७. ఈ మంత్రములో పరమేశ్వరునితో ప్రార్థించబడినది.

పదార్థము :-(విశ్వచర్షణిః) మనుష్యులందరను అనుగ్రహించువాడు (సః) అగ్రనాయకుడగు ఆ జగదీశ్వరుడు (అర్వద్భిః) ఆక్రమణకారులగు క్షత్రియయోధులద్వారా (వాజమ్) సంగ్రామమును (తరుతా) తీరమునకు చేర్చునట్టివాడు (అస్తు) అగుగాక! మరియు (విప్రేభిః) మేధావులగు బ్రాహ్మణులద్వార (సనితా) జ్ఞానము మున్నగువానిని (అస్తు) ఇచ్చుగాక! ॥३॥

భావార్థము :-నిరాకారుడగు పరమేశ్వరుడు బ్రాహ్మణుల మాధ్యమమున జ్ఞానము, క్షత్రియుల మాధ్యమమున రక్షణ, వైశ్యుల మాధ్యమమున పోషకపదార్థముల దానము నొనర్చుచు మానవుల కుపకారము నొనర్చుచున్నాడు.॥३॥

1417. May the Omniscient Lord take us across the ocean of misery with the help of the virile persons and give us strength. May He give us knowledge through the wise. II3II

१४१८. ఋషిః-నోధాః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ५३८ క్రమాఙ్కే సోమౌషధివిషయే పరమాత్మప్రాప్తివిషయే చ వ్యాఖ్యాతా.

అత్ర పరమాత్మ ప్రాప్తివిషయ ఏవ ప్రకారాన్తరేణోచ్యతే.

३ १ २ ३१ २३ २३ १२
१४१८. సాకముక్షో మర్జయన్త స్వసారో దశ ధీరస్య

३२ ३ १२ २ ३ १२ ३१ २र३
ధీతయో ధనుత్రీః । హరిః పర్యద్రవ జ్జాః సూర్యస్య

१ २ ३ २ ३ २ ३ २
ద్రోణం ననక్షే అత్యో న వాజీ ॥ १ ॥

3 ౧ ౨ 3 ౧౨ర 3 ౧ ౨ర ౧౨ర ౧౨ర 3 ౧ ౨
ప. వి:–సాకముక్షః । సాకమ్ – ఉక్షః । మర్జయన్త । స్వసారః । దశ । ధీరస్య । ధీతయః ।
౧౨ర ౧ ౨ర ౧౨ర 3 ౨ ౧ ౨ర 3 ౧ ౨ర 3
ధనుత్రీః । హరిః । పరి । అద్రవత్ । జాః । సూర్యస్య । సు – ఊర్యస్య । ద్రోణమ్ । ననక్షే ।
౧౨ర 3 ౨
అత్యః । న । వాజీ ॥ ౧ ॥

పదార్థః- **ధీరస్య** ధ్యానరతస్య జీవాత్మనః **సాకముక్షః** యుగపత్ జ్ఞానసేక్త్ర్యః, **స్వసారః** భగినీవత్ ప్రియాః, **ధనుత్ర్యః** ప్రీణయిత్ర్యః **దశ** దశసంఖ్యకాః **ధీతయః** ప్రజ్ఞాః - చత్వారో వేదాః షడ్‌వేదాంగాని చ, **మర్జయన్త** మార్జయన్తి. తతశ్చ **సూర్యస్య** సూర్యవత్ ప్రకాశమానస్య ప్రకాశకస్య చ పరమాత్మనః **జాః** పుత్రః **హరిః** జీవాత్మా **పర్యద్రవత్** పరిద్రవతి, పరమాత్మానం ప్రాప్తుం సక్రియో భవతి, కిఞ్చ **అత్యః న** అశ్వః ఇవ **వాజీ** వేగవాన్ సః **ద్రోణమ్** ప్రాప్తవ్యం తం స్వపితృభూతం పరమాత్మానమ్. [ద్రూయతే ప్రాప్యతే ఇతి ద్రోణః. కృవృజ్యాసిద్రూపన్యని స్వపిభ్యో నిత్. ఉ... 3 ।౧౦ ఇతి నః ప్రత్యయః, తస్య నిద్వద్ భావశ్చ, నిత్త్వాదాద్యుదాత్తత్వమ్.] **ననక్షే** ప్రాప్నోతి. ॥ ౧ ॥

అత్రోపమాలఙ్కారః. ద్వితీయే పాదే ధకారానుప్రాసః చతుర్థే చ నకారానుప్రాసః. ॥౧॥

భావార్థః-వేదవేదాంగాన్యాచార్యాత్ సమ్యగధీత్య జ్ఞానవాన్ నితాన్తనిర్మలస్వాన్తో జీవోఽభ్యుదయం నిఃశ్రేయసం చ ప్రాప్తుం క్షమతే. ॥ ౧ ॥

౧౪౧౮. ఈ ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౫౩౮వ మంత్రమున సోమ ఓషధి మరియు పరమాత్మ ప్రాప్తి విషయములో జరిగియుండెను. ఇప్పుడిచట ఆ పరమాత్మ ప్రార్థనయే మరొక రూపములో వర్ణించబడినది.

పదార్థము :-(ధీరస్య) ధ్యానములో సంలీనమైన జీవాత్మను (సాకముక్షః) కలిపి జ్ఞానముచే సేచనమొనర్చునట్టి (స్వసారః) సోదరీమణులవంటి ప్రియమైన (ధనుత్ర్యః) తృప్తిప్రదానమొనర్చు (దశ) పది (ధీతయః) నాలుగువేదములు మరియు ఆరువేదాంగములవంటి ప్రజ్ఞలు ఎపుడు (మర్జయన్త) శుద్ధపరచునో, అపుడు (సూర్యస్య) సూర్యునివంటి మరియు ప్రకాశకుడగు పరమాత్మయొక్క (జాః) పుత్రుడు (హరిః) జీవాత్మ (పర్యద్రవత్) పరమాత్మను పొందుటకు సక్రియాశీలురగుదురు. మరియు (అత్యః న) అశ్వమువలె (వాజీ) వేగవంతమగు నాతడు (ద్రోణమ్) పొందదగినట్టి తన తండ్రియగు పరమాత్మను (ననక్షే) పొందగలుగును.॥౧॥

దీనియందు ఉపమాలంకారము గలదు. రెండవచరణములో 'ధ'కారము మరియు నాల్గవదానియందు 'న' కారముయొక్క అనుప్రాసము గలదు.॥౧॥

భావార్థము :-వేదవేదాంగములను ఆచార్యులచే ఉత్తమముగా నేర్చుకొనిన జ్ఞాని మరియు అత్యంత నిర్మలమగు అంతఃకరణముగల జీవాత్మ అభ్యుదయము మరియు నిఃశ్రేయస్సులను ప్రాప్తించుకొనుటలో సమర్థులగుదురు.॥౧॥

1418. The ten sisters (in the form of ten senses 5 of perception and 5 of action) of a persevering devotee which gather knowledge and act along with his intellect purify. God who is the Destroyer of all evils, goes around the daughters of the Sun - derections. He pervades the kind hearts of the devotees and like a swift horse, manifests Himself to a noble soul. II1II

౧౪౧౯. ఋషిః-నోధాః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః.

అథ పునః పరమాత్మ ప్రాప్తివిషయ ఏవోచ్యతే.

౧౪౧౯. సం మాతృభిర్న శిశుర్వావశానో వృషా దధన్వే పురువారో అద్భిః ।
మర్యో న యోషామభి నిష్కృతం యన్త్సం
గచ్ఛతే కలశ ఉస్రియాభిః ॥ ౨ ॥

ప.విః- సమ్ । మాతృభిః । న । శిశుః । వావశానః । వృషా । దధన్వే । పురువారః - పురు - వారః । అద్భిః । మర్యః । న । యోషామ్ । అభి । నిష్కృతమ్ - నిః - కృతమ్ । యన్ । సమ్ । గచ్ఛతే । కలశే । ఉస్రియాభిః - ఉ - స్రియాభిః ॥ ౨ ॥

పదార్థః-వావశానః కామయమానః, ప్రేమాప్లుతః. [వశ కాన్తౌ, లిట్ కానచ్. చిత్త్వాదన్తోదాత్తః.] **శిశుః** బాలః **మాతృభిః న** యథా మాతృభిః సన్ధార్యతే, తద్వత్ **వావశానః** పరమాత్మానం కామయమానః, **వృషా** తం స్వప్రేమ్ణా సేక్తా **పురువారః** బహూన్ సద్గుణాన్ వృణోతి యః స సోమో జీవాత్మా **అద్భిః** పరమాత్మనః సకాశాదాగతాభిః ఆనన్దధారాభిః **సం దధన్వే** సన్ధార్యతే అపి చ, **మర్యః న** మర్త్యః పురుషో యథా **యోషామ్ అభి** భార్యాం ప్రతి ప్రేమ్ణా యాతి తథా **నిష్కృతమ్ అభి** సద్గుణకర్మస్వభావైః అలంకృతం పరమాత్మానం ప్రతి **యన్** గచ్ఛన్ స **కలశే** ఆనన్దకలాభిః పరిపూర్ణే మోక్షధామ్ని **సంగచ్ఛతే** సంయుజ్యతే. ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-పరమాత్మానం ప్రత్యుత్కటం ప్రేమోత్కృష్టా శ్రద్ధా చ తత్ప్రాప్తౌ పరమం నిమిత్తం జాయతే. ॥౨॥

౧౪౧౯. ఈ మంత్రమునందును మరల పరమాత్మ ప్రాప్తివిషయమే కలదు.

పదార్థము :-(వావశానః) తల్లిని కాంక్షించుచు (శిశుః) శిశువు (మాతృభిః న) తల్లి చంకన ఎట్లు చేరుకొనునో అటులనే (వావశానః) పరమాత్మను కోరకొనుచు (వృషా) ఆయనను తనప్రేమచే సేచనమొనర్చుచు (పురువారః) అనేక సద్గుణములను వరించునట్టి సోమజీవాత్మ (అద్భిః) పరమాత్మనద్దినుండి వచ్చినట్టి ఆనందధారలచే (సం సధన్వే) ఉత్తమముగా ధరించబడును మరియు (మర్యః న) మనుష్యుడు (యోషామ్ అభి) భార్యవైపునకు ఎటుల ప్రేమచే వెళ్లునో అటులనే (నిష్కృతమ్ అభి) శ్రేష్ఠమగు గుణకర్మ స్వభావములచే అలంకృతమగు పరమాత్మయెడ (యన్) వెళ్లుచు ఆ జీవాత్మ (కలశే) ఆనందకళలచే పరిపూర్ణమగు మోక్షధామమునందు (సంగచ్ఛతే) చేరిపోవును.॥౨॥

ఈ మంత్రములో ఉపమాలంకారము గలదు.॥౨॥

భావార్థము :- పరమాత్మయెడ ఉత్కృష్టమగు ప్రేమ మరియు ఉత్కటము, అనగా ప్రగాఢమగు శ్రద్ధ ఆయన ప్రాప్తియందు గొప్పకారణమగును.॥౨॥

1419. Like a babe desiring the milk of his mother, a bounteous devotee who is desired by many is united with the water of peace and faith. As a young man to his wife, he while going to the pure state of God, becomes united with Him with all his heart's desires. II2II

౧౪౨౦. ఋషిః-నోధాః । దేవతా-పవమానః సోమః ।

ఛన్దః-త్రిష్టుప్ । స్వరః-ధైవతః. అథోపాసకస్యానన్దప్రాప్తిర్వర్ణ్యతే.

౩౧ ౨ర౩ ౨ ౩౧ ౨ ౩ ౨౩ ౧ ౨
౧౪౨౦. ఉత ప్ర పిప్య ఊధరఘ్న్యాయా ఇన్దుర్ధారాభిః
౩ ౨ ౩ ౨౩ ౨౩ ౧ ౨
సచతే సుమేధాః । మూర్ధానం గావః పయసా
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩౨ ౩౨
చమూష్వభి శ్రీణన్తి వసుభిర్న నిక్తైః ॥ ౩ ॥

౩ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర
ప.వి:- ఉత । ప్ర । పిప్యే । ఊధః । అఘ్న్యాయాః - అ -ఘ్న్యాయాః । ఇన్దుః ।
౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
ధారాభిః । సచతే । సుమేధాః -సు - మేధాః । మూర్ధానమ్ । గావః । పయసా । చమూషు ।
౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
అభి । శ్రీణన్తి । వసుభిః । న । నిక్తైః ॥ ౩ ॥

పదార్థః- **ఉత** అపి చ, జీవాత్మరూపం వత్సం దృష్ట్వా **అఘ్న్యాయాః** జగన్మాతృరూపాయాః ధేనోః **ఊధః** ఆపీనం యదా **ప్ర పిప్యే** ఆనన్దరూపేణ పయసా వర్ధతే, తదా **సుమేధాః** సుప్రజ్ఞః **ఇన్దుః** జీవాత్మరూపః **వత్సః** **ధారాభిః** ఆనన్దధారాభిః **సచతే** సమవేతో జాయతే. **గావః** జ్ఞానేన్ద్రియరూపాః క్షీరిణ్యః **పయసా** జ్ఞానరూపేణ దుగ్ధేన **మూర్ధానమ్** దేహే ప్రధానభూతం జీవాత్మానమ్ **చమూషు** ప్రాణరూపేషు పాత్రేషు **అభి శ్రీణన్తి** పరిపక్వం కుర్వన్తి. [శ్రీఞ్ పాకే, క్ర్యాదిః.] **న** యథా **నిక్తైః** శుద్ధైః. [ణిజిర్ శౌచపోషణయోః, జుహోత్యాదిః.] **వసుభిః** సూర్యకిరణైః. [వసవ ఆదిత్యరశ్మయో వివాసనాత్. నిరు. ౧౨ । ४౧.] ఫలాదీని పరిపచ్యన్తే. ॥ 3 ॥

అత్రోపమాలఙ్కారో నిగరణరూపాఽతిశయోక్తిశ్చ. ॥ 3 ॥

భావార్థః-యథా వత్సః స్వమాతుర్ధేనోః పయః పిబతి తథైవోపాసకో జగన్మాతురానన్దరసం పిబతి. ॥ 3 ॥

౧४౨౦. ఈ మంత్రములో ఉపాసకుల ఆనందప్రాప్తిని గురించిన వర్ణన గలదు.

పదార్థము :-(ఉత) మరియు జీవాత్మరూప తన వత్సమును జూచుకొని (అఘ్న్యాయాః) జగన్మాత రూపిణియగు పాడియావుయొక్క (ఊధః) పొదుగు (ప్ర పిప్యే) ఆనందరూపక్షీరములచే పొంగిపోవునప్పుడు (సుమేధాః) ఉత్కృష్టమగు మేధగల జీవాత్మ (ఇన్దుః) జీవాత్మరూప వత్సము (ధారాభిః) ఆనందధారలతో (సచతే) చేరిపోవును (గావః) జ్ఞానేంద్రియరూప గోవులు (పయసా) జ్ఞానమువంటి క్షీరములచే (మూర్ధానమ్) శరీరమునకు ముఖ్యమైన జీవాత్మను (చమూషూ) ప్రాణరూప పాత్రలయందు (అభి శ్రీణన్తి) పరిపక్వమొనర్చును. (న) ఎటుల (నిక్తైః) శుద్ధమైన (వసుభిః) సూర్యకిరణములచే ఫలములు పక్వమగునో అటుల.॥3॥

దీనియందు ఉపమా మరియు నిగరణరూప అతిశయోక్తి అలంకారము గలదు.

భావార్థము :-వత్స మెటుల తల్లియగు గోవుయొక్క క్షీరములను ద్రాగునో, అటులనే ఉపాసనీయ జగన్మాతయొక్క ఆనందరసమును జీవాత్మ పానమొనర్చును.॥3॥

1420. A devotee supports truth and develops good character which carry an inviolable vow. Then he being a brilliant genius is united with the streams of knowledge. Afterwards the knowledge of God takes shelter in that chief among the realisers of the Almighty, with his wonderful attainments. As his body shines with cleanly washed clothes, so his soul shines with the knowledge of God. II3II

౧౪౨౧. ఋషిః-మేధాతిథిః కాణ్వః । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః-మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౩౮

క్రమాఙ్కే పరమాత్మ నృపత్యోర్విషయే వ్యాఖ్యాతా.

అత్ర పరమేశ్వరః ప్రార్థ్యతే.

౧౨ ౩ ౧౨ ౩౨౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౪౨౧. పిబా సుతస్య రసినో మత్స్వా న ఇన్ద్ర గోమతః ।

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౧ ౨ ౩ ౧ ౨
ఆపిర్నో బోధి సధమాద్యే వృధే౩ ఽస్మాం౭ అవన్తు తే ధియః ॥౧॥

౧౨ర ౩ ౧౨ ౩౧౨ ౧౨ర ౩ ౧ ౨ర ౩ ౨ ౩
ప. వి:– పిబ । సుతస్య । రసినః । మత్స్వ । నః । ఇన్ద్ర । గోమతః । ఆపిః । నః । బోధి ।
౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ర
సధమాద్యే – సధ – మాద్యే । వృధే । అస్మాన్ । అవన్తు । తే । ధియః ॥ ౧ ॥

పదార్థః-హే **ఇన్ద్ర** విఘ్నహన్తః సర్వాన్తర్యామిన్ జగదీశ్వర! త్వమ్ **రసినః** రసవతః **సుతస్య** వ్యక్తస్య మమ ప్రేమరసస్య **పిబ** ఆస్వాదనం కురు, **గోమతః** గవాద్యైశ్వర్యసమ్పన్నాన్ **నః** అస్మాన్ **మత్స్వ** ఆనన్దయ. **సధమాద్యే** సహయాత్రాయామ్. [సహ భూత్వా అన్యోన్యం మాద్యన్తి యత్ర తస్మిన్.] **వృధే** వర్ధనాయ **ఆపిః** బన్ధుః సన్, త్వమ్ **నః** అస్మాన్ **బోధి** బోధయ. **తే** తవ **ధియః** ప్రజ్ఞాః కర్మాణి చ **అస్మాన్** త్వదుపాసకాన్ **అవన్తు** రక్షన్తు. ॥ ౧॥

పదార్థః- అధ అథ **త్విషీమాన్** ప్రశస్తదీప్తియుక్తః స ఇన్ద్రో జగదీశ్వరః **ఓజసా** బలేన **యుధా** యుద్ధేన **క్రివిమ్** హింసకం జనమ్. [కృణోతేర్హింసార్థాదౌణాదికః క్విన్ ప్రత్యయః.] **అభిభవత్** అభిభవతి. స ఏవ **రోదసీ** ద్యావాపృథివ్యౌ **ఆ పృణత్** అప్తేజ ఆదిభిరైశ్వర్యైః ఆపూరయతి. **అస్య** ఇన్ద్రస్య జగదీశ్వరస్య **మజ్మనా** బలేన, సర్వమిదం జగత్ **ప్ర వావృధే** ప్రవర్ధతే. స జగదీశ్వరః **అన్యమ్** కఞ్చిత్ దుష్టాచారిణమ్ ఇత్యర్థః **జఠరే** భూకమ్పాదినా భూమిం విదార్య తస్యా ఉదరే **అధత్త** దధాతి, **ఈమ్** కశ్చిచ్చ సదాచారవాన్ జనః **ప్ర అరిచ్యత** అస్య మహిమ్నా ప్రవర్ధతే. **సః** అసౌ **దేవః** దివ్యగుణః **సత్యః** సత్యప్రియః **ఇన్దుః** తేజస్వీ ఉపాసకః **దేవమ్** ప్రకాశకమ్ **సత్యమ్** సత్యగుణకర్మస్వభావమ్ **ఏనమ్ ఇన్ద్రమ్** - ఏతం పరమైశ్వర్యవన్తం జగదీశ్వరమ్ త్వామ్ **సశ్చత్** ప్రాప్నుయాత్. హే జగదీశ్వర! త్వమ్ తమ్ ఉపాసకమ్ **ప్రచేతయ** ప్రజ్ఞాపయ. ॥ 3 ॥

భావార్థః- యే సజ్జనాన్ పీడయన్తి తాన్ యో జగత్స్రష్టాఽపరిమితబలోఽజయ్యో జగదీశ్వరో యథా యోగ్యం దణ్డయతి తం సర్వే శ్రద్ధయా ప్రేమ్ణా చ సముపాస్య స్వాభీష్టాని పూరయన్తు. ॥ 3 ॥

అస్మిన్ ఖణ్డే ఉపాస్యోపాసకవిషయస్య పరమాత్మనో మహిమ్నశ్చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

1422. ఈ మంత్రములో పరమాత్మ మహిమ మరియు ఉపాసకుల విషయము వర్ణించబడినది.

పదార్థము :-(అధ) మరియు (త్విషీమాన్) ప్రశస్తమగు తేజముగల ఆ ఇంద్ర జగదీశ్వరుడు (ఓజసా) శక్తివంతముగ (యుధా) యుద్ధముద్వారా (క్రివిమ్) హింసకులగు దుష్టులను (అభి అభవత్) పరాస్తమొనర్చివేయును. ఆయనయే (రోదసీ) ద్యులోకము మరియు భూలోకములకు (ఆ పృణత్) తేజము మున్నగు ఐశ్వర్యములతో నింపివేయును (అస్య) అట్టి ఇంద్రజగదీశ్వరుని

(సజ్మనా) శక్తిచే ఈ ప్రపంచమంతయును (ప్ర వావృధే) మహా వృద్ధినొందును. ఆ జగదీశ్వరుడు (అన్యమ్) ఎవ్వరినైనను, అనగా దుష్టులను (జఠరే) భూకంపములు మున్నగువానిచే భూమిని చీల్చివేసి దానిపొట్టలోనికి (అధత్త) త్రోసివేయును. మరియు (ఈమ్) ఎవరైనా సదాచారులగువారు (ప్ర అరిచ్యత) ఆయన మహిమచే గొప్పవారగుదురు (సః) ఆయనను (దేవః) దివ్య గుణవంతులు (సత్యః) సత్యమగు ప్రేమగలవారు (ఇన్దుః) తేజస్వియగు ఉపాసకులు (దేవమ్) ప్రకాశమునిచ్చునట్టి (సత్యమ్) సత్యగుణ, కర్మ, స్వభావములుగల (ఏనమ్ ఇన్ద్రమ్) ఇట్టి పరమైశ్వర్యవంతుడగు జగదీశ్వరుని (సశ్చత్) పొందవలెను. ఓ జగదీశ్వరా! నీవు అట్టి ఉపాసకులను (ప్రచేతయ) ప్రజ్ఞానవంతుల నొనర్చుము.॥ 3 ॥

భావార్థము :- సజ్జనులను పీడించువారిని జగ(త్స్రష్ట, అపరిమిత శక్తిసంపన్నుడు, ఎవ్వరిచేతను జయింపశక్యముగానట్టి జగదీశ్వరుడు యథాయోగ్యముగా దండించును. ఎల్లరును ఆయనను శ్రద్ధ మరియు ప్రేమతో ఉపాసించుచు అభీష్టములను పూర్ణపరచుకొనవలెను.॥ 3 ॥

ఈ ఖండములో ఉపాస్య, ఉపాసకుల విషయముల మరియు పరమాత్మయొక్క మహిమను గురించిన వర్ణన యుండుటవల్ల ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పదమూడవ అధ్యాయమందలి ఆరవఖండము ముగిసినది.

పదమూడవ అధ్యాయముకూడ సమాప్తమైనది.

ఆరవ ప్రపాఠకములోని మూడవ అర్ధము సమాప్తమైనది.

1488. So He the Resplendent God, by His might overcomes the wicked and with His Majesty hath filled the earth and heaven and is Almighty.

He slays all wicked un-righteous people one by one, swallowing them down in His belly (so to speak) Enlighten us O God. The truely devout divine soul attains the True Lord. || 3 ||



అథ చతుర్దశోఽధ్యాయః సప్తమే ప్రపాఠకే ప్రథమోఽర్ధశ్చ.

పదునాల్గవ అధ్యాయము

౧౪౮౯. ఋషిః - ప్రియమేధః । దేవతా - ఇన్ద్రః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౬౮ క్రమాఙ్కే

పరమాత్మనృపత్యోః స్తుతివిషయే వ్యాఖ్యాతా.

అత్ర జీవాత్మ విషయ ఉచ్యతే.

౩౧ ౨ర ౩౧౨ ౩ ౧ ౨ ౩౨
౧౪౮౯. అభి ప్ర గోపతిం గిరేన్ద్రమర్చ యథా విదే ।
౩ ౨ ౩౨ ౩ ౧౨
సూనుం సత్యస్య సత్పతిమ్ ॥ ౧ ॥

౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩
ప.వి:- అభి । ప్ర । గోపతిమ్ - గో - పతిమ్ । గిరా । ఇన్ద్రమ్ । అర్చ ।
౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩౧ ౨ ౧౨ర ౩
యథా । విదే । సూనుమ్ । సత్యస్య । సత్పతిమ్ - సత్ - పతిమ్ ॥ ౧ ॥

పదార్థః- హే సఖే! త్వమ్ **గోపతిమ్** గావః ఇన్ద్రియాణి తేషాం పతిం స్వామినమ్, **సత్యస్య సూనుమ్** సత్యస్వరూపస్య పరమాత్మనః పుత్రమ్ **సత్పతిమ్** సద్విచారాణాం రక్షకమ్ ఇన్ద్రం జీవాత్మానమ్ **అభి** అభిలక్ష్య **ప్ర అర్చ** ప్రకర్షేణ ఉద్బోధనవాక్యాని ప్రోచ్చారయ. **యథా** యేన, సః **విదే** బోధమవాప్నుయాత్. ॥ ౧ ॥

భావార్థః- మనుష్యస్య స్వకీయ ఆత్మా చేద్ ప్రోద్బుద్ధస్స్యాత్ జగతి న కిమపి తత్కృతే దుర్లభమ్. ॥ ౧ ॥

౧౪౮౯. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౧౬౮వ మంత్రమున పరమాత్మ మరియు రాజువిషయములో జరిగియుండెను. ఇప్పుడిచట జీవాత్మవిషయములో కలదు.

పదార్థము :- ఓ మిత్రమా! నీవు (గోపతిమ్) ఇంద్రియముల స్వామివి (సత్యస్య సూనుమ్) సత్యస్వరూపుడగు పరమాత్మ పుత్రుడవు (సత్పతిమ్) శ్రేష్ఠమగు ఆలోచనల రక్షకులగు ఇంద్రియనామక జీవాత్మను (అభి) లక్ష్యమున నుంచుకొని (ప్ర అర్చ) అత్యధిక ఉద్బోధకముగ ఉచ్చరించుము. (యథా) దాని ద్వారా అట్టి (విదే) బోధను ప్రాప్తించుకొనుము.॥ ౧ ॥

భావార్థము :- మనుష్యులకు తమ ఆత్మలు ఒకవేళ తీవ్రమగు ఉద్బోధనను పొందినచో ప్రపంచములో వారికి దుర్లభమనునది ఉండనేయుండదు.॥ ౧ ॥

1489. Praise with your words the Almighty, King of kings, the Lord of the speech and Protector of the earth, the Inspirer of truth and lord of the noble in order to acquire true knowledge. || 1 ||

౧౪౯౦. ఋషిః - ప్రియమేధః । దేవతా - ఇన్ద్రః । ఛన్దః - గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ జీవాత్మనోఽధిష్ఠానం దేహముపవర్ణయతి.

౧ ౨ర ౩౧ ౨౩౧౨ ౩౧౨
౧౪౯౦. ఆ హరయః ససృజ్రిరేఽరుషీరధి బర్హిషి ।
౨ ౩ ౨ ౩ ౧౨
యత్రాభి సంనవామహే ॥ ౨ ॥

౨ ౧౨ర ౩ ౧౨ర ౧౨ర ౩౧౨ ౧ ౨ర ౩ ౨
ప.వి:- ఆ । హరయః । ససృజ్రిరే । అరుషీః । అధి । బర్హిషి । యత్ర । అభి।
౩ ౧౨ ౩ ౧౨ర
సంనవామహే - సమ్ - నవామహే ॥ ౨ ॥

పదార్థః-బర్హిషి అధి యజ్ఞరూపేఽస్మిన్ దేహే **అరుషీః** అరుషయః యజ్ఞస్య అహింసకాః. [రుషిః హింసకః, రుష హింసార్థః, అరుషిః అహింసకః. అరుషయః ఇతి ప్రాప్తే పూర్వసవర్ణదీర్ఘః.] **హరయః** మనః ప్రాణసహితా జ్ఞానేన్ద్రియకర్మేన్ద్రియరూపాః అశ్వాః **ఆ ససృజ్రిరే** ఆసక్తాః సన్తి. [ససృజిరే ఇతిప్రాప్తే 'బహులం ఛన్దసి' అ... ౭।౧।౮ ఇతి రుడాగమః.] **యత్ర** యస్మిన్ దేహయజ్ఞే స్థితమ్ ఇన్ద్రం జీవాత్మానమ్, వయమ్ **అభి సంనవామహే** అభిసంస్తుమః, ఉద్బోధయామః. ॥ ౨ ॥

భావార్థః-దేహం యజ్ఞస్థలం తత్ర స్థితానీన్ద్రియాణి ఋత్విజః, జీవాత్మానం చ యజమానం మత్వా యే పవిత్రం జీవనం యాపయన్తి తే సఫలా జాయన్తే. ॥ ౨ ॥

౧౪౯౦. ఈ మంత్రము జీవాత్మ అధిష్ఠించిన శరీరముయొక్క వర్ణన కలదు.

పదార్థము :-(బర్హిషి అధి) యజ్ఞరూప ఈ శరీరములో (అరుషీః) యజ్ఞమును హింసించనట్టి (హరయః) మనస్సు మరియు ప్రాణముల సహితముగ జ్ఞానేంద్రియ, కర్మేంద్రియరూప అశ్వములు (ఆ ససృజ్రిరే) వచ్చి చేరిపోయినవి (యత్ర) అట్టి శరీరయజ్ఞములో స్థిరమైయున్న ఇంద్రజీవాత్మను మేము (అభి సంనవామహే) సంస్తుతించెదము, ఉద్బోధించెదము.॥ ౨ ॥

భావార్థము :-శరీరమును యజ్ఞస్థలము, దానియందు స్థితమైయున్న ఇంద్రియములను ఋత్విజులు మరియు జీవాత్మను యజమానిగనెంచి పవిత్రజీవితమును గడుపుచుండువారు నిరంతరము సఫలవంతులగుచుందురు.॥ ౨ ॥

1490. Let there be always peaceful, free from anger and destroyers of evil, noble thoughts in your minds, so that we may praise them and sing our songs in concert. || 2 ||

౧౪౯౧. ఋషిః - ప్రియమేధః । దేవతా - ఇన్ద్రః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథాత్మా జ్ఞానం కథం లభత ఇత్యాహ.

౧ ౨ ౩ ౧ ౨ ౩౧౨ ౩ ౨ ౩ ౨౩ ౧ ౨
౧౪౯౧. ఇన్ద్రాయ గావ ఆశిరం దుదుహ్రే వజ్రిణే మ ధు ।

౧ ౨ ౩ ౨ ౩౨
యత్సీముపహ్వరే విదత్ ॥ ౩ ॥

౧ ౨ర ౧ ౨ర ౩౧౨ ౩ ౧౨ర ౩ ౨ ౩ ౧ ౨
ప.వి:- ఇన్ద్రాయ । గావః । ఆశిరమ్ - ఆ - శిరమ్ । దుదుహ్రే । వజ్రిణే

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨
। మధు । యత్ । సీమ్ । ఉపహ్వరే - ఉప - హ్వరే । విదత్ ॥ ౩ ॥

పదార్థః-వజ్రిణే వీర్యవతే. [వీర్యం వై వజ్రః. శ... ౭ । ౩ । ౧ । ౧౯.] **ఇన్ద్రాయ** జీవాత్మనే **గావః** మనోబుద్ధిసహితా ఇన్ద్రియరూపా ధేనవః **మధు** మధురమ్ **ఆశిరమ్** జ్ఞానరూపం దుగ్ధమ్ **దుదుహ్రే** దుహన్తి. [ఇరయో రే. అ... ౬ । ౪ । ౭౬ ఇతి ఇరే ఇత్యస్య రే ఆదేశః.] **యత్** జ్ఞానదుగ్ధమ్ స ఇన్ద్రో జీవాత్మా **సీమ్** సర్వతః **ఉపహ్వరే** అన్తికే. ['రహోఽన్తికముపహ్వరే' ఇత్యమరః ౩ । ౩ । ౧౮౩.] **విదత్** ప్రాప్నోతి. ॥ ౩ ॥

భావార్థః-పరమాత్మనా జీవాత్మనే మనోబుద్ధీన్ద్రియరూపాణి సత్సాధనాని ప్రదత్తాని యైః స నిఖిలం జ్ఞానమర్జయితుం శక్నోతి. ॥ ౩ ॥

౧౪౯౧. ఈ మంత్రములో జీవాత్మ ఆత్మజ్ఞానము నెట్లుపొందగల దను విషయము కలదు.

పదార్థము :-(వజ్రిణే) వీర్యవంతమగు (ఇన్ద్రాయ) జీవాత్మకొరకు (గావః) మనస్సు మరియు బుద్ధిసహితముగ ఇంద్రియరూప ధేనువులు (మధు) మధురమైన (ఆశిరమ్) జ్ఞానరూపమగు క్షీరములను (దుదుహ్రే) పితుకును (యత్) అట్టి జ్ఞానరూప దుగ్ధములను ఆ ఇంద్రజీవాత్మ (సీమ్) అన్నివైపులనుండి (ఉపహ్వరే) తన సమీపమునకు (విదత్) తెచ్చుకొనును.॥ ౩ ॥

భావార్థము :-పరమేశ్వరుడు జీవాత్మకు మనస్సు, బుద్ధి, ఇంద్రియములవంటి శ్రేష్ఠమగు సాధనముల నిచ్చియున్నాడు. వానిచే అది సమస్త జ్ఞానము నుపార్జించుకొనగలుగును.॥ ౩ ॥

1491. When a devotee finds or realises God in his heart and on all sides, the instructions given by his preceptors bear fruit for his active soul in the form of permanent real knowledge. || 3 ||

౧౪౮౨. ఋషిః - నృమేధ పురుమేధౌ । దేవతా - ఇన్ద్రః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః - మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౭౨ క్రమాఙ్కే పరమేశ్వరవిషయే వ్యాఖ్యాతా.

అత్ర విఘ్న నివారణాయ పరమాత్మా నృపతిశ్చ ప్రార్థ్యతే.

౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౪౮౨. ఆ నో విశ్వాసు హవ్యమిన్ద్రం సమత్సు భూషత ।
౨౩ ౧౨ ౩ ౧౨ ౩ ౧ ౨
ఉప బ్రహ్మాణి సవనాని వృత్రహన్పరమజ్యా ఋచీషమ ॥ ౧ ॥

౨ ౩ ౧౨ర ౧ ౨ర ౧౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
ప. పాః- ఆ । నః । విశ్వాసు । హవ్యమ్ । ఇన్ద్రమ్ । సమత్సు - స -మత్సు।
౩ ౧౨ర ౧౨ర ౧౨ర ౩ ౨
భూషత । ఉప । బ్రహ్మాణి । సవనాని । వృత్రహన్ - వృత్ర - హన్ । పరమజ్యాః-
౩ ౨ ౩
పరమ - జ్యాః । ఋచీషమ ॥ ౧ ॥

పదార్థః-హే రాష్ట్రవాసినో జనాః! యూయమ్ **విశ్వాసు సమత్సు** సర్వేషు దేవాసురసంగ్రామేషు **నః** ప్రజాజనానామ్ అస్మాకమ్ **హవ్యమ్** ఆహ్వాతుం యోగ్యమ్ **ఇన్ద్రమ్** పరమాత్మానం నృపతిం వా **ఆభూషత** స్వాగతగానైః అలఙ్కురుత. హే **వృత్రహన్** విఘ్నవిదారక పాపదలవిధ్వంసక **ఋచీషమ** స్తోతౄణాం మానప్రద పరమాత్మన్ రాజన్ వా! [ఋచన్తి స్తువన్తీతి ఋచీషాః తాన్ మానయతీతి ఋచీషమః. ఋచ్ స్తుతౌ, బాహులకాదౌణాదిక ఈషన్ ప్రత్యయః.] **పరమజ్యాః** పరమాన్ ప్రబలాన్ ఆన్తరాన్ బాహ్యాంశ్చ శత్రూన్ జినాతి హినస్తీతి తథావిధః త్వమ్ అస్మాకమ్ **బ్రహ్మాణి** బ్రహ్మయజ్ఞాన్ **సవనాని** సోమయాగస్య ప్రాతర్మాధ్యన్దిన సాయంసవనాని చ **ఉప** ఉపాగచ్ఛ. ॥ ౧ ॥

భావార్థః-యథా జగదీశ్వరో నాస్తికాన్ పాపాన్ దణ్డయిత్వా ధర్మాత్మభిరాస్తికైశ్చ సఖ్యం విధాయ ధార్మికతాం పుష్ణాతి తథైవ నృపతిరపి కుర్యాత్. ॥ ౧ ॥

౧౪౮౨. ఈ ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౨౭౨వ మంత్రమున పరమేశ్వరుని విషయములో చేయబడినది. ఇప్పుడిచట విఘ్నములను తొలగించుకొనుటకు పరమాత్మ మరియు రాజును ప్రార్థించబడినది.

పదార్థము :- ఓ రాష్ట్ర ప్రజలారా! మీరు (విశ్వాసు సమత్సు) సకలదేవాసుర సంగ్రామములలో (నః) ప్రజలమగు మమ్మ (హవ్యమ్) ఆహ్వానించుకొనదగిన (ఇన్ద్రమ్) పరమాత్మ, లేక రాజును (ఆభూషత) స్వాగత గానములచే అలంకృతమొనర్చుకొనుడు (వృత్రహన్) విఘ్నవిదారకులు, పాపదళముల విధ్వంసకులకు (ఋచీషమ) స్తోతలకు మనస్సు నిచ్చునట్టి ఓ పరమేశ్వరా, లేక రాజా! (పరమజ్యాః)

ప్రబలమగు ఆంతరిక మరియు బాహ్యశత్రువులను నష్టమొనర్చు మీరు మాయొక్క (బ్రహ్మాణి) బ్రహ్మయజ్ఞములందు మరియు (సవనాని) సోమయాగముల ప్రాతఃకాల, మధ్యాహ్న మరియు సాయంకాలయజ్ఞములలో (ఉప) పాల్గొనుడు.॥ ౧ ॥

భావార్థము :- జగదీశ్వరు డెటుల నాస్తికులు, పాపులు మున్నగువారిని దండించి మరియు ధార్మికులు ఆస్తికులగువారితో మిత్రత్వము నొనర్చి ధార్మికత్వమును పోషణమొనర్చునో అటులనే రాజు కూడ చేయవలెను.॥ ౧ ॥

1492. Put on as your ornament in every field of battle (external as well as internal) the Adorable Lord and do O slaughterer of sins, Ever Victorious, Worthy of the highest praise, come with in our hearts to listen to Thy praises and prayers offered in our daily sacrifice. || 1 ||

౧౪౯౩. ఋషిః-నృమేధ పురుమేధౌ । దేవతా-ఇన్ద్రః ।

ఛన్దః-బార్హతః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః-పఞ్చమః.

అథ పునః పరమాత్మా నృపతిశ్చ వర్ణ్యతే.

౨ ౩౧ ౨౩౧ ౨ర ౩౧౨ ౩౧
౧౪౯౩. త్వం దాతా ప్రథమో రాధసామస్యసి సత్య
౨ ౩౨ ౩ ౨ ౩ ౧
ఈశానకృత్ । తువిద్యుమ్నస్య యుజ్యా
౨ర ౩ ౨౩ ౧౨ ౩ ౨
వృణీమహే పుత్రస్య శవసో మహః ॥ ౨ ॥

౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩
ప.వి:- త్వమ్ । దాతా । ప్రథమః । రాధసామ్ । అసి । అసి । సత్యః । ఈ
౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర
శానకృత్ - ఈశాన - కృత్ । తువిద్యుమ్నస్య । - తువి - ద్యుమ్నస్య । యుజ్యా।
౩ ౧౨ ౩ ౧౨ర ౧౨ర ౩ ౨
ఆ । వృణీమహే । పుత్రస్య - పుత్ - త్రస్య । శవసః । మహః ॥ ౨ ॥

పదార్థః- హే ఇన్ద్ర పరమైశ్వర్యవన్ జగదీశ్వర రాజన్ వా! **త్వమ్ రాధసామ్** ఐశ్వర్యాణామ్ **ప్రథమః** శ్రేష్ఠః **దాతా** ప్రదాతా, **సత్యః** సత్యప్రియః, **ఈశానకృత్** దుర్గతానపి ఈశానాన్ అధీశ్వరాన్ కరోతీతి తథావిధః **అసి** వర్తసే. **తువిద్యుమ్నస్య** బహుధనస్య బహుకీర్తేర్వా, **శవసః పుత్రస్య** బలస్య సూనోః, అతిశయేన బలవతః ఇత్యర్థః, **మహః** మహతః తవ **యుజ్యా** యుజ్యం సఖ్యమ్. [అత్ర 'సుపాం సులుక్... అ... ౭ । ౧ । ౩౯' ఇత్యనేన ద్వితీయైకవచనస్య ఆకారాదేశః.] **ఆవృణీమహే** సమ్భజామహే ॥ ౨ ॥

భావార్థః- పరమదాతంరతిశయశక్తిశాలినః పరమాత్మనో నృపతేశ్చ సఖ్యం వృత్వా నిర్ధనా అపి ధనవన్తోఽకిఞ్చిత్కరా అపి బహుకర్మక్షమాః సేవకా అపి స్వామినో నిన్దితా అపి యశస్వినో జాయన్తే ॥ ౨ ॥

౧౪౯౩. ఈ మంత్రమందును పరమాత్మ మరియు రాజు వర్ణనయే కలదు.

పదార్థము :- ఇంద్ర, అనగా పరమైశ్వర్యవంతులగు ఓ జగదీశ్వరా, లేక రాజా! (త్వమ్) మీరు (రాధసామ్) ఐశ్వర్యముల (ప్రథమః) శ్రేష్ఠమగు (దాతా) దాతలు (సత్యః) సత్యప్రేమికులు మరియు (ఈశానకృత్) ధర్మహీనులను కూడ ధనవంతులనుగ జేయువారై (అసి) ఉన్నారు. (తువిద్యుమ్నస్య) అపరిమిత ధనముల, లేక యశోవంతమగు (శవసః పుత్రస్య) బలమునకు పుత్రులు అనగా అతి శక్తిశాలురగు (మహః) మహనీయులగు మీయొక్క (యుజ్యా) మిత్రభావమును, సహయోగమును (వృణీమహే) మేము వరించుచుందుము.॥ ౨ ॥

భావార్థము :- పరమదాతలు అతి శక్తిశాలురగు పరమాత్మ మరియు రాజుయొక్క మైత్రిని స్వీకరించి నిర్ధనులుకూడ ధనవంతులు, ఏదైనను చేయుటయందు అసమర్థులు కూడ అనేక కార్యముల నొనర్చువారు, సేవకులు కూడ అధికారులు మరియు నిందితులుకూడ యశోవంతులు కాగలుగుదురు.॥ ౨ ॥

1493. O God! Thou art the First and the Best of all in giving bounteous gifts; True art Thou, giving lordly powers. We therefore ask what becomes the majesty of the possessor of abundant treasures, Purifier and Protector of great strength. || 2 ||

౧౪౯౪. ఋషిః - త్ర్యరుణత్రసదస్యూ । దేవతా-పవమానః సోమః ।
ఛన్దః - ఊర్ధ్వా బృహతీ । స్వరః-మధ్యమః.
తత్రాదౌ బ్రహ్మానన్దరసం వర్ణయతి.

```
            ౩ ౨      ౩ ౧   ౨     ౩  ౨ఉ          ౩క౨ర
౧౪౯౪.  ప్రత్నం పీయూషం పూర్వ్యం యదుక్థ్యం
            ౩  ౨     ౩ ౨ ౩౧        ౨ర
         మహో గాహోద్దివ ఆ నిరధుక్షత ।
            ౧౨ ౩ ౧      ౨ర      ౩   ౧౨
         ఇన్ద్రమభి జాయమానం సమస్వరన్ ॥ ౧ ॥
```

```
        ౩ ౨          ౩ ౧   ౨        ౩  ౨                    ౩క౨        ౩  ౨
ప.వి:- ప్రత్నమ్ । పీయూషమ్ । పూర్వ్యమ్ । యత్ । ఉక్థ్యమ్ । మహః ।
౩  ౨      ౩ ౨                ౩          ౧౨ర        ౩ ౨    ౧ ౨ర
గాహాత్ । దివః । ఆ । నిః । అధుక్షత । ఇన్ద్రమ్ । అభి । జాయమానమ్ । సమ్।
౩
అస్వరన్ ॥ ౧ ॥
```

పదార్థః-**యత్ ప్రత్నమ్** సనాతనమ్ **పూర్వ్యమ్** పూర్వైరనుభూతమ్, **ఉక్థ్యమ్** ప్రశంసనీయం చాస్తి తత్ **పీయూషమ్** పేయం బ్రహ్మానన్దామృతమ్ **మహః** మహతః, **గాహాత్** గహనాత్, **దివః** ద్యోతమానాత్ పరమేశ్వరాత్ **ఆ నిరధుక్షత** ఉపాసకా జనాః ఆభిముఖ్యేన నిర్దుహన్తి. **ఇన్ద్రమ్ అభి** జీవాత్మానం ప్రతి **జాయమానమ్** ఉత్పద్యమానం తమ్, తే ఉపాసకా జనాః **సమస్వరన్** సంస్తువన్తి ॥ ౧ ॥

భావార్థః-**పరబ్రహ్మణః సకాశాజ్జీవాత్మానం ప్రతి పరిస్రవన్నానన్దరస ఉపాసకైః సస్వాగత గానమభినన్ద్యతే॥ ౧ ॥**

౧౪౯౪. ఈ మొదటిమంత్రములో బ్రహ్మానందరసమును గురించి వర్ణించబడినది.

పదార్థము :-(యత్) ఎవరు (ప్రత్నమ్) సనాతనులగు (పూర్వ్యమ్) పూర్వజుల అనుభూతిని మరియు (ఉక్థ్యమ్) ప్రశంసనీయులో, అట్టి (పీయూషమ్) పానమొనర్చదగిన బ్రహ్మానందరూప అమృతమును (మహః) గొప్ప (గాహాత్) గహనమగు (దివః) ప్రకాశమయమైన పరమేశ్వరునిచే (ఆ నిరధుక్షత) ఉపాసకులు పితుకుకొని పొందుచుందురు. (ఇన్ద్రమ్ అభి) జీవాత్మయెడ (జాయమానమ్) ఉత్పన్నమగుచు ఆయన (తే) అట్టి ఉపాసకులు (సమస్వరన్) ఉత్తమరీతిలో స్తుతించుచుందురు.॥ ౧ ॥

భావార్థము :-పరమాత్మవద్దినుండి జీవాత్మవైపునకు ప్రవహించుచుండు ఆనందరసమును ఉపాసకులు స్వాగతగానముల ద్వారా అభినందించుచుందురు.॥ ౧ ॥

1494. When devotees realise from their divine (pure) heart God Who is like Eternal Nectar Primeval and Praise worthy as a result of deep meditation or with their inner eyes turned to Him, then they lift up their voice in His praise, as He is manifest within them. || 1 ||

౧౪౯౫. ఋషిః - త్ర్యరుణత్రసదస్యూ । దేవతా - పవమానః సోమః ।

ఛన్దః - ఊర్ధ్వా బృహతీ । స్వరః-మధ్యమః.

అథ పునస్తమేవ విషయమాహ.

౧౪౯౫.
2 3 2 3 1 2 3
ఆదీం కే చిత్ పశ్యమానాస ఆప్యం
3 1 2 3 2 3 క 2 ర
వసురుచో దివ్యా అభ్యనూషత ।
3 1 2 ర 3 1 2
దివో న వారం సవితా వ్యూర్ణుతే ॥ ౨ ॥

ప.వి:- ఆత్ । ఈమ్ । కే । చిత్ । పశ్యమానాసః । ఆప్యమ్ । వసురుచః - వసు -రుచః । దివ్యాః । అభి । అనూషత । దివః । న । వారమ్ । సవితా । వి। ఊర్ణుతే ॥ ౨ ॥

పదార్థః- ఆత్ తదనన్తరమ్, యదా పరబ్రహ్మణః సకాశాత్ ప్రస్రవన్ బ్రహ్మానన్దరసో జీవాత్మానం ప్రాప్నోతి తదేత్యర్థః. అస్య **ఆప్యమ్** స్వాత్మనా సహ బన్ధుత్వమ్ **పశ్యమానాసః** వీక్షమాణాః, **వసురుచః** వసువత్ అగ్నివిద్యుదాదిత్యవద్ రుక్ కాన్తిర్యేషాం తే, తేజస్వినః **కేచిత్** కేచన **దివ్యాః** దివి ద్యోతమానే పరబ్రహ్మణి సాధవః పరబ్రహ్మసాక్షాత్కారనిపుణా ఉపాసకాః ఇత్యర్థః **ఈమ్** ఏనం బ్రహ్మానన్దరసమ్ **అభ్యనూషత** అభిస్తువన్తి. **సవితా** సూర్యః **దివః న వారమ్** ఆకాశస్య బాలం శిశుం చన్ద్రమసం యథా స్వప్రకాశేన **వ్యూర్ణుతే** ఆచ్ఛాదయతి, తథైవ **సవితా** రసాభిషోతా సోమః పరమేశ్వరః తాన్ ఉపాసకాన్ **వ్యూర్ణుతే** ఆనన్దరసేన ఆచ్ఛాదయతి. [వారం బాలమ్ వబయోరలయోశ్చాభేదత్వాత్.] ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా సూర్యప్రకాశే న చన్ద్రః స్నాతి, తథైవ పరమాత్మన ఆనన్దరసేన జీవః ॥౨॥

౧౪౯౫. ఈ మంత్రమునందును మరల పై విషయమే కలదు.

పదార్థము :-(ఆత్) పరమాత్మవద్దినుండి ప్రవహించునట్టి బ్రహ్మానందరసము జీవాత్మకు ప్రాప్తించుచుండును. ఆ తరువాత ఈ బ్రహ్మానందముయొక్క (ఆప్యమ్) తమతో బంధుత్వమును (పశ్యమానాసః) చూచుచు (వసురుచః) అగ్ని, విద్యుత్తు మరియు ఆదిత్యునివంటి కాంతిగల తేజస్వి (కేచిత్) ఎవ్వరును (దివ్యాః) దీప్తిమంతుడగు బ్రహ్మను సాక్షాత్కారమొనర్చుకొనుటయందు నిపుణుడగు ఉపాసకుడు (ఈమ్) ఈ బ్రహ్మానందరసమును (అభ్యనూషత) స్తుతించుచుందురు (సవితా) సూర్యుడు (దివః న వారమ్) ఆకాశముయొక్క ముద్దుబిడ్డయగుచంద్రుని తన ప్రకాశముచే (వ్యూర్ణుతే) ఆచ్ఛాదితమొనర్చు చుండునో అటులనే (సవితా) రసముయొక్క ప్రవాహకుడగు సోమపరమేశ్వరుడు అట్టి ఉపాసకులను (వ్యూర్ణుతే) ఆనందరసముతో కప్పివేయుచుండును.॥ ౨ ॥

ఈ మంత్రములో ఉపమాలంకారము గలదు.॥ ౨ ॥

భావార్థము :-సూర్యుని ప్రకాశముచే చంద్రు డెటుల స్నానమాడుచుండునో, అటులనే పరమాత్మయొక్క ఆనందరసముచే జీవాత్మ జలకము లాడుచుండును.॥ ౨ ॥

1495. When God Who is the Creator of the world and Worthy of attainment, dispels the darkness of their ignorance, as the sun dispels external darkness, some beautifully radiant, enlightened wise devotees seeing Him with inner eyes of wisdom, glorify Him and proclaim their kinship with Him. || 2 ||

౧౪౯౬. ఋషిః - త్ర్యరుణత్రసదస్యూ । దేవతా - పవమానః సోమః ।

ఛన్దః - ఊర్ధ్వా బృహతీ । స్వరః-మధ్యమః.

అథ పరమేశ్వరస్య మహిమానమాహ.

౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౨
౧౪౯౬. అధ యదిమే పవమాన రోదసీ ఇమా చ విశ్వా భువనాభి

3 ౧ ౨ 3 ౨ఉ 3 ౧ ౨ 3 ౧ ౨ర
మజ్మనా । యూథే న నిష్ఠా వృషభో వి రాజసి ॥ 3 ॥

౧౨ర 3 ౧ ౨ 3 ౧ ౨ర 3 ౧ ౨ 3 ౨ 3
ప.వి:- అధ । యత్ । ఇమేఇతి । పవమాన । రోదసీ ఇతి । ఇమా । చ ।
౧౨ర ౧౨ర 3 ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౨ 3 ౨ 3 ౨
విశ్వా । భువనా । అభిమజ్మనా । యూథే । న । నిష్ఠాః - నిః - స్థాః । వృషభః ।
3
వి । రాజసి ॥ 3 ॥

పదార్థః- **అధ** అథ, హే **పవమాన** గతిమయ, క్రియాశీల పరమాత్మన్! [పవతేగతికర్మా. నిఘం ...౨ । ౧౪.] త్వమ్ **యత్** యదా **ఇమేరోదసీ** ఏతే ద్యావాపృథివ్యౌ **ఇమా చ** ఇమాని చ **విశ్వా భువనా** సర్వాణి భువనాని **మజ్మనా** బలేన [మజ్మన్ ఇతి బలనామ. నిఘం ...౨ । ౯.] **అభి** అభిభవసి, తదా **యూథే న** యథా గోయూథే **నిష్ఠాః** నిష్ఠితః **వృషభః** వృషభః విరాజతి. [సుపాం సులుక్... అ. ౭ । ౧ । 3౯ సోరాకారాదేశః.] తథా, త్వమ్ **వి రాజసి** విశేషేణ శోభసే ॥ 3 ॥

అత్రోపమాలఙ్కారః ॥ 3 ॥

భావార్థః-యథా గోయూథే వృషభః మహత్త్వేన పృథక్ శోభతే తథైవ బ్రహ్మాణ్డస్య లోకలోకాన్తరాణాం మధ్యే జగత్స్రష్టా పరమేశః సర్వాతిశాయినా మహిమ్నా పృథక్ భాసతే. ॥ 3 ॥

౧౪౯౬. ఈ మంత్రములో పరమాత్మ మహిమనుగూర్చి వర్ణించబడినది.

పదార్థము :-(అధ) మరియు (పవమాన) క్రియాశీలుడవగు ఓ పరమేశ్వరా! (యత్) ఎపుడు (ఇమే రోదసీ) ఈ ద్యులోకము మరియు భూలోకములను (ఇమా చ) మరియు ఈ (విశ్వా భువనా) సమస్తభువనములను నీ (మజ్మనా) బలముతో (అభి) పరాజయమొనర్చుదువో, అపుడు (యూథే న) గోవులమందలో (నిష్ఠాః) నున్న (వృషభా) ఆంబోతు ఎటుల శోభను పొందుచుండునో అటులనే నీవు (విరాజసి) శోభను పొందుచుందువు.॥ 3 ॥

దీనిలో ఉపమాలంకారము కలదు.॥ 3 ॥

భావార్థము :- ఆవులమందలోని ఆంబోతు ఎటుల తన మహత్వకారణమున ప్రత్యేక శోభను పొందుచుండునో అటులనే బ్రహ్మాండముయొక్క లోకలోకాంతరముల మధ్య జగత్స్రష్టయగు పరమేశ్వరుడు తన సర్వాధికమహిమ కారణమున ప్రత్యేకముగ భాసిల్లుచుండును.॥ 3 ॥

1496. Thou O Purifying God! art above this earth and heaven and all worlds in Thy glorious might (pervading them all). Thou shiniest like a bull supreme among the herd. || 3 ||

౧౪౯౭. ఋషిః - శునఃశేప ఆజీగర్తిః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౮ క్రమాఙ్కే పరమేశ్వరం సమ్బోధితా.

అత్ర జగదీశ్వర ఆచార్యశ్చ సమ్బోధ్యతే.

౧౪౯౭. ఇమము షు త్వమస్మాకం సనిం గాయత్రం

నవ్యాంసమ్ । అగ్నే దేవేషు ప్ర వోచః ॥ ౧ ॥

ప.వి:- ఇమమ్ - ఉ । సు । త్వమ్ । అస్మాకమ్ । సనిమ్ । గాయత్రమ్। నవ్యాంసమ్ । అగ్నే । దేవేషు । ప్ర । వోచః ॥ ౧ ॥

పదార్థః-హే **అగ్నే** విద్వన్ జగదీశ్వర ఆచార్య వా! **త్వమ్ ఉ** త్వం ఖలు **ఇమమ్** ఏతమ్ **అస్మాకం సనిమ్** అస్మభ్యం బహుబోధనప్రదమ్ **నవ్యాంసమ్** నిత్యనవీనతరమ్ **గాయత్రమ్** గాయత్ర్యాది - ఛన్దస్కం వేదజ్ఞానం గాయత్రం సామ వా **దేవేషు** దివ్యగుణేషు సత్పాత్రేషు **సు ప్రవోచః** సమ్యగ్ ఉపదిశసి. ॥ ౧ ॥

భావార్థః-యథా సృష్ట్యాదౌ జగదీశ్వరోఽగ్ని వాయ్వాదిత్యాఙ్గిరసామృషీణాం హృదయే వేదచతుష్టయీం ప్రేరయతి తథైవ గురవ ఇదానీం తనాన్ సత్పాత్రభూతాన్ శిష్యాన్ వేదజ్ఞానముపదిశేయుః. ॥ ౧ ॥

౧౪౯౭. ఈ మొదటి ఋచ పూర్వార్చికయందలి ౨౮వ మంత్రము. అచ్చట పరమాత్మను సంబోధించబడియున్నది. ఇచ్చట జగదీశ్వరుని మరియు ఆచార్యునిగూర్చి సంబోధించబడుచున్నది.

పదార్థము :-(అగ్నే) విద్వాంసులగు ఓ పరమేశ్వరా! (త్వమ్ ఉ) నీవు (ఇమమ్) ఈ (అస్మాకం సనిమ్) మాకు గొప్ప బోధ నొనర్చునట్టి (గాయత్రమ్) గాయత్రిమున్నగు ఛందములతో గూడిన వేదజ్ఞానమును, లేక గాయత్రినామక సామములను (దేవేషు) దివ్యగుణములుగల సత్పాత్రులందు (సు ప్రవోచః) ఉత్తమరీతిలో ఉపదేశమొనర్చెదరు.॥ ౧ ॥

భావార్థము :-సృష్ట్యాదియం దెటుల జగదీశ్వరుడు అగ్ని, వాయువు, అదిత్య, అంగిర నామములు గల ఋషులహృదయములలో నాలుగు వేదములను ప్రేరణ యొనర్చినాడో, అటులనే గురువులు నేటికాలమందలి సత్పాత్రులగు శిష్యులకు వేదజ్ఞానము నుపదేశించుచుందురు.॥ ౧ ॥

1497. O God : Thou graciously grantest to seers this Vedic wisdom which is worthy of being attained, which protects from all calamities and which is excellent. Grant this unto us. This Vedic Knowledge which Thou very kindly givest to the seers in the beginning of creation is for the welfare of all and all are therefore entitled to acquire it. || 1 ||

౧౪౯౮. ఋషిః - శునఃశేప ఆజీగర్తిః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ పునః జగదీశ్వరమాచార్యం చ ప్రాహ.

౧౪౯౮. విభక్తా౩సి౧ చిత్రభానో౨ సిన్ధో౩ ర్ఊర్మా౧౨ ఉపా౩క౧ ఆ౨ ౩ ౨ ।
సద్యో౩౨ దాశుషే౩౧౨ క్షరసి ॥ ౨ ॥

ప. విః- విభక్తా - వి - భక్తా । అసి । చిత్రభానో - చిత్ర - భానో । సిన్ధోః । ఊర్మౌ । ఉపాకే । ఆ । సద్యః - స - ద్యః । దాశుషే । క్షరసి ॥ ౨ ॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. హే **చిత్రభానో** అద్భుతతేజస్క అగ్నే పరమాత్మన్! త్వమ్ **విభక్తా అసి** స్వకీయస్య తేజసః అన్యేషు సూర్యాదిపదార్థేషు విభాజయితా అసి. త్వమ్ **సిన్ధోః** సముద్రస్య నద్యాః వా **ఊర్మౌ** తరంగే విద్యసే. **ఉపాకే** సర్వేషాం సమీపే **ఆ** ఆగతోఽసి. [ఉపాకే ఇతి అన్తికనామ. నిఘం ౨ । ౧౬.] త్వమ్ **దాశుషే** ఆత్మసమర్పకాయ ఉపాసకాయ **సద్యః** శీఘ్రమేవ **క్షరసి** ఆనన్దం స్రావయసి.

ద్వితీయః ఆచార్యపరః. హే **చిత్రభానో** అద్భుతవిద్యాప్రకాశమయ విద్వన్ ఆచార్య! త్వమ్ **విభక్తా అసి** విద్యాయాః అన్యేషు విభాజయితా విద్యసే. **సిన్ధోః ఊర్మౌ ఉపాకే** నద్యాః ఊర్మిమయస్య ప్రవాహస్య నికటే **ఆ** గురుకులాశ్రమం సంస్థాప్య ఆతిష్ఠసి. తత్ర చ **సద్యః** శీఘ్రమ్ **దాశుషే** ఆత్మసమర్పకాయ శిష్యాయ **క్షరసి** విద్యాం వర్షసి. ॥ ౨ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా జగదీశ్వరః సర్వం వస్తుజాతం స్వప్రజాసు విభజతి తథైవ గురవః సర్వావిద్యాః శిష్యేషు విభజేరన్. ॥ ౨ ॥

౧౪౯౮. ఈ మంత్రములో మరల జగదీశ్వరుడు మరియు ఆచార్యుల విషయము కలదు.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో:- (చిత్రభానో) అద్భుత తేజస్సుగల, అగ్నినామకుడవగు ఓ పరమేశ్వరా! నీవు (విభక్తా అసి) నీ తేజమును ఇతర సూర్యుడు మున్నగు పదార్థములందు పంచివేయువాడవు. నీవు (సిన్ధోః) సముద్రములు మరియు నదుల (ఊర్మౌ) తరంగములందు విద్యమానమై యున్నావు. నీవు (ఉపాకే) అందరి సమీపమునందే (ఆ) విరాజిల్లుచున్నావు. నీవు (దాశుషే) ఆత్మసమర్పణకర్తలగు ఉపాసకులకు (సద్యః) నేడే (క్షరసి) ఆనందమును స్ఫుర్శింపజేయుదువు.

రెండవది ఆచార్యుల పక్షములో:- (చిత్రభానో) అద్భుతమగు విద్యాప్రకాశముచే పూర్ణుడవగు విద్వాన్ ఆచార్యా! (విభక్తా అసి) ఇతరులకు విద్యను పంచి ఇచ్చువాడవు (సిన్ధోః ఊర్మౌ ఉపాకే) నదుల తరంగముల సమీపమున (ఆ) గురుకుల ఆశ్రమమును స్థాపించి నివసించెదవు. మరియు అచ్చట (సద్యః) త్వర త్వరగా (దాశుషే) ఆత్మసమర్పణ శిష్యులకొరకు (క్షరసి) విద్యను వర్షింపజేయుదువు.॥ ౨ ॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు.॥ ౨ ॥

భావార్థము :- ఎటుల పరమేశ్వరుడు పదార్థముల నన్నింటిని తన ప్రజలలో విభాజన మొనర్చుచుండునో, అటులనే ఆచార్యులగు గురువులు సమస్త విద్యలను తమ శిష్యులలో పంచివేయుదురు.॥ ౨ ॥

1498. O Resplendent God! Thou art the Distributor of wealth, and as a wave of the sea opposite to the mouth of river sends into is a portion of its waters, so now Thou rainest happiness on the person who surrenders himself to Thee. || 2 ||

౧౪౯౯.ఋషిః - శునఃశేప ఆజీగర్తిః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః-షడ్జః.

అథ జగదీశ్వర ఆచార్యశ్చ ప్రార్థ్యతే.

౧ ౨ ౩౧ ౨ర ౩ ౧ ౨
౧౪౯౯. ఆ నో భజ పరమేష్వా వాజేషు మధ్యమేషు ।
౨౩ ౨౩ ౧౨
శిక్షా వస్వో అన్తమస్య ॥ ౩ ॥

ప.వి:- ఆ । నః । భజ । పరమేషు । ఆ । వాజేషు । మధ్యమేషు । శిక్షా । వస్వః । అన్తమస్య ॥ 3 ॥

పదార్థః-హే అగ్నే! హే విద్వన్ పరమాత్మన్ ఆచార్య వా! త్వమ్ **పరమేషు** పరావిద్యాజన్యేషు ఉచ్చ్యేషు **వాజేషు** విజ్ఞానేషు **నః ఆభజ** అస్మాన్ భాగినః కురు, **మధ్యమేషు** అపరావిద్యాజన్యేషు మధ్యమేషు **వాజేషు** విజ్ఞానేషు **ఆభజ** భాగినః కురు. కిఞ్చ **అన్తమస్య** త్వదన్తికే విద్యమానస్య **వస్వః** సకలస్య ఐశ్వర్యస్యాపి **శిక్షా** ప్రదానం కురు. [శిక్షతిర్దానకర్మా. నిఘం ...3 ।20.] ॥ 3 ॥

భావార్థః-పరమేశ్వరస్య కృపయా యోగ్యైర్గురుభిః శిక్షణేన చ సర్వే జనాః 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే' (ము... 1।5) ఇత్యాఖ్యాం పరావిద్యాం, 'తత్రాపరా ఋగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వవేదః శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛన్దో జ్యోతిషమితి' (ము... 1 । 5) ఇత్యాఖ్యామపరావిద్యాం చ, సకలం రజతహిరణ్యమణిముక్తాదిరూపం ధనం చ విన్దేయుః. ॥ 3 ॥

1499. ఈ మంత్రములో జగదీశ్వరుడు మరియు ఆచార్యులతో ప్రార్థించబడినది.

పదార్థము :- ఓ అగ్నే! ప్రకాశవంతులగు పరమాత్మా మరియు ఆచార్యులారా! మీరు (పరమేషు) పరా విద్యచే ఉత్పన్నమగునట్టి ఉన్నత (వాజేషు) విజ్ఞానములలో (నః ఆ భజ) మమ్ము భాగస్థులనుగ నొనర్చుడు (మధ్యమేషు) అపరావిద్యచే ఉత్పన్నమగునట్టి మధ్యమమగు (వాజేషు) విజ్ఞానములందు (ఆ భజ) భాగస్థులనుగ జేయుడు. మరియు (అన్తమస్య) మీ వద్దగల (వస్వః) సకల ఐశ్వర్యములను (శిక్ష) శిక్షణనుకూడ దానమొనర్చుడు.॥ 3 ॥

భావార్థము :-పరావిద్యయనగా, దేనిచే అనగా పరమేశ్వరుని కృప మరియు యోగ్యులగు గురువుల శిక్షణచే అందరకు అవినాశియగు పరమేశ్వరుని ప్రాప్తికలుగునో అదియే పరావిద్యయనబడును. (ము.1-5) ఇట్టి లక్షణముగల పరావిద్యను ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, శిక్ష, కల్పము, వ్యాకరణము, నిరుక్తము, ఛందము, జ్యోతిష్యము. (ము.1-5) ఇట్టి లక్షణములుగల అపరావిద్యను మరియు సమస్త వెండి, బంగారము, మణులు, మౌక్తికములు మున్నగు ధనములను పొందవలెను.॥ 3 ॥

1499. O God! give us a share of the spiritual wealth of wisdom which is most high, a share of material wealth which is most near to us and a share of wealth that is between, belonging to physico - spiritual region. || 3 ||

౧౫౦౦. ఋషిః - వత్సః కాణ్వః । దేవతా - ఇన్ద్రః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౧౫౨ క్రమాఙ్కే వ్యాఖ్యాతా.

అత్ర మానవః స్వోపలబ్ధిం వర్ణయతి.

3 2 ఉ 3 1 2 ర 3 2 3 1 2 3 1 2
౧౫౦౦. అహమిద్ధి పితుష్పరి మేధామృతస్య జగ్రహ ।
3 1 2 ర
అహం సూర్య ఇవాజని ॥ ౧ ॥

3 2 3 2 1 2 ర 3 2 3 1 2 3 1 2
ప. విః- అహమ్ । ఇత్ - హి । పితుః । పరి । మేధామ్ । ఋతస్య । జగ్రహ ।
3 2 1 2 ర 3
అహమ్ । సూర్యః । ఇవ । అజని ॥ ౧ ॥

పదార్థః- **అహమ్** జనః **ఇత్ హి** నిశ్చయేన **పితుః పరి** పాలకాత్ పితుః, ఆచార్యాత్ పరమేశ్వరాచ్చ **ఋతస్య** సత్యజ్ఞానస్య సత్యాచరణస్య చ **మేధామ్** బుద్ధిమ్ **జగ్రహ** గృహీతవానస్మి. **అహమ్** ప్రాప్తసత్యజ్ఞానాచరణో జనః **సూర్యః ఇవ** ఆదిత్య ఇవ సర్వోన్నతః ప్రకాశవాన్ ప్రకాశకశ్చ **అజని** జాతోఽస్మి. ॥ ౧ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౧ ॥

భావార్థః-యే మాతాపిత్రోరాచార్యస్య చ సకాశాత్ పరమేశ్వరప్రేరణయా చ సర్వా విద్యాః సదాచారం చ శిక్షిత్వా తాన్ యథాయోగ్యం సత్కుర్వన్తి పూజయన్తి చ అన్యాంశ్చ విద్యాః సదాచారం చ శిక్షయన్తి తే ప్రశంసితా భవన్తి. ॥ ౧ ॥

(పితుః) పితుస్వరూపాత్పరమాత్మనః "త్వం హి నఃపితావసో" ఋ.౮-౬౮౧౧ ఇత్యాది మంత్రోక్తరీత్యా (ఋతస్య) సత్యస్య ఋతమితి సత్యనామ (నిఘం. 3 । ౧౦) ||1||

౧౫౦౦. ఈ మొదటి మంత్రములో పూర్వార్చికయందలి ౧౫౨వ మంత్రముపై మరియు ఇచ్చట కూడ మనుష్యులు తమ ఉపలబ్ధినిగురించినవర్ణన కలదు.

పదార్థము :-(అహమ్) నేను (ఇత్ హి) నిశ్చయముగనే (పితుః పరి) పాలనకర్తయగు తండ్రి, ఆచార్యుడు, లేక పరమేశ్వరునిచే (ఋతస్య) సత్యజ్ఞానము మరియు సత్యాచరణయొక్క (మేధామ్) బుద్ధిని (జగ్రహ) గ్రహించుకొన్నాను (అహమ్) సత్యజ్ఞానము లేక సత్యాచరణప్రాప్తియందు నేను (సూర్యః ఇవ) సూర్యునివలె సర్వోన్నతమగు ప్రకాశవంతుడను మరియు ప్రకాశకుడను (అజని) ఐపోయినాను.॥ ౧ ॥

దీనియందు ఉపమాలంకారము కలదు.॥ ౧ ॥

భావార్థము:- తల్లి, తండ్రి, లేక ఆచార్యులవద్దినుండి మరియు పరమేశ్వరుని ప్రేరణచే సకలవిద్యలు మరియు సదాచారములను నేర్చుకొని విద్వాంసులైనవారిని యథాయోగ్యముగ సత్కారము మరియు పూజన మొనర్చెదరో, ఇతరులకు విద్యలు మరియు సదాచారములను నేర్పుచుందురో వారు ప్రశంసనీయులగుదురు.॥ ౧ ॥

1500. Metrical Translation :-
Acquiring deep wisdom from the father
The Source of Knowledge and Truth
I have become like the sun
And can be defeated by none. II1II

౧౫౦౧. ఋషిః – వత్సః కాణ్వః । దేవతా – ఇన్ద్రః । ఛన్దః – గాయత్రీ । స్వరః – షడ్జః.

అథ పునః స ఏవ విషయో వర్ణ్యతే.

౩ ౨ ౩౨ ౩ ౧౨ ౩ ౧౨ ౩ ౨
౧౫౦౧. అహం ప్రత్నేన జన్మనా గిరః శుమ్భామి కణ్వవత్ ।
౨ఉ ౩ ౨ ౩ ౨ ౩ ౨
యేనేన్ద్రః శుష్మమిద్దధే ॥ ౨ ॥

౩ ౨ ౩౧ ౨ ౧౨ర ౧౨ర ౩ ౨ ౧ ౨ర
ప. వి:– అహమ్ । ప్రత్నేన । జన్మనా । గిరః । శుమ్భామి । కణ్వవత్ । యేన ।
౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ఇన్ద్రః । శుష్మమ్ । ఇత్ । దధే ॥ ౨ ॥

పదార్థః-అహమ్ మహత్వాకాంక్షీ జనః **ప్రత్నేన జన్మనా** ఆచార్యసకాశాత్ ప్రాప్తేన శ్రేష్ఠేన జనుషా **కణ్వవత్** మేధావీ విద్వానివ **గిరః** స్వకీయా వాచః **శుమ్భామి** సత్యభాషణేన అలఙ్కరోమి. [శుమ్భ శోభార్థే, తుదాదిః.] **యేన** యస్మాత్ **ఇన్ద్రః** మదీయో జీవాత్మా **శుష్మమ్ ఇత్** బలమేవ **దధే** ధారయతి. ॥ ౨ ॥

భావార్థః- ఆచార్యస్య సావిత్ర్యాశ్చ సకాశాద్ ద్వితీయం జన్మ గృహీత్వా ద్విజః సన్ యో మనసా వాచా కర్మణా చ సత్యమేవానుతిష్ఠతి స పవిత్రాత్మా సబలాత్మా చ సర్వైః సత్క్రియతే. ॥ ౨ ॥

౧౫౦౧. ఈ మంత్రమునందును మరల పై విషయమే కలదు.

పదార్థము :-(అహమ్) మహత్వాకాంక్షినగు నేను (ప్రత్నేన జన్మనా) ఆచార్యులవద్దినుండి పొందిన శ్రేష్ఠమగు జన్మముద్వారా (కణ్వవత్) మేధావియగు విద్వాంసునివలె (గిరః) నా వాణులను

(శుమ్భామి) సత్యభాషణముచే అలంకృతమొనర్చెదను. (యేన) దేనిచే (ఇన్ద్రః) నా జీవాత్మ (శుష్మమ్ ఇత్) బలమునుమాత్రమే (దధే) ధారణమొనర్చును.॥ ౨ ॥

భావార్థము :-ఆచార్యులు మరియు సావిత్రి మాతవద్దనుండి రెండవజన్మను పొందినవారు ద్విజులుగనై మనస్సు, వాణి మరియు కర్మద్వారా సత్యమును మాత్రమే అనుష్ఠించువారు పవిత్రాత్మగలవారు మరియు పుష్టివంతమగు ఆత్మగలవారుగనై అందరిచే సత్కారమును పొందుచుందురు.॥ ౨ ॥

1501. As a result of the knowledge gained in previous birth, I beautify my songs like a genius person, by which my soul puts on its mighty strength. (There is clear reference to the doctrine of Re-birth which some Western Scholars deny.) || 2 ||

౧౫౦౨. ఋషిః – వత్సః కాణ్వః । దేవతా – ఇన్ద్రః । ఛన్దః – గాయత్రీ । స్వరః–షడ్జః.

అథ స్తోతా స్వాభిప్రాయమాహ.

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨
౧౫౦౨. యే త్వామిన్ద్ర న తుష్టువురృషయో యే చ తుష్టువుః ।
౧ ౨ర ౩ ౧ ౨
మమేద్ వర్ధస్వ సుష్టుతః ॥ ౩ ॥

౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨
ప. వి:– యే । త్వామ్ । ఇన్ద్ర । న । తుష్టువుః । ఋషయః । యే । చ । తుష్టువుః ।
౧ ౨ర ౩ ౧ ౨ర ౩
మమ । ఇత్ । వర్ధస్వ । సుష్టుతః – సు – స్తుతః ॥ ౩ ॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమైశ్వర్యవన్ న దోషహన్తః సర్వాన్తర్యామిన్ జగదీశ్వర! **యే** నిరీశ్వరవాదినః **త్వామ్** భవన్తమ్ **న తుష్టువుః** న స్తువన్తి, **యే చ ఋషయః** యే చ తత్త్వదర్శినః వేదార్థవిదః త్వత్స్వరూపద్రష్టారః **తుష్టువుః** మహిమవర్ణనేన త్వాం స్తువన్తి, తే స్వేచ్ఛానురూపం కామం వ్యవహరన్తు. **మమ** మదీయేన తు స్తోత్రేణ **సుష్టుతః** సమ్యగారాధితః త్వమ్ మమాన్తరాత్మని **వర్ధస్వ ఇత్** వృద్ధిమేవ గచ్ఛ. ॥ ౩ ॥

భావార్థః- కేచిద్ బ్రువన్తి పరమేశ్వరో నామ కశ్చిన్నాస్త్యేవ, అస్తి చేదుపేక్షణీయ ఇతి. కామం తే తం నాభిష్టువన్తు. మమ తు జీవననౌకాయాః స ఏవ కర్ణధార ఇతి ముహుర్ముహుస్తం వన్దేఽభినన్దయే చ. ॥ ౩ ॥

అస్మిన్ ఖణ్డే జీవాత్మనః పరమాత్మనో బ్రహ్మానన్దరసస్య నృపతేరాచార్యస్య స్తోతుశ్చ విషయస్య వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

౧౫౦౨. ఈ మంత్రములో స్తోత తన అభిప్రాయమును వెలిబుచ్చుచున్నాడు.

పదార్థము :- (ఇన్ద్ర) పరమైశ్వర్యవంతుడవు, దోషములను తొలగించువాడవు. సర్వాంతర్యామివగు ఓ జగదీశ్వరా! (యే) ఏ నిరీశ్వరవాదులు (త్వామ్) నీయొక్క (న తుష్టువుః) స్తుతులనొనర్చకుందురో (యే చ ఋషయః) మరియు ఏ తత్త్వదర్శులు, వేదార్థవేత్తలు నీ స్వరూపమును సాక్షాత్కారమొనర్చు విద్వాంసులు (తుష్టువుః) నీ మహిమలద్వారా నీ స్తుతి యొనర్చుచుందురో వారు తమ ఇచ్ఛానుసారము ఎట్టి వ్యవహారముల నొనర్చినను (మమ) నా స్తోత్రములవల్ల (సుష్టుతః) ఉత్తమరీతిలో ఆరాధించబడిన నీవు నా అంతరాత్మయందు (వర్ధస్వ ఇత్) అవశ్యముగ వృద్ధిని పొందుచుందువు.॥ 3 ॥

భావార్థము :- 'పరమేశ్వరు డను ప్రత్యేక వస్తు వేదియును లేదు. ఒకవేళ ఉండియున్నను యది ఉపేక్షించదగినదే' యని కొందరందురు. అట్టివా రాతని స్తుతియొనర్చకుండినను నా జీవితనౌకకు మాత్రము ఆయనయే కర్ణధారి. కావున నేను నిరంతరము ఆయన సంస్మరణ నొనర్చుచుందును. మరియు అభినందన మొనర్చుచుందును.॥ 3 ॥

ఈ ఖండములో జీవాత్మ, పరమాత్మ, రాజు, ఆచార్యులు మరియు స్తోతల విషయ వర్ణనయుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పదునాల్గవ అధ్యాయమునందలి మొదటి ఖండము ముగిసినది.

1502. O God! Who ever do not praise Thee and who so ever like the seers praised Thee, (It does not matter at all.) Thou art perfect may Thy Kingdom grow mighty when praised by me. (May I have the power of turning even the atheists into Thy devotees) || 3 ||

★★★

౧౫౦౩. ఋషిః - అగ్నిస్తాపసః । దేవతా - విశ్వేదేవాః । ఛన్దః - అనుష్టుప్ । స్వరః - గాన్ధారః.

తత్రాద్యే మన్త్రేఽగ్ని నామ్నా జగదీశ్వరం ప్రార్థయతే.

౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౧౫౦౩. అగ్నే విశ్వేభిరగ్నిభిర్జోషి బ్రహ్మ సహస్కృత ।
౧ ౨ ౩ ౨ఉ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
యే దేవత్రా య ఆయుషు తేభిర్నో మహయా గిరః ॥౧॥

౧౨ర ౧౨ర ౩౧ ౨ ౧ ౨ర ౧౨ర ౩
ప.వి:- అగ్నే । విశ్వేభిః । అగ్నిభిః । జోషి । బ్రహ్మ । సహస్కృత - సహః - కృత । యే । దేవత్రా । యే । ఆయుషు । తేభిః । నః । మహయ । గిరః ॥౧॥

పదార్థః-హే **సహస్కృత** సహసా ధ్యానబలేన కృత ఆవిష్కృత, **అగ్నే** విశ్వవన్ద్య పరమాత్మన్! త్వమ్ **విశ్వేభిః** సమస్తైః **అగ్నిభిః** తేజోభిః సహ **బ్రహ్మ** అస్మాకం అన్తరాత్మానమ్ **జోషి** జుషస్వ. **యే** యే అగ్నయః తేజాంసి **దేవత్రా** దేవేషు ప్రకాశకేషు విద్యుత్సూర్యాదిషు సన్తి **యే** యే చాగ్నయః తేజాంసి **ఆయుషు** మనుష్యేషు సన్తి **తేభిః** తైః **నః** అస్మాకమ్ **గిరః** వాచః **మహయ** మహిమాన్వితాః కురు. ॥ ౧ ॥

భావార్థః-పరమాత్మనా యేఽగ్నయో రచితాః సన్తి తేభ్యస్తేజస్తత్త్వం గృహీత్వా వయం స్వకీయాని వాఙ్మనోబుద్ధ్యాత్మాదీని తేజోవన్తి కుర్యామ. ॥ ౧ ॥

౧౫౦౩. ఈ మంత్రములో అగ్నినామముద్వార జగదీశ్వరుని ప్రార్థనయొనర్చబడినది.

పదార్థము :-(సహస్కృతః) ధ్యానబలముచే ప్రకటించుకొనదగిన (అగ్నే) విశ్వబంధువగు ఓ పరమేశ్వరా! నీవు (విశ్వేభిః) సకల (అగ్నిభిః) తేజములతోగూడ (బ్రహ్మ) మా అంతరాత్మను (జోషి) చేరుము (యే) ఏ తేజము (దేవత్రా) ప్రకాశవంతమగు విద్యుత్తు, సూర్యుడు మున్నగువానియందు విరాజిల్లుచుండునో మరియు (యే) ఏ తేజము (ఆయుషు) మనుష్యులందు కలదో (తేభిః) దానిచే (నః) మాయొక్క (గిరః) వాణులను (మహయ) మహిమాన్వితమొనర్చుము.॥ ౧ ॥

భావార్థము :-పరమేశ్వరు డే అగ్నులను రచించినాడో వానినుండి తేజస్తత్త్వమును తీసికొని మనము మన వాణి, మనస్సు, బుద్ధి, ఆత్మ మున్నగువానిని తేజోవంతమొనర్చుకొనవలెను.॥ ౧ ॥

1503. O God, manifest with in ourselves through the power of Yoga, with the help of all learned persons. Thou enablest all to acquire the knowledge with the aid of the enlightened scholars. || 1 ||

౧౫౦౪. ఋషిః - అగ్నిస్తాపసః । దేవతా - విశ్వేదేవాః । ఛన్దః - అనుష్టుప్ । స్వరః--గాన్ధారః.

అథ పునః స ఏవ విషయ ఉచ్యతే.

౧ ౨ర ౩౧ ౨౩౧ ౨ర ౩౧౨
౧౫౦౪. ప్ర స విశ్వేభిరగ్నిభిరగ్నిః స యస్య వాజినః ।
౧౨ ౩ ౨ ౩౨ఉ ౩౨ఉ ౩ ౧౨
తనయే తోకే అస్మదా సమ్యఙ్వాజైః పరీవృతః ॥ ౨ ॥

౧౨ర ౩౧ ౨ ౩౨ ౧ ౨ర ౩౧౨ ౧౨ర
ప.విః- ప్ర । సః । విశ్వేభిః । అగ్నిభిః । అగ్నిః । సః । యస్య । వాజినః। తనయే।
౩ ౨ ౩౨ ౩ ౨ ౧౨ర ౧౨ర ౧౨ర ౩
తోకే । అస్మత్ - ఆ । సమ్యఙ్ వాజైః । పరివృతః - పరి - వృతః ।౨॥

పదార్థః- అగ్నిః అగ్నినామ్నాఖ్యాతో జగదీశ్వరః **సః** అసౌ వర్తతే **యస్య** యద్రచితాః **వాజినః** బలవన్తః మనోబుద్ధిప్రాణాదయః సూర్యచన్ద్రాదయశ్చ విద్యన్తే. **సః** అసౌ **విశ్వేభిః అగ్నిభిః** స్వరచితైః సమస్తైః బహివిద్యుత్సూర్యాదిభిః అగ్నిభిః కారణైః **ప్ర** ప్రశంసనీయోఽస్తి. **వాజైః** బలైః **పరీవృతః** పర్యావృతః సః **అస్మత్** అస్మాసు. [సుపాం సులుక్... అ... ౭।౧।౩౯ ఇతి విభక్తేర్లుక్.] **తోకే తనయే** అస్మాకం పుత్రపౌత్రాదిషు చ **సమ్యఙ్** సమీచీనం యథా స్యాత్ తథా **ఆ** ఆగచ్ఛేత్. ॥ ౨ ॥

భావార్థః- న కేవలం వయం ప్రత్యుతాస్మాకం భావిసన్తతయోఽప్యధ్యాత్మపథపథికా భవేయుః. ॥ ౨ ॥

౧౫౦౪. ఈ మంత్రములో మరల పై విషయమే వర్ణించబడినది.

పదార్థము :-(అగ్నిః) అగ్ని అను నామముచే ప్రసిద్ధుడైన జగదీశ్వరుడు (సః) ఉన్నాడు (యస్య) ఆయనరచించినట్టి (వాజినః) శక్తివంతమగు మనస్సు, బుద్ధి, ప్రాణము మున్నగునవి మరియు సూర్యుడు, చంద్రుడు మున్నగున వేవి (సః) కలవో అవి (విశ్వేభిః అగ్నిభిః) తాను రచించిన అగ్ని, విద్యుత్తు, సూర్యుడు మున్నగు అగ్నులన్నింటికారణమున (ప్ర) ప్రశంసనీయుడై యున్నాడు (వాజైః) బలములచే (పరీవృతః) చుట్టుకొనబడిన, అనగా నిండియున్న ఆయన (అస్మత్) మాయందు (తోకే తనయే) మా పుత్రపౌత్రాదులలో (సమ్యఙ్) ఉత్తమముగా (ఆ) చేరిపోవుగాక! ॥ ౨ ॥

భావార్థము :-కేవలము మేమేగాక మా భావి సంతతు (తరము)లందును ఎల్లరును ఆధ్యాత్మిక బాటసారులే యగుదురుగాక! ॥ ౨ ॥

1504. O Omniscient Supreme Leader! do Thou, Who art praised by all wise men and Who art fully possessed of knowledge and power, accept our offerings of devotion and manifest Thyself in our hearts as well as in the hearts of our children and grand children. [May we always adore Thee and realise Thy presence within us.] ||2||

౧౫౦౫. ఋషిః – అగ్నిస్తాపసః । దేవతా – విశ్వేదేవాః । ఛన్దః – అనుష్టుప్ । స్వరః – గాన్ధారః.

అథ పునరపి తమేవ విషయమాహ.

౧ ౨ ౩౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౫౦౫. త్వం నో అగ్నే అగ్నిభిర్బ్రహ్మ యజ్ఞం చ వర్ధయ ।
౧ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ర
త్వం నో దేవతాతయే రాయో దానాయ చోదయ ॥ ౩ ॥

౨ ౩ ౧ ౨ ౧౨ర ౩ ౨ ౩
ప.వి:- త్వమ్ । నః । అగ్నే । అగ్నిభిః । బ్రహ్మ । యజ్ఞమ్ । చ । వర్ధయ ।

౨ 3 ౧౨ 3 ౨ ౧౨ర 3
త్వమ్ । నః । దేవతాతయే । రాయః । దానాయ । చోదయ ॥ 3 ॥

పదార్థః- హే **అగ్నే** అగ్రనాయక జ్యోతిర్మయ జ్యోతిప్రద సర్వాన్తర్యామిన్ సర్వజ్ఞ జగదీశ్వర! **త్వమ్** సర్వశక్తిమాన్ భవాన్ **అగ్నిభిః** త్వదీయైః జ్యోతిర్భిః **నః** అస్మాకమ్ **బ్రహ్మ** జీవాత్మానమ్ **యజ్ఞం చ** అస్మాభిః క్రియమాణమ్ ఉపాసనామానవసేవాద్యాత్మకం యజ్ఞం చ **వర్ధయ** సమేధయ త్వమ్ **దేవతాతయే** రాష్ట్రోత్థానరూపస్య పూర్త్యై.

[దేవతాతా ఇతి యజ్ఞనామసు పఠితమ్. నిఘం 3 । ౧౭. దేవశబ్దాత్ సర్వశబ్దాతాతిల్ అ... ౪ । ౪ । ౧౪౨ ఇతి తాతిల్ ప్రత్యయః లిత్వాత్ ప్రత్యయాత్ పూర్వముదాత్తమ్.] **నః** అస్మాన్ **రాయః** విద్యాహిరణ్యధాన్యాదికస్య ధనస్య **దానాయ** పరేభ్యస్త్యాగాయ **చోదయ** ప్రేరయ. ॥ 3 ॥

భావార్థః-పరమాత్మనస్తేజసా తేజస్వినో భూత్వా వయం పరమాత్మవత్ పరోపకారయజ్ఞే సంలగ్నా భవేమ. విద్యాధనధాన్యాదీనాం దానం కుర్వన్తశ్చ సమాజమున్నయేమ. ॥ 3 ॥

౧౫౦౫. ఈ మంత్రమునందును మరల పైవిషయమే చెప్పబడినది.

పదార్థము :- (అగ్నే) అగ్రనాయకుడవు, జ్యోతిప్రదాయకుడవు, సర్వాంతర్యామివి, సర్వజ్ఞుడవునగు ఓ జగదీశ్వరా! (త్వమ్) సర్వశక్తిమంతుడవగు నీవు (అగ్నిభిః) నీ జ్యోతులచే (నః) మా (బ్రహ్మ) జీవాత్మను (యజ్ఞం చ) మరియు మాద్వారా నిర్వహించబడుచున్న ఉపాసన, మానవసేవ మున్నగు యజ్ఞములను (వర్ధయ) వృద్ధిపరచుము. నీవు (దేవతాతయే) రాష్ట్రముయొక్క ఉన్నతిరూప యజ్ఞముల పూర్తికొరకు (నః) మమ్ము (రాయః) విద్య, సువర్ణము, ధన, ధాన్యములు మున్నగు ఐశ్వర్యముల (దానాయ) దానముకొరకు (చోదయ) ప్రేరేపించుము.॥ 3 ॥

భావార్థము :- పరమేశ్వరుని తేజస్సుచే ప్రేరితులమై మనము పరమాత్మవలె పరోపకారయజ్ఞములలో సంలగ్నమైపోవలెను. మరియు విద్య, ధన ధాన్యములు మున్నగువానిని దానమొనర్చుచు సమాజమును ఉన్నత మొనర్చవలెను.॥ 3 ॥

1505. O Supreme Leader, raise aloft our hymns of praise as well as our non-violent sacrifices. Increase our spirit of service and sacrifice. Do urge us who are Thy devotees, for the development of divine virtues and utilisation of our wealth for charitable purposes. || 3 ||

౧౫౦౬. ఋషిః - త్ర్యరుణత్రసదస్యూ । దేవతా - పవమానః సోమః ।

ఛన్దః - ఊర్ధ్వా బృహతీ । స్వరః-మధ్యమః.

తత్రాదౌ సోమనామ్నా జగత్పతిః ప్రార్థ్యతే.

౧ ౨ ౩౨ ౩౧౨ ౩౧
౧౫౦౬. త్వే సోమ ప్రథమా వృక్తబర్హిషో మహే
౨ర ౩ ౧౨౩ ౧౨
వాజాయ శ్రవసే ధియం దధుః ।
౧ ౨ర ౩క ౨ర
స త్వం నో వీర వీర్యాయ చోదయ ॥ ౧ ॥

ప.వి:- త్వే - ఇతి । సోమ । ప్రథమాః । వృక్తబర్హిషః - వృక్త - బర్హిషః । మహే । వాజాయ । శ్రవసే । ధియమ్ । దధుః । సః । త్వమ్ । నః । వీర । వీర్యాయ । చోదయ ॥ ౧ ॥

పదార్థః-హే **సోమ** జగదుత్పాదక శుభగుణకర్మ స్వభావప్రేరక సర్వాహ్లాదక పరమాత్మన్! **ప్రథమాః** శ్రేష్ఠాః, **వృక్తబర్హిషః** ఉపాసనాయజ్ఞే ఛిన్నకుశాః ఆస్తీర్ణదర్భాసనా యజమానాః **మహే వాజాయ** మహతే బలాయ **శ్రవసే** యశసే చ **త్వే** త్వయి **ధియం దధుః** ధ్యానం సమ్పాదయన్తి. **సః త్వమ్** అసౌ సర్వైః శ్రేష్ఠజనైర్ధ్యాతః త్వమ్ **నః** ధ్యానినః అస్మాన్ **వీర్యాయ** వీరకర్మణే **చోదయ** ప్రేరయ. ॥ ౧ ॥

భావార్థః- పరమాత్మనో ధ్యాతారో బలినో భూత్వా శుభాని లోకహితావహాని కర్మాణి కుర్వన్తో యశస్వినో జాయన్తే. ॥ ౧ ॥

౧౫౦౬. ఈ మంత్రములో సోమనామముతో జగత్పతి పరమాత్మచే ప్రార్థించబడినది.

పదార్థము :-(సోమ) జగదుత్పాదకుడవు, శుభగుణ, కర్మ, స్వభావముల ప్రేరకుడవు, అందరకు ఆహ్లాదమునిచ్చువాడవు నగు ఓ పరమాత్మా! (ప్రథమాః) శ్రేష్ఠుడవు (వృక్తబర్హిషః) ఉపాసనాయజ్ఞములందు కుశలురగువారికి ఆసనములను పరచినట్టి యజమానులకు (మహే వాజాయ) మహాబలముకొరకు మరియు (శ్రవసే) యశస్సుకొరకు (త్వే) నీయందు (ధియం దధుః) ధ్యానము నుంచెదరు (సః త్వమ్) అట్టి శ్రేష్ఠజనులందరిచే ధ్యానమొనర్చబడిన నీవు (నః) ధ్యానమొనర్చునట్టి మమ్ము (వీర్యాయ) వీరకర్మలకొరకు (చోదయ) ప్రేరణనొనర్చుము.॥ ౧ ॥

భావార్థము :-పరమాత్మయొక్క ధ్యానకర్తలగువారు శక్తివంతులై పవిత్రమగు లోకహితకరకార్యముల నొనర్చుచు యశోవంతులగుచుందురు.॥ ౧ ॥

1506. O God! all noble sacrificers absorb or concentrate their intellects in Thee for mighty strength, renown and knowledge. So, O Supreme Hero, urge us onward to heroic power. || 1 ||

౧౫౦౭. ఋషిః - త్ర్యరుణత్రసదస్యూ । దేవతా - పవమానః సోమః ।

ఛన్దః - ఊర్ధ్వా బృహతీ । స్వరః-మధ్యమః.

అథ జగత్పతేరుపకారాన్ వర్ణయతి.

౩క౨ర ౩ ౧ ౨ర ౩౨౩౨౩ ౧ ౨ర ౩
౧౫౦౭. అభ్యభి హి శ్రవసా తతర్దిథోత్సం న కఞ్చిజ్జన

౨౩౧౨ ౧౨ ౩౧ ౨ర ౩ ౧౨
పానమక్షితమ్ । శర్యాభిర్న భరమాణో గభస్త్యోః ॥ ౨ ॥

౩క ౨ ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩౧౨ ౧౨ర
ప. విః- అభ్యభి - అభి - అభి । హి । శ్రవసా । తతర్దిథ । ఉత్సమ్ -
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧౨ర
ఉత్ -సమ్ । న । కమ్ । చిత్ । జనపానమ్ - జన - పానమ్ । అక్షితమ్ -
౩ ౧౨ర ౧౨ర ౧౨ర
అ - క్షితమ్ । శర్యాభిః । న । భరమాణః । గభస్త్యోః ॥ ౨ ॥

పదార్థః-హే సోమ జగత్పితః పరమాత్మన్! **శ్రవసా** యశసా ప్రఖ్యాతః త్వమ్, **కంచిత్ అక్షితమ్ ఉత్సం న** కంచిత్ అక్షయం జలస్రోతః ఇవ **అక్షితం జనపానమ్** జనైః పాతవ్యమ్ అక్షయమ్ ఆనన్దరసమ్ **అభ్యభి హి** ఉపాసకాన్ ప్రతి **తతర్దిథ** ప్రవాహయసి. కిఞ్చ **గభస్త్యోః** బాహ్వోః. [గభస్తీ ఇతి బాహ్వోర్నామ. నిఘం ...౨।౪.] **శర్యాభిః న** అంగులీభిరివ. [శర్యా ఇతి అంగులినామ. నిఘం ...౨।౫.] **గభస్త్యోః** ద్యావాపృథివ్యోః **శర్యాభిః** రశ్మిభిః **భరమాణః** లోకలోకాన్తరాణి ధారయన్ భవసి. ॥ ౨ ॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా స్రోతసః ప్రవహన్ జలప్రవాహో భూభాగమాప్లావయతి తథైవ పరమాత్మనః ప్రవహన్నానన్దరస ఉపాసకానామన్తఃకరణమాప్లావయతి. యథా చ కశ్చిద్ బాహ్వోరంగులీభిః కమపి పదార్థం ధారయతి తథైవ జగదీశ్వరో ద్యావాపృథివ్యోర్వ్యాప్తాభిః సూర్యరశ్మిభిర్విభిన్నాన్ లోకాన్ ధారితవానస్తి. ॥ ౨ ॥

౧౫౦౭. ఈ మంత్రములో జగత్పతియొక్క ఉపకారముల వర్ణన కలదు.

పదార్థము :-సోమనామక జగత్పతివగు ఓ పరమాత్మా! (శ్రవసా) యశస్సుతో ప్రసిద్ధుడవగు నీవు (అక్షితమ్ ఉత్సం న) అక్షయమగు జలప్రవాహమువలె (అక్షితం జనపానమ్) మానవులు పానమొనర్చదగిన అక్షయమగు ఆనందరసమును (అభ్యభి హి) ఉపాసకులయెడ (తతర్దిథ) ప్రవహింపజేయుదువు. మరియు (గభస్త్యోః) హస్తముల (శర్యాభిః న) అంగుళీయములవలె మనుష్య లెటుల ఏ వస్తువునైనను పట్టుకొనగలుగుదురో, అటులనే నీవు (గభస్త్యోః) ద్యావా పృథివీలోకముల (శర్యాభిః) కిరణములచే (భరమాణః) లోకలోకాంతరములను ధారణమొనర్చియున్నావు.॥ ౨ ॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము కలదు.॥ ౨ ॥

భావార్థము :- ప్రవహించుజలము లెటుల ప్రవహించుచు జలప్రవాహ భూభాగములను స్నానమాడించుచుండునో, అటులనే పరమాత్మవద్దనుండి ప్రవహించునట్టి ఆనందరసము ఉపాసకుల అంతఃకరణములను ఆహ్లాదిత మొనర్చుచుండును. మరియు హస్తముల అంగుళీయము లెటుల ఏ పదార్థములనైనను పట్టుకొనగలుగునో అటులనే జగదీశ్వరుడు ద్యావా పృథివీలోకములందు వ్యాప్తమైయున్న సూర్యరశ్మిలచే విభిన్నమగు లోకములను ధారణమొనర్చును.॥ ౨ ॥

1507. O God! Thou destroyest the darkness of ignorance with Thy knowledge, when reverently approached, as men destroy the well which has not been used by the people of the locality for a long period. || 2 ||

౧౫౦౮ ఋషిః - త్ర్యరుణత్ర సధస్యూః । దేవతా - పవమానః సోమః ।

ఛన్దః - ఊర్ధ్వా బృహతీ । స్వరః-మధ్యమః.

అథ పునరపి తమేవ విషయమాహ.

౧౨ 3 ౧ ౨ 3 ౨3 ౨3 ౧౨ 3 ౧ ౨3
౧౫౦౮. అజీజనో అమృత మర్త్యాయ కమృతస్య ధర్మన్నమృతస్య
౧౨ ౧౨ 3 ౨3౨ 3 ౧౨
చారుణః । సదాసరో వాజమచ్ఛా సనిష్యదత్ ॥ 3 ॥

౧౨ర 3 ౧ ౨ర 3 ౧౨
ప. వి:- అజీజనః । అమృత - అ - మృత । మర్త్యాయ । కమ్ । ఋతస్య।
౧౨ర 3 ౧ ౨ 3 ౧ ౨ర ౧౨ర ౧౨ర 3 ౧ ౨ర
ధర్మన్ । అమృతస్య - అ - మృతస్య । చారుణః । సదా । అసరః । వాజమ్।
౧౨ర ౧౨ర
అచ్ఛ । సనిష్యదత్ ॥ 3 ॥

పదార్థః-హే **అమృత** అమర సోమ జగదీశ్వర! త్వమ్ **మర్త్యాయ** మానవాయ **ఋతస్య ధర్మన్** ఉదకస్య సత్యనియమస్య వా ధారకే ఆకాశే. [ఋతమితి ఉదకనామ సత్యనామ చ. నిఘం ...౧ ।౧౨, 3 ।౧౦.] **చారుణః** కల్యాణకరస్య **అమృతస్య** అమృతమయస్య పర్జన్యస్య ఆదిత్యస్య వా **కమ్** సుఖకరం జలం ప్రకాశం వా **అజీజనః** జనితవానసి. అపి చ **వాజమ్ అచ్ఛ** బలం ప్రాపయితుమ్ **సనిష్యదత్** ప్రస్యన్దమానః త్వమ్ **సదా** సదైవ **అసరః** ధార్మికాన్ ఉపాసకాన్ ప్రాప్నోషి. [సనిష్యదత్, స్యన్దూ ప్రస్రవణే ధాతోః దాధర్తిదర్దర్తి... అ....౭ । ४ । ౬౫ ఇత్యనేన యఙ్లుకి అభ్యాసస్య నిక్ ధాతుసకారస్య చ షత్వం నిపాత్యతే.] ॥ 3 ॥

భావార్థః- జగదీశ్వరస్యాస్మాన్ ప్రతి క్రియానుపకారో యత్ సోఽస్మభ్యం, గగనే వృష్టిప్రదా- తారం పర్జన్యం తేజసాం నిధిం సూర్యం చ స్థాపయతి స ఏవ చ సర్వా విపదో విఘ్నాంశ్చ ప్రతిరోద్ధుమస్మభ్యం మనోబలం ప్రయచ్ఛతి. ॥ 3 ॥

౧౫౦౮. ఈ మంత్రములో మరల ఆ విషయమే కలదు.

పదార్థము :- (అమృత) ఓ అమరసోమజగదీశ్వరా! నీవు (మర్త్యాయ) మనుష్యులకొరకు (ఋతస్య ధర్మన్) జలము, లేక సత్యనియమముల ధారణకర్తయగు ఆకాశములో (చారుణః) కల్యాణ ప్రదములగు (అమృతస్య) అమృతమయమగు మేఘములు, లేక సూర్యుని (కమ్) సుఖకారకమగు జలము, లేక ప్రకాశమును (అజీజనః) ఉత్పన్నమొనర్చెను. తోడ్తో (వాజమ్ అచ్ఛ) బలమును పొందుటకొరకు (సనిష్యదత్) ప్రవృత్తుడవగుచు నీవు (సదా) ఎల్లప్పుడు (అసరః) ధార్మికులగు ఉపాసకులను చేరుచుందువు.॥ 3 ॥

భావార్థము :- జగదీశ్వరునకు మనయెడ ఎంతయో ఉపకారము కలదు. ఆయన మనకొరకు ఆకాశమునందు, జలమును వర్షింపజేయు మేఘములను మరియు తేజముల నిధియగు సూర్యుని స్థాపనమొనర్చినాడు. మరియు అవియన్నియును మన విపత్తులు మరియు విఘ్నములను ఎదుర్కొనుటకు మనకు మనోబలమును కూడ ఇచ్చును.॥ 3 ॥

1508. O Immortal God, Thou Who art Imperishable and Embodiment of Truth, dost produce for the benefit of mortal men Thy Bliss in their receptive pure hearts, giving them right knowledge and strength. || 3 ||

౧౫౦౯. ఋషిః – విశ్వమనా వైయశ్వః । దేవతా – ఇన్ద్రః । ఛన్దః – ఉష్ణిక్ । స్వరః – ఋషభః.

తత్ర ప్రథమాయామృచి పూర్వార్చికే ౩౮౬ క్రమాఙ్కే ఇన్ద్ర శబ్దేన పరమాత్మా గృహీతః.

అత్ర జీవాత్మా గృహ్యతే.

౨౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర
౧౫౦౯. ఏన్దుమిన్ద్రాయ సిఞ్చత పిబాతి సోమ్యం మధు ।
౧ ౨ర ౩ ౨
ప్ర రాధాంసి చోదయతే మహిత్వనా ॥ ౧ ॥

౨ ౧౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర
ప. వి:- ఆ । ఇన్దుమ్ । ఇన్ద్రాయ । సిఞ్చత । పిబాతి । సోమ్యమ్ । మధు ।
౧ ౨ర ౩ ౨
ప్ర – రాధాంసి । చోదయతే । మహిత్వనా ॥ ౧ ॥

పదార్థః- హే సఖాయః! యూయమ్ **ఇన్ద్రాయ** స్వకీయాయ అన్తరాత్మనే **ఇన్దుమ్** క్లేదకం బ్రహ్మానన్దరసమ్ **ఆ సిఞ్చత** క్షారయత. సః **సోమ్యమ్** శాన్తికరమ్ **మధు** మధురం తం

బ్రహ్మానన్దరసమ్ **పిబాతి** పిబతు. పీతః స బ్రహ్మానన్దరసః **మహిత్వనా** స్వమహిమ్నా **రాధాంసి** ఐశ్వర్యాణి **ప్ర చోదయతే** ప్రేరయతు. ॥ ౧ ॥

భావార్థః-పరమాత్మనః సకాశాత్ ప్రవహన్నానన్దరసః జీవాత్మనా పీతో బహుకల్యాణకరో జాయతే.॥ ౧ ॥

౧౫౦౯. ఈ మొదటి ఋచపై పూర్వార్చికయందలి ౩౮౬వ మంత్రమునకు ఇంద్రశబ్దముచే పరమాత్మను గ్రహించబడినది. ఇప్పుడిచట జీవాత్మను గ్రహించబడినది.

పదార్థము :- ఓ మిత్రులారా! మీరు (ఇన్ద్రాయ) మన అంతరాత్మను (ఇన్ద్రమ్) నిండుగా స్నానమాడించునట్టి బ్రహ్మానందరసము (ఆ సిఞ్చత) ప్రవహింపజేయుము. ఆ అంతరాత్మ (సోమ్యమ్) శాంతిప్రదమగు (మధు) అట్టి మధుర బ్రహ్మానందరసమును (పిబాతి) త్రాగవలెను. పానమొనర్చబడిన ఆ బ్రహ్మానందరసము (మహిత్వనా) తన మహిమచే (రాధాంసి) ఐశ్వర్యములను (ప్రచోదయతే) ప్రేరణనొనర్చును.॥ ౧ ॥

భావార్థము :-పరమాత్మవద్దినుండి ప్రవహించుచు ఆనందరసము జీవాత్మచే త్రాగబడిన ఆ ఆనందరసము మహా గొప్ప కల్యాణప్రదముగ నగును.॥ ౧ ॥

1509. O devotees ! Offer to God the juice of devotion which gives peace and happiness. He alone accepts your harmonious sweet devotion with His own Glory. He gives all sorts of material and spiritual wealth to a true devotee. || 1 ||

౧౫౧౦.ఋషిః - విశ్వమనా వైయశ్వః । దేవతా - ఇన్ద్రః । ఛన్దః - ఉష్ణిక్ । స్వరః - ఋషభః.

అథేన్ద్రం జగదీశ్వరం స్తౌతి.

౨౩ ౧ ౨౩ ౨౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౫౧౦. ఉపో హరీణాం పతిం రాధః పృఞ్చన్తమబ్రవమ్ ।
౩ ౧ ౨ ౩ ౨ ౩౧ ౨
నూనం శ్రుధి స్తువతో అశ్వ్యస్య ॥ ౨ ॥

౧౨ర ౩ ౧ ౨ర ౧౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర ౩
ప.వి:- ఉప - ఊ । హరీణామ్ । పతిమ్ । రాధః । పృఞ్చన్తమ్ । అబ్రవమ్।
౨ ౩ ౨ ౩ ౧ ౨
